సరస్వతీగ్రంథము.

శ్రీరస్తు.

సాత్వతీపరిణయము.

ఇది

శ్రీ కోటి రాయరఘునాథతొండమాన్ మహారాజుగారిచే

రచియింపఁబడినది.

(ఆశ్వాసముల ప్రబంధము)

కాకినాడ.

కొత్తపల్లి సూర్యారావుచే సరస్వతీపత్రికాధిపతులకొఱకు

శ్రీసరస్వతీముద్రాక్షరశాలయందు

ముద్రించి ప్రకటింపఁబడియె.

1908.

వెల 0-8-0.

పార్వతీపరిణయము.

ఈగ్రంథమును రచించిన కవి రాయరఘునాథ తొండమాన్ మహీపాలుఁడు. ఇంటిపేరు కోటివారు. విజయరఘునాథతొండమాన్ మహీపాలుని పుత్రుఁడు-ఈవంశస్థులకుఁ "తొండమాన్" అనునది బిరుదు. పుదుకోట్టరాజ్యాధిపతులు. ఈ కవియుద్దండకవియను బిరుదును వహించిన నుదురుపాటి సీతారామార్యుని శిష్యుఁడు. "ఉద్దండకవివిధేయ" యనియితఁడు చెప్పుకొనుట వలనను వెంకన్న యుద్దండకవికుమారుఁ డగుటను వెంకన్నయు నీరాజును సవయస్కులు సహాధ్యాయులు నని తోఁచుచున్నది. అల్లసాని పెద్దనమనుచరిత్రములోని తనవంశవర్ణన పద్యములను కృష్ణరాయలు తనయాముక్తమాల్యదలో వేసికొనిన ట్లీరాజకవియు వెంకన్న చెప్పినయాంధ్రభాషార్ణవములోని వంశావళి పద్యముల నిందు వేసికొనినాఁడు. ఈకవి తనయాశ్రితుఁ డగు వెంకన్నను గుఱించి

గీ. ముందు వెలనాఁటి దివ్యమానందులోన, నుదురుపాటి కులంబున కెదురుగాన
నచట నుద్దండ కవిసుతం డైనవెనుక, శంకరుని మించుఁ గృపచేర్య వేంకనార్య.

అని నుడువుటవలన వేంకనార్యుఁడు వెలనాటివాఁడనియు నతనివంశస్థులాంధ్రదేశమునుండి యచ్చటికివెళ్లిరనియుఁ దోఁచుచున్నది. ఇక్కడి వెలనాటివారిలో నుదురుమాటివారు కలరు. మపలకు భేదము పాటించుటలేదు కాన నుదురుపాటి నుదురుమాటి యొకటియైయుండును. ఈరాజకవి వ్రాసికొనినగద్యనుబట్టిచూడ గొప్ప పండితుఁ డనియుఁ గవియనియుఁ గన్పట్టుచున్నది. రావుబహాదరు వీరేశలింగముపంతులుగారి కవులచరిత్రమున కీతని పేరు తెలియదు, వెంకన్నను గుఱించి వ్రాయుచు నాంధ్రభాషార్ణవగ్రంథకర్తయనియు నింటిపేరు కోటివారనియు వ్రాయఁబడియున్నది.

పార్వతీ పరిణయములో వెంకనార్యుఁడు రాజుంగూర్చి యనినట్లొకపద్యములో—

క. తెలిసెఁ గద మీకుఁ బాపక, కులకీర్తులు మాకుఁ గవీంద్రకోటినిజాఖ్యా
కలితజపాఫలితతపా, లలితకృపా కోటి రాయరఘునాథనృపా.

అనియున్నందున నీరాజుగారి యింటిపేరు కోటివారని స్పష్టమే. వేంకనయింటి పేరు నుదురుమాటివారనియు స్పష్టమే. ఆంధ్రభాషార్ణవగద్యములో నాకవి రాయరఘునాథ మహీపాలునకు వేసిన విశేషణములు కవివిశేషణములనుగాఁ దప్పుటర్థము చేసికొని శ్రీరావుబహాదరు కందుకూరి వీరేశలింగముపంతులుగారట్లు వ్రాసిరి. వేంకనార్యుఁడు రాజునకు గద్యములో వేసిన విశేషణములే రాజు పార్వతీపరిణయములోఁ దానుపయోగించుకొన్నాఁడు. ఈప్రబంధములో సంస్కృతపదముల నెచ్చుటను స్థాలిత్యము కనఁబ

డదు. తెలుఁగుపదములలో "ప్రథమకబళే మక్షికాపాతః" అనినట్లు "శ్రీమత్పర్వత రాజకన్యను వరించేవేళ" యని యున్నది. ఇట్టిదుష్ప్రయోగము లిందుఁ జాలకలవు. దీనివలన నీకవికి సంస్కృతభాషయేగాని యాఱవదేశస్థుఁ డగుటచేఁ దెనుఁగు బాగుగా రానట్లును తోఁచుచున్నది. ఈపార్వతీపరిణయమునకు నాముక్తమాల్యదకు వలెనే యొక యపఖ్యాతికలదు. అదినిజమేయై యాంధ్రభాషార్ణవమను నిఘంటువును వ్రాసిన వేంకనార్యుఁడే దీనిని రచించినచోఁ దెనుఁగున నిట్టిదోషములుండఁగూడదు. వేంకన్న చేసిన ప్రబంధమేదేనిమఱియొకటిదొరకి యందుఁగూడ నిట్టిదోషములు కనఁబడిన నీపార్వతీపరిణయమును వేంకనార్యుఁడే రచించె నని చెప్పవచ్చుంగాని యాంధ్రభాషార్ణవములోని కొన్ని పద్యములచే నద్దానినిర్ణయింపవీలులేదు.

ఈపార్వతీపరిణయమును మాకు పుదుక్కోట సంస్థానములో మాన్యుయల్ క్లర్కుగానున్న మ॥ రా॥ సేతురామయ్యగారుపంపించినారు. వీరు వేంకనార్యుని బంధువులఁట. వీరుమాకుఁ దెలిసిన కొన్నియంశములనిందు క్రిందవ్రాయుచున్నారము. "నేనెఱిఁగి యున్నంతవఱకు నీపుస్తకము, ఇప్పటికపులాముక్తమాల్యదను కృష్ణ దేవరాయలు రచించినను పెద్దనార్యునిపై నారోపించునట్లు, వేంకనార్యుఁడు రచించినట్లే యారోపింపఁబడి కనఁబడుచున్నది. ఈవెంకన్న మిక్కిలిప్రసిద్ధుఁ డగు కవి. పుదుక్కోట సంస్థానములోనుండువాఁడు. ఈతనికి "సర్వమాన్య" మను పేరుతో విశేషభూవసతి యీఁబడినది. వెంకనార్యుని యింటిపేరు నుదురుపాటి వారుకారు నుదురుకోటివారు. పుదుక్కోటప్రభువులకును గోటియనునింటిపేరుకలదు. ఆపేరెట్లువచ్చెనో తెలియదు. ......ఈవెంకన్న మాబంధువుఁడు. రాయరఘునాథతొండమాన్ మహీపాలుఁడు 1767 సం॥ మొదలు 1789 వఱకును పాలించెను. వెంకనార్యుని యాఱవపుత్రుఁ డగుసాంబకవి బిల్హణీయమను పద్యకావ్యమును 1828 సం॥ (?) రాయరఘునాథ తొండమాని తమ్మునిపుత్రుఁడగు రాయరఘునాథునకుఁ గృతియిచ్చెను......ఈవెంకనార్యుఁడు, మల్లపురాణము, తొండమాన్ వంశావళి, పార్వతీపరిణయము, ఆంధ్రభాషార్ణవము మొదలగు పెక్కు గ్రంథములను రచియించెను. నాయొద్ద, తొండమాన్ వంశావళి, మల్లపురాణము, కవిజనోజ్జీవని (సమస్యాపూరణము) గలవు. వానిని రాయరఘునాథుఁడు రచించినట్లే వ్రాయఁబడినది."

ఏది యెట్లయినను గ్రంథముమాత్రము లోకోత్తరము లగువర్ణనలతో నిండి యున్నది. ఆలంకారికులు చెప్పిన ద్రాక్షేక్షు కదళీనారికేళాదిపాకము లీరుచికి సమా

నమని చెప్పవలనులేము. తయ్యాయమ్మలత్తైనని. ఆనేకాంధ్రగ్రంథములు పుస్తకీపు-
టఁ గూడ నిట్టి క్రొత్తకల్పనలంజేర్చినవాఁ డితఁ డొక్కఁడే. కొన్ని తావులను మహా
కవికాళిదాసుని కుమారసంభవములోని శ్లోకములననుసరించెను. ఇతనికిఁ దెలిసినంత
యౌచిత్యమితరులకుఁ దెలియ దనుట సాహసముకాదు. ప్రత్యంతరము లేనందున నేమొ
క్క ప్రతిననుసరించియె ముద్రించినారము. కొన్నిచోటులఁ దప్పులు సవరించుటకు
వీలైనను గవిశైలి తెలియవలెనను నభిప్రాయముతో నట్లే యుంచినారము. మఱిప్రతు
కులు సంస్కరించినచో నేకవిశైలి యెట్టిదో తెలియుటకుఁ గూడ నవుపు లేదు.

ఇట్టి యుత్తమగ్రంథమును మాకొసంగించి మాసరస్వతికి నిగులవన్నెఁ దెచ్చి
యాంధ్రభాషకంతకు మహోపకారముగావించిన శ్రీసేతురామయ్యగారికి మేము కృత
జ్ఞతావందనములు తప్ప నేమి ప్రత్యుపకారము కావింపఁగలము !


ఇట్లు,
శ్రీ కో. రా. వేంకటకృష్ణారావు.
సరస్వతీపత్రికాధిపతి.



శ్రీమదుమామహేశాయనమః.

పార్వతీపరిణయము.

ప్రథమాశ్వాసము.



మత్పర్వతరాజకన్యను వరించేవేళఁ దన్మాతృ సా
మ్మే మైనన్నిడుమున్న సెట్లనుచు మున్నే యోజనల్ జేసెనా
హేమాద్రిన్మణులన్ జెలంగుటను జూపేచ్ఛన్వలెన్ బట్టి తా
గీమెల్లన్రజతంబు జేయునసితగ్రీవుండు నన్బ్రోవుతన్.

చ. వనరుహబాణుకయ్యమునఁ బౌరుష మించుక చూపుమన్నచో
స్తనయుగళంబునం గలరథాంగవిభాసిత కేలమంచెదే
మనుపతిఁ జూచి నా తెలిసినట్టిది యింత మ రెట్లు తెల్పుఁడం
చనుగిరికన్యమాఢ్యము నిరంతరము న్మముఁబ్రోచుఁగావుతన్. ౨

ఉ. మంచముఁజేరి శంభుఁడు కుమారునిఁ దొట్లను బెట్టి నీవు చే
లాంచల మేల పట్టుకొనె దవ్వకడం జనుమన్న భక్ష్యమి
మ్మంచని పోరఁ జంద్రకళ నక్కఱఁ గైనిడఁ గేలఁ ద్రోయుచున్
ద్రుంచినవోసి యంచనెడు తోరపుబొజ్జగలానిఁ గొల్చెదన్. ౩

ఉ. అయ్యకుఁ బ్రేమ పెద్దకొడుకన్నఁ బయోధరకాంక్ష వచ్చెదీ
వియ్యెడకుం దదీయకచ మెల్లను దద్గతిఁ గేరునంచుఁ దా
నయ్యిభవక్త్రు నీశుకడకంచి గిరీంద్రునికన్య చంటిపా
లొయ్యనఁ ద్రావు బాలుమది నుంచెద వాంఛితముల్ ఘటిల్లఁగన్. ౪

సీ. శివుఁడు నా చేనిట్లు చెలఁగనీ యమదారి శృంగవత్వంబును జెలఁగువాని
హరుఁడు విన్నను వింత యౌఁగాక యనురీతి గంగడోలున మించఁగాంచువాని
నభవుఁ డెట్టులగు నేనట్లనుపోలికిఁ బశుపతిత్వంబునఁ బరఁగువాని
ననలాక్షునకుఁ బ్రియుం డగుదు నన్నవితాన వృషరూపము వహించి వెలయువాని
నధిపుఁ డెనఁ డన్న నీశ్వరుఁ డనెడులీల, నర్జునప్రీతిఁ దెల్పుచు నలరువాని
మఱియు నొకవేళ నుగ్రత మనెడువాని, నాత్మను దలంతుఁ బుణ్యుశైవాగ్రగణ్య. ౫

ఉ. కట్టియమైనఁ బల్కునటుఁగా నొనరించుటఁ దెల్పు కచ్ఛపిం
బట్టియమానవాణి గొలువంగఁ బదుక్కుల నెల్లవేళఁ దీ
పుట్టిపడంగనో యన మహోత్పలమందలి తేనె నానుచు
న్నట్టిపడంతి నాదురసన న్నిరతంబు వసించుఁ గావుతన్. 6

గీ. సృష్టి మొదలైనకార్యము ల్జేసి రసిక, మోహకతఁ జెందు వల్మీకభూప్రభృతులు
కవులటన్న యథార్థంబుగాఁ జెలంగు, దుష్టు లట్లన్న నదియ వంధ్యోక్తి గాదె. 7

చ. రసములు భుక్తిలో ధ్వని పిరంగి రవుల్గొనుచో నలంక్రియ
ల్పసిఁడిని గొన్నవేళ యని భావము గల్గిన దుష్కవుల్కటా
విసువక సత్ప్రబంధములు విన్నను వప్పనుకొందు రౌ మదా
లసగజగామినీగతి విలాసము సొట్టని పేద్దు లాడరే. 8

వ. అని యిష్టదేవతానమస్కారంబును సుకవికుకవి పరిష్కార తిరస్కారంబులుం గా
వించి యొక్కమహాప్రబంధంబు నిర్మింపఁ దలఁచి యున్నయెడ నాఁటిరాత్రి స్వ
ప్నంబునన్. 9

సీ. జలధికూపస్థావసంపాదకము లైన జడలు వాగవలెముచ్చటగఁగట్టి
కువలయినీమహోత్సుకదాయక మైన యవతంస మొక్కటి యందుఁ జెక్కి
పదసేవ్యానేకఫణితివాదక మైన పెండార మంఘ్రిని వెలయఁజేసి
దైవతావనికశాస్త్రికవిరావియా పేరుబొమ్మున వ్రాలుతీరువైచి
వామబాహుస్థితాంగనా బాహువల్లి, దృఢపరీరంభపులకితదేహుఁ డగుచు
నీశ్వరుఁడువచ్చి పెండ్లి సేయింపవలయు, మాకునిర్వురకన్న యామాటవిన్న. 10

వ. మేలుకాంచి జగజ్జనకుం డగువారుం డిట్లు పలుకు లే మని పేరోలగం బుండు సమ
యంబున విప్రజనంబుల నాహ్వానించి. 11

క. సరసీరుహాభవవనితా, కరయుగ ఘణఘణితరత్నకంకణనినద
స్ఫురితరసభరితమృదుపద, విరచితకావ్యశతకార్యు వెంకన్నార్యున్. 12

వ. కాంచి స్వప్నం బొకటి కంటి విను మన నతఁడు పెద్దలకుఁ దెలుపు మన నీకన్న
నెవరని యతనిం జూచి. 13

చ. జడలను బెంచుచుం గడవసంబులు గట్టుచు నావమెక్కుచున్
గడు వెతఁ జెంది సౌఖ్యమును గాంచఁగ భూమి జనించినట్టి యా
వృద్ధుఁడను గాను నేనొక కవీశ్వరుఁ డంచను దట్టులైనను
న్విమువదుగా తదాఖ్యనిను వెంకన బొంకుట నాదు ముక్కనా. 14

గీ. ముందు వెలనాడు దివ్యమహానందులోన, నుదురుపాటికులంబున నెదురు గాన
నచట నుద్దండకవిసుతుం డైనవెనుక, శంకరుని మించుఁ వ్యాచ్చర్య వెంకనార్య. ౹

వ. అనవతండునీవాడినపల్కు నిజంబై యుండుపృథ్వీపతి నారాయణాంశజుండుగాఁడె.
నీవు తెలుపకమున్న తెలిసె, శంకరుండుగౌరినిజూచికల్యాణంబుసేయించుమనుటయే
మని యడుగవచ్చితివి. అదిప్రబంధరూపముగానొనరింపుముస్వీయుండుగాననిన్నడిగె
నిందుఁబిందుశివార్చనా నిస్తందుబిందుతత్కులపరిపూతుండ వీవు నది యెట్లంటివేని. ౹

సీ. రంభాదినైలింప కుంభస్తనీమణు ల్వాకిలి లగుచును బనులు సేయఁ
గకుబంతముల నేలఁగలవేలుపు దునేలు సమయము లేక మోసలను గాయఁ
గులధరాధరములు చలనంబులను మాని యెచటఁ దానిల్వనో యచట నుండ
గర్వాఘూర్వహులైన శర్వాకీచరవిభు ల్నిలువఁగూడకరసాతలము చొరఁగఁ
గల్పకమునీడ వినువాకగట్టఁ దలఁపు, మానికపుఁ దిన్నెఁ గిన్నరీగానఘణితి
నాలకించుచు నానంద మనుభవించు, నల్లదేవేంద్రుఁ డలవియె యతనిఁ బొగడ. ౹

క. అతఁ డొకనాఁ డొకమానవ, సతిని వరించెను దదీయ సౌందర్యం బ
ద్భుత మగుగద యాయింతికి, సుతు లంతటఁ గలిగి రఖిలసుగుణాన్వితులై. 19

క. ఆయన్వయాయమంథలి, రాయక్షితిపాలమౌళి రాజిల్లె యశ
శ్శ్రీయుక్తిని బ్రహ్మడం, బాయెడఁగా పాలకడవయట్లు చెలంగెన్. 19

క. ఆరాయనృపతి కాంచెఁ గు, మారుల రఘునాథరాయమహిపతినమన
శ్శ్రీరమణుఁడు పచ్చనహం, వీరుఁడు పేరమవిభుఁ డనఁగ వీరలలోనన్. 20

క. ఆరఘునాథనృపాలుఁడు, ధారుణిఁ నేలంగఁ దొడంగె దైవతయువతీ
హారపటీరతుషారశ, తారసుధారసవిధాముధాకృత్కీర్తిన్. 21

ఉ. ఆరఘునాథభూపతి మహాద్భుతచర్యఁ దలంచు నిచ్చలున్
ధీరజనంబులెల్ల నినుతింపఁగ ధారుణి నేలెఁ గానియా
పేరుకుఁ దగ్గ నామములు పెక్కువితమ్ములు తెల్పశక్యమే
వారికి శైవధర్మపరిపాలన మొక్కటి యెక్కుడై తగున్. 22

సీ. అయలు కన్గొని మించ నళికి విచ్చుటవల్లఁ దనరాజభావంబు దనరుచుండ
నహిభయం బిసుమంత యైనఁ గన్పడ కున్కిఁ దననరేంద్రత యథార్థతను జెందఁ
బరమభీకరతమోపహతిఁ జెలంగుటఁ దనయినత్వము లోకవినుతిఁ గాంచ
నచలితాత్మీయధైర్యావాప్తి గలుగుటఁ దనమహీభృత్త్వంబు ఘనత కెక్క
నెనఁగు నేవిభుఁ డతని ధాత్రీశమాత్రుఁ, డనివచించుట తగదుగా యనుచు సకల
సుకవిజనములచేత వినుతినిఁ గాంచు, రణజయవిహారి రఘునాథరాయశౌరి.

గీ. అతఁడు కాంచెను వెన్నరాయక్షితీంద్రు, భుజబలవిహారు శ్రీముద్దువిజయధీరు
ధర్మగుణశీలు తిరుమలధరణిపాలు, రవితులితదేహభుని చిన్నరాయవిభుని.

క. వారలలోపలఁ దిరుమల, భూరమణుఁడు ఖ్యాతిఁ గాంచె భుజబలదృప్య
ద్ఘోరాహితవారాహిత, సారాహితతిప్రదీప్తశరజాలుండై.

చ. తిరుమలరాజశేఖరు వితీర్ణయుఁ బెక్కువితమ్ము లొటఁ ద
త్కృకరిణముచేతఁ జున్ను హరిపాక్కిలిఁ జేరె హిరణ్యగర్భుఁ డా
హరియు నభోమణిం గదిసె నల్లనభోమణి యుండసాగె నం
బరమున నంబరంబు కనుపట్టని దయ్యె విచిత్రరీతిగన్.

సీ. ఖడ్గమండలసమాక్రాంతతఁ దనరారు గకటకంబున నివాసగరిమఁ గాంచ
నవిళంబితమహాపదాప్తికృత్పన్నాగశాలియా సాలాంతరాళ మొందఁ
దతవాదితోద్యన్నరతతిప్రభాసియా కూటమ్ములఁ బరుండు కోర్కెఁ జెంద
భోగిసేకులపరిస్ఫురితమా మంజులతాంచిత గృహముల నధివసింప
నకట కొదవేమి నిలయ మెట్లయిన సరియె, విగ్రహమ్ముల జనియించువెతల పీడు
మనుచు నేనృపు రిపుఁదేల్తు రతని మిత్రు, లట్టి తిరుమలవిభు సెన్నఁ నలవి యగునె.

గీ. అతఁడు కాంచెను శ్రీవిజయరఘునాథ, నరపతిశిఖామణిని ముద్దునమనవిభుని
రాజగోపాలధీరుఁదిరుమలనృపాలు, నవలరణభూషికాఖ్యు మహోద్భుతముగ.

వ. అక్కుమారులయందు.

గీ. హరినిఁ దలఁపనియట్టిదెక్కురులరోసి, గండములు గల్గు గిరులను గడకుఁ ద్రోసి
ధారుణీకాంత వరియించెఁ దానె యంత, విజయరఘునాథు జయభార్గవీననాథు.

సీ. త్రిశిరఃపురీపరిబృఢమనోనళికిని బాలవిభాకరులీలఁ దోఁచి
యోశరాజాస్థానకేళీగృహంబున మణిదీపికావళి మాడ్కిఁ దనరి
మహిషాసూరినరపాలమానసాంభోధని చాడబంబో యనుపగిది వెలసి
తత్రయాన్యక్షమాధవ శుష్కవనులకు దావపావక మనుదారి వెలసి
త్రిపురహరణవిహరణ సంకుపితనిటల ,నయననయననటద్ధనంజయజయావ
హంబు శ్రీవిజయరఘునాథావనీంద్రు, సత్ప్రతాపంబు కనుపట్టు సంతతంబు.

సీ. ప్రధనంబునను ముఖభంగ మందినమాకు భోజనంబు సైతె మప్పగిదిఁ జెందె
వనికిఁ బిల్వంగ మాకాకృతిఁ గొను మాకు మూర్తుల సైత మాపోల్కిఁ జూపె
నమరస్థలంబున విముఖులమగు మాకు భూతి సైతంబు నారీతిగాంచెఁ
గలన పేను మణుంగుగాఁ జేయు మాకు మేధావిత సైతమాదారి యయ్యె

ననుచుఁ గాంతారసీమలయందు నిలిచి, బలవదహితులు తలఁతు రేపరమహీరు
ఖడ్గమున కల్కి యతని నేగతినుతింతు, విజయరఘునాథ మహికాంతవిజయవంతు.

గీ. దక్షిణామూర్తిసేవా నిదక్షిణుండు, సంతతాద్వైత సిద్ధాంత సక్తచిత్తుఁ
డతఁడుతద్గర్భజలధిహిమాంశుఁ డీవు, రాయరఘునాథనృపచంద్ర రణమహేంద్ర

ఉ. శ్రీరఘునాథరాయనృపశేఖర నీదుకరాసి భీమకా
ళోరగతుల్య మాటను రణోర్విని దుర్మదమత్త చిత్తులౌ
వీరుల ప్రాణవాయువులు పీల్చుట యుక్తమి దెంత వింత య
య్యారె సముద్రమయ్యును రవంతయు భంగము గాంచ దెప్పుడున్.

చ. కడెములు బాహుపుర్లు పతకంబులు పోగులజోడు నుంగరా
లడుగఁగవచ్చుభూషణము లౌటఁ దదంగము లిమ్ముటంచుఁ గో
రెదు భవదీయసాయక మరిప్రతతిం గని మార్గణాళికీ
నడతలు యుక్త! మౌనె రఘునాథమహీప దిలీపవిక్రమా!

ఉ. కారణమాదితేయగణికాభిరహర్నిశమప్యనంగకే
ళ్యారణకైతవాత్వమసి యంచు రిపుల్వలుమాటుఁ బల్కఁగాఁ
జే రసి యంచుఁ జెందె నొకొ భీకరఖడ్గము తావకీన మా
రా రఘునాథభూప రణరంగదిలీప యపారసత్కృపా.

క. తెలిసెఁగద నీకుఁ దావక, కులరీతులు మతకవీంద్రకోటినిజాఖ్యా
కలితజపాఫలితతపా, లలితకృపాకోటిరాయ రఘునాథనృపా.

ఉ. శ్రీరమణీమణీచరణసింజితసమంజసరత్నపుంజి మం
జీరనినాదవర్ధ్రహావిశేషుఁడ వౌచు సపుత్రపౌత్రతన్
ధారుణినేలు సౌభరివితానము సర్వమహీపతుల్నిను
న్నారెకుఁ గొల్చులీల రఘునాథనృపాల విశాలవైభవా.

మ. హృదయాలవాలమునుచక్కఁ భక్తిరసవారిన్ జ్ఞానబీజంబులో
నుదయం బంది ప్రరూఢపాద మగుచున్ గోకర్ణనాథాభిధ
త్రిదశానోకహసంగతిం దనరుచు స్త్రీమద్భ్రహాన్నాయికా
ఖ్యఁ దగుంగల్పకవల్లి రాయరఘునాథాధీశ నిన్బ్రోచుతన్.

వ. అనిన కులరీతిఁ దెలిసియుండియు మహాకవి ప్రశంసించిన నతిశ్లాఘ్యతమరం బనియెం
చి విని కృతిభర్తన్ యెవ్వం డని యూహింపనిష్టదేవతారమణుం డగుగోకర్ణేశ్వరుం
డు స్ఫురించిన.

క. శ్రీకరగుణహారునకు త్ర, పాకరకోటీరునకుఁ గృపా కారునకున్
గోకర్ణవిహారునకు ధ, రాకర్ణాలయ పరంపరాహారునకున్.

క. శ్రుతిమారజననవపలం, కృతి పౌనఃపున్యకుతుక కృత్యాంతునకున్
శ్రితభరణాయతకరుణా, యుతతరుణాబ్జసమనేత్రయుగళాంతునకున్

క. బృహదంబికాభిముఖ్యన, కమాకీశాభిఖ్యునకు మహామ్నాయ శిరో
గహనపరాసమానధురా, వహనవిరాజత్ప్రపంచ వక్త్రాఖ్యునకున్

క. ఆలేఖకీటకుల పరి, పాలనవీక్షునకు స్వీయపదపూజాశా
ర్దూలాయిత లీలాకృత, శైలాయిత ధేనుమానసపరీక్షునకున్

క. గుణికి గుణీభవదహికుల, మణికి మణీకృత్స్పర్ధాభిమాన్యకిరణికిన్
రణిత త్రిశూలమణికిన్, గిణికి స్థిణితాత్త శీర్షఘృణికిన్ ఘృణికిన్

క. భవజలధితరణతరణికిఁ, గవిహృదయాంబుజవికాశకారితరణికిన్
నవముఖఫల వితరణికిన్, వివిధాశివదార్థ భృత్యవిస్మృత రణికిన్

వ. అర్పితంబుగా నాయొనర్పం బూనిన పార్వతీపరిణయంబను మహాప్రబంధంబున
కుఁ గథాక్రమం బెట్టిదనిన.

చ. కలఁడు స్వకీయపాద కటకాంచితరత్ననికాయబింబితా
ఖిలసురసిద్ధకింపురుషకిన్నరయూథనిరంతరస్తుతో
జ్జ్వలతరధైర్యముఖ్యగుణశాలిమహోన్నతుఁ డాహిమాంబు శీ
తల సరసాంతరంగుఁడు నుదారవిభావుఁడు శైలరాజిలన్

సీ. వనచరణాయుధీవర్గ కులాయాండమతిగుప్త వైణవమాక్తికంబు
సమదశిఖావళస్తనితశంకాభవన్నటన గంధర్వ మృదంగరవము
శార్దూలపలమనీషాయోజితమునీంద్ర సలిలార్ద్రపిండిత శాటికంబు
మధుకరీకమలభ్రమచ్ఛాదితాస్యాభో వదనతటీలసద్వ్యజ్రబింబ
ముటజనిర్గ్రాహ్యకాంత జటిలరాడ్జటవిశేష, సంశయ స్పృష్ట శబరీకుచాంచలంబు
శైలమూర్ధన్య దివ్యదేశంబుఁ దలఁప, స్వర్గమన నేల యందుకు సాటి యగునె.

ఉ. మంచెను బోయ లెక్కి గవిమౌక్తికము ల్గొని విండ్ల సంజ ర్గా
యంచలనైన నండుఁ బ్రియలంచు సుధాంశుఁడు పట్ట జీవమే
తెంచిన చేతనాంగనను డిమ్మరియ ఖాతని వెంట నట్టుగా
తంచన నెట్లు చుక్కలకుఁ దారసమాఖ్యయగుం దలంపఁగన్.

ప్రథమాశ్వాసము.

చ. ఎలమొకవైనవానిఁ గొని పక్షులఁ బట్టితి ముందుఁ దెల్పు చెం
చుల నగి వారి గుబ్బెతలు జూటునసంబున బైఁట ఫ్రీల్చి చే
తులఁగొని పల్కె మోవి జిగితోఁపఁగఁ జేయుచుఁ బట్టుకొందురా
చిలుకల మీరటన్న నవి చేరునె యేమిగ నంచు సగ్గిరిన్.

చ. జరుగుడుబండల న్నిలిచి జజ్జున జాఱెడు వేల్పుబోగపుం
దరుణులఁ జూచి యజ్వలు వృథాకృతవీనమఖః పురాయటం
చరసి యపూర్వమా మనుపుమం చని చింత వహించుచుంద్రు కా
తరత నదట్ల యా స్వసురతాద్యఫలంబుల వేఁలుఁ గోరకే.

శా. ప్రాతర్వేళల యాయజూకతతి కేలం గొజ్జగుల్దింప ను
త్థాతోశీరపటీరసప్తదళసంఘాతంబుగా మంచు నీ
రేతరన్ దెలివాకఁ గ్రుంకి సరవశ్రేణీవరం బౌఝుష
వ్రాతంబు ల్మణుఁగంగఁ బైరు లెర గోరంగా బకోటాళిగన్.

ఉ. వేసవియందు రే యునికి వేఁటల మాఁప గన నెమ్మికంబులుం
డాసినఁబోక చంద్రుని పెఠాలునఁ బెన్బిగివింటి యుంటచే
నేసి సుధన్గొన న్గడుపు నిండిన బెజ్జము పచ్చి యుండచే
మూసెడుచోఁ గిరాతు లతి మూఢులు కందనుకొంద్రు తద్రుచిన్.

ఉ. ఇప్పుడు సైత మల్లగిరిశృంగ సమీపముఁ జేర సూర్యుఁ డె
ల్లప్పటికాంతి మాని వికృతాకృతి యా నపరాహ్ణశంభుతన్
గొప్పపులు ల్తనుం గనిన గుప్పునఁ దూఱునటంచుఁ దూఱు నా
యప్పరమేశుపైని నతఁడాగిరిఁగేలన జింక యుండఁగన్.

శా. జ్యోతిష్టోమము స్వర్గకాముఁడు యజించుంగాత యన్లే శ్రుతి
వ్రాతంబు ల్పలికేని స్వర్గమన నూర్ధ్వస్థాన మా సౌఖ్యదం
బో తీర్చుండగు రెండుతీరులగుణంబు ల్గాన మే మచ్చర
లాస్మతోఁగూడ సుర ల్గనంబడరు సుమ్మిండ్రార్యులే యగ్గిరిన్.

మ. అలరుం బ్రాయపుఁజెంచెత ల్పొదల వేఁటాడంగ మోటాపిడన్
దళము ల్గాలినివిచ్చు నుద్దవిడి నిద్రాసిబ్బెపుంగబ్బి గు
బ్బలు కుంభంబులు రోమరాజి కరమై భద్రేభతం దెల్పఁ జెం
చులు వింట్లెత్తినఁ గానుచాయులన నచ్చోఁగంద్రనాఖేటతన్.

మ. తలిరుంబ్రాయపువాలుగంట్లు తమచెంతన్నిల్వ నక్కొండకో
యలు మిన్నాకను మీనువేఁటలకుడాయ న్వాలునేత్రంబు లా
సలిలంబందునఁ దోఁప వాలుగలుగా శంకించి గల్లంచుఁ బూ
సలు మోయ న్వలవైచి యీడ్చియుఁ బదాశన్వోదు రంతర్గతిన్.

వ. మఱియు నసమసమదోర్దండ వేదండశుండాదండతండసముత్క్షిప్తశీకరాసారంబు
ఘూర్ణింపుఁదిత్తులం బడుపన్నీటి చినుకులదినుసునం జెలంగ నఖర్వబలగర్వ సర్వ
స్వఘూర్వహ దవార్వ విమతవిషాణకోటికోటీవిఘర్షణ జనితతటీభవపటీరవిటపి
విటపరజఃపటలంబులు ముందుముందుగ నందందుఁ జల్లు గంధవాహ్లయందంబు
నొందఁ గపికరనికర పరికంపిత శాఖిశాఖాంచలగళితమధుచ్ఛత్రనిస్సరత్సర్వతో
వ్యాపి మక్షికాపుంజదంశనపలాయమాన చమరీసముద్ధూత వాలజాలంబులు చామ
రంబులై మీఱఁ వనయధీశ్వరత్వంబుం బ్రకటించుచు భిల్లచయభల్ల భయసము
ద్వేల్లద్భల్లూక మల్లకులతనూరుహచ్ఛటాచ్ఛవిచ్ఛద్మదుర్జయ జరఠాంధకార ప
రంపరలకలికి తనుశరణంబు సొచ్చినరవికిరణంబుల తెఱంగున నిష్కుహావినిష్క్రమ
త్ప్రదాకుస్ఫటారత్నంబులు వెలుంగఁ బవనుండు తొలుత నొక్కపుత్రునిచేత వా
త్సమనామధేయుల నలియించియు నిప్పుడు మాపైఁదాఁకి యొక పుత్రునిచేత న
డంపందలంచె నని కీచకమ్ములు మధుకరవితతికృత వివరముఖ జనితఘీంకారకైతవ
మ్మున మొఱలిడుచుఁ దజ్జనకునికిఁ దెలుపంబోవు విధమ్మున నభ్రంకషాగ్రంబులై
వెలయఁ గాంచనశైలంబు కన్యకనొసంగ భీతిపుట్టింపం దలంచి పారదభస్మంబుఁ
గూర్చెనో తెఱంగున దవదహనశిఖాలీఢగవయకాసర కరీష రాసులు చూపట్ట నితు
రగోక్షురాదులు తనలోనఁ గలుగు కతంబునఁ గలుగు ధాతువృద్ధి యిదియే యన్న
ట్లు నానావిధవర్ణంబు లగుగైరికాదులు చెలంగఁ బరస్పరకలహాయత్త మత్తగజచరణ
విన్యాసదళితపరిపాకగళితభల్లాతకీపరిచ్యుత రసధునీకల్లోల శీకరధురీణంబులగు
వాతపోతంబులు వినరుకతంబున మేనులుబ్బెనో యన మాదిపేలికల వితంబున నీ
రుతిత్తుల పోలికి నెముకలు మఱుంగఁ గండలువెట్టి యీఁగ వాలిన జాఱిపడఁదగిన
నిగనిగయనెడి జింకలేడిదుప్పి మనుబిళ్ళందందు సంచరింపఁ జంద్రునిమేనికార్శ్యంబుఁ
గని కుందు రోహిణీపరిభృతులు మూలికలకై వచ్చిపోవు తెఱంగునఁ గనక కమలా
కర మృణాల ఖండకాండ సమంచిత చంచూపుటంబులై మింటి కెగయు రాయం
చకొదమలు గనుపింప భావికన్యాదానంబున వరభూషణంబులకై నియోగించెనన
ముత్తలకై రసాతలం బంటు ధరణి వ్రయ్యలుగఁ జేయు నతిభయదదంష్ట్రిక

రాళ్ళ ఘోరాభీషణంబు లగు గ్రామిడిగాండ్రు దిరుగ నాగాలాపసమాయాతజలదవ్రా
తసవనహోమధూమస్తోమ యోగానభిజ్ఞ నిజమతస్థాపకయాయజూకగంధర్వకామినీవా
రవాదానుమాన దూషకతాబీజాయిత సరఘాపలాయనకేకినటన సదనత్తాభవత్కాచాక
చిప్రధన శకలీకృతపదాహతి లుత్థారా పిఠరవల్లకీతుంబులం గనుపట్టు శబరశబరీప్ర
కాండ చండాలవల్లకీజనిత గుండక్రియాప్రపీకృత కురువిందబృంద నీలజాలహారవార
ములం బోరంగు జలపూరంబులనవీనవేణీత్రయంబుగా నెంచి తన కొసంగన్వేఁడి
మ్రొక్కిఁవలగొన్న సముద్రములరీతి నసూర్యంపశ్యాపాణింధమాంతః పథంబు లగు న
భ్రంలిహానోకహగహనంబులు చెలంగ నిశ్చలాంగుండై నిరంతరశివధ్యానంబు సేయు
కతనఁబొడము నానంద బాష్పములకై వడి నిర్ఝరములు ప్రవహింప నవ్యుత్పన్నతా
దోషపరిహారంబు సేయుటకు సకలశ్రుతిస్మృతి పురాణేతిహాస శాస్త్రములనంతలు
చెప్పుకొను రీతిని మునిజనకథితతత్ప్రతిధ్వనులు విలసిల్ల సౌభరివలె వంశాభివృద్ధిని జెంది
శరత్కాలంబు పోలికె సితాభ్రసంఛన్నహరిదంతరత్వంబునుగాంచి విటునిపోలికఁ
గాంతారాగమగ్నత శోభిల్లి ధరాధరకోటీగణేయ రాజమార్తాండత్వమున భ్రాజిల్లి
యు నధరాధర కోటీగణేయ రాజమార్తాండత్వంబున భ్రాజిల్లుచు వనీభరణకార్యధు
ర్యబహులతాంచనాలంబులఁ జేజరిల్లుచు నతండు విలసిల్లె నంత.

చ. అతనికులాచలత్వము మహర్షిగణోక్తనవద్యయాగశా
ప్రతిరవతచ్ఛణత్వము స్థిరత్వము ద్వీపివృకోల్లసన్నిశం
బతఁగని మేనకాఖ్యను విభాసిలు కన్యక స్వర్ణభూమిభృ
త్ప్రుత వరియింప నాతఁడల శోభనగాత్రిని గూడ నిచ్చలున్.

చ. మెఱుఁగిడునట్లు తానె జిగి మించి తళుక్కను నట్టి కెంపుటా
చఱులఁ బొరంగి చల్వవెదచల్లెడు నొజ్జగినీటియేటి గ
ట్టురవిరి మొగ్గజాజి పొదలందలి కెందలిరాకు పాన్పులన్
స్మరపరతంత్రభావకృతసౌఖ్య మహాంబుధి నోలలాడుచున్.

సీ. మొల్లపూవులు శివపూజ కెత్తెదమను మునుల కించుక బిల్వవనముఁ జూపుఁ
గస్తూరివీణెలఁ గానుకగాఁ దెచ్చు కోయకు జీతంబు గొప్ప చేయు
బకదారి గూకీలఁబట్టి తీర్చినతుట్టె యరితి కానికిఁ గంటసరు లొసంగు
హెచ్చుచీరలఁ గన్న నింటికిఁ బంపించి వెనుక వర్తకుఁ డాదు వెల యొసంగు
రాయసముల్కలు సరికమల్కరాయ తగదు, విశ్వకర్మకటం చన వినక మీఱుఁ
బదుకయిలు కట్టుఁ డంచని బలుపుచాటుఁ, బ్రథమికకామినీభోగపరత నతఁడు.

ఉ. కోడెమరంధ్రుఁ బ్రాయమునఁ గొంకుకొసళ్లును లేక మేనక
న్వీడని కౌఁగిలింతలుగ వేమఱు నామరుకేళిఁ గూడుచు
న్వేడుక లెన్నియో యనుభవించెను గాంచెను జిత్తసౌఖ్యమా
జాడను గొన్నినాళ్లు చన శాంతమనస్కతఁ జెందె మెల్లఁగన్.

గీ. ఆశ్రమంబున మునివరు లాడుకొనఁగ, సందెలని జపము లంచని సవనములని
నియమనిష్ఠల నందుపై నేర్చుకొనియె, సరియె హరువుమత్తు వేళలఁ జిక్కఁబడునె.

గీ. కర్మములు చిత్తశుద్ధికిఁ గారణంబు, కాన మదిలోనఁ దాన విజ్ఞాన మొదవఁ
బంచవర్ణిని బలనతిబలను జపము, వదుపుడిసముల నొకటతానంబు గోరి.

చ. అతఁడు సజానియై కనియె నామరలోకపురీమతల్లి కా
ప్రతిఫలితాంతరాళబహిరంచితశుష్కజలావలోకశం
కితపరిఘావృతైకపురహేతుభవన్మయవిదుప్రతిక్రియా
మతికృవతిప్రబుష్టయతిమానసమై తగుమానసంబునన్.

క. కనుఁగొన నక్కాసారము, మనమున కానంద మొసఁగె మహీధరమణికి
వనమట్టమునకు నొసఁగం, జనదా మానసత నొక్కజాతె తలంపన్.

గీ. తత్సరోవరపై చిత్రి తరహ పొగడ, ద్విజవరతఁ గాంచి పరిశుద్ధదేహత యును
బరమహంసాళి చెలఁగు నప్పారమునను, నీరమునసైత మాకీతి నే చెలంగు.

ఉ. అంచలుజూచి నెమ్మదిని నళ్కొకయింతయులేక తేంట్లు జా
మ్మంచనితూఱఁ దేంట్లఁగని యాకక యంచలుఁ బొఱఁ జూచి యో
జించితి హేతువు న్నితకు లేకయ మేఘమితో భ్రమంబె కా
వంచని వేఱె చెప్పఁగలయాతని కేవెలబంటి నయ్యదన్.

సీ. కాంచనీపేషణాగతమహాగః పాత్రిస్తనిష్ఠకవన్యమునిప్రజంబు
ఘుశితి చక్రగ్రానాసంభృతికార్యార్థ చాళికరొక్లృప్త శూరగణము
కంచుకనంజాతకాదిమార్జనమిథస్పర్థాదుగంధ శాధ్వరిచయంబు
హస్తావలంబనాయాతకిన్నర జనిస్తవపచో మధురగంధర్వబృంద
మతిమృదుళవాతనూతనేలాగ్రిపతన, దూమకమహర్షిమూర్ఖ్యమిథోవిచార
వసిష్ఠకోకరాభిఘాతఖేచరసమూహ, మన్నరలగుంపు విహరించు నక్కొలనున.

[illegible]. కటు నక [illegible] రోమఖపదాక్షికరాశి నీటఁ దోఁపఁగా
జటిలులు నిశ్వ్యకరచ్ఛాయలు [illegible] సరోరుహా

చ్చటయని యెత్త వారు నగి జూడను మేనులఁ ద్రిప్పవేణు ల
చ్చటఁ గనుపట్టె భోగులనుశంకను బాఱుదు రక్కొలంకునన్.

ఉ. జక్కవలంచు నొక్క చెలిచన్నుల నొక్కె తెపట్టె నాచు తీఁ
గెక్కడఁ బడ్డదంచు నలయింతియు నచ్చెలి యూరుఁ ద్రోయ మే
ల్చొక్క మటంచు నివ్వరికి సొట్టనలాడుచు నొత్తు వారి బ
ల్పిక్కలఁ జూచి హా మొసలి పిల్లలటం చని పాఱు నచ్చటన్.

చ. అమరపురీ తుషారకిరణాస్యలు గట్టుల నూతసంహితా
ర్థము వివరించు పెద్దలకుఁ దామరసమ్ములఁ బుస్తకార్చకై
యమరవటం చమర్చిరి నిజాత్ముల చేతనె యక్కొలంకున
న్నైమక ముఖప్రభన్ గలుగునే యవియన్నియు మొగ్గలైచనున్

చ. ఇరువదియేడు నాళ్లకొక యింతయె కల్గు వరాధరామృతం
బరుదుగ నాఁడు కొన్నచవి యంతట మానునె యంచుదోషవి
స్ఫురణసమాత్తతద్గుణముఁ జూడక డిగ్గినతారలో యన
న్సరసిజపత్రితోయకణసంతతి యచ్చట నిచ్చలుం దగున్.

చ. కలువలఱేనిజాతిపనిగట్టులు వేలుపుబోంట్లమోము ని
గ్గులఁ గరఁగంగ నక్కొలను గుప్పున నిండినఁ గ్రింది మెట్లలో
నిలచి తపంబు చేసెడు మునీంద్రుల పూరకరీతిఁ జూప నీ
ర్తులలకు నెక్కఁ దద్దళశతారమహాంబుజవృద్ధికో యనన్.

మ. సరసీజమ్ములను జంద్రబింబముఁ బయస్సంభూతిచే వచ్చు సో
దరతన్ స్త్రీజనతాముఖోపమితి విత్తార్థంబుగాఁ బోర న
త్తెరగ లాన్నప్పుగఁ దండ్రి వచ్చి చనురీతిం దాఁకు నన్యోన్య మ
త్తరుణుల్ హాండెలఁ జల్లు తజ్జలము వక్త్రాబ్జాంతరాళంబునన్.

వ. మఱియును దివ్యసరోవరామృతసంయోగమాత్రజాత చైతన్యరాకానిశాకర ప్రతిబిం
బంబులఁ దదవయవ విశేషంబులుగా నెంచి యనేకరూపంబులు దాల్చి పైకొనినవ
మ్ములఁ దారలు గేలిసేయుచున్న వని దృష్టిదుమ్ములఁ జల్లు నిశాధిదేవతాసహస్రమ్ము
ల రీతిని వెండితట్టలవలెం గండ యుబ్బి మీఱియుండు పుండరీకషండంబుల వలిగా
లిచేతఁ బొదలనుండి మెండుగాఁబడు బొండుమల్లియల కదరి ఝుంకారములు సే
యుచు నుద్ధూతపరాగములుగా నెగయు మధుకరీపుంజములు దనర గమలకహ్లారప్ర
ముఖ నిఖిలకుసుమ వినర సరీసరన్మరందబృందములఁ బొట్టలునిండఁ గొని యట్టిట్టుఁ


గవల నేరక మెట్టకేలకు గట్టుతోఁపులం జేసినప్రౌఢాంగనల సంగీతభంగీతరంగిత
సుధాబిందుసందోహాకలితక్షేత్ర వాలిమేఁత సవతు లగుముద్ధల కొప్పులపయిం గక్కిం
చిన పికి నేమనఁజాలక తత్సుతులఁ గేలం బట్టుకొని సెరదో్రయ మునిచిరంటినినివ
గాంబుల మందు లడుగఁ గనుగేఁటి విష్ణుపత్రంబు లనిచెప్పి యిచ్చిన లక్షితలక్షణం
బెలియఁజాలక గ్రంథములఁ జూచు కిన్నరులు కనుపట్ట విరహివిరహిణీనివహంబు
మన్నహోరవంబునం దలంప మహోశనిస్వరూపంబులన రాజీవంబు లర్థాంతరన్యాతిఁ
నీలాంగతం గాంచి స్వబంధు పుత్రులని యాదరింప నారాయణుండు తదా్రశ
ప్రియసీజన్మస్థానం బగుటఁ దన్నిరాకరణంబు చేయఁ బ్రథమావతారంబున విస్త
రించెనన గండుగండె లొండెంటిపైఁ దాఁకి తళుకుతళుక్కున నుప్పరం బంటి వెడల
గ్రలంబనికురంబమున జంబూఫలంబని చేరు తటీవనకీరమ్ముల ప్రతిచ్ఛాయ లనఁ
గేరు నెత్తమ్మిచిగురుటాకుల సకలసరసిజాకరమ్ముల జయింప మరకతకవచంబు దొ
డిగిన ట్లొప్ప నడరి తీరభూమిదేవతలు శైవలజలజకువలయాదులు కచవదన నయనా
ములుగా వచ్చి నమస్కరించి డోకారంబు సౌచ్చువితంబున సురవనితాసహస్రంబు
ప్రణామపూర్వకంబుగా మజ్జనమునాచరింప సరోరుహమ్ములు తమ్ముఁజేరు మధుప
మ్ముల మాలిన్యంబుఁ దొరంగించి దివ్యతేజంబు లాసంగె నన మకరందచిక్కణప
రాగంబు లంటించి విడువఁ గమలనామావిశేషంబును దజ్జనకమ్ము నగుజలమ్ము త
నకుఁ దేజస్సంపాదక మని మజ్జనమ్ము సేయు నచ్చరలహరిద్రాచూర్ణద్విగుణీకృతధగ
ద్ధగత్తనుమచినిచయమ్మును దనమ్మనప్రవృద్ధమాన శిరస్సరూరూఢ కామాంధకార
పారంపరీ బహిర్నిస్సరణం బనఁ దడినార్ప ముడిపిడ్వ నడుగులంబడు గొప్పకొప్పు
లకప్పును దవ్వయవిలోకన జనితానురాగులగు మానుల నవ్రాఘ్రాతవీటిగంధములై సు
రతయాచ్ఞాబహిర్నిర్గతంబు లగుచు జలానయనయోగ్యంబు లని తుంబికలపైరునిడఁ
వద్విజంబుల నుంచుకొన్న తెఱంగున మీఱుదంతముల చకచకద్యుతులును గలసి మె
లసి తిమిరాతపకౌముదీభ్రాంతినింజేయ స్థితివలాడున విచికిత్సాంకురిత చిత్తమ్ములగు
జక్కవమొత్తమ్ములు పెంటులకుఁ దెలియనీయక మయిమఱుంగు లిడి కమిచినదిగా
క దిగులునంగొనక ముక్కులనెచిక్కఁబట్టి చిఱుమీల మెసవించి చెంగలువమొగ్గచాఁ
టుగామపవనంబుఁ జెందఁగోర వెఱపువారింప మిత్రుండ నేకరూపంబుల వచ్చిన తెఱ
గునఁ బిశంగజటాభారమండిత శిరస్కులును దివ్యతేజఃపుంజమ్ములు నగుబ్రహ్మ
షిఁగావరులు జాతమ్ము నకై తీరమ్ముల నధివసింప మజ్జనకృతసారసవనామోదిదేవతా
పం బయు నమజ్జనకృతసారసవనామోదిదేవతాపంబై ఘనాశానిష్కాసితనీలకంఠ

శైవాలియయ్యె నఘనాశానిష్కారితనీలకంఠశైవాలియై శ్రాంతత ఘనోదక రాగ
సమృద్ధిమత్తానుగతకూలవనజాతవసతిసముద్దీపితాతను మహోదారవికతిధురాశ్రమి తీ
ర్థారణ్యాపరమహంసభాసమానంబై భ్రామ్యమాణసతీలసత్తీర్థారణ్యాశ్రమిపరమహంస
విరాజమానంబై భాలిల్లునంత.

మ. హవకృద్దక్షవచస్ఫుటీకృతదృగంతారుణ్య తారుణ్యమా
త్రివయస్కాద్రివరస్త్ర్యపత్యకృత చిత్తారోప తారోపనా
థవిభూషా మమకారకృత్స్రుత వివాదామోద దామోదర
స్తవసంతోషసమర్థనాపన విధాసాహ్యాంగ సాహ్యాంగదా.

మాలిని. ఘటీభవమునీంద్రప్రాత్కమల మధ్యసంయోజితా
కటీతటవిధాన వత్కరటిచర్మవిభ్రాజితా
స్ఫుటీకృతకృపాణకాద్భుతగుణైక దాసానిశా
విటీకృతశరీరితా విభృతలోకజీవద్దశా.

గద్యము. ఇది శ్రీమద్బ్రహన్నాయికా కృపాకటాక్ష సంప్రాప్త నిత్యమహాసామ్రాజ్య ధుర్య సర్వమహీపాలస్తూయమాన శౌర్యౌదార్య గాంభీర్య శోణాయమాన దృక్కోణ విలోకనమాత్రహస్తగతసామంతదుర్గ నిరంతరపూజాసంతోషితభర్గ కోటిసమాఖ్యాసమాఖ్యాత సత్కులకలశపయోనిధిరాకానిశాశశాంక ఘంటికా తురగకరవాలదామశార్దూలకృత్తిపల్యయనహయసింహాస్య కటకనీలాసపత్రి హనుమధ్వజ మకరకేతన దివాదీపికా నిజాంపాంగనవవిధ భేరికాది నిఖిలబిరుదాంక వాత్స్యాయనాది వేదాంతపర్యంత నిఖిల తంత్ర నిర్మితగ్రంథ సకృచ్ఛ్రవణవిదిత మహాకవిప్రబంధ నూతనతంత్రకరణసామర్థ్య నిరంకుశ ప్రతిభావిభాసుర బహుళాగ్రహార ప్రతిష్ఠాసంతోషితభూసుర కులక్రమాయాతసాహితీవిద్యానవద్య సకలసమ్మత నిజబిరుదపద్య దక్షిణాస్య సంసేవనాజీవన్ముక్తాయమాన శ్రీవిజయరఘునాథ గర్భశుక్తిముక్తాయమాన మహోద్దండకవివిధేయ శ్రీరాయరఘునాథ తొండమాన్ మహీపాల నామధేయ ప్రణీతంబైన పార్వతీపరిణయంబను మహాప్రబంధమునందుఁ బ్రథమాశ్వాసము.



పార్వతీపరిణయము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీముఖ్యహాసంభావ్యా, త్తామరసమిళింద పోషితామర బృందా
ధీమత్త్రిపురారికర, క్షోమార్ధవ్యాఘ్రముఖదాళ గోకర్ణేశా!

గీ. అనఘరంపుగు గిరివరుం డతివఁ జూచి, యింతికనుఁగొంటె యిచ్చటి వింత లనిన
నౌను గనుఁగొంటిఁ జాద్రిద్ధయ్యో నాహ్నికంబు, జలుపుఁడని తాను జెలులు మజ్జనము గోర.

సీ. అవిరి విప్పకుమనూ లాగఁజూచు లగుళ్ల గబ్బిగుబ్బలను జక్కవలటంచుఁ
జోడపుఁజూడకుమనూ మూఁగుఁ దేఁటులగుంపు తళుకైన మోము నెత్తమ్మి యటంచుఁ
గేలమ్మ యుంగిడుమనూ కెరలు రాచిల్కలు బమ్మంచు మోవి బింబం బటంచుఁ

* * * * *

తీరవనముల నవియెల్లఁ దిరుగు సుద్ది, తెలియక పరాకుసేతురే కలికి యనిన
నమ్మ చెల్లయటంచు నాయతివ డాయ, గిరివరేణ్యుఁడు పత్ని కెంగేలు పట్టి.

గీ. కొంగు ముళ్లను వైవంగఁ గొంకి కొంకి, చిఱునగవు మోమునందునఁ జెంగలింప
నిదియు నొకశాస్త్రమా యనునింతితోడ, స్నానమును జేసి ధౌతవస్త్రములు దాల్చి.

చ. కపురపుఁ దళ్కు దువ్వల సగంబున కెక్కువగానె గూర్చి గం
ధపొడి వితానఁ దావులు కవంబడఁ జేర్చిన నర్యభస్మ మ
చ్చపుజిగిదోఁపఁ బుండ్రములు శాస్త్రము తప్పఁగనీక మేనయర్
ద్విపవరయాన చెక్కులను నీడలు జూచుచుఁ దీర్చి వెంబడిన్.

గీ. ఆహ్నికము దీర్చి కస్తూరికాదివస్తు, పరిమళిత పంచకాఖ్యాస్య పద్మఁ డగుచు
శైవపంచాక్షరిని ముందు జపము చేసి, వెన్క శ్రీవిద్యజపియించు వేళయందు.

ఉ. శైవలవల్లి కావికచసారసనీలసరోజచక్రికా
రామ్రవయవాఢ్యనిమ్నలుపమానసపద్మిని నీరుమోచిన
ట్లావిలసిల్ల గర్భకమలంబును బోలినకల్వలో మధు
సారవము నమ్మనీరనెదు జాడను జూపక చూచుచున్నెడన్.

క. తళుకుఁ దళుక్కున నొక్క ప్రభ, విలసిల్లం జూచి యేమి వింత యటంచుం
దలఁపఁగ నది యొక సొంగళ, నళికాంబకభాగధేయమై తన రారెన్.

చ. కలువలఱేనివంకకళగట్టు కిరీటము కెంపుఛాయల
న్నిలు మని ముందుకెక్కు మెయి నిమ్మను వెన్నెలగాయు చిన్నిన
వ్వుల మొగముం గృపారసము వొంగు త్రినేత్రము లుద్ధకేలులుం
గలుగుట బాలరూప మని కాంచి మహాద్భుతకీలితోడుతన్.

వ. మేనకాహిమవంతులు నమోవాకముఖరిత దిగంతరాళంబుగాఁ బ్రణమిల్లి నుతియింప
బాలాంబ వారలంజూచి యజయగు నేను గుహాపాజనకుఁ గామించిన దక్షుండు యా
గంబు చేయునెడఁ బరమేశ్వరునియందుఁ గేవలజామాతృబుద్ధిని గౌరవంబుఁ దప్పిం
ప రుద్రావతారంబగు వీరభద్రుండు సాధ్వరంబుగా నతని మడియింపఁ దత్పుత
యను నపవాదంబుఁ బాపికొన దేహంబు విడిచి నిజరూపంబున భర్తకు నమస్కరిం
చి నన్నుఁ జేకొను మన మీకుఁ బుత్రికఁగానుండు మనె నేను మీహృదయవర్తిని
గావున వచ్చితినని నిజమాయ వారిఁగప్పిన మేనయుఁ దాఁగన్నశిశువనితలంచె, హి
మవంతుండును సహజంబని యుండె నయ్యవసరంబున.

సీ. కరసరోరుహాయోగీఘట్టనపరసిద్ధ కాన్మదనటనవదమరబృంద
కంతశోత్సాహినవ్యానయోగివతంసకధికప్రమోదరసాఢ్యసాంఖ్య
కద్యుహిధన్యావయమితివదత్సాధ్య కాహాతజయభేరికాశ్వనదన
కనోర్థ్యన్యలబ్ధసౌఖ్యప్రశ్నగంధర్వ కాస్ఫాలితన్వబాహాగ్రియత్న
మతిభయచలాచలీకృత దితిజహృదయ, మప్రమేయక నాద్యంద కభవ కతుల
కఖిలలోకైక జననికి నప్పుడొక్క, జనన మని కల్గ లోక మాశ్చర్యమొందె.

క. ప్రణవ స్వరూపిణి యెతగ, నణకువగఁ దదక్షరమ్ము లన్నియు నుండం
గణుతించి యంబకలమున, గణ ముమ యని యపుడు నామకరణము చేసెన్.

ఉ. దక్షుఁ డటన్న నామ మయథార్థముగా నొకప్రాణి యుండఁ ద
ల్లక్షణ మించుకేనియుఁ దలంపక తత్సుతనైతి నాఁడు సన్
శిక్షితుఁ డయ్యె నీభటునిచేతను నామెయికోర్తు కావు ఫా
లాక్ష యటంచు వేడుకొననట్లనె యాబిడ కావు కావనెన్.

క. తానాడిన పల్కులలో, నేనాడును లోపమనుచు నెఱుఁగమినో నాఁ
దా నుంగా యనెనుగయన, నానది శివకాంక్ష యెప్పు డాత్మను గలిమిన్.

శా. రాజీవాక్షవిరించికోటిఁద్రుటికాలంబందుఁ గన్నట్టి య
త్తేజోరాశిని నన్నుఁ దొట్లనిడి రక్తిన్ మన పూవింటిరా
తేజీచందము దోఁప హెచ్చుస్వరముల్ త్రిస్థాయినంటందగన్

జోజో యటం చని పాడి యూఁప నిదురించుం బాలలీలార్థమై.

సీ. భాస్కరకోటిప్రభాశాలినికిఁ దాను బసుపుఁ బూయఁగఁ గల్గె మిసిమి యనుచు
నమృతాంశుశత సహస్రాతిశీతమునకుఁ దన చందనాదినిగల్గెఁ జల్వయనుచు
నఖిలచరాచరాహారదాత్రికిఁ దనపాలచేతను గల్గె బలుపటంచు
బ్రహ్మాదిసురసంఘభయహారిణికిఁ దనదృష్టిభూతినిగల్గెఁ దేజమనుచు
మఱిమఱియుఁ దద్విధాన మేమఱక నడుప, హరునివామాంగమిదిలాభమనుచు నెంచి
భక్తిమాత్రిక పరతంత్రభావయగుట, మేన వోటించి బ్రతుకుచు మెల్లమెల్ల.

క. బోరగిలి పొట్టజేరల, నేరిచి దోఁగాడి లేచి నిలుచుచుఁ బడుచున్
నేరమి వలెనే మేనక, కోరిక చిచ్చక్తి కొంత కొనసాగించెన్.

గీ. అఖిలవాగ్రూప యత్తత్త యనుచుఁ బలుక, ప్రియుని విడుమంచుఁ దాముద్దువెట్టి పెట్టి
దృష్టిదోషంబు కేళ్ళను దిగిచితనదు, కణతలను బాపువ్రేల్మెటికలను మేన.

శా. అంగజ్ఞాన పరీక్షకై చరణనాసాస్యాదు లేదేదియం
చుం గందోయి క్రమంబుగా నడుగుచో సూర్యేందులం జూప యు
త్సంగాలంకృతయైన యాశిశువు యాథార్థ్యోక్తి కా దంచుఁదాఁ
గౌంగేల్దట్టుక నవ్వు మేనక తదర్థజ్ఞయై ప్రాక్షిమన్

ఉ. దాఁగిలిమూఁతలాడుతఱిఁ దానొక కెంజిగురాకుజేబులేఁ
దీఁగపొద న్నిల న్నెమకి తెచ్చెద నం చొకతోడిచేడెరా
వాఁగతిఁ జూచిదేవి జలదాకృతిఁ దామగరూపుఁ గాంచహో
బాగోసియమ్మ యందు మగవాఁడని పాఱఁగఁ జేయునచ్చెలిన్.

సీ. చేతుల కణఁగవీ చెలువ చెక్కు లటంచు వెన్నెలకూనకు నన్నుఁ బిలుచు
నీవారధాన్యమీ నెలఁతకుమ్మ వటంచు గుజ్జనగూళ్ళన న్గూర్చు కొనరు
ముంగరముత్య మీముదిత కున్నదటంచుఁ బొన్నమొగ్గలు నన్ను ముట్టనీరు
అత్యరుణమ్ము లీయతివపాదములంచుఁ గోరంట నన్నింత కోయనీరు
పర్ణశాలల నుండెడి పడుచులనుచుఁ, గన్నులను నీరునించినఁ గానివారిఁ
గొట్టెదవ నటంచు మేనక కోపగింప, వలదు వలదని యకృపావార్ధి వేఁడు. 21

చ. సనకసనందనాది సురసంయము లొక్కెడ స్వేచ్ఛ మింటితో
వను జనభార్యతోడ హిమవంతుఁడు పూజలు సేయఁ గాంచి త
త్తనయ పదాంబుజమ్ములకుఁ దాము నమస్కృతిఁ జేయువారితో
డను గలహించు కోసము దలంచరు వీరని మేన మార్గతన్

సీ. కెంపుకోటికి స్వర్ణచేలంబుల నొసంగి పాటలాళులఁ దీసి మూరవైచెఁ
గోయ చేదెదఁ గెంపుకోడిగల నొసంగి గురిగింజలను దీసి నిరసమొనర్చె
బోయకల్పకకి భక్ష్యభోజ్యంబుల నొసంగి చెదలుపుంగుళ్ళఁ బోకిరఁ జేయు
వాకిరబోంట్లకుఁ జేకి కెంపు లొసంగి పిప్పిపిక చుట్టులఁ బెట్టిలోంచు
నిఖిలపూర్ణపదార్థంబు లెందు దొరకె, మాకు నిచ్చెదె యని సఖీజనులు వేఁడ
నేల యిత్తురో యని వెస్క నిడుము సేళ్ళ, భావిశబరీత్వవేషలోభమునఁ బోలె.
గీ. అంకె మఱకిరాతపుత్రితో మాననాఖ్య, రాజనర్యుఁ దురోజము ల్బబలునట్టి
కార్యములు వల్క బాల్యంబు కమ్మి తీసె, దుర్గములు లేక యెట్లొప్పు దొరతనంబు.
క. తనసఖులు ముక్తాకృతిఁ, గొన మెచ్చి పునర్భవాఖ్య కర్గొ గోపింపక్
గనఁబడు రసవర్ణము లన, మనె నరుణచ్ఛాయ లోకమాతపదమ్ముల్.
ఉ. కరనఖము ల్దశావతారదశకమ్మున శ్రీహరి కిచ్చురీతి రే
మాఱవు బలార! రేమి మొనఁగమా యని తజ్జనిక్రుద్గుణంబున
న్మెఱయఁగఁ జేయునట్లు తల నేరనిసిగ్గున మెండు వంప నం
తరమునఁ జేరి కాద్యుతులఁ దాలుచుఁ బాదనఖంబు లంబకుక్.
గీ. సుకృతులాకోటి సంసేవ్యమానముగను, గూఢవృత్తి నిబిలసిల్లు గుల్ఫయుగళి
తులలనుచు నామవిభ్రాంతిఁ గొలుపుతులల, కలుగుగుణముల మెలమెల్లఁ దెలియలేదె.
చ. తొలి నాకపాలికల్లు కేవి పతితోఁ బోలయల్క వహింప మొక్కఁగా
నలనాఁడుత్తమాంగగత యై చనువేలుప్రబేటిజాలునం
దలికనుతార్ధకంబులు పదమ్ములలో నమ్రతపరిపదమ్ములం
దలఁపున నిల్ప నానిఁ బరిపదంబులటందు రవే యెటాడినక్.
గీ. శివునిఁ జెనకినయట్టైన జీవ మొదవుఁ, దిరుగ నీచేత, బిరుదంబు లరిగె నేని
సిగ్గుపోయని మరుఁ డొప్పఁజెప్పి డాఁచు, స్వర్ణకాహళు లన దేవి జంఘ లమరు.
గీ. చిత్స్వరూపిణి సాంగతాసిద్ధిఁ గోరి, త్వరిత మగుటను దదుపమావస్తువుల్లనె
సంఘటించుచు వచ్చుచో జానువులకుఁ, గరిశిరములుంచె లేక స్నిగ్ధతను గమనె.
గీ. కదలిరాలే దటన్నను గదిమిదాఁటుఁ, గరము చుట్టుక పొమ్మన్నఁ దిరుగలేదు
ఏటియుపమానములు వీనికేటిమాన, మనినచో నంబకురులు పోల్పాడఁగోరు.
ఉ. పున్నమచందమామ సరిపోలిన మోమును దొండపండికి
న్నన్ని యవెట్టనేర్చు జిగివాతెఱ కెంజిగురాకు గట్టియం
చన్నపదంబు లున్న యవి యక్కజమేమి కడక్ నితంబసం

కన్న తల్లి యొక్క[illegible] నిల్చె పార్వతి యుం [illegible] దేవికిన్.

సీ. ఆవిశేకి [illegible] గణత్రికింపనుండగా [illegible] యుండె ననిరెః [illegible]
ఊర్ధ్వ [illegible] యుండగా నొకకేలి నతిమాత్రమై యుండె ననిరె నొకడు
పుట్టినంబంధాన [illegible] పాదమూప [illegible] ననిరెనొకడు
లేదు [illegible] కవు [illegible] బట్టి [illegible] నామాట [illegible] ననిరెనొకడు
అన్ని యు ననత్యమింతలె సంధ్యాతనూజ, [illegible]
[illegible] యొక [illegible] గొనుదన రెః, [illegible] యౌవనోదయపు వేళ.

క. స్మరదాయకృతమై, పురహరనక్షేత్రమధ్యమును [illegible]
[illegible] వాంఛియును, [illegible] రేఖ [illegible] రని పల్కెన్.

క. జవ్వనంబు గిరీశవశ్యంబుగ జేయ, గౌరి మరుగ [illegible] గుండమునను
హోమమును జేయ వెడలిన [illegible] పార్వతీదేవి [illegible] నపుడు.

సీ. [illegible] వలు [illegible] వనకుంభ వైచి నల్లని [illegible]
[illegible] గాంచి [illegible] కెంజిగురాకు [illegible]
[illegible] వానుకొని [illegible] యుండ [illegible] దన్ను [illegible]
[illegible] యుబికెను [illegible]
[illegible] యినైక, [illegible]
[illegible] యనగ, నఖిలజనికి [illegible] యథార్థమయ్యె.

క. [illegible] మంతియు, సేవివరింతు నని నడుమ నిలిచియుం [illegible]
[illegible], [illegible] నెపుడుంజను నే.

చ. పలుకులు [illegible] యనుభావము [illegible] మధ్యసీమయం
దలికజవాట [illegible] స్వధా
కలశము [illegible] వారినటు [illegible] యుండెడిచేతి నంబకు
[illegible] మణిమయమాలిక [illegible].

చ. కరియుఖసంస్మరించునెడ [illegible] జన్నులు చేపి క్షీరముల్
[illegible] నొత్తుకొను [illegible] లజ్జ నంబయే
[illegible] దని [illegible] గన్న [illegible]
[illegible] గంగ యుండు నని చెప్పగ [illegible] గాంచి యుండియున్.

గీ. జవ్వనము దేవి [illegible] మెల్ల, [illegible] కొసంగ [illegible]
[illegible] పట్టినది లేక యిట్లు కన్బడకయున్నె.

గీ. అంబకరములు పద్మము లందుఁ గోఁకె, నైన నక్తందివమ్ముల నెఱఁ గలదె
యందులకుఁ గారణం బేమి యరుణదీప్తి, యదినిరంతర మైయుండ నటులఁగాదె.

క. కరకమలమ్ముల దేవికి, నరుదా రాగాభివృద్ధి యలనఖహీరాం
కురము లిదిగలిగ వికాసము, స్ఫురితాదిని వాఁ జిన్నవడు దృక్శ్రుతులన్.

క. శంకరమహిషిగళం బది, శంకసుశోభాఢ్యంబుఁగాఁ జెలంగెడు సరియే
సంకుమవకలిత మయ్యును, సంకు మదం బడఁచునట్టి జాడలు గమనే.

గీ. సతులకు సుమంగలీత్వంబె చక్కఁదనము, తద్ధ్వజము సాధనద్ధసూత్రంబు తలఁప
తాళికింజను తద్ధేతుతను దలఁచిరొ, తత్సమత గద్దునకు జగన్మాత కొసఁగె

చ. తిలకుసుమంబు స్నేహాపుగతిఁ గనుపింప హాలాగ్రిమేను స
త్ఫలముల కైవడ నమభావము సుంచకదే ప్రియాళులన్
గలఁచి తోలంగఁజేయఁగల కాంచనకోశమునుం గ్రహించునే
కులగిరికన్యవాన తనకు న్సమ మంచని శ్రీలు లక్ష్యమే.

గీ. అంబ కెమ్మోమ్మవి వదనసుధాంశుబింబ, మాక్ష్య గురువని తత్సమాఖ్యైకదేశ
మర్త్యుకుని కిడె బింబాఖ్య యదియెటన్న, వర్ణములు చూడఁ దెలియఁగవచ్చు పుట్టు.

గీ. అంబిక కపాంగలబ్ధ శ్రీలక్షరాత్మ, కతనువెలయంగ భక్తభాగ్యానుమతిని
తెలిసియు జగత్తు తదాశ్రమములకు నెట్లు, కర్ణనామంబు లిడియెఁ దద్గతిని మఱచి.

చ. జలదహనమ్ప్రసిద్ధము ఝషంబు విసారమటంచు దూఱువా
ర్తలు వినియుం జకోరి సరి తానని స్వీయ విరూప మింతయున్
దెలియఁగవచ్చి పోరినను దేవి కనుంగవ యొప్పు దూరకే
తులయనఁ బక్షపాత మటుపోఁచునిడేల శ్రుతిజ్ఞకోటికిన్.

క. కామాక్షి గాన వారల, హేమాంభోజాతపీఠ మిదియో యనఁగా
మోము విలసిల్లు నంబకు, వామిఁదను భ్రమకరంబు లటులై చెలఁగెన్.

గీ. అంబరద నాళి హీరాదు లనఘములగు, దాడిమీబీజరాజితా నీడుకాదు
గాని సౌష్ఠవరీతిని గాక యున్న, ద్విజతసాధర్మ్య మది యెట్లు తీర నపుడు.

క. కచభామక ధారాధర, శుచిరసవర్ష ప్రదత్వసూచక మా నా
యచలసుతాభ్రూచాపము, రుచిరం బై యింద్రధనుత్వరూపము [illegible]ంచెన్.

ఉ. గంగహరోత్తమాంగగత కావున నిన్నమ త్సరియ్యవమ్మఁ గ్రొ
వంగ దెయన్న నయ్యసితవర్ణతరంగిణి నిత్యనో శిరః
ప్రాంగణమం దనన్ గచము బర్బరతం జెలఁగంగఁ గ్రొద్దుచే
రంగను వచ్చెనో యనఁ జెలంగు [illegible] దేవికిన్.

క. నక్కొనవనంబునఁ గాంచితిని, నెక్కడవారికిడని పాటి యీయందికను
జైక్కల కద్దం బనియెనొ, యక్కట యది వగను జిక్కియుండెఁ బదాళ్యక్.

గీ. తన్నుఁ గాంచినజనుల మిథ్యాభిశస్తి, దొలఁగఁ జేతిమ్యపరంపర కలుగ నెంచి
చంద్రనామంబు తిలకపుజాడఁ గాంచి, దేవినదు రత్యొ వల-చతుర్థి విధుండు.

గీ. అటుల నారూఢయౌవన యనేడుమాట, యంగసౌష్ఠవకలనచే నతిశయిల్లఁ
బితృజనాధీనయై సఖీవితతి కెల్ల, నాత్మవిద్యలఁ జూపు నయ్యాత్మవిద్య.

సీ. వేదవేదాంగము ల్వినిపించు నొకవేళ నొకవేళ శాస్త్రము లుగ్గడించు
మంత్రతంత్రములమర్మముఁ దెల్పు నొకవేళ నొకవేళ యోగముద్రిక ధరించు
శృంగారకావ్యము ల్జేయు నొక్కొకవేళ నొకవేళ స్మృతిరీతి నొప్పఁజెప్పు
సంగీతవిద్యల సాధించు నొకవేళ నొకవేళ లాస్యసూచకతఁ బూను
నింద్రజాలాదివిద్యల నెట్లొండు, నక్కజముగాఁగ గమకించు నొక్కవేళ
నఖిలవిద్యల కాదియైనట్టివిద్య, విద్యజాడను మనువారివిద్య విద్య.

వ. అనమయంబున.

సీ. మాత్సర్యవిరహితమానసుం జేలాగు దాయు ల్బంచమమార్గంబుఁ దెలిపె
నమరేంద్రసింహాసనాసీనుఁ జేలీల స్వరవివేకసూత్ర సాగఁ దేపెఁ
బరిహృతలౌకికవ్యాపారుఁ జేరీతి గ్రాసు కార్యప్రవర్తకతఁ బూనె
నమృతరసాస్వాది యగుమాని యేగతి విశ్వతమమాత్ర్యదకముఁ జూపె
ననఁగ వేలుపుజడదారి పోయి గోరి
వీణఁ బట్టిన తాలాల వినెడిలీలఁ
గన్ను లరమోడ్చుకొనఁగ మార్గమునఁ జన్నఁగఁ
గాంచె నెయి పోఁకఁ గా నాని గట్టుఁజేని.

గీ. అంత సామాశివర్యువ కచలవర్యుఁ, డధికభక్తిని గుశలంబు లడిగి నెక్కి
యర్ఘ్యపాద్యాదుల నొసంగి యతులదివ్య, మణిమయోన్నతపీఠ మమర్చి నిలి.

క. సామీ వచ్చినకార్యం, బేమీ రమ్మన్న రాని స్మృతిమాత్రములో
నేమా చెంతకు స్వామియె, సామికృతం బయ్యె మాకు శ్రీమహాకతనక్.

వ. అని విని నవ్వి యమ్మునికులాగ్రణి యేటిది పల్కు మాదృశు
ల్నను వరిపోల నేర రవనీధరలోకవిభోమదోద్భవ
... నమ పారార్థభాగము గదా యిటు నీకది తెల్ప వచ్చితిక్
... చెండనమ్ము శుభమన్నని సాగ నగేంద్రుఁ డంతటక్.

క. మనపార్వతి యంబిక యట, మును మే తెలిసియును మఱచిపోయిన దెట్లో
వినికయ్యె నిపుడు నారద, మునిచేతను వింటె మరలఁ బూర్ణేందుముఖీ.
గీ. అనుచు మేనకతోఁ బల్కి నమ్మ చెల్ల, శిశువనుచు నెంచుకొనుచుంటి నేఁగివచ్చె
నప్పుడేలోఁచె నిది వింత యనుచు మదికి, వారు వేఁ గన్న బాలకు మమత దోఁచె.
గీ. నగరిసొమ్ములను నిండుంచఁ దగదు మనకు, నతనిఁ జేర్చి మెట్టించను నతినిఁ జూచి
యిదిగదా కాదు మదితలకెట్లు తెలియుఁ, గార్యభా[illegible] గదిమియతేఁడు.
సీ. అంతకాంతకుఁ డన్న నఖినుతి చేసెద నచలత్వ మేగు కార్యంబు వినను
ధనదమిత్రుం డన్న దండంబు వెట్టెద ధరణీభృత్త్వం బేగుదారి వినను
చంద్రశేఖరుఁ డన్న సన్నుతుల్జేసెద గౌరవం బేగుసంగతులు వినను
అహిభూషణుం డన్న నర్చ గావించెద సర్వభూషణ మేగుయుక్తి వినను
అంబ మత్సుత యైయుండ నతఁ డిపుడు, [illegible] దెచ్చి యిచ్చినే పలుకులేల
ప్రాణధనసర్వసర్వస్వశ్యాశ యనుచుఁ, బలుకులోకిమ తక్కిరిక్తిఁ బలుకవలదె.
క. అన విని యవ్వనితామణి, నవబోధములకెల్లఁ దెలియునా యాకార్యా
లని నిక్కము దెల్సితి వని, కొనియాడుచు మాటలాడుకొను నద్రేశక.
సీ. సనకాదియోగీంద్రజయజయశబ్దఘుంఘుమదార్కృటీక దిక్కటపటలి
ద్రాక్ష్వరోనిస్సరత్ప్రమథాధినాథనిర్వాకశఖడ్గప్రభాండదీతనఘము
తండుహస్తాగ్రధృతస్వర్ణవేత్రనిర్దళితదైవతసంఘ దత్తసరణి
యనుయాయి చండీశ్వరాదిదానచ్ఛటాశ్వాసమానతఘాతజలధరంబు
గాను శాంతరసంబు సాకారమైన, తీరు కారుణ్యరసము మూర్తిభవించు
నటులఁ బరమేశ్వరుండు హిమాద్రితటముఁ, జేరఁగాఁ వచ్చెలోకమ్ముల్ శ్రీలవొచ్చె.
గీ. వచ్చికల్యాణమయభూమిఁ బద్మనియును, దేవజీవనదాయిగాఁ దేజరిల్లు
నట్టిసంతానరీతియు నందుఁ జూచి, తపమునకుఁ బూచ్చె నేమిచిత్రమున్నగోరె!
చ. తపమును జేయనేల ఫలదాత యెవం డలవానికెందుకో
నెపమిది యంచుఁ గన్గొనఁగ వేరదు లోక నుదుండనిమ్మ నే
రపుగలవానికార్యము తెలుంగఁ దరంబె నిజాత్మ వేఁడివే
లుపు మును ముండఁగాఁ జిదుకులున్నయువైచుచునుండె మానియై.
సీ. బొమిషికల్జిరాడఁబోవిడ్చి చెమటాఱఁ జలిగాలి కెదురుగా నిలుచువారు
పెలదుళ్లఁ దెలినీటి చలువచేత శరీరంబు లడఁగంగఁ బడి యీఁదులాడువారుఁ
గొండమల్లెలు చెంతనుండ కొమ్మలు గోసి నిగలఁ దుఱా లంటఁ జెక్కువారుఁ,

జిక్కట్లఁ జుట్టిన చిన్నెలపైఁ గుట్టుపాతుటాకులు వైచితూఁగువారుఁ
ఘటఘటలమదపుఘుండల నొరయఁబడిఁ, చందనరజంబు శైలేయసహితముగను
బూసి నెత్తావి గొని కనులోర్చువారుఁ, గాఁ బ్రమథవాహులానఁ దిక్కటితెఁగోన ౭౦

సీ. పరిమథాధినాథులు ఫలపరంపర దాఁచి వాయించి బోఁదోలువానరముల
సిద్ధులు వెదురుబల్చిట్టెలఁ గొలుచుకై చీకాకుపడఁజేయు నేకలములు
భూతాదిజాతులు పుట్టఁ ఖేనియలకై భయముకల్పించిన భల్లుకములు
మునిచంద్రములు కందమూలమ్ములనుకొనఁ జేరనీయక తిట్టు చెంచుగుంపు
పాఱ నే మరి గిరి జూడఁ బవరిమసఁ, వాయు నడికాసుముల తోలిపాలె మదిగో
మనచతికి వచ్చి దిగె నని మంతలింపఁ, బ్రమథభయభక్తివశత సంభ్రమముఁబూని.

గీ. దేవకోకన్యయాపాకమేహిశిఖరి, మనుచు సకుటుంబముగ వాతెఁ డభవుఁ జేరి.
పాదపద్మములకు మ్రొక్కిపరిస్తుతించి, యర్ఘ్యపాద్యాదుల నొసంగి యధికభక్తి.

శా. వేదాంతమ్ములు తెల్పలే వనుచు నిర్వేదంబునుం జెందు నీ
పాదాంభోజమహాత్మ్యమన్యులకుఁ దా స్వల్పంగ శక్యంబె నా
మీఁద నీ కృప పారనంబు మదిఁ గల్మిన్ రాఁగ దర్శించితి
నో కారుణ్యనిధి నోలలాడితిని మున్నుం బోరివచే యీశ్వరా.

గీ. పారిచుచుండఁ దిరుగఁ బ్రోవు మం చనుపల్కు, వింతయనఁగవలదు వినుఁడు సర్వ
భూతమయుఁడు గాసిపొందిన భూతము, ల్గాసిపడకయుండఁ గలనె యీశ.

క. కావున నే తెగోఁజులుఁ, గావు మనం జూడ నేను గన్నది యింతే
యీవనిత దీనిఁబూజల, కీవనిపట్రాదు లెత్తి యిమ్మనవలయున్.

క. చిన్నదియే యమతలఁపో, చిన్నదియే మనుపుమీకు సేవలు చేసెన్
మన్నది కావున నమ్మత, మున్నది మేమిటకుఁ బిల్వ మదిఁజూడఁ దగున్.

గీ. ప్రమథనాథుల నేకులు పనులకుండ, నేల యీకన్య యం చని యెంచవలన
దేమవేఁడిన మనవి మీరీయకున్న, నవల నేఁజాత యొనఁగూడు నందు కెట్లు.

చ. అనవిని శీతనవ్వు నగి యాపరమేశ్వరుఁ డందుకేమిపో
మన మెదివిన్న చో వికృతిమత్తగునయ్యది చేరి వం జలిం
పనిపుమనుండె ధీరుఁడవి మానవతిధిఁ దలంచె నాతలం
పునఁ గనుఁగొంటె వంతాఁ దలపోయుట మేరికగుం జగంబులన్.

గీ. అనిదునవ్వుట తిలకించి యభిమతి మని, జయయనఁగను విజయనా సఖిజనలాందు
సఖులతోడన సుతను దాస్యంబు సేయ, నచ్చటను నిల్పె శామెయు నధికభక్తి.

చ. అలపరమేశ్వరుం డహర్నిశమందున స్నానము చేయ నంటినం
జలువశిరంబు మీఁదికిని జారెడు వాకల నీళ్లలోపలం
బలుమఱుఁ గ్రుంకి యార్ద్రినుపవస్త్రముతోడఁ గడానికిం డెలం
జలములు దెచ్చి పెట్టు నటజంబు నరంగున శక్తి సేయుచున్.

సీ. పురుఁగుపుట్ట లటంచు వెఱవక కొండ్రింజాజి పొదలలోపలఁ దూఱి పూలనెత్తు
వాఁడిముండ్ల జచేతఁ గాఁడిన విసువక పటలంబులేని బిల్వంబు లెత్తుఁ
గెంజాయరంజిల్లు కేళ్లు మిక్కిలి కందఁ బలాశితంబుల సమిత్తులను విఱుచు
నరుజాలు బురుజులు పిరికికులాడంగ భూమిసంతతి ఫలమ్ములను గోయు
నాగపేశిరీషస్ఫటికస్వస్తి, సుందరేతరగాత్ర ఛాయామణికిరీటు
ఖచితమణిగణరుచిరుచిరచరణాంబుజాత నిష్టులు శివపదాంకిత చేత.

క. ఏవేళ నేమి కలఁచునో, యావేళ నె యది యమర్చి యధికప్రీతిన్
భావమున మెలఁగుచుండఁగ, నవితమునఁ గొన్ని దినము లేగుచు రాఁగన్.

గీ. ఇందు రెండ్రోజు నీ దేవత లెల్లఁగూడి, బ్రహ్మసదనంబుఁ జేర నప్పరమపురుషుఁ
డల్లవారికిఁ బ్రత్యక్షమైన వారు, ప్రణతి చేయుచుఁ గడఁగిరి ప్రస్తుతింప.

క. చిన్మయుఁడవీవు నీకడ, జన్మించెను జగము లెల్ల శాస్త్రమ్ము విసమే
జన్మాద్యస్య యతోయని, త్వన్మహిమలఁ బ్రస్తుతింపఁ దరమా మాకున్.

సీ. వచనసంఖ్యను గాదు వాచావిభూతిచేఁ బతులోస్యభావంబు సంఘటిల్లు
యానంబునను గాదు ధ్యానమార్గంబుచేఁ బరమహంసస్థితిఁ బరిఢవిల్లు
నశ్వాసనమున గాదు హంసోక్తి యందును సత్యాశ్రయంబును సంఘటించుఁ
బరిభవరతిని గాదు పాఠపద్ధ్యంబు చేతఁ గమలయోనిత్వంబు ఖ్యాతిఁ గాంచు
నేమహామూర్తి కతఁడు నీవే చరాచ, రాత్మకసమస్తలోకజన్మాదికార్య
సంఘటకలేఖినమితసర్వలేఖ, శ్రీవిధాత పదానతశ్రీవిధాత.

క. అనిరొకపద్యమునఁ జదివిన, విని ప్రమదము మదిని వెల్లివిరియఁగ గురునిం
గనుఁగొని యివ్వఁడు రచియించెను దీని బలాగ మగుడఁ జెప్పు మటన్నన్.

గీ. శిరము మును జాచి వంచుచుఁ జేతివ్రేళ్ళు, హృదయకమలస్థలంబున కెదురు నేని
నేనె యనిపల్కనోఁ గాక నీకుఁ దొల్లి, కవనమున శక్తి లేదె యేగతిని గర్గె?

క. ఆవాగ్దేవిని గొలిచితొ, దేవ సరే మాకుఁ దెలియదే యారీతుల్
జీవ యిదియేమి యుండని, పైవినవలె నింకఁ గొన్ని పద్యము లనినన్. ౮౮

గీ. చాలు నీదివేనములవేల భాండసాళి, సన్నుతించుటయే యిది సాహితిగద
బహువిధములఁ జేయఁగావలె నద్భుతశ్రీ, కావ్యమును నుండుఁగాఁదెల్ప కాని వెనుక. ౧౦

వ. అని వెండియు.

సీ. శంభుపూజను వస్తుసామాన్యము విశ్వాసఁ బలుకేమి యింద్రునిదేహమందు
ధుర్యక్షయంస్థితికోపకస్థితిసాన్నిధ్య. దనకేతి నలుకేమి యగ్ని మేనఁ
బాళిణిపింఛకు మించ బలిమిరేణునివితానఁ బండ్లేమియమునికి బయలు మెఱసె
గురువుల మించఁగ గుదించిన వితానఁ గనులపల్లము లేమి దనుజపతికి
వరుణునకు స్త్రీయశైత్యంపువసఁగో కాదొ, గాలిచాంచల్య మెప్పుడుగలదో లేదో
పేరు చెల్లించువాఁడు కుబేరుఁడు, లకట యోజీవ తెలియ నిట్లనఁగలేవ.

క. అని బ్రహ్మపలుక నీప్పతి, వినయముతోఁ దిరుగ మ్రొక్కి వినవలె ననుచు
న్మనవిని జేయుచుఁ దారికిఁ, దనియెడు రక్కసునిబాధ లనుచు న్మతియుఁన్.

చ. యమరము సేయువా రెవరు సద్దునఁ జప్పుడు లేక యూరకే
యమరపురంబు కట్టుకొని యెందులతా నెవరు వైచిపోయె నీ
యమరుల కట్లు జీవనము బందెవారల నాశ్రయించి ని
త్యముగను గూళిపాటుఁ బడి తాము సేవింపరేమి చెప్పఁదున్,

సీ. వాగంపు బ్రమకులచాయ దిక్కినవారిఁ బండ్లు బ్రముచ్చిలి రంభఁ బట్టికట్టి
వేలుపు వెలయాండ్ర కిన్నెరీ, నవారి హాసుమించెనటంచె నాజ్ఞ చేసి
నెచ్చెలి కాంద్రతో నుచ్చటాడెడువారి నేకాంత మనుచు నొ మెల్ల నాచి
తెల్లబట్టలఁ గట్టి తిరుగులాడెడు వారి బిగియించి కలిమిదండుగలు పెట్టి
యమరపురమునఁ దిరిగెడి యమరవరుల, వానితానెంపు టెలగోలుబంటువాండ్రు
పలుచపాటుల నేమని పలుకవచ్చుఁ, దప్పిపోయినవారికిఁ దక్కె సిగ్గు.

సీ. తుంబురు నారదాదులకుఁ బల్లకిముందు సానిమేళముతోన సంబళంబు
దలిమంబు పైనుండు తళేని బదాలీడ్చి ములుగ హాహాహూహూవులకుఁ గొలువు
విశ్వావసుఁడు చేతిబృహతి నావలవైచి బోయెకిన్నెర విన్కి సేయ నంకె

* * *

తక్కుగంధర్వయక్షవిద్యాధరాళి, లక్ష్యమావానికంటె కేలాగు దెలియు
గొడ్డువెంటబిడుంబా లోకులకువాఁడు, గండలుఁబుకంగ నన్నియుఁ గప్పఁబడవె.

ఉ. వెచ్చముచేయ నేమయిన వేఁడెదమం చనిపోయి పద్యము
ల్మెచ్చట మాకుఁ జెప్పి వినుమోయి యటన్నను దప్పలెన్నఁగా

నచ్చెడు గెంచుఁగాని వినయమ్మును జేయుచు వాల్గరూకలం
బచ్చడ మెత్తినాపయిన వైవఁడు లోభ మదేమి చెప్పుదున్. ౨౬

సీ. భైరవి వినుపింప బాగాయె శంకరాభరణం బటంచును బ్రస్తుతించి
శార్దూలవృత్తంబు చదివిన నిదికందపద్యంబు గణములఁ బంచుమనుచు
నటతాళమునఁ బాత్ర మాడుచు వచ్చిన ఘాతుకరూపకాంగముల వైచుఁ
బాణినీయానుపన్యసించినవానిఁ బద్మినీలైంగికపరీక్ష మడుగు
నెదిరి కాదన్నవారల కేమియిడఁడు, అనుసరించిన నవ్వి పొమ్మనుచుఁ బలుకు
మెచ్చినను మెచ్చకున్న నేమియును లేదు, కఠినచిత్తున కేరీతిఁ గలిగె ఖ్యాతి.

క. భృతకాధ్యయంబును దన, సుతులకుఁ జెప్పఁగను నన్ను సురపురిలోనన్
బ్రతిగృహము వెదకినాఁడఁట, బ్రతుకులు లెస్సాయె లోకపతివాఁ డగుటన్.

చ. గుడుగుడి దాగి భంగుజడఁ గూర్చిన చిల్మి గుడాకుముద్దపైఁ
బడి రవిలించి కొరిలి పొగవచ్చెడు రీతిని మించఁ గీలము
ల్పాడవును గాక యాజియును బోవక నేర్చిన పీతిహోత్రుఁ డ
చ్చెడు గులఁ గొల్చి గొర్తపయిఁ జెక్కినరీతి సభాంకణంబునన్.

చ. బడిబడిఁ గూర లేమనుచు వచ్చుసువారపువారిఁ జూచి నా
యొడలికి బాగులేదు మఱియొక్కటి యొల్లను మాని మేనినం
జుడు కనుపింప వెన్నడిగ జుట్టునుమట్టును ద్రోచి నట్టుగాఁ
బడిపము వెట్టుఁడం చనుపు వారల నచ్చెడు గేమి చెప్పుదున్.

ఉ. బిచ్చము లెత్తి యాపయిన వేగులవారయి రూకపాతికల్
హెచ్చిన వానిమంత్రులతఁ డెట్లన నట్లనె పల్కి యెద్దులన్
బచ్చిక వేయకే మనిచి పాలను బిండుక రండటన్న హా
తెచ్చెద మంద్రుడు వార లది తేనిది పీనికి లేదులాహిరిన్.

సీ. పడిసెము పట్టెనా పట్టుకరమ్మని వరుణుని వాయించుఁ దరటుచేతఁ
గాక యించుక మేనఁ గలిగెనా యప్పుడే హవ్యవాహనుగుండె యావలించుఁ
దిరికమున నొక్కింత తిమురు కన్పించెనా పవనుండు తత్తరపాటుఁ జెందు
నూర్పుగాలియొకింత యొకవేళ బిగిసెనా యమునికిఁ బ్రాణాలయాన నిలుచు
వెలకుఁ గొనుబాని సిలకైన వెఱచుఁగాని, సురపతు లటన్న నొక్కింతపరువు నేయఁ
డేసుని వరమ్ముఁ గాంచెనో యెట్టితఱి, నొరతన మ్మన వానిదే దొరతనమ్ము.

క. మొక్కులికాఁడౌ టొకటే, తక్కినగుణములను గాన దైవతములచే
మ్రొక్కులు గొనఁగా నినికి, నెక్కడ ప్రాసితిరొ యోగ మేమందు నిఁకన్.

క. అనుచు సురగురుఁడు పలికిన, విని బ్రహ్మ సురేంద్రుఁ జూచి వికవిక నగి
యద్దనుజుని గర్వ మడంపఁ, గనులేరా మీర లాతఁ గడుపున మంటల్.

క. ఎంపలు దేవత లున్నా, రెందుకు మీ జన్మ మతని సేమని గదిమే
టందుకు లేవే జన్నపు, విందులుగా పివి యటన్న వేల్పుల తోఁడున్.

క. ఈరితిఁ బల్క నేటికిఁ, బోరున నే హానికలికి పోయితి నాలే
నిరథరాగగనాంతర, చారులఁ గూర్చిన దేవసంఘము కొదవే.

ఉ. ముప్పదిమూఁడుకోటు లని మున్నొకపాఱిద్దున నెన్నికిచ్చినా
నిప్పుడు నల్లవేల్పుల నొకింత కొలంతేయుఁ గాన నుండుఁగా
కప్పాలదిండి తాను నెడనానక పాఱుదు రప్పు ధైర్యముం
జెప్పి మరల్ప సైన్యపతి చిక్కిన మే లని నిన్నుఁ గోరెదన్. ౧౦౫

క. చెలువుగఁ గల్గు నీళ్ళను, దరయోగవశూఁపు నక్లై దళపతి సేన
ల్పెలుఁగఁ గని పోవసియుఁడు, మఱియేపూ వెన్క శత్రుమర్దన మెసఁగన్.

క. దళపతు లనఁగా నందఱు, దళపతులా కారు పోటుదారియును బలా
బలములను వేళపాళలు, దెలియంగలవాఁడు దొరకితే వాని యనన్.

క. ఆవలువ యిందుఁ గనిం గని, సేనాపతి యట్లు దొరకు శివశక్తులకున్
మానుండు గలిగె నేనియు, దాని కుపాయంబుఁ దెలిపెద న్వినుఁ డింకన్. ౧౧౦

చ. శివుని నిరాకరించి తన చేటుకు యజ్ఞము సేయ దక్షుఁ డ
య్యవినయు వీరభద్రుఁడు లయాన్వితుఁగా నొనరింప దేవి త
ద్భవ యనునట్టిదుర్యశము వాయఁగ నమ్మెయి ద్రొబ్బి వైచి య
య్యవనిధరావతంసమున కాత్మజయై యమునాఁగ వర్ధిలున్.

క. పురహరుఁ డంతట నగ్గిరి, వరతటమునఁ దపము సేయ వచ్చె నిజేచ్ఛన్
గిరి యతనికి సుతెనచ్చటఁ, బరిచర్యకు నిల్పె మంచి పైనము దొరకన్.

క. వేమాఱును యోజింపకు, వే మారునిఁ బంపు మతఁడు వితమఱియాని
స్వామునిఁ గలంచి మెల్లఁగఁ, గామినితోఁ గూర్చుఁ దానఁ గలుగుం గోర్కుల్.

క. అనవిని యిందుఁ డప్పుడా, వనజాసనపాకమలవందనమును దా
వనిమెయుఁడై చేయుచుఁ, పనపురోగమన కొరిగి మారునిఁ దలఁచిన యంతన్.

మ. ఒక చేనైక్షవ పాశరాసనము వేఱొంటన్ ప్రసూనాస్త్రసం
చకముం దాపున బాణమెట్టినటు లెంచన్ నిల్చుచున్ గాజంగియున్
మకరబ్ధిం గుఱుదాపరంజు వెలయన్ మాన్యుండు ఫేనాంచిత
న్మకఘోటెం గుదిపట్టి మీఱె వడిగా సుత్రామపోసాలకున్.

గీ. అందు దిగి పాపచారిగా నతఁడు రాఁగ, నెదురుగ జయంతు నంపించి రెండు దెప్ప
డనుచు దవ్వునఁ గూర్చుంటి నౌర వింత, రమ్ము రమ్మని లేచి కరమ్ము పట్టి.

గీ. జిలజిలను సన్నవిడేగఁ బట్టెలను దీర్చి, దుడుము మగజాల వెలకువ తొలఁగఁబొఱ్ఱ
మొకము నెమ్మోము దనువున మించు గద్దె, సరిగఁ గూర్చుండ మహితోఁకసురవరుండు.

ఉ. ఇప్పుడు నే మదిం దలఁప నేగతి నీకెఱుకయ్యె మేలు నా
కప్పుడె వచ్చి చేరితివి యాయువు నీ కధికం బగు న్నరే
చెప్పెడిదేమి నీజనకు శీఘ్రగతున్ గనుఁ జెంది యుండఁగా
గుప్పునఁ దోఁపదో జనకుకోరిక పుత్రునకున్ మనోభవా.

వ. అని వెండియు.

సీ. అనుగుమట్టున రేప కమృతంబు తేటగాఁ బిడిచెంబుతోఁ దెచ్చిపెట్టుమనుచు
మాకేల గాలిశ్రమం బయ్యెనా లేదు వీవన గొని యిందు విసరు మనుచుఁ
జటికె వై చెదులోనఁ జేయఁగావలె వంట బోనకత్తెకుఁ దెల్పఁ బొమ్మటంచుఁ
దొలివాకిటనెయుండు ధూమ్రంబుఁ దిత్తి వాఁడట నేమిపని నాని కడుగుమనుచుఁ
గల్పవృక్షాలఁ గలవోరగాయఁ గూడఁ, గోసి యిటు తెచ్చి నిల్చిన వాసి యనుచుఁ
బరిజనులఁ జూచి చుఱుకునఁ బలుకు నింద్రు, జాగరూకతకు మరుండు సంతసిల్లి.

గీ. ఇంతయుపచారములు సేయ నెవ్వఁ డేను, నీయనుజాపుత్రుఁ డేగద యేను వేఱు
నీ జయంతుఁడు వేఱె కారేటిపల్కె, వింతగాఁ దోఁచు టుచితంబె వియ్యమట్లు.

క. ఎంత చుఱుకంచుఁ బలికితి, రింతేటికిఁ బొద్దుమును పె యేవత్తు వివ
న్వింతగ మధ్యేమార్గము, రంతొక్కటి గలుగఁ దీర్చిరా జాగర్యన్.

గీ. అదివినె వెరయొక్క శ్రోత్రియుం డతివపయిన, నలిగి జందెలు ద్రెంచి పెసన్యాసమనుచుఁ
ద్రెంచివైచినవానిసేఁ దిరుగఁ దాని, పూసలకొసంగఁ జేయింపఁ బొద్దువోదు.

సీ. లేములు ద్రొక్కిన లేవనెత్తుమితాన బటువుగుబ్బలను జేపట్టువారు
నాచార్యసొమ్ముగ దేహంబు నచుఁ జెవి తాఁది తెరవైచి యిల్లాండ్రఁ జెఱచువారు
ఘృతశుద్ధి గావించి కేడింపఁ జేయక కులటను సతిగఁ గైకొనెడువారు
దేవతగా మిమ్ము భావింతు మనిపిల్చి చెలులఁ బిమ్మట వింతసేయువారు

దివిని వసియించి ధరణికి దిగినయట్లు, మాటలాడుచునుం డన్యమతములెత్తి
భావ మటులేమి వారల భజనమేమి, మత్పదముఁగోరి సేనను మనుతు వారి.

సీ. వారిలో నొకయింటఁ దూటి దాహమునకు పెండ్లియ్యరా యంచు వేఁడుటేమి
యన్నదమ్ములమన్న నటులుండు మని పల్కి యింతిచే రూకెల్ల నిచ్చుటేమి
యాశ్రమాంతర మన్న నావర్తనంబుగా వినవచ్చి కన్య యెం దనుట యేమి
వేరొకాడు బొమ్మలు వ్రేళ్ళచే నుచికించి సుదతులఁ దలయెత్తి చూచుటేమి
మానసంబునఁ దలంపుమీ మామకీన, కరధృతరసాలచాపనిర్గళితకుసుమ
విశిఖవిసరశిఖావళీవిద్ధహృదయ, వేదనలఁ గాదె చూడ నోవేల్పుతేఁడ.

సీ. చిఱుకొండపంటిపైఁ బొరలోఁచిన ట్లొప్పు కెమ్మోవిఁ జూడ రాగమ్ము గలుగు
మెఱుఁగుడు నీలాలమేటినిగ్గను లాగు కొప్పు కన్బడఁ దమోగుణము దోఁచుఁ
గాఁగిలిఁగోనఁగ జక్కవలట్లఁ బోలుచున్నవఁ గన్న నవివేకగతి దనర్చు
శేఁజాలిరాయంచలేమ నేమని దూఱు నడల నీక్షింప మాంద్యంబు దోఁచు
యావతము బాగనున్నదే యదియె చాలు, మానినెవ్వాని గెల్తుఁ గుంభకనిబద్ధ
పవనఘోషావిస్ఫ్రాంతిపాత్యమాన, లూతికము గాఁగఁ జిత్తమున్బాఁత బూఁగ. 26

ఉ. ఎవ్వతె పైని నీకను లొకించుకపాటెను దాని దెల్పుమా
జవ్వనితారిణ వాఖడుదుసామికి గుర్తెఱుకొను గాక నేఁ
జవ్వనఁ దుంటవిల్లుగొని చేఁదిన పువ్వులకోరిబాకుచే
దవ్వునఁ దట్టివేయఁగలదా వలదా తెలదాకఁ గావలెన్.

ఉ. రక్కసకులం జయింపఁగ బలమ్ములఁ గూర్పఁగ నేల పంపు న
న్నొక్కని యుక్తిగాఁ జెఱుగ నొప్పలు రేకయు గల్గు బొండ్లచేఁ
జక్కఁగఁ జేసి యగ్గిరఁ జేరిన యీసులఁ జేతువారి కె
ట్లక్కఱివప్రియాసమనియాడెదో వాకదియొక్కవింతయే.

చ. మఱియొకయుక్తి రక్కసులు మన్నిగొనంగను వారిలోన నొం
డొరులకుఁ గచ్చువుట్టుటకు నొక్కనిచేడియ నొక్కఁ డొండ న
క్కఱయెయింపఁజేయవలెఁ గార్యమినేమలునుంటఁ బుచ్చు న
త్తఱిఁగనఁ జాడఁగావలదె దేవరకేల ప్రియాస మందులన్.

సీ. కరసరోరుహాసమాక్రాంతకపోలఁగా నేచలితలవాప్రిసె నీశ్వరుండు
నాసాగ్రభాగవిన్యస్తాంగుళీకగా నేమత్తకాశిని నోము నోఁచె
[illegible] పెద్దల కెగ్గుచేసె

వైవర్ణ్యగుణపరవనితాయమానగా నేకలిక ప్రాక్తనవృజిన మొందె
నహహా! యారాజవదనకై యాస నీవు, చిఱునగవుతోడఁ గనుసన్న చేసి పిలువ
రానుచుఁ బల్కిన దెయింక దానిఁజూపు, మేఁ జెఱకువింటఁ బూఁదూపులేతు గెంట. 131

ఉ. సారసలోచనామణుల జవ్వనపుంబొగ రుప్పతిల్లు నా
య్యారపుటంచసెన్నడల యందపుకుల్కులఁ గొంత జాతియుం
జాలని పైఁటలోఁ బొదలు చన్గవకొండల నడ్డఁజేసి నేఁ
బోరఁదొడంగ నన్నెదుకు పూరుషుఁ డొక్కఁడు గల్గనేర్చునే.

ఉ. కోటలపైచి యచ్చటను గోల్తల నాన బలంబువెట్టి తా
గాటముగం జిరాతొడిగి కత్తిని దూసుక యుండునట్టి యు
ప్పోటరినిన్ ఖచిక్కురని పూములుకు ల్మదినాట సేసి నీ
నాటకసాలఁబోండ్ల చరణంబులఁ జాగిలి మ్రొక్కఁజేసెదన్. 132

గీ. అనుచు నీరీతి బీరాలనాడి మఱచి, తరలఁ జేతు గిరీశుల ధైర్య మనిన
గర్మసంబంధవహ్ని కేగతినివచ్చె, బహువచనమంచు నింద్రుండు పలకరింప.

గీ. అపగతం బయ్యె భేదత్రయంబు లేని, పురహరుఁడు దోఁచుఁ బూజార్థమున నటన్న
వేశె చెప్పినవీతఁడు గారవింపఁ, డనుచు యోజించి పూజార్థమున నటిన్న.

మ. అవురా మేలు సెబాసు నీవలెను యోధాగ్రేసరుం డెవ్వఁడీ
భువనంబందుఁ బురారి యంచు నుడువ న్మల్లోకము ల్భీతిచే
నవియుంగాక యెదుర్పఁగాఁగలవె యాఁగా వేద మూదేశ్వ మ
న్యవుకు న్నానశరాన బాహువులకున్ మ్రొక్కంట సేవింపదే.

గీ. అట్టివానిసైత మతనుప్రభావుఁ డై, కలఁచుజోదు నీవుగాక యెవ్వఁ
డహహా తెలియ కంటి వన్యార్థ మశుభమ్మై, తోఁచె దోష మందుఁ దొలఁగుఁగాక

గీ. వినుతిగాదు వినుము విషమాంబకత్వంబుఁ, జూచుపట్ల నీకు జో డతండు
కలనిపనికినైనఁ గల్యాణమున కైన, సమత లేకయున్నఁ జక్కఁబడదు.

క. భావమునఁ దలఁచునర్థము, నీవే చెప్పితివి తిరుగ నే నది చెప్పం
గావలెనా పనిలే దయి, నావిషమెక లేప యాది ఘనంబౌ నీకున్.

చ. వారుఁడు మహోగ్రవైఖరి హిమాద్రితటిం దప మాచరింప నా
తెరు విక నేమి యంచుఁ బరదేవత పార్వతిగాను వచ్చి త
చ్చరణసరోజము ల్గొలువఁ జాయకుఁ జూడఁడు మాటలాడఁ
డప్పురుగుసు జూచినట్లు తలపోయుచు నుండు నిఁకేమి చెప్పుదున్. 137

క. ఈరీతినుండ వారునకు, నారీమణిమీఁదఁ బ్రేమ నాటుకొనంగాఁ
గూరిమివైచినఁ జాలును, దారకు దునుమాడ మాకు దళపతి గల్గున్. 140

గీ. ఇంతమట్టు సేయు మిదియే మటంచని, యనదు సేయవలవ దమరవరులఁ
బ్రోచినట్టి సుకృతి బొందెదు దీనిచే, నటులఁ జేతు వేగ ననుము తనయ.

గీ. అనుచు వేఁడుకొనఁగ నట్లనె చేసెద, నెంతదొడ్డకార్య మింత వేఁడ
పెదల సెలవె యన్న విజయస్వ యని సాగఁ, బయిఁడితట్టతోడ పీడె మొసఁగ

చ. వెలువడి మోసలం గడచునేళ జయంతుఁడు కొన్ని సొమ్ములు
న్వలువలు మున్నె యీ మఱచి పంపె మరుత్త్వభుపన్నఁ దీసి చెం
తలనిలుచున్న మందపవనాదులచేతుల దాఁచ వైచి లో
పలచననైతి నమ్ముకును బావనమస్కృతి చెప్పఁగావలెన్.

చ. అని వెలిదమ్మితోఁటకడ నంటిన గేదగిఱేకు కాళ్లపై
నునిచినకల్వపూ వణుసు వుచ్చితపు న్ననదాడికొమ్ము చే
తనుమసు బారి పల్లకిని దా రతితోడ వసించి ముందు గొ
ల్లునఁబడివాగె బట్టునబులో జానకీబుపతాణులొప్పఁగన్.

క. అలబలములు వెన లంటఁగ, నలబలములు ముందు నడపు మనియామనితోఁ
గలకల మనునగు మొగమునఁ, గలకలమనుదారి బల్కి కదలఁగ నెదుటన్.

సీ. మెఱుఁగారు పాలిండ్ల నరవాసికిని మించి జాఱుపయ్యెదనొర్తు చక్కఁబెట్టఁ
జెమటచేతఁ గరంగి చెదరు కమ్మజవాదిబొట్టు నొక్కతె గోటిమొనను దిద్ద
విడిపూలు గా నుంచిముడిచిన కీల్కొప్పు బ్రిడిలిరా నొక్కతె బిగి నమర్ప
వెండిఱేకులరీతిఁ బండినతమలంపు టాకు లొక్కతె నోటి కందియొసఁగ
గోటఱేకులగుండంపుమీటు వరుస, వానికిన్నర మద్దెల పలుకఁజేయ
నొకతె తాళాలు వైవంగ నుద్దవిడిని, దరలిరా చెంతనొక్కగంధర్వకాంత.

గీ. కాంచి యెవ్వతె నీవంచుఁ గదిసి యడుగ, మఱచితారేమొ నేఁ గళావతిని గానె
తీతనగమునమండి వచ్చితినటన్న, నందు సుద్దేమి యని యాతఁ డడుగ నదియు.

క. పరమేశ్వరునికిఁ దనపద, పరిచర్యలు చేయునట్టిపార్వతి పైనం
గరుణ జనించెనొ లేదో, యెఱుఁగంగాఁ జెప్పుమనుటయేఁగా వినుమా.

చ. కదుపడి వేగజామున నె గంగకుఁ బోయి మునింగి యంబతా
[illegible]లనునఁ గట్టుకొన్న యలమాటను దప్పఁగఁ బట్టి దాని సా

మ్ముకుగక యేల కొట్టితి వటంచని వాచగలాఁడె యాఁటె కేల్
బడఁ దనపద్దుపోవునని వాచఁడిదే కరుణించుసట్లుగన్ . 149

చ. దయయొకటే సతీముఖ సుధారసవీక్షణవృద్ధిమన్ని జా
శయగతతీక్ష్ణకోపరససాగరపూరము పొంగి పొంగి పై
పయికిఁ జనంగ శీర్షమునఁ బట్టి మెయిం బడుచుండు వానికా
కిర్రియల నెఱుంగలేక నది కెంజడ లన్నను నేను విందునే. 150

ఉ. ఆలలనాశిరోమణికి నందము చాల దటంచుఁ బల్కిన
న్నాలుక చీలిపోవుఁ గద నామతి మావిత నట్టు లుండ వే
వేలవితాల సొమ్ములను బెట్టుటయే మగసాలవారికిన్
మేలిడ నట్టియామెఁ గని మెచ్చఁడు బిచ్చపువేల్పు డే మనన్.

సీ. రతనంపుఁబీణను రాగము ల్వినుపింప వాసి యంచనియొకవార్త యనఁడు
సరసప్రబంధము ల్చదువుచునుండిన మంచికల్పన యంచు నెంచి కొనఁడు
వాత్స్యాయనం బొకపంకఁ జూచుచునుండ నేటిపుస్తక మని యెత్తి కనఁడు
బోటుబతో శాస్త్రములను వాదించుచో మన కేల యంచు నామాట వినఁడు
మనసు వే ఱయ్యెనో లేక కినుక గలదొ, మగతనము మట్టుపడెనొ నెవ్వగల నొంచె
స్థాణుతయథార్థముగఁజేయఁదలఁచియొయిఁకఁ, జంద్రమకుట్చడునామెయే జాడవీడు.

ఉ. భోజన మాయెనా నిదురవోవిదియేమి కురుల్తడార్పవే
మోజవరాల యన్నఁ దనయుగ్రతపమ్మున కేమితక్కువొ
రాజనిభాస్యలంగలయరా దను టొక్కటిగాక యట్లు గా
దాజడదారి వేల్పు పలుకాడఁడు కొల్చెడి దేవితోడుతన్.

సీ. కాటుక నీటిబుగ్గవితానఁ వెన్నుపైఁ గదలెడు పెన్నెఱికట్టుతోడఁ
గమ్మగమ్మనఁ దావిగ్రమ్మనాఁడి కరంచు చొక్కపుజవ్వాదిచుక్కతోడఁ
దళుకు బంగరుకండె తులకింపు మొగడలు చెంగావిరంగు లేజిల్గుతోడఁ
జనుజక్కవలుపీడి చననీక కట్టిన హావణీక కల బిగి ఱవికతోడఁ
బసిడియందెలు గల్లనఁ బాజిపాజి, మెచ్చ నద్దేవి పనిసేయ నొచ్చె ననక
ఘుటికమ్రింగిన సిద్ధుని యటులనుండు, నినజపరిపంథి యతని కదేటి రంధి.

ఉ. కూడినవార లందఱును గొడ్డులుగారొకెఁడైన నందులో
నాఁడుది వచ్చెనన్న విని యావలఁ బోవఁడు పండుటాకులం

గూఢముగఁ జేసికొన్న మునికోటినిఁ జెంతకుఁ బిల్వ మంచిప
ల్కాడుచునున్న వెన్క మనయాశల శంభుఁడు చెల్లఁ జేయునే.

చ. అడుగుమొన శ్శిరంబునకు కంటిన బూడిదపూఁత జాఱఁగా
విడిచినకెంజడ ల్మెడను వ్రేలెడు బలుత్రిదురాక పేర్లపై
కడపనయుం గనంబడక కన్నులమూసుక యున్న యప్పుడే
చెడెఁ గద శంభుఁ డింక నలచేడెకు నచ్చుటఁ గార్యమున్నదే.

చ. ననకుఁ డటన్నవాఁ డొకఁడె చాలును వాఁడును వానితమ్ముళే
మన సెఱకఁ బొట్టు మొంజిడక వచ్చుట వచ్చినవేళ వారలం
గనుఁగొని మోము సిగ్గుపడి కన్నులు మూసిన యట్టి దిట్టనీ
యనఘు శివుండు చూచి నగు నట్లగునే యభిమాన ముండినన్.

ఉ. గోడది యేమిచెప్పఁ జెవగున్మఁడికాయకుఁ బుట్టినట్లు పై
బూడిద పూయుచు న్బ్రమికెమాటల ధావళి గప్పినట్లు నా
డాడను మేనుల స్పృశఁగ నవ్వరిక ల్పెరికైన లేవకే
వీడక మాను లుండ నలవేల్పులకేల నొయారి కూటముల్.

ఉ. ఏల జవాది కస్తురి యదేటికి వాసనగంధ మెందుకా
పూలసరాల నేమిపని బో యని మోమిడు చాదుచక్కపై
వ్రేల నొకింత భూతి గొని రేకను దీర్చుక శంభుసేవ కా
బాల చనంగఁ జూచు హిమవంతుని గుండియ విచ్చకుండునే. 159

చ. కడిగిన కల్వ లెఱవలెఁ గన్నియ రేలుఁబగళ్ళు నిచ్చలు
న్విడువక కామకొన్న నొకవీడెము పావనమాయెరావె యో
వడుచ యటంచుఁ జేనిడఁడు పల్కఁడు మచ్చటగా నిదేమి నే
నడిగెదఁ గాని యంచుఁ జని యాళులు నిల్వఁగ మళ్ళు మేనయున్. 160

క. ఆమాయజంగమయ్యకు, నేమాయె గిరీంద్రకన్య నెంచఁ డటంచున్
సామే నయినది వగచే, నీమేన యిదొక్క బాధ యేమనిచెప్పన్.

సీ. కస్తూరి చేఁ దిలకముఁ దీర్పవే నేఁడు జవ్వాది యతనికి సైఁచదేమొ
చెంగావి పైఁటంచుచీరఁగట్టవె నేఁడు వన్నెచీరను గట్ట నెన్నఁడేమొ
జాజినరా లుంచి జడలల్లవే నేఁడు మొగలిపూవులఁ దాల్ప మెట్టఁడేమొ
మెఱుఁగు వజ్రాలబేసరిఁ బెట్టవే నేఁడు తలుమఁ బెట్టితివంచు దాళఁడేమొ

సిద్ధముగ నీశ్వరుఁడు ప్రీతి సేయు దీన, నిందునను జక్కఁబడకున్న నేమి సేత
మనుచుఁగన్నీరు నించుచునంగలార్చు, కూఁతునకుమేన వ్యసనంబు కుతిక దాన.

సీ. ఇంత కన్నను గొప్ప లెవ్వతె కున్నవే కలికిరో నీవైనఁ గనులఁ జూడు
మింతకన్నను వాసి యెవ్వతె కున్నదే నెలఁతరో నీవు పెన్నెరులఁ జూడు
మింతకన్నను గళ యెవ్వతె కున్నదే ముదితరో నీవైన మొగముఁ జూడు
మింతకన్నను నిగ్గు లెవ్వతె కున్నవే మెలఁతరో నీవైన మేను జూడు
మేల నొల్లఁడు నాకూఁతు రేమి చేసె, ననుచుఁ గలగూరలకుఁ బోవుపనులు చెఱచి
మునిసతుల నిల్పుకొనిసంజపొద్దు దాఁక, మేనశివు దూఱునిదియెనూమించుఁబోరు.

గీ. అంబ హాయిగ నుండఁగ నట్టెవచ్చి, యమ్మ వగపకె యంచును నక్కఁ జేర్చి
గద్దువను బట్టికొని వేఁడఁగాఁ దొడంగు, మమత చెడ్డదిగా యెట్టిమనుజులకును.

సీ. బల్లిపిల్ల లొకింత పల్కఁనా యిదియేమి మంచిదా యని చెంచుమగువ నడుగు
గ్రహవేత్త లనదేరఁ గరములు మోడిచి యనుకూలుఁడా గురుం డనుచుఁ బలుకు
మునులఁ గన్గొని తనతనయను శంకరుఁ డాదరింప జపింపుఁ డనుచు వేఁడు
యోగీశ్వరులఁ గన్న నుగ్రుఁ డుగ్రతపంబు చాలింపఁగాఁ గోరు మూలికలను
శివునిఁబార్వతితోడుతఁ జేర్పుఁడనుచు, నింటిదేవతలకును మీఁదెత్తి మొక్కు
మేన మదిలోనఁ గల యాదరానఁ; గానఁ, దల్లి కన్యాసుఖైకసంతాన వల్లి. 165

క. ఇది యెట్లని పచియింపఁగ, మొదటను నే నెవతె బుద్ధి మోసముచేతన్
బదరి వినిపించితిని మీ, మదిలోపల నుంచి నన్ను మనుపఁగ వలయున్.

గీ. అహహ తెలియక యంటినే నన్యులట్లు, యంతరంగులు మీరాట నాత్మ మఱచి
యట్టు లన్నదియును మేలె యన్యకార్య, తత్పరమనస్కతార్థంబు తానె తెలియు.

గీ. అన్యకార్యంబు నీకేమి యన్న వినుఁడు, వశ్యవిద్యావిశారదత్వంబు గలుగు
రాగిణి నెఱుంగుదురె యల్ల రమణినాదు, తండ్రితోఁబుట్టినది మమ్ముఁ దలఁచి వచ్చె.

క. నాటకశాలను మోరపు, పాటకు మాతండ్రి యచలపయఁ డుంచుట నె
చ్చోటికి నిజముగఁ జనినం, జీటియ్యఁడు నంబళంబు చెల్లెడు చోటన్.

గీ. కాని వామొగ మమ్మతాఁ గనఁగవచ్చె, వచ్చు సుద్దిని బోటులు హెచ్చరింప
నంతలోపల మేనక యటకు వచ్చి, కూఁతు నిదె ప్రోవుమంచని కూఁత లిడెన. 170

క. నీకొమరితమదికోరిక, చేకూరెడు రీతి నల్ల శివుతోఁ గూర్తున్
మాకేల యనుచు రాగిణి, వ్యాకీర్ణ [illegible] భ్రాంచిత ముఖి యై.

గీ. మేఘరంజని హెజ్జజ్జి మేచ జాలి, మొదలుగాఁ గలరాగాల ముద్దు గులుకఁ
దానముల గొరికడ నేర్పుదాని నన్ను, వశ్యకల్పంబుఁ దెమ్మని పలకరింప.

క. ఏగంధర్వపురంబున, కేగనిమ్ముఁ గంటి కబురు లింతే నెలవా
వేగముగఁ బోయి వచ్చెద, వేగనసం [illegible] మరుఁడు వికవిక నగుచున్. 173

వ. పరిజనుల న్నవలోకించి.

ఉ. ఏమి వసంత యీపలుకు లెట్టుల నున్నవి యోయి చంద్రగా
నీమది నెట్లు కన్బడియె నీమతమెట్టులు మారుతా యన
న్నామధురాంగి నావిదుషి నాజగదీశ్వరిఁ జూచు నప్పుడుం
జీమవితంబునం బరువుసేయనివాని జపింప వచ్చునే.

క. బెబ్బులులనంటవచ్చుం, బొబ్బమెకంబులను జేరి ముద్దిడవచ్చున్
గిబ్బరొ తన్నఁ నలుకుదు, మబ్బబ్బ యిదేమి శౌర్య మని వా రాడన్.

ఉ. అంతటి మూర్తి యంచుఁ దెలియంగల నైన సురేంద్రుతోడుతన్
బంతను లాడి నేఁ డెడలి వచ్చుట యేపని కట్టికార్య మా
వంతయు లేక నేఁ దిరుగఁ బందయటంచని యూతఁ డెన్నఁడే
యంతకు మేనువీడునది హాయిగ దా బ్రిదుకేమి యూపయిన్.

గీ. త్రొక్కినదువ్వఁ డెట్టిదో చూత మంచని, మదనుఁ డాడ సురభి నుంచి దనుచు
శీతనగముఁ జేరి శృంగారవనముల, యందుఁ జేసి పాలియంబు దిగిరె.

చ. హతసమరోన్మఖీభవదిభాసుర, భాసుర పాదసేవనా
క్షతమతిమన్మనోజజనకా జనకావనకాయజన్రిసం
పతపతిమాధురీకరస మానసమానసమేత పార్వతీ
సతినుతికారయత్పరిజనావర నాదరమాను మోదనా.

మాలిని. పరమమునివిధేయా భక్తిమద్భాగధేయా, శరసుమసమదేహా శైలకన్యాసదేహా
కరకలితకురంగా కంధిసమ్మాణిసంగా, నిరుపమతరలేఖానిత్యసంగుప్తలేఖా.

గద్య—ఇది శ్రీమద్బ్రహ్మన్నాయికా కరుణాకటాక్ష సంప్రాప్త నిత్యమహాధుర్య సర్వ మహీపాలసంస్తూయమాన శౌర్యౌదార్యగాంభీర్యశోభాయమానపృక్కాణ విలోకన మాత్రహస్తగత సామంతమర్గ నిరంతరపూజానంతోషితభర్గ కోటి సమాఖ్యాసమాఖ్యాత సత్కులకలశపయోనిధి తారాశశాంక ఘంటికా తురగ కరివాలదామశాస్త్రాలకృత్తిపల్యయనహాయసింహాసన కటకనీలాతపత్ర హనుమద్ధ్వజ మకరకేతన దివాదీపికానిజోపాంగ నవవిధభేరికాది నిఖిలబిరుదాంక నాట్యాయనాది వేదాంతపర్యంతనిఖిల తంత్రనిర్మితగ్రంథ సకృచ్ఛ్రవణ విదితమహాకవిప్రబంధ నూతనతంత్రీ కరణసామర్థ్య నిరంకుశప్రతిభావిభాసుర బహులాగ్రహార ప్రతిష్ఠాసంతోషిత భూసుర కులక్రమాగతసాహితీవిద్యానవద్య సకలసమ్మతనిజబిరుదపద్య దక్షిణాన్య సంసేవనా జీవనుమ్మక్తాయమాన శ్రీవిజయరఘునాథభూపాలగర్భ శుక్తిముక్తాయమాన మహోద్దండకవి విధేయ శ్రీనారాయణరఘునాథ తొండమాన్మహీపాల నామధేయప్రణీతంబగు పార్వతీపరిణయంబునందు ద్వితీయాశ్వాసము.

పార్వతీపరిణయము.

తృతీయాశ్వాసము.

క. శ్రీరజతగిరిదరీగృహ, సారశుభావహ నిటాలచక్షుర్వీక్షాం
గారాహతమారానత, ఘోరాఘతమోహారీశ గోకర్ణేశా.

గీ. అవధరింపుము యవ్వేళ నల్లసురభి, వనము నం దెల్లఁ దనప్రభావంబుఁ దెలుపు
భాసురక్రియఁ జూచి శివాసుర యని, స్మరుఁడు మీ రేగుఁ డని కనుసన్నఁ జేయ.

మ. కమలాప్తుండు ప్రియాళి నేచు హిమ మేగం దానుదీచీప్రదే
శముఁ జేరం జనఁ బోమిఁ దీక్ష్ణతర తేజఃప్రాప్తికై పావక
త్వముఁ బూన న్ననిమేషసంస్థుఁ డగుచోఁ బైబూది నూఁదెందద
గ్రిమపుత్రిం డని పాంథు లెన్నఁగను మీ లెం దెమ్మర ల్మెల్లఁగన్.

చ. భవుని నిగూఢవృత్తి సతిఁబాపి గృహస్థితి మాన్చి లోయలో
నివసన నిల్పి యింకఁ బువు లేసినఁ దద్ధృదయంబునన్ క్షతం
బవునని యెంచి పై లెమ్మలయ వాకటకస్థకుజాళి యట్లనై
తొవ కు జగిన్ స్ఫురింపఁ గొనెఁ దోడనెనాఁ జిగిరించె నత్తఱిన్.

సీ. ఆతపాధిక్యవనాంతరస్థాపితతారాస్త్రసంధయవార మనఁగ
ఋతుపతిప్రథమదిదృక్షార్థపవనము ధృతనవమౌక్తికతతి యనంగ
దక్షిణానిలశంక్య ధారాధరాభావదుఃఖవనాశ్రుబిందువు లనంగ
సకలద్విజాంగనాసహవాసగుణవనీప్రభవితపృథులాండపఙ్క్తి యనఁగ
మఱియును బరస్పరాలింగ్యమానగాత్రి, సౌఖ్యవిస్మితవివృతకేసాలదశన
వసనమధ్యస్ఫురద్దంతవిసర మనఁగ, భూరుహమ్ముల్ లతికలు మొగడఁగట్టె.

గీ. అళిభవంబగు కోరిక నంటి పుష్ప, వల్లికల మందతను గాంచు పవనుఁడప్పుడు
షష్ఠగతుఁ డింతె సప్తమస్థాయి గాఁడు, తెలియవదియుఁ స్వామి జ్యోతిర్విదాళి.

చ. తమకు సమంబు లైనయవి తాప్రివిమెఱుంగున బల్సు నల్పులం
గొమరు వహించెఁ దాముగయికొన్న నువాసి యటంచుఁ దాప్రవ శ్వే
తిమకనుపట్టి నావయి గదింపవు చేడెలకొప్పు లంత సౌ
ఖ్యముగ ఫలింతు మంచు మధుపావళిఁ జేసెను దేంట్లఁ గొప్పివిరుల్.

ఉ. లోకములోనివారలను లోఁగొనురీతిగఁ గోకవిద్విష
త్పాక శిఖావతంసు పయిఁ బాలెము డిగ్గినచక్రనయ్యకం
దాఁకెఁ గుహూవిధం బనెడిదారి ద్విజత్వముచే నెఱుంగుటం
గోకిల లెల్లఁ గూడుకొని కూసెడునా నెసఁగెన్ గుహూధ్వనుల్.

చ. చెలువల కెల్ల జవ్వనము చెల్వము దానికి గుఱ్ఱు పెన్నెఱు
ల్నలుపుగ నుంట యందు విరులం గయిసేసిన వీనికూటమిం
దెలు పగునేని మోన మని తేఁటుల తావిని నిల్పి తేనియ
లొమ్మలకువఁ బ్రోవె లోకములు మెచ్చఁ బ్రియాళులుమట్టు దప్పనే.

చ. ఒకవిరజాదితీవె నిరు డుంచిన దించుక పూయఁ జుట్టుమ
ల్లికలు మరుస్స్థలంబునఁ జలింపుచుఁ బల్లవహస్తతాళభా
వ్చకకులకామినీకథిత శోభనవాక్కృత లాస్య లయ్యె నా
నకలదిగున్న తాద్రితటజాత తెఱుంగరె ద్రావిడీస్థితుల్.

ఉ. బంధురశాబకంబు లాకప్రిక్క వినీలమునిద్రిశాఖికో
జ్జృంభితకోరకాంతముల చేరువఁ దేనియఁ గ్రోలు టొప్పె నా
శంభు జయింప మారుఁ డటుపార్వరిగ రాఁగను ముందు శృంగతు
త్తుంభికలూఁద నోట నిడు దుష్కులజాతులరీతిఁ జూడఁగన్.

ఉ. పూగము నాగవల్లికను బొంది సుఖించుచు నుండ మల్లెలేఁ
దీఁగె యొకింత యేని యటు దృష్టినిఁ బెట్టక దోలనున్నపు
న్నాగముఁ జేరె నౌను సరి నవ్యసుఖోన్నతిఁ జెందుదానికి
న్యాగనుశాసి యానవతివ్రాలుమ వ్రాయఁడుగా యొకప్పుడున్.

మ. దళితాశోకలతాంతగర్భకుహరోద్యత్స్వాదుమాధ్వీఝరీ
కలితేందిందిరబృందదంభమున మగ్నం బౌటఁ జేతస్స్థలా
హాలభుక్శతశ్వేతిమం గనియె నా నవ్వేళలన్ దిఙ్ముఖా
ఖిలభాగంబులఁ బుష్పొడుల్ మృదుమరుత్కీర్ణంబులై రాజిలెన్.

శా. ఆమ్రాలాగ్రిదళప్రసూన మభినంఘాలీఢ శాఖాశిఖా
స్తోమం బావనినీసుఖంబు మదికిం దోఁచెన్ప్రమావిర్భవ
ద్వ్యమార్త్రి పరిపీతపాంథనివహోత్కృ కాంతదుష్టాసురే
భామ్ని శ్రాంగజమాంత్రికాంభిచరణ గ్రస్తాలంబో యనన్.

చ. గొలగొల మందు మూఁగి చిఱిగుంపులఁ దేనియలాను తేఁటిరేఁ
జిలుకలు మెండు పాసగవిపించవిభ్రమాకుల గుంపుగుంపులై

యలరె వసంతుఁ డుక్కుపనిహార్యజిరాళ్లొడిగించి చివ్వకుం
జిలుకపతాని నెక్కు దొర చెంగట నిల్చిన రౌతులో యనన్.

వ. మఱియుఁ గుసుమనిచయాపచయకుతూహలసమాయాతశీతవగజాతాసఖీవృత కిన్నర కింపురుషసిద్ధవిద్యాధరకుమారికామణులఁ జూచి వారి పోల్కిఁ దానును జెంగావి రంగు వలువలు దాల్చెనో యన వారిపైనిగల యనురాగంబు దక్కెకెం జెలియఁ జైకు బికించె నన వారికిఁ గైకాన్క నొసఁగఁ బద్మరాగమణీగణశతంబు లెత్తె నన వారు శంపాలతాంగు లగుటఁ దాను నట్లయ్యె నన వారివలె దాను నలుగుంచుకొనె నన వారి వెన్నెడును బ్రియులఁ బాయుట తగదు, పాసిన విరహానలంబునం బొడమిన జ్వాలిక లిట్లుండు నని యాజ్ఞాపించె నన వారి హిందోళరాగాలాపంబు న ద్విగుణించు కెంజిగుళ్ళ రంజిల్లుచుఁ గెంజిగురు జిగిని శిఖిశిఖాపటలంబు లని దాఁటు నుంకించు లేటి కొదమల యదరు బెదరునం బొదలు తెలిగనులవెలయుచకచకికలయు దట్టంపుమ్రానినీడలఁ జీఁకటులుగా నెంచి తునుమఁ జంద్రుం డనేక రూపంబులఁ దారకాగణంబులతోఁ జనుదెంచు తెఱంగునఁ గోరకమధుచ్ఛత్రంబులు దనర, గ్రహతారకాయుతుం డయ్యును జంద్రుచేత నశక్యం బేను జయించెద నని వనవిరోధియగు మేఘంబు నధిరోహించు సూర్యునిం గని నవ్విన తెఱంగున వికసితకుసుమసముదయంబులు విరాజిల్ల నవ్విభాకరుని బరిహసించుటకుఁ గోపించి యసితతరంగిణీ ఖచరవరమణీ శకలతులితంబు లగు పయఃకణంబులం బైనిం జల్లుచల్లెనన వార్షికకుహూరానిశీథినీతిమిరఘుటికాపటంబుల దిటవు చాల దని నిందించి యం దందఁ గ్రిందుకొను తుందిలమిళిందంబు లానందంబుఁ జెంద మిళిందపరిపీత శేష మకరందబిందువులు క్రిందికి జాఱి కాల్వలై పాఱఁ బాదపంబు లగుట మాధుర్యధుర్యత్వంబునకు శిరఃకంపంబు చేయు చందంబున శాఖిశాఖాశిఖాసంఘాతంబులును మందమారుతస్పందితంబులునై యొప్పు నప్పు డవిగుప్పుగుప్పున వాసించుచు గుప్పలు గఁ బడు విరుల శయ్యలుగఁ జేసి కిన్నరీవతంసంబులు కిన్నరులు వీణాగుణక్వణనపరాయణత్వంబున నుండఁ దద్గతగమకగ్రామ మూర్ఛనాదిశేషమాధురీధురీణత్వంబునకు నెమ్మెచ్చిన వనదేవతలు వాదితాసమాఖ్యఁ జెల్లఁ గూర్చినసువర్ణరాశి నభిషేకంబుఁ గావించునటులఁ శుకపికనిఖిల గరుత్మద్గరుచ్చటాపటపటాత్కారసముద్భూతరజఃపటలములు దొరఁగ నవ్వనంతం బసాధారణంబుగా భాసిల్లఁ దరులతావితానములు శుకశారికామధురతరవచనరచనాచమత్కారంబున భాషించుచుఁ గలకంఠకలకంఠ కాకలీవిలాసంబున గీతికలనం [illegible]పుచు వికచకుసుమవిసలనచ్ఛలంబున నవ్వుచు

నిరవధికపతితపరాగకైతవంబున గంధఫొళ్లు గప్పుకొనుచు యువతిజన కచవిలోకన కూజత్కేకికేకారవమిషంబున వెడకేకలు వైచుచు గాఢతరసంశ్లేష సుఖం బనుభవింప వానిం గని తమకంబున రేఁగి తాఁకుము నికుంజాంతరంబులకుం జనుగంధర్వకామినీకాముకనివహంబులు చెలంగఁ దద్విలోకన సంజాత దవథువ్యథాభరంబున వామకరాకృష్టసఖీకంఠంబుగాఁ దత్పురఃప్రసారణనిజోరుతాడనక్రియాప్రవృత్తాస్యపాణులై వర్తమానదశను దెలుపుచు మదిని గలుగు మోహాంధకారం బుబికి తల కెక్కి జాత్రీమై ముంచుకొనురీతిఁ గప్పుకీల్గొప్పులు ముళ్లు సడలి యాప్రపదీనంబులై వ్రాలఁ దామ సరోజమ్ము లగుట నాతపమ్ములనట్టు సరోవరంబులఁ బ్రబలఁజేయఁ దలఁచె నన నిరంతరంబుగా నేత్రాంబులం దొరంగు నస్రధారాపరంపర లజస్రంబుఁ గాల్వలై పాఱ స్త్రీలునాళ్లకు నర్ధాంగము లగుట వారి నెడఁబాయు కతన సామేను లైన విత్తమ్మున నతను కార్శ్యంబును దోఁప నందఱిముందఱ నాయకుకోడ్డ ముపంబుఁ జూపి యిప్పుడు విరహంబునం గుందుటం జూచిన నవ్వరే మాఱుమూపునఁ జరించెద మన్నట్లు వికృతి కనుపించు పాండిమం బుప్పతిల్లఁ దమ్ము జంత్రపుబొమ్మ లని లోకమ్ము లెంచుకతమ్మున సూత్రధారుఁడు చెంతలేమి నిశ్చేష్టలైనట్లు ప్రళయంబు వొడము మందమారుతంబు ఘాతంబు గావునఁ దదభిఘాతంబున వ్రాన్పడిన యట్లు స్తంభగుణంబు దోఁప మునుపు తమచేత జయింపఁబడినలతికు వసంతసమయసాయ్యంబునం గండుమీఱి యొండొండ సందుచేసికొని మెండుగ నల్లిబిల్లిగొని యుండ నేమి చేయునో యని గడగడ వడంకువితంబున గాత్రవేపథు వంకురింప హృదయసరసీరుహకుహరజ్వలితమన్మదనశిఖిశిఖాధూమాంకురంబు లన గగుర్పాటు గాఁగ శంఖరూపంబు గైకొన్న తమకుఁ దదారవంబ యుక్తం బనునట్లు డగ్గుత్తిక యొనర నంగలార్చు ప్రోషితభర్తృకలకు సఖీజనమ్ములు కిసలయమ్ముల శయ్య లమర్చుచు నుశీరతాలవృంతంబుల విసరుచుఁ గరతలంబులఁ దుహినాంబుధారల నొన్పుచు ఘనసారచందనంబున మేనులు మెత్తుచు నిరంతర మదనజ్వర జ్వలనజ్వాలాతిరేకంబునఁ గరఁగి తొరంగు కనకతాటంకకేయూర ప్రముఖ నిఖిలభూషణంబుల నికుంజాంతరంబులు వెలంగ వేగించుటం గాంచి యదరిబెదరు విరహోత్కంఠితలు నానవాచ్ఛాదితశరాంబుజలగుప్తపులబ్ధలు నతిద్రుతగమన లైన యభిసారికలు నదూషణపరు లైనఖండితలుఁగాఁ జేసి నాయకనివహంబు వరారోహలయందు నకృత్యంబుఁ గృత్యంబుగాఁ దలంచుచు నొచ్చిన నోటఁ బలుకక యీసమయం బరుగవల యుఁ గదా యని మిగుల దిగులొంది తిలకంబున్నట్లెఁ జూచి చాంపేయంబు

నకుం బలె ముఖసంపర్శనంబు చేయించి సురపొన్నమందన్నలె నవ్వి కర్ణికారం
బుతోడుత న్నలెఁ బలుకాడి సిందువారంబునందుం బలె నిశ్వాసకమలగంధసుఖాను
భవంబుఁ గల్పించి చూతంబునుం బలెఁ గెంగేల నంటి కురవకమ్మునుం బలెఁ గౌఁ
గిలించి ప్రియాళులం బలెఁ బాటపాడి యశోకంబుం దన్నినట్లు తన్ని వకుళంబు వ
యి సురనుమిసినట్లు యుమిసిన మిమ్ము విడువంజాల మని విదారితబ్రహ్మచర్యంబు
ను విచ్ఛిన్నవైదికవిధి నిషేధక్రమంబును విస్ఫోటిత వధూవరప్రణయకలహంబు
ను గా వాసంతిక వాసరక్రియలు నడచు నవసరంబున.

గీ. అమర కిన్నరగంధర్వయక్షసిద్ధ, సాధ్యఖేచరకామినీశతముఁ గూడి
జయను విజయను గనుఁగొని సవినయముగ, నంబ విరు లెత్త వచ్చునా యనుచుఁ బలుక.

క. అందెలు గల్లని మ్రోయఁగ, నందెటి తాయెత్తు లూలయ శంకరచిత్తా
నందంబు చెలులతోడను, గుంపనపుశలాక రీతిఁ గులుకుచు రాఁగన్. 18

—:రగడ:—

ఎందుఁ బోయితివినీ విభరాజ సమయాన, యందఱును విరులుగొనునట్టియానమయాన
పొదలలోపలఁ దూఱిపోయెదవు సీవిరులు, కదలనీయదు బైటఁగలవు కడునీవిరులు
అలరు నెత్తెద నంచు నలికెదవు తేఁటికిని, గలకంకణధ్వనికిఁ గలఁగు నింతేటికిని
నేల యిటు గిల్లితివి యింతి యీగోరంట, యీలలన శివపూజ కిడదునూగోరంట
నక్కరో చూచితివె యమరపున్నాగంబు, లొక్క విరికీవచ్చునొక్క పున్నాగంబు
పది దినంబులు కొప్పుపైనిడుమి కలుగొట్టు, తుదివృద్ధిఁజెందినను దొలఁగ నీకలిఁగొట్టు
యేల తెచ్చితి వోసి యింతి యీమల్లెలను, గీలుగొప్పున నిడకు కీడెంత మల్లెలను
గలికిరో చెమ్మటను గరఁగెఁ గదతిలకంబు, నిలువుమిఁకఁ గోయకుమునీకేలతిలకంబు
దప్పనకుమీ వకుళతరువిదే చేరికను, గ్రొవ్విరుల రాలించు కూర్చవే చేరఁకను
మొగిలిచెట్టులయందుముదితరో తూఱెదవు, తగదంచుఁబల్కవింతగ నేలదూఱెదవు
ఫలములకు మదిఁగోరి పాఱకువె మావులకు, నెలవిడియెఁ బూవిల్తుఁ జేఁజేత మావులకు
ఎలనాఁగపొన్నలను నెత్తెదవు పైసరము, తిలకింపఁగారావె దిగువఁబడుఁబైసరము
నీవు పాడితివి గా నెలఁత హిందోళమ్ము, తావిన్కిఁ జేసె వింతగను హిందోళమ్ము
అలరు లెత్తుటచేత నలసితివి యీపగను, నిలిపివై చెదవేటినీటు నే యీఁదగను.
అనుచు వనకేళిఁ గావించి యలరు లెత్తి, యలయికలు దీఱఁగొలఁకుల నాటలాడి
జిలుగు చెంగావులు ధరించి చెలువు లట్టి నంబ నెమ్మను కైసేయ నవసరమున.

క. ఇఁక నూరకుండఁ బగవని, మకరాంకుఁడు గౌరి తనకు మద్దత్తుకురా
నొకగడె లోపల నైంపవ, శకలాభరణుని జయింపఁ జాలనె యనుచున్.

సీ. మందమారుతకీర్ణ మాధవీపున్నాగవిచికిలపరిమళవీచికంబు
ప్రీతిమహీరుహశాఖాపటలీనమత్త్వాతిమధుకరోద్గళితసామనవరజము
కుల్యాంతరాళనిగూఢతారాహిత్యసర్వతోవ్యాపకసారఘంబు
నవనవకిసలయనివహాతినిబిరీసకుంజగర్భస్థలీగుప్తతమము
శుకపికమయూరశారికానికరజనిత, కలరుతము కామినీపదకనకకటక
ఘళఘళితమైనవని రీతిఁ గాంచి పొంచి, స్వప్రతాపంబు మెఱయింప సాగెనంత. ౭౭

క. ఆకామశక్తి నయ్యెడ, లోకంబుల నాక్రమించి లోఁగొని రాఁగా
నోశాయితపాకశిర, స్తోకాన్యసమాధి విఘ్నసూచక మనుచున్.

ఉ. నంది బిరాన లేచి నయనమ్ముల శోణిమ హెచ్చి రాఁగఁ దా
నందిట దివ్యరత్నవిలసత్కరవేత్రము నుంచి తర్జని
న్మందుకుఁ జూపి స్వీయగుణము ల్భయమొందఁగ వేఁడి చూపుల
న్నందమరుచ్చకీపికసుమాకరముఖ్యులఁ బారఁజూచినన్.

క. కలకంఠశుకపికాదుల, కలకంఠధ్వను లడంగె గంధానిలము
ల్నిలిచి చనె నంతఁ దనమది, నలరుల విలుతుండు విస్మయాన్వితుఁ డగుచున్.

క. నందిని శివపదసేవా, నందినిఁగని యిట్టు లనియె నాతరమానీ
ముందుగను జూపఁగా బల, ముందుగ నతలోకములకు ముఖ్యుఁడుగావే.

ఉ. నావచనం బొకండును వినం దగు, శంకరపాదపద్మసం
సేవ యొనర్చి తారకుఁడు చెందెఁ గదా భువనత్రయీమహా
శ్రీవిభవంబునందునను జేజెలు తాళక యీశుఁ జేరి యో
దేవ యి దేమి మమ్ముఁ గడతేర్చు మటం చని మ్రొక్కి వేఁడినన్.

గీ. ఆదయానిధి వారల నాదరించి, భయము వలవదు దైత్యుండు ప్రభువగుటకు
నాఁడు తపమున మెప్పించినాఁడు వాఁడు, వదరి వరమిచ్చితిని నేను భంగపఱప

క. తాళవలెఁ గొన్నిదినములు, శైలసుత న్నేను గూడునమయంబున నే
బాలకుఁడు గల్గు నతఁడే, చీలిచి పడవైచు శక్తిఁ జేతం దైత్యున్.

గీ. అనుచు బ్రహ్మాదిసురలతో నభవుఁ డాడ, వారు నమఁ బిల్చి శంకరు గౌరితోడఁ
జేర్పవలె నంచు మున్నన చెప్పినసుమ, నావనిని బూని యున్నవాఁ డనుచు వెండి.

క. హరునికడఁ జేరఁగాను, త్తరు వొసఁగిన వాసి యనుచుఁ దనువేఁడెడి యా
మరునిఁ గనుంగొని మోమునఁ, జిఱునవ్వొలయంగ నంది చెయిఁజేకొనుచున్.

చ. తను మునుఁ జూచి యాన్మరుఁడు దక్కను లెవ్వరి లోనఁ బంపరా
దనుపరమేశుపల్కులపు డాత్మను దోఁచక వింతఁజేసి నిం
జనవల దంచుఁ బల్కుటకుఁ జాలుదునే జగదీశు నొద్ద మా
మనవిని దెల్పునట్టి గడుమన్నెదొరా! చనుమంచుఁ బల్కినన్.

క. చెఱకువిలు పూవుఁ దూపులుఁ, గరముల విలసిల్ల మెల్లఁగా రతితోడన్
సురపొన్న విరులజొంపపు, మఱుఁగునఁ జనుదెంచి పొంచి మారుండంతన్.

చ. మునుకడ పట్టమైన విరిమొగ్గల నొద్దికఁ గేలఁ ద్రోయుచున్
గనుఁగొనె దేవకేసరనగాధరభాగలసత్కురంగలాం
ఛన మణివేదికారుచిమృషామృతవార్ధినిశాకరీభవ
త్తనుసుషమాభిరాముని నుదారజటాగతబాలసోమునిన్.

సీ. దక్షిణోరూపరి స్థాపితాన్యాంఘ్రిగ పీఠాసనంబున వెలయువాని
నంకపాలికను ఫుల్లాంభోజములరీతి నుత్తానితకరంబులుంచువానిఁ
గించిన్నిమీలితాక్షిత్రయాలక్షిత నాసాగ్రమునకును జేసువాని
స్వస్వరూపధ్యానసౌఖ్యవశంబున బడిబడిమై గగుర్పొడుచువాని
దృఢతరనిబద్ధవైయాఘ్రకృత్తికచ్ఛ, యష్టినిశ్చలపూర్వకాయంబువాని
భసితరుద్రాక్షమాలికాభాసమాన, చిన్మయానందరూపుఁడై చెలఁగువాని.

క. కరనఖరశిఖరవిదళిత, సరసీరుహభూకరోటిసంఘాతకృతా
భరణుని నారినతచరణుని, వరహాసాంకూరభస్మితపురుని హరునిన్.

గీ. కనుఁగొని భయాన నెమ్మనగడగడమని, చెమ్మటలుగ్రమ్మఁగింగేలఁ జెఱకువిల్లుఁ
బూవుటమ్ములు దుసిగిలి భూమిఁ బడిన, మగుడఁ దెంపునఁగైకొనుమారుఁ జూచి.

క. మనకేల దుష్కరంబగు, పనిఁబూనుబజీతు దేవపతివేఁడె నటం
చని తెల్ప వచ్చెదేమో, తనురక్షపరోపకారితాధికముగదా.

గీ. ఆఁకలినిజెంది యడవిఁ బారాడునట్టి, బెబ్బులిని జేరి ముద్దులు పెట్టవచ్చుఁ
గోదమలేటికి దీర్ఘాయు వొదవుఁ గాని, యుగ్రుఁ జెనకిన నెవఁడైన నుండఁగలఁడె?

గీ. ఇంద్రుఁ డీరాజ్య మేలినయెక్కు వేమి, తారకాసురుఁడేలిన తక్కువేమి?
యతనిమది సౌఖ్యమును జెంద నితనిఁ గెల్చు, కార్యభాగంబు సులభానఁ గాదుసుమ్మి.

క. గౌరీహరులను గూర్పఁ గ, మారుం డుదయించెనని మత్తాసురరా
ణ్మారకుఁ డగు నాహరునిన్, గౌరిని జేర్పు టది కొద్దికార్యమె తలఁపన్.

గీ. సంగరహితుఁడు శర్వుఁ డాచానమనసు, గలఁచి సతితోడఁ గూర్పఁగఁ దలఁచెదీవు
కామ! యోజించి చూడు! మకారణుండు, కార్యసుఖదుఃఖములఁ జెందఁగాఁ గలండె? ౪౨

గీ. కానఁ బ్రాకృతసురలను గాంచి చేష్ట, సేయురీతిని హరునిపైఁ జేయఁబోకు
మనుము. రతిదెల్ప యీమరుం డందుకేమి, యంబ రక్షించు వెఱపకు మనిన నంత

సీ. చెంగావి జిలుగుకుచ్చెలకండియ బవంతి రాయంచ లడుగుల వ్రాలి మొరయఁ
దళుకుతళుక్కని తెళుకు జేడిసమీల కరణి వాల్గన్నులు మెఱుఁగులీనఁ
గులుకు సెన్నడల నగ్గలమైన నిట్టూర్పు కతన ముత్తెంపు ముంగర చలింప
విరులతో మురువంబు సరిగూర్చి కట్టిన సరములు కప్పుఁగీల్జడ నటింప
నిండుకల్వల రానిగ్గ నెగ్గికొనెడి, మొగము చిఱునవ్వు కెమ్మోవి ముడిచి యణఁప!
నిలక క్రీఁగంటి నిగిడెడి కులుకువగల, నీలకంఠుని వాకిట నిలిచి చూచి. ౪౪

గీ. సమయ మగుఁ గా దటంచును శంక వొడమి, యల్లనెచ్చెలులనుగూడి యంబనిలువ
నంది నేఁ జూచి చెప్పెద నింపెనిలువుఁ, డంచు భయభక్తియుక్తుఁడై యందుఁబోయి.

గీ. కుంభకవిలాసజఠరసంగుప్తపవన, రేచకబహిఃప్రసారసాక్షీకృతాంగ
పతవనిభారభుగ్నాహిపతిఫణముగ, నంతలోపల హరునిధ్యానాంత మగుట.

క. హైమవతి వచ్చి యున్నది, స్వామి! భవత్సేవ కనుచుఁ జాగిలఁబడి తా
వామూసి విన్నవించిన, చో మంచిది గాని యనుచు సూచనఁ జేయన్.

గీ. అమ్మ! చనవచ్చు హరుసేవ కడ్డ మేమి, యింతవార లె మీ రన విభునియొద్ద
కుత్తరవు లేక చను మెట్టు లొప్పననుచు, న్యాయముగఁ దెల్పుచుసఖీజనంబుతోడ.

చ. కసటు తెగన్ బుటంబిడు చొకాటపు నేరెటివాఁకదీవిక్రొం
బసిఁడి జగాసుహొయ్యగల మట్టెలు గిల్కుగిలుక్కురం చనన్
బసపుఁ బూచినట్టు లగుమైజిగి తళ్కుతళుక్కుమం చనన్
ముసిముసినవ్వుతోడ హరుప్రోకుల వచ్చెను గౌరి ముద్దుగన్.

గీ. వచ్చి సఖులను గనుఁగొన్న వారు తారె, యక్కఱను నెత్తి తెమ్మన్న యట్టివిరులఁ
బాదములఁ జల్లఁ దాను బ్రణుతిఁ జేసి, తలను ముడిచినపువ్వులు తాఁకునట్లు. ౫౦

గీ. ప్రణతి గావించి వ్రాలెడిభ్రమరకములఁ, గొప్పనకుఁ జేర జిగిదేరు గోళ్లఁ దీర్చి
గోవజవ్వాజి తావులు గుప్పునఁగ, జాఱుపయ్యెద చెఱఁగునుజక్కఁ జేర్చి.

ఉ. ఒక్కపదంబునందు బలువుంచి మఱొక్కటి తేలనూఁదుఁదా
నొక్కకరాంబుజంబు కటి నుంచి మఱొక్కటి తేలఁజాచుఁదా

నక్కలకంటి యంతఁ గుటిలాకృతితో నిలుచుండి నెమ్మదిన్
సౌఖ్య జనింప నాహరునిఁ జూచుచు నుండఁగ జెఱుకుఁజూపులన్.

క. పోఁకముడి వీడఁ బులకలు, మూఁకలిడన్ జెమట గ్రమ్మమోవిచలింపన్.
రైక పెకిల్లని పెట్లగ, రాకేందునిభాస్యఁ గనెఁ బురాంతకుఁ డఁతన్.

గీ. స్మరుఁడు పరదేవతాంఘ్రులు సంస్మరించి, చెఱకువింటను గరికల్వవిరినిఁ బూన్చి
కుడిభుజము తగ్గఁ జేటగా వడిగ నీడ్చి, శంభుఁడు చలింప మోహనాస్త్రింబువైచె

క. అదివ్యాస్త్రిము తగిలిన, నాదేవోత్తముఁడుచిత్త మట్టిటుఁ గదలన్
వేదాంతార్థము నిల్పుచు, శ్రీదేవినిఁ జూచి నట్టి చింత వహించెన్.

ఉ. ఆనునఁగప్పుకీలుజడ యాకలఁగట్టిన ముద్దునెమ్మొగం
బానిడువాలుఁగన్నుఁగవ యాజిగిజేజీన మోవి యామెఱుం
గీనెడి సిబ్బెపుం జను లొకించుక చూచుచు నంతలోననే
మానస మేల ధైర్యమును మానె నటం చని కిన్క తోఁచినన్.

గీ. చట్టుబొమ్మకు గిలిగింత వెట్టినట్టు, లిప్పు డీవింతఁ జేయువాఁడెవ్వఁ డంచుఁ
జిఱునగవు నవ్వి కానిచూచెవనటంచుఁ, గనులఁ గెంపెక్కదిక్కులు గనుఁగొనంగ.

గీ. పాహి పాహి యటంచు దేవతలు వల్కఁ, బాహియనుటది భూమి నంబరమునందు
మరుఁడు వినునట్లు చుట్టి భస్మంబుఁ జేసె, శూలి ఫాలవిలోచనః కీలికీల.

క. గుగ్గిలపుఁబొళ్లఁ గొని తా, మగ్గిని రగులుకొను రీతి నతి వేగముగా
బగ్గుమన మరుఁడు దిగులున, డిగ్గాతే గిరీంద్రకన్య తేకువ దప్పన్.

గీ. బైటపడి యొడల్ గడగడ వడఁకుచుండఁ, గనులు తెఱవక మూర్ఛిల్లి కళవళపడు
తనయఁగనుఁగొనియభ్యామిధరవరుండు, మిగులభయమున నమ్మ! యేమే? యటంచు

గీ. శ్రోత్రియుఁడు దేవతార్చకై శుద్ధతోయ, పాత్రికను బూని కొనిపోవుపగిదిఁ గేల
బాలనత్తుక యోషధిప్రస్థమునకు, నరిగె వెనుప్రక్క భయమునఁ దిరిగి కనుచు.

ఉ. అంతిపురంబులోని కపు గాతఁడు వచ్చెడు సుద్దిపుట్ట న
త్యంతముఁ జేతులం బిసికి హా! చెడితింగద! యంచు నాత్మలోఁ
జింత జనింప వచ్చి తన చేతులబాలిక నెత్తి తేదుగా
యింతటిమూర్ఛ నియెవ్వరికి నెన్నఁడు నంచును నక్కఁజేర్చుచున్.

క. పన్నీరు చేతులం గొని, కన్నులపైఁ జిలికి సురటిఁ గైకొని విసరన్.
దిన్నఁగఁ దెప్పిరుచో నక్కన్నియఁ గని మేన మిగుల గారవ మెసఁగన్.

గీ. అమ్మ! యిదియేమి యంచన నామె పలుక, నాఁచి యూరకయున్నచో నట్టె విడిచి
తత్సఖీరత్నములను జెంతకును బిలిచి, చేరరాఁ దెల్పుఁడం చని చెయ్యిఁ బట్టి.

గీ. వారలిట్లు పల్కుచుండఁగ వనజబాణు, డంబకు సహాయమై వచ్చి హరుని మీఁదఁ
బువ్వుఁదూపులు వై చె విభూతి యయ్యె, వేఁడికనుమంట నందున వెలిఁచిన దన. ౬౯

గీ. వెలవెలను టంచు మెల్లఁగా వీఁపుఁ దట్టి, కొంగు విసరింప మంత్రి నీ కులముఁ బిలిచి
కల్లు కాఁచిడు మజ్జిగ జాఱఁజేసి, యలుక రెట్టింపఁగా లోన నల్లమేస.

సీ. లేనకప్పు మినుకప్పు కొనకొప్పు ననకొప్పు శృంగారరసము వర్షింపలేదొ ?
అలచెంగోవలవిందు తులఁజెందు కలనొందు నెమోమ్ము గనుఁగొన నిగ్గులేదొ
కటికల్వవిరి చెల్వ మఱి నిల్వ పురిగోల్వ నగుకనుంగవ సోయగము లేదొ
మినుకింపునన సొంపుగను కెంపులను నొంపు మోవినిఁ గాంచిన ముద్దు రాదొ
హితవు బాగాయె గాయకం బెఱుఁగఁడాయె, డాయఁగిన్క ఘనం బాయెఁబోయనీక
శాజిఁజేసి వేరాయ రాయడించి, బాల నేచిన దేమి బిచ్చాలసామి.

గీ. అనుచు సౌవస్తిగాంగనాజనముతోడఁ, గమ్మలల్లాడఁ గంకణాల్గల్లు మనఁగ
జాఱుపయ్యెద కొంగునఁ జక్కనిడుచుఁ, జేతులు మొగమ్ముఁ ద్రిప్పుచుశివునిదూఱు.

గీ. వారలాపల్కు విని యౌర వాసివాసి, మెచ్చుటను గాని మగవాని కీవితాన
నాఁడది యటన్న నాస్థానోనా యటన్న, మీకుఁ దెలిసెనే యంచని మేనయనియె

క. అట రతి యల్లముహోనట, నిటలతటీనయనకోణనిర్యాంతశిఖి
చ్ఛటఁ గని మూర్ఛిలి తెప్పిరి, దిటవున నవ్వింత పతికిఁ దెలిపెద ననుచున్. ౭౦

గీ. మదనికడఁ జేరి హరుకనుమంట నంటి, సీఱుగా దగ్ధపటమట్లు నిలిచియున్న
విరహపాండురుఁ డంచని వేగఁ దనదు, శ్రేలఁ బట్టినఁబోడిగాను రాలఁ దొడఁగె.

గీ. చేవిడిచి క్రుంకునది మున్న సిద్ధ మగుటఁ, జెల్లెబో ! యంచు నత్తఱిఁ జెప్పఁబోవ
వెనుక టక్కరములు మట్టు వెడలె ననఁగ, రవళికల్ నోటఁ బుట్టించె రతికినపుడు.

ఉ. హా ! రసికావతంసమణి ! హా ! యువతీయువమేలనక్రియా
కారక ! హా ! ప్రసూనవిశిఖార్జితదిగ్విజయా యటంచు న
వ్వారిజనేత్ర గుబ్బకవబుర్వన శైలతటంబుపీటికల్
వారఁగఁ జెట్టు కొట్టి పడవైచినభంగిని నట్టె వ్రాలుచున్

క. పుడమిఁబడి పొరలి తను నొ, క్కఁడు చుట్టం బనుచు నెత్తఁగా లేకునికిన్
గడునగు శోకము నెమ్మది, నడుగక మెల్లిగ వరాళి కారంభించెన్.

గీ. పంచమశ్రుఁదంతి బయకాఁడు పట్టి మీట, గమ్ము నును నాదమును గమ్మకరణిఁగాఁగ
వెలితిఁబోనీక రసికులు వినుచు మెచ్చ నక్కణిలునెట్టి యేడ్చె నప్పణఁతి యిట్లు.

క. ఏరావలె! చెంగట నిల, నేరా! హరనయనవహ్ని నిట్లగుదువె! నా
నేరాల నెంచి వేతే, యేరాజముఖిం దలంచి యేగెదు మదనా! ౭౬

క. పిచ్చుకపయి బ్రహ్మాస్త్రము, పుచ్చినచందానఁ దనదుపోడిమి చెడఁగా
బిచ్చాలనెత్తు వేలుపు, చిచ్చఱకంటిసెగ నిట్లు చేయుట తగునే!

మ. అకటా! నాపయి నీకుఁ గోపమన నేయామాటకుంరాదుగా
యొకనాఁడైనను నొంటిగా నిటుల నేనున్నట్టిదిన్ లేదు గా
యిఁక నన్వీడెదు నొద్దికైన చెలి నీ కెం దబ్బెరా! సామిగా!
మకరాంకా! దయయుంచి పల్కవలెరా! మాత్సర్యమున్ జాలురా!

సీ. జిగిదేఱు కెమ్మోవి చిగురాకు మొనపంట నొక్కి తేనియలాన నొచ్చెనేమొ
గబ్బిసిబ్బెంపుచన్గవ చప్పటులు జెందఁ గౌఁగిలించుట కల్గి దాఁగితేమొ
మగఱాల బిల్లలఁ దగిన కీల్జడ పెట్టువెన్నునంటుటకును వెఱచితేమొ
మొన సానసిడు గోటిచినుకు చెక్కులు సోఁకఁ చిమచిమమనుటకు బ్రమసితేమొ
ఏల కనుపట్టకున్నావి దేటిరంతు, బగిసి పోయేరు నలుదు రీపలుకు విన్న
నీకు హితవుగ నడిచెద నెగ్గనింకఁ, జెంతకును రార! యోరి లక్ష్మీకుమార. ౭౯

సీ. గుబగుబమని రవకూకిపల్కులు పల్కఁ గవచట్టములకుఁ దక్కవయినానొ
సమమధ్యచండవేగముల రీతు లెఱింగి రతుల నీమదినిఁ గరంపలేనొ
వృక్షలతాదిక వివిధసమాశ్లేష భేదంబులను నిన్నుఁ బెనఁగలేనొ
అంగుష్ఠముఖనిఖిలావయవస్థాయి కలల నేఁ డిందని తెలుపలేనొ
ఏలరా మోడి నామీఁద నేటిదాడి, తొయ్యలెవ్వతె చెప్పె నీతోడఁ జాడి
నమ్మ చెలువను వీడి యేనాతిఁ గూడి, సొక్కితివొ హాయిదోఁప యోసూనచాప!

సీ. దరహాసచంద్రికాంకురితమౌ కనుఁగవ యశ్రుధారా మోచి యగుచునుండఁ
బల్లవశయ్యలఁ బరఁగెడు నెమ్మేను భూధరశిలలపైఁ బొరలుచుండ
శృంగారరసలహరీయుతం బగుచిత్త మతిశోకవారిధి నణఁగియుండఁ
గాంచనశైలసంకలనాతిమసృణమౌ కచమునఁ బొడివప్పు గప్పుచుండ
బ్రతికియుండిన నోర్తువే పాఱివచ్చి కౌఁగిటను జేర్చి మదిలోని కలకఁ దీర్చి
యాదరింతువె గాక యాహారవిశోక, నార్తిఁ బడితివొ లేక దైత్యారిపాక!

ఆ. కోర్కెలెల్ల మనకుఁ గొనసాగ నీడుఁడు, కనులు దెఱచి చూచు ననుచు నుండ
నున్న సుఖముఁ గూడ నొక్కమ్మడిగఁ బోవఁ, గనులు దెఱచి లెస్సగాను జూచె.

కం. ఏమని తెల్పుదు! నావెత, యేమని నీకానివృత్తి మిఁకమీఁ దెవ్వా
రేమని రోయఁగ నున్నారే! మ[illegible]త మెట్లు దీఱు రీతిగ మదనా! ౮౩

కం. స్త్రీలోపము పుంశేషం బేలీలఁ ద్వంద్వమున మునీంద్రుఁడు చెప్పెన్
శూలిక డ చదివి తనమ్మత, మీలాగని తెలియఁదయ్యె నిఁక నేమందున్. ౮౫

చ. జలదసమాగమంబులను సంతమసంబులు రేలఁ గప్పె ద్రో
వలఁ దెలియంగనీక బలువంతలు పెట్టఁగ మిండగీలతోఁ
గులటలు జేరఁ బూవిలు లకోరులు బూనుక తోడుసేయఁగాఁ
గలిగిన ధర్మమైనఁ దలఁగావక పోయెఁగదా! మనోహరా!

సీ. పెళపెళ మనిమ్రోగు పిడుగుల మొత్తము పెట్లక్రోవులవాగు వితముగాఁగఁ
దళతళయం చని వెలుఁగుమెఱుంగులు దీపికాస్తోమంబు కైపుఁ జెంద
జలజలయం చను సలిలధారావళి పన్నీటిచినుకుల పగిది గాఁగఁ
బటపటయని మైనిఁ బడుచుండు వడగండ్లు వికసితమల్లికావృష్టి గాఁగ
నిబిడతమము వితానము నీడగాఁగఁ బెండ్లికూఁతుండ్రచందాన వెడలివచ్చు
జారిణుల వానకాలాన జారతతిని, నొక్కటిగఁ గూర్చు నెవఁడింక యోర్తుపాంక

ఆ. ఊరివారిబిడ్డ నోటించినది లోన, లోఁతుఁ జూడుమన్న రీతిగాఁగ
దేవపతులు నిన్ను డించిరే! శంకరఫాలనయనవహ్ని పాలుగాఁగ.

కం. నామదిలోపల నీవును నీమదిలో నేను లేమి నిక్కముగాదా!
నా మెయి హరదృగ్వహ్నిని, నీమెయి నిటురాజి నిలుచునే! వలరాజా!

కం. సన్నంపు చీరఁగట్టుక, తిన్నఁగ నేవదువ తోడితెరవ లాసీ! నీ
కెన్నె నెల లవ నవ్వుచు, నెన్నో యని మొగము విసరు టెపు డిఁక మదనా!

సీ. నిల్వుటద్దముఁ జూచినిగ్గుతళ్కొత్తఁగా మోమునఁ గస్తూరిబొట్టుఁ బెట్టి
జవ్వాజిపైని వాసన హెచ్చఁగా నంచి విడిపూలు కొప్పున ముడుచుకొనఁగఁ
గండిచిల్కబవంతి కలగట్టు శ్రేవాఁత సన్నచీరెలు వింతవన్నెఁ గట్ట
గమ్మగమ్మన తావి గ్రమ్మ కుంకుమపుపూవుల నలుగిడు మేన కలప మలరఁ
గలదు లేదనురీతిగఁ గన్నఁగవకుఁ, గాటుకను సన్నముగ రేకగాను దీర్ప
నేమ నోఁచిననోము పోనే యడంగి, యెఱుఁగవా నీవు చనుదారి యూళవైరి. ౯౦

ఉ, ఏమునికాంత జెంప నలయించిన వేళల శాపమిచ్చెనో
యేమహనీయశీల ప్రాదయేశ్వరుఁ బాసిన వేళఁ దిట్టెనో
యేమధురాంగి నీకె బిలువ నేఁగొన నన్నను దుమ్ముచల్లెనో
యేమనుకొందుఁ జెల్లి మిది యొగ్గునఁ జేయక మానసాయకా!

క. అలరులదండను గోత్రి, స్థలనంబున నిన్ను నేను గట్టితి నంచుం
దలఁపునఁ గిన్క జనించెనొ, తెలియవు నాచేత చిలుక తేజీరౌతా.

ఆ. కోపమున్న నన్నుఁ గొట్టిన నీచెయిఁ, బట్టి నెవరికైనఁ బాడియగునె
అట్లు సేయ కేల యలిగితి వూరకే, కొన్న దానిపైనిఁ గోప మేల?

క. నీవు మును బంపితేమో, పూవుల గిజిగాడు దెచ్చి పొక్కుచు నుండన్
నావేనలినిడె నిప్పుడు, హా! వేళ యెఱుంగఁగలవె! యది హృదయేశా!

చ. గడియకుమున్ను నీవు వినఁగాఁ బడినవ్వెడురీతి బూతులౌ
నుడువులు కొన్ని రాచిలుక నోటికి వచ్చెడిజాడఁ జెప్పి నా
యెడఁ దెలుపంగఁ బంచితివొ! హా! యది యిప్పుడు చేరి చాలలో
నెడయక నాడినందులకు నేడ్తునొ! నవ్వుదునో మనోహరా!

చ. కడెములు కంకణాలు విడిగాజులు గల్లనఁ గేలు ఱొమ్ముపై
నిడుకొనువేళ నారవళి నేమని చూడఁగలేక యూరకే
విడువక పల్కుచున్నది వివేకము చాలని కూకి మేలుమేల్
పిడుగునఁ బడ్డవారిఁ గొఱవిం గొని చూడెడురీతి నోపతీ!

ఆ. గడ్డిమగఁడు చనిన కోమలియేడ్చుచో, మన్మథా యటన్న మాట వినమె
అట్టిమగఁడె చన్న నవల సరోజాక్షి, యెట్టులోర్వఁగలదిఁ కేమి నాథ!

గీ. అనుచు వగచుచు నీవేళ నలవసంతుఁ, డెందుఁబోయెనొ? యంచునొక్కింత పలుక
నేమియేమి యటంచను నెలుఁగుతోడ, నతఁడురాఁగాంచి బహుళ శోకార్తిమించి.

ఉ. ఏ మనుకొంచు వచ్చితి విదే మని తెల్పుదు చూడు మల్లదే
కాముఁ డదే రసాలవిశిఖాస్త్రి మదే కమలాదిపాయక
స్తోమము భస్మరాసులుగఁ దోచి భ్రమించెదొ! యిట్టులాయెఁగా
సోమకళావతంసు కనుఁజూపుల నే పలవించుచుండఁగన్.

ఆ. పూల నేసి తమినిఁ బుట్టించి సతితోడఁ, గూర్చఁబోవ నిట్లు కోపగించె
కంటిమంట మరునిఁ గాల్చెఁ గా! పరమేశుఁ, డిట్టిగొడ్డు కాని నెందుఁ గాన.

చ. గరడిని సాముసాదనలఁ గల్గినవాఁడనొ యుత్కటాయుధాల్
కరములఁ గల్గువాఁడనొ చొకాటము కత్తులముల్ గలాడనో
విరులను దూపు లుంచుకొని వేడుకగా రసికాలి వైచుచున్
దిరిగెడి నీరుపాపను వధించెను శంభుఁడు శూరుఁడేకదా!

ఆ. రసికవరునితోడ రాత్రిందివమ్ములు, కలను జేసె నేని బలువుగాదు
మంచిమాటలాడి మన్ననఁ జేసిన, మూర్ఖుఁడైన వాఁడు మోసపడును.

గీ. కంటిమంటచేతఁ గమలాస్త్రుఁ నీరీతిఁ, జేసి శివుఁడు కీర్తిఁ జెందుఁగాక !
కాని యందుకేమి కనుఁగొనుమీ నాదు, కడుపుమంట యతని విడువకుంట. 103

సీ. తానిరంజనుఁడు గాఁ దనరుచుండును గాక శివుఁడు నాకను లట్లు చేయనేల
తానునిర్గుణుఁడుగాఁ దనరుచుండును గాక శివుఁడు నాగళ మట్లు చేయనేల
తాను నిర్లేపుఁడై తనరుచుండును గాక శివుఁడు నామే నట్లు చేయనేల
తాను నిస్సంగుఁడై తనరుచుండును గాకశివుఁడు నన్నట్టులు చేయనేల.
తనకు సుఖమును గావింపఁ దలఁచి వచ్చి, పూలు వైచెను దాన న్నైచీలిచనెనె
యేదిగా యమ్మ నామగం డేమిచేసె !, నుద్దవిడిఁ జెప్పఁ గా యింత యోవసంత.

సీ, దుఃఖాబ్ధిలో నన్నుఁ ద్రోచెనే వీనికి శంకరనామ మేజాడ నిలుచు ?
సారస్య మెఱుఁగక మారునిఁ గూల్చెనే వీఁడు సర్వజ్ఞుఁడై వెలయఁగలఁడె
న్యాయంబుఁదప్పిన నడక గల్గిన వీని రాజశేఖరుఁ డనరాదు గాదె
పాప మటంచని భయముఁ జెందని వాని నచల ధర్ముఁ డటంచు నాడఁదగునె.
అధికముగఁ దిట్టఁదగదని యడఁపవలదు, కోప మీతఁడు చేసినకొదవయేమి
నేను నాపతిసౌఖ్యంబుఁ బూనఁ జెప్ప, మా వెఱపులేదు నాచెంతనోవసంత !

క. నీవు కొలువంగ వచ్చుట, దౌవారికుఁ డెచ్చరింపఁ దడయేమనుచున్.
జేపిచి చేరఁబిలిచెడి, పూవిల్తుఁడు పలుకఁడేమి మోడి వసంతా!

గీ. నీవు వచ్చితి వం చని నేను జెప్పి, పలుకఁగాఁ జేతు నీతోడఁ బదరవలదు
ఇదుగో ! నీనెచ్చెలివసంతుఁ డేమి యనుమి, పలుకునో లేదో చూతము పలుకరింపు

క. చనెఁ జనకుండినఁ బలుకఁడె, చనినన్ నీవిటకు వచ్చుజాడను మరలన్
దనువుచకు నుసుఱు రాదా ! కనవలెనో యింకఁ గొంతగాక వసంతా !

క. ఆసుగభీతిం దలఁకెడి, యాసురభీపుల మాట లాలించి వితా
యోసురభీ ! చనెఁగద ! య, య్యో ! సురభిలశరుఁడు హరమహోగ్రాక్షిశిఖన్.

ఉ, హా ! యిఁక నేమిచేతు వెత లన్నియు నాతలవ్రాసె ధాతయ
న్యాయముగా మహేశ్వరుఁడు నన్గసియైనను దోసమంచు నా
నాయకుపై దయారసమునన్ గనిపింపక పోయె నయ్యయో !
యీయెడమన్మథుం దరిగి యేఁబ్రతుకన్ గనినవ్వరే ! జనుల్. 110

గీ. పెండ్లి మొదలు కొన్ని పెద్దకార్యాలకు, నేగునట్టి వారలెదుటనన్నుఁ
గన్నఁ దిట్టు తిట్టు లన్నియు దాఁకెడు, నద్విఘాతఫలము తాళవశమె. 111

చ. బలితపుఁగొబ్బిగుబ్బకవపైని నఖంబుల పోటులుంచ మ
చ్చులు గిరులం జయింపఁగను జంటగ వైచు జిరాలయుంగర
ము ల్మలువలె నిండి యున్నయవి పుత్త్రనిభుండు స్వసేవకుం డనన్
బలికెద నట్టినాయకుని బాయుట యేమని యోరి యామనీ.

క. కొన్నమగవాఁడు చూడఁగ, వన్నియ తెఱఁగఁగను ముందుపయనము నడిచే
కన్నియకన్నయ వెనుకను, మన్నకు మన్నను మదేటిమాట వసంతా.

క. మాకుల దైవతే మగుటను, మా్రికుల దైవతము నున్న పల్లవ శయ్యల్
మాకొనఁగితి వల్లదియే, యీకడఁ ది్రముఖముగఁ జేసి యిమ్ము వసంతా!

గీ. అడ్డిచెప్పకు నాపైని నానయిడినఁ, జెవులు మూయుచు శివశివ శివయనెదవు
అతనిఁ దలఁపకు బగ్గుబగ్గనుచు నాకు, మంట రేగెడుఁ గంటి ముక్కంటిమించి.

గీ. అతని కీకొండపై యింటి కక్కటేమొ, యట్లనే సేతు యోజన యందుకేల
నేను జెప్పినకార్యంబు నీవు నడుపఁ, దానెయగునంత నయ్యో సుఖాన మనని.

సీ. దండెములను బొడ్డుదారాలతో వ్రేలు గిజిగాఁడు లెత్తుమి కీడుఁజెంద
గుడ్లను బొదువంగ గూట నిల్చిన కూకి యందె మే పిడకున్కి నవిసి చనఁగ
నలిగెడుతటియాట నవతాళమినిఁ జిల్క గోటగీఱుమటంచుఁ గొట్టుకాడఁ
బంకజవని కేగఁ బంజరములలోనఁ గొదమరాయంచలు కూఁత లిడఁగ
నరితికాఁడైనపూవిల్తు నట్టెకొట్టి, కల్లవెల్లిగఁ జేసె నాకాఁపురంబు
దోసకారైన శివుఁ డిది తోఁచదయ్యొ, నసదుగాఁ బోనె నాచింత హా వసంత.

గీ. కొఱలుపులి లేఁగదూడను గొంచుఁబోవ, నరయ నమ్మయటంచను నావురీతి
నోరి కొడుకా యటంచును బాఱివచ్చి, నత్తఁ జూచినచో నెంత యగు వసంత.

క. కొన్నది యిట్టుల వగవఁగఁ, గన్నది యిది విన్నదెంతగా వగవ దయో
కొన్నినవిలుతుని వలెనొకఁ, డున్నాఁడా కనులఁ జూచుచుండ మటన్నన్.

గీ. ఉండ నేయుండఁ డట్టివాఁ డున్న నేమి, యామె కనుఁగొన్న బిడ్డపై నాసచేత
పినిఁగనుచున్నదని తప్పిపోను మాట, నేను గనుచున్న నేమాపవ్రినానసమయ. 120

గీ. అత్త యింటికింటి కరుగుచున్నది, ముసలి యైనమామ మొగముఁగినఁగ
నీతఁడిట్లు లైన నేనిందు నిలుతునే, యతనిబ్రతుకదెట్లు లగువసంత.

గీ. శరభమైవచ్చి మును దనచట్ట చీల్చెఁ, బెద్దకొడుకును దలద్రుంచెఁ జిన్నవాని
నిటులఁ గావించె శంభుఁ డిదేమి యనని, మామ మొగవాఁడె ముదుసలిమగువగాక.

గీ. మోసపోయంటిఁ గూఁతురు మోము చూచి, యతని నేమనఁ జాలఁ డాహారి నిజంబె
కొడుకుఁ గోడలు సంకటపడిరఁ బడిరి, వారిపైఁ బ్రేమపోవ దెవ్వారికైన. 123

గీ. శరధియొద్దను గొన్నాళ్లు సౌఖ్యమంది, శంతనునితోడఁ గొన్నాళ్లు సరసమాడి
హరునితల కెక్కి కూఁతాడునట్లు చేయు, కూఁతురా నేను హరికినిఁ గోడ లంతె.

క, నాపైన మనసు వీడఁగ, నాపార్వతిఁ దెచ్చి విడిచె హరునికటంచున్
గోపించి యతని చేతనె, నాపతిఁ జంపించెఁ దెలిసెనా సైన్యపతీ.

క. తనకా మేనను బాండువు, తనయునికి మహోదరంబు దానికిఁ గొండెల్
వినిసేయు హత్య మందా, కనుఁగొనుమా హరుని వింతకథలు వసంతా.

వ. అని యకాండతాండవంబుగా సుదగ్రాగ్రహంబును జింతాభరంబునుం బెనఁగొన్న
నానావిధంబులం బలుకుచుఁ దండోపతండంబుగా శుకపిక శారికా కేకిలోకమ్ములు
హరనిటలనయనతటనటచ్ఛిఖిశిఖాపటలసమాలీఢవిషమశరగాత్రభస్మరాశిం జుట్టు
కొని యట్టిట్టుఁ గదలక కనులనీరులం బెట్టుకొని వికృతస్వరంబుగా స్వజాతిరోదనం
బుఁ జేయుచుఁ బరస్పరంబు మెడలమెడ లిడుకొని పక్షతులు సాచి కౌఁగిలించికొను
చు ముఖముల దైన్యమ్ముఁ దోఁప నరమోడ్పు కన్నులుగాఁ జెంచువుల ధరణికివంచున
వియును తదగ్నిజకణమ్ములు మాయతోద్ధూతమ్ములై నెగయ నెగయుచుఁ బడినఁ బ
డునవియును మదాగ్నిశిఖయ పోవు నెడ వెచ్చగానుండఁ దాపంబు వారించెదనని తె
క్కలవిసర జ్వలజ్జ్వలనజ్వాలికలు బగ్గురనుచుఁ బైపైఁ గర్ణఫలంబులరీతిని మేటినీవ
లఁ బడునవియును సవిధసరోవరంబులఁ బడి పైపైనంటు జలకణముల విదళించి యా
ర్చునవియుఁ బొగలెగయ వర్ణసామ్యంబున లేచె లేచెననునవియును భస్మరాశిం జూచి
తనుం జూచి పలుకనోపుతేమిఁ గుందునవియును దాచరపోవవల దని యడ్డగించునవి
యును బరమేశ్వరుఁ గాంచి వెదకి వెదకి కూకవేయునవియును భస్మోద్ధూళితుల
గు జటిలు లత్రిపురహరవేషసామ్యంబున మారకు లని నెగసి త్రోటీపుటమ్ములఁ
దలలు వాడిచి చేత విసరెడికోనఁ దప్పి తేలునవియు బైరి లగుడు జాళువంబు మొ
దలైనవి తిరుగఁ గొట్టినఁ గొట్టి[illegible]నుచు దేహవైరాగ్యమ్మున నచ్చోటు వదలని
యవియును గూటగుర్తిఁ బొదుగక లచ్చికిఁ గొడుకొదిఁగె నింక నివియా నన్ను
రక్షింపఁ జాలుఁ జాలు నిది మాయాప్రపంచం బని విడిచి వచ్చి గుంపులు గూడి
యాగెలార్చునవియును అణుజాలు మేఁతకై కిచకిచ యనినోరు తెఱవ మంటచేఁ బం
టపట్టించి పడఁదొర్లి సివచ్చి యచ్చెరువుపడునవియు శలభాదికీటంబులు చెంత నెగసి
నొకరిగోంసించి చొక్కసాతుటకు ఫలంబుఁ గంటి మారక చనుండనుచు నిర్వ్ర

లఁ జెందునదియును నింకఁ జిగురువిల్తుఁడు లేక యీశరీరంబు లుండుటకోసమలయు వా యని బోయవాఁ డొడ్డునురులం బడునదియును మరుఁడునాకీ క్లైబ్యసాధుడు రని కోయవాం డే్రియు నంటవిరిచి కెదుర నిలుచునదియును నీమట్టు మేలిమిగిఁ జనుటవాసి యని మతరాచ వలపూడ్చు చెలమం బడునదియును స్వామికనులముం దఱఁజనని మేనులకు నిట్లు సేయుట యుక్తం బని యేనాది లాలంపుఁగోరి్రవులకు ముందుఁ బోవునదియును మేనులుండ నుండ వెతల కిమ్మయ్యెడు నని పట్రి, పరికి, యెఱుకలు గుబిలికానికడనుంచు జీవురుగండెలఁ గూర్చుండునదియుఁ గుత్సితసేవకగ్రమై యత్యున్నతశాఖిశాఖాశిఖావేష్టితాంగను లై యాఁకటంగుములుసాలె కింజెర తాఁ్రచులకు వాఁతియెఱగాఁ బోవందలంచు నదియు మరుని మఱుఁగుఁజేసి మమ్మేలనిలిపితివి మమ్ము నట్లసేయుము ధర్మాత్మయని త్రిపురహరు ఫాలదృక్కీలికీలాకలాపంబు నెఱప జడలఁ గమిచియీడ్చునదియును, బరులఁ జేరనీక తన్నుంగాల్చు మనునదియును వగవవల దని రతిపదంబులం బడి పొరలు నదియునుగా నుండఁ దిర్యక్కులకుఁ గలుగు పే్రమానుబంధంబు శేరికిం గలుగ ననుచుఁ బరితపించు తద్విలోకనజనితలోకాంధకారంబు హృదయంబు పట్టక వెలువడి మేనెల్లెడల నల్లుకొనుకీతిని బాల్యంబుకలిమి కౌటిల్యంబు మానక దోషాకరత్వంబునం జెందు నాపతి యిప్పని వారింపఁ డయ్యె నీవు శపియింపకు మని కౌఁగిలించుకొని వేఁడు యామినీకామిని తెఱంగునఁ బరమేశ్వరునికి లోకోపకారి యగు కుసుమాయుధువధియింప నొసంగుదుర్యశంబునకుబీజావాపంబొనరించువితంబున విస్రస్తకేశియైహరనయనవహ్ని నిచ్చటనుండుమ రుమరుండైనం దప్పదని పైఁదడిసేయఁబూనెనో యన నశ్రుధారాపరంపరలు వక్షోభాగంబునం దొరంగ మారునిఁ గూల్చిన యీశ్వరుండు విద్యోపాధిని జీవత్వంబుఁ జెంది హృదయంబున నుండ సులభుం డగుటఁ గోపభరమ్మునఁ బ్రహరించుదారిఁ గేళ్ళ ఱొమ్ము తాడించుచు సఖీజనంబు వలదువల దనివారింప వారిపలుకుల నిమ్మఱుచుండు సమయంబున. 127

క. ఓముత్తైదాయిట్టుల, నేమిటికి విచార మంద నీకఁ గొన్నాళ్లన్
నీమగని నీవుచెందెదు, నామాటల నిజ మటంచు నమ్మఁగవలయున్. 128

చ. హరునకుఁ గోపమైనను సురాసురఖేచరసిద్ధసాధ్యకి
న్నరగరుడాదు లొక్కఁ డెంగి నాశముఁజెందుదు రగ్గి నీసల
న్సురుపులదారి నట్టియెడఁ బూవిలుకాఁ డనెంతమట్టు పా
పెమ్మఱుక యొకింత లేదు గద యీశ్వరు డూఱడు వినుమ తన్వితన్. 129

చ. కమలభవుండు తాఁ గనినకన్నెను జూచి రమింపఁ బిల్వ నా
యమ మృగియై చనంగ మృగమై యతఁడేఁగ హరుండు వ్యాధరూ
పముఁగొని బాణమేయుచును బట్టకు మం చదలింప నంతఁ జి
త్తమున వివేకరీతిఁ దనుఁదానె కనంబడఁ డెంకిఁ జేరుచున్.

క. అహా! నన్నీరీతిని, నైహిక మాముష్మికంబు నంతయుఁ జెడఁగా
మోహింపఁజేసె మన్మథుఁ, డాహరుకనుమంటఁ గాలు ననిశపియించెన్.

గీ. అట్టిశాపరీతినయ్యె నాతండట్టు, లందుకేందుఁబడెన విందువదన
యెట్టులైన మగుడ నిష్టనాయకసిద్ధి, యవురుగాదె మోదమందు మింక.

క. పరమేశ్వరుండు గౌరిని, బరిణయముం జెందువేళఁ బందిరిలోనన్
మరుతోడను నీవుండఁగ, హరియును లక్ష్మియును జూతు రానందమునన్.

క. అని గగనము మ్మాటలు, ఘనతరముగ మ్రోయ వింతగాదా యనుచుం
గనుబొమలు నిక్క వదనం, బును బొడవుగ నెత్తి కొంగుముడి నిడుకొంచున్.

గీ. చెవులు చల్లగాఁగఁ జిత్తంబు రంజిల్ల, నంగమునను బులకలంకురింప
నమృతరసముఁ బోలు నప్పలుకులు విని, యధికమోద మాత్మయందుఁ గలిగి.

ఉ. ఏమిటివింత కన్గొనఁగ నెవ్వరిగాన నభంబుఁదక్కనం
దీమహనీయవాణి జనియించుట కేమికతం బెఱింగితిన్
వ్యోమముశంభురూపముగ నుండుటవల్లఁ దదుక్తిఁగాదె నే
నోమినయట్టినోముగద నోము తలంప జగంబులోపలన్.

క. కలకంఠితో విరిశరములు, సలపించినవాఁ డటంచుఁ బగవట్టక య
ప్పరమేశ్వరుండు మరునిం, జరుగం దయనేయు నిట్టిదేవుఁడు కలఁడే.

క. కరుణానిధి నిష్కాముఁడు, నిరవధికానందరసఘనీభావంబ
ప్పరమేశ్వరుం డతనికె, వ్వరిపైఁ గోపంబు వేఱె పలుకా దుదురే.

వ. అని వసంతుంజూడ.

క. హరుచేతఁ గూలుమరునిం, దిరుగనర్పింపఁగల పతివ్రత నెమకం
దొరకదు నిన్నొక్కతె నే, పరికించితి నిన్నుఁ గనినఁ బాపము వాయున్.

క. పరమేశ్వరుండు సుమన, శ్శరునిం దయనేయునెడు జాడలు విన్న
న్నరిపడదువాకు నీమెయి, స్ఫురియించెడు లక్షణములె పోనీయవుగా.

క. చరణాంగుళీతలమ్ములు, సరిగా భూమిపయి మోపఁ జాలినకలికిం
బరిణయముచేయుపురుషుని, హరుఁ డేమి యొనర్చుఁజాలు నప్పలు కేలా

సీ. హస్తపాదతలదంతాస్యరోమావళు లరిక్తంబులగుచు నేరమణికంటె
నతినీలకేశము లల్పభోజననిద్ర లల్పరోమంబు లేయతివ కవరు
స్థూలోరుయుగళంబు సూక్ష్మగండములు సుకేసనాస్య మేసుదతి కొప్పఁ
బద్ధకాంచనబింబ ఫలములవలె నక్షినాసాధరము మే నాతికెసఁగుఁ
పికసదృశవాణి పక్షిణావృత్తనాభి, వృత్తమాంసగత్రుకరీంద్రగమన ౧౪౩
యంగుళద్వయ చిబుక యేయతివ దాని, మగఁడు దీర్ఘాయు వగు నన్నమాట వినమె
గీ. కృష్ణతాల్వోష్ఠజిహ్వ శుష్కీకృతాంగి, పరివిరళవచస్క యేకకూపతిరోమ
స్థూలరోమశజంఘిక స్థూలగుల్ఫ, గండ హరుచేత రమణుని గైకొనియెనె?
క. ముడిబొమలు వెన్నసుళ్ళును, గడవవలెం దోఁచు పెద్దకడుపుం గలయ
ప్పడఁతులకు వోవురమణుల, నడుగఁగ నిచ్చినను దాత యందను వారునిన్
గీ. ఊర్ధ్వరక్తకేశి యుగ్రపింగళరక్త, వృత్తనయన పరుష వికృతదంత
స్థూలకంఠి యైనతొయ్యాలి నెన్నఁడు, సౌఖ్యమందఁ జేసెశంకరుండు.
చ. అని యతఁ డాడుచుండు నెడ నమ్మ చెల్ల యిదేటిమాట న
న్వినుతి యొనర్పఁ జూచెదవు వేఁడుక సేని యటాడఁ బోకుమా
యినశశిపావకాక్షుఁ డిదియే మని మర్లను జిత్తమందునన్
గినుకను దెచ్చుకొన్నఁ గడుఁగీడు జనించును నిల్పుమాటలన్.
క. అనుచు రతి పల్కినంతనె, వినుచు వసంతుండు మదిని వెఱపు జనింపన్
మనకేల యెట్టులేనియు, మనమున కానంద మయ్యె మహిషీ యన్నన్.
గీ. అల్లరతి చంద్రుఁ డొసఁగెడి యమృతమునను, నగవు దళుకొత్తు ముఖమజ్జనంబు సేని
యలవసంతునిఁ బూలు దెమ్మనుచుఁ దాల్చి, తెమ్మెరను జక్కఁగా వీవరమ్మటన్న
సీ. ఆఁకలితోనుండ నక్కటా యేమి యటంచుఁ జిలుక తీయనిపండ్లు చేతికొసఁగెఁ
గూఁతలు వేయంగ గొంతెండెఁ గదె యంచుఁ దేఁటి క్రొవ్విరితేనెఁ దెచ్చి యిచ్చె
నలయిక మెండాయె నమ్మయంచని పాన్పు కోయిల ల్చిగురుటాకులను బఱచెఁ
జేరుకొనుమటంచుఁ జెందమ్మిపువ్వుల రాయంచ బటువు బిళ్లల నమర్చెఁ
జూచుటకుఁ గల్గెనా నిన్ను సుదతి యనుచుఁ, గన్నులను నీరు నించెడి కళరవముల
బట్టి త్రోయుచుఁ బదిమాట్లు పసపసంగ, నెమ్మిజోడ వసించెను నెమ్మితోడ. ౧౫౦
మ. శమిమూర్ధన్య మనస్సరోరుహవికాసాధారసాధారణా
న్యమదద్వ్యక్త్రసుధాయమాన నిజనామారావమారావన
క్షమకేళ్యజ్ఞనిటాలలోచన మనస్సంపన్న సంపన్నతా
ఘమిధోమేళనకృద్దయార్ద్రితవిలోకాలాపకాలాపహా!

పంచచామరము. సరోరుహాంతరాళకాల్య సంపతన్మరందధా
ర్ధరాధరన్మహాగజాసురాజితాల్యభాసకా
దరీపుటీవిశన్మహోత్కటారవాఖ్యభీమగీ
ర్ధరాధరన్మనా కనాసురాజితాల్యభాసకా.

గద్య. ఇది శ్రీమద్బ్రహ్మా మామకప్రపాకటాక్షసంప్రాప్త నిత్యమహాసామ్రాజ్యధుర్య సర్వమహీపాలసంస్తూయమాన శౌర్యౌదార్య గాంభీర్య శోణాయమానదృక్కోణ విలోకనమాత్ర హస్తగతసామంత దుర్గ నిరంతరపూజాసంతోషితభర్గ కోటిసమాఖ్యాసమాఖ్యాతసత్కుల కలశపయోనిధిరాకాశశాంక ఘంటికాతురగ కరవాలదామ శార్దూలకృత్తిపల్యయన హయసింహాస్యకటకనీలాతపత్ర హనుమద్ధ్వజ మకరకేతన దివాదీపికానిజోపాంగనవవిధభేరికాదినిఖిలబిరుదాంక వాత్స్యాయనాదివేదాంతపర్యంత నిఖిలతంత్రనిర్మితగ్రంథ సకృచ్ఛ్రవణవిదితమహాకవిప్రబంధ నూతనతంత్రీకరణసామర్థ్యనిరంకుశప్రతిభావిభాసుర బహుళాగ్రహారప్రతిష్ఠాసంతోషితభూసుర కులక్రమాయాతసాహితీవిద్యానవద్య సకలసమ్మత నిజబిరుదపద్య దక్షిణాస్య సంసేవనాజీవన్ముక్తాయమాన శ్రీవిజయరఘునాథగర్భశుక్తిముక్తాయమాన మహోద్దండకవివిధేయ శ్రీమదారియరఘునాథతొండమాన్మహీపాలనామధేయ ప్రణీతంబైన పార్వతీపరిణయంబనుమహాప్రబంధంబునందుఁ ద్వితీయాశ్వాసము.

సంపూర్ణము.



శ్రీరస్తు.

పార్వతీపరిణయము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీకర వరకారుణ్యా, సాకర సర్వప్రపంచసంరక్షణవి
త్తాకర దేవవిభూషిత, గోగర్ణకులీనవితతి గోకర్ణపతీ.

గీ. అవధరింపుము మునుమాయ డాగ్రహించి, వైచుసమ్మోహనాస్త్ర [illegible] న్యడు
హుంకరించినఁ జేరిక నుండలేక, యచలరాజన్యకన్యక యీ [illegible]

క. ఆయమ్మ కటకటంబడి, యాయమ్మని కిల్లుసోఁక [illegible]
ఓయమ్మ నన్నేచకు, మోయమ్మయనుచుఁ జింత [illegible]

గీ. ఆఁడుదానిని నొంచుట న్యాయ మింతె, హరుని [illegible] డెలియఁ
దెలియ కంటిని యయ్యో తెలుపువోకు, మ [illegible] ందునదియె మేలు.

క. పరమేశ్వరుండు రమ్మని, కరుణారసదృష్టి [illegible]
కొలగాని మేని కగచా, ట్లరుదా [illegible] ధిపతీ.

గీ. అనుచుఁ దనలోన నెవ్వరు విన [illegible] దాప మగ్గలము గాఁగ
నఖిలభువనంబు లుల్లోల [illegible] లిసుమంత వెడలఁజేసి.

గీ. బొమలు నిక్కంగ నెమ్మో [illegible] తానె యాచన గావించి తల్లిఁ జూచి
తపము చలుపంగ మదిలో [illegible], సాగనుత్తరు వీవలె వేగ ననిన.

ఉ. ఆమె తదుక్తి వీనుల మ [illegible] గా వినంబడం
దామరపాకునీటివలెఁ [illegible] చిత్తవృత్తితో
గోమయినట్టినీతనువు [illegible] లుంగ వేమొ హా
యేమని కోరె దల్ల మునిచిత్తని [illegible] నిల్పుమాటలన్.

చ. నిలువర మైనలేక నను నిష్ఠుర [illegible] జేసి నవ్వెనో
నలుగురుఁ జూడ శంకరుఁడు [illegible] జేసె నంచునో
యలరులవిల్తుఁ డేగెఁగద [illegible] మని చింత దోఁచెనో
తెలుపఁగదమ్మ వేసటలు [illegible] తలఁ వేల పార్వతీ.

ఉ. ఎంతటిమాటవింటి నిది [illegible] ము చాలుఁజాలు నీ
వింతలు సేయఁబోకు [illegible] నేనిటు నిల్వనామదిన్

జింతయొకర్వసాహసము విన్నిపేడాయని పారఁద్రోలిసి య
త్యంతరయంబున న్సఖులు తన్గని కొల్వఁగ ధీరచిత్తయై. ౧౦

సీ. ఎండపాల్పడ్డయ్యొ నేఁడేమియుం జనిపట్టు నతివను మించెనోయనుచుఁ గదిమి
భుక్తి చేసినవెన్క బోవచ్చునని చెప్పనబలను నీవుచేయమని త్రోసి
వేళపాల్పడకితో వెడలంగననునట్టి తరుణిని వెన్క చూత మని తిట్టి
యమ్మయుత్తరవులే కరుగనె ట్లనిచేరు వనిత నామె యొసంగ దనుచు దూఱి
పావ లిడవచ్చుచెలిని నావలను ద్రొబ్బి, చేరికైదండ యొసఁగెడుచెలిని నవ్వి
పల్లకెక్కుమటంచ నుపడఁతినడిచి, కాంచె వనిఁ దూఱి యొక్కశృంగంబు గౌరి.

క. గౌరీశిఖర మనంగను, జేరొ నాశిఖరవరముఁ జెంపునఁ గని సొం
పారంగ సౌఖ్యసాగర, పారంగత యై స్వకీయభావం బలరన్.

సీ. తమకమలాకరత్వంబు నాకర్ణించి కినిసిపట్టఁగ వారికేలు చాపఁ
దనయనిమిషశాలితను విలోకింపగ నమరనాయకపురి యాత్మఁగుందఁ
దనయమృతాఢ్యత్వమును విచారించుచు నాదితేయావళి యాశ్రయింపఁ
దనసితపక్షసదాతిభాసితఁజూచి యంబురుహారాతి యాసపడఁగ
నడరుకువలయకల్హారవల్లకాది, వివిధసుమనఃపరంపరావిభవలోల
మత్తపుష్పంధయాగానమధురిమధుర, మిచటికాసారవితతియోయింతులార.

గీ. బహుళశాఖానుషక్తిచేఁ బొల్చెఁ గాంచి, శ్రితమార్గానుకూల సుస్వరతమింపు
సవనతంత్రంబు నడిపింపఁ జాలునట్టి, ద్విజులఁగనుఁగొనుఁ డిచటనో వెలఁదులార.

క. ఇచ్చటి మణిమయకంధర, లిచ్చటి నిర్ఝరతటమ్ము లీక్షించినచో
నిచ్చలు తప మొనరింపఁగ, ముచ్చట యుప్పొదును మానభూషణలారా!

చ. అనుచుఁ గృతాభిషేక యయి యాక్షణమందు సరంగదీప్తిచేఁ
గనకమయాంబరం బనుచుఁ గన్గొనఁదగిన వల్కలంబులం
గొనిధరియించె నెచ్చెలులు కూఁతలువెట్టి యిదేమటంచనన్
వినక సదానుగా యతులు వేసట గల్గిన పై గణింతురే.

గీ. నారచీర యొకటి నేసుకొనంవగు, నందుఁ ద్రిగుణరూప మైనయట్టి
మౌంజిఁదాల్చికొనియె మైగరుర్పొడువంగఁ, దంతిఁ బూలఁగట్టుదారిగాఁగ.

చ. రతనములుంచి వింత పనిరంజిలఁజేయు ఘణంబులోడఁతన్
జతిసరి యంచు నెంచఁగను జాలిన బిల్లలు కుచ్చువేడ్కయా
వితమున నుల్లసిల్లఁదగువేనలి విప్పుచు బభ్రుపింగళ
ద్యుతి జడగట్టఁజేసెను మిథ్యోముఖవీక్షిసఖీజనంబుగన్.

చ. పసిఁడిసలాక కన్న నరవన్నియ హెచ్చని యచ్చు లాడఁగా
మిసమిస లీనుచున్నెలయు మేన నొకింతయుఁ బ్రీతిసేయకే
విసువక భూతిఁ బూసికొని వేదుఱ రేఁగిన రీతిఁ జేడియల్
పసితన మేమి యంచుఁ దనుఁ బల్కినచోఁ జిఱునవ్వు నవ్వుచున్. 19

క. హారమంజీముత్తియమ్ములఁ, గొఱగాదని త్రోసి తాల్చుకొనె నెమ్మేనం
బరుసురుదురాకపేరులఁ, బరిజనములగుండె బగ్గు బగ్గనురీతిన్.

సీ. గబ్బిసిబ్బెంపుచన్గవపైన గలగల రుదురాక పేరు లుఱ్ఱూఁత లూఁగ
నాకుజాఁతనురాము నందాన గడనరి నారచీరను మేను చీరకొనఁగ
నడుమొపల నొకింత తడఁబాటు కనిపింప నమగుల నిడుదకెంజడలు చుట్ట
నదుటఁ బూసిన భూతి యెదురుగా నలిరేఁగి చెప్పలఁబడి దారి తప్పఁ జేయఁ
గటి ఘటిని బూని కటికి చీఁకటి యటంచు, నెండయంచు గణింపక యెల్లప్రొద్దుఁ
గొలనిజలములు తెచ్చి ద్రుమకులకుఁ బోయుఁ, జెలులకనుసీట నట నీరుచిచ్చు వడఁగ.

గీ. స్తనఘటపయఃపరిపోషితత్వమునఁ జూడ, జంపకరసాలవకుళాదిసాలములను
బుత్రతుల్యమ్ములుగ నెంచె భూధరసుత, బహుముఖతఁ దోఁచుఁగాదె పైఁగమానికన్న.

గీ. అంత తాపసనాథవృత్త్యనుగుణముగ, నంబ తాను దపోవృత్తి నాత్మఁ గోర
వామసామాన్యవిభ్రాంతి నేమొ యనఁగ, గ్రీష్మ ముదయించె నత్యంతభీష్మ మగుచు.

సీ. దవహుతాశనశిఖాదగ్ధ సముత్పతత్ఖదిరద్రుమాంగారకళికలనఁగ
నాత్మపేయాబ్ధిసమాకర్షణైకసరోజబంధుకరస్పర్ధిబాడబమన
జలధరశిథిలతాసంపాతినిశ్శబ్ద దంభోళికలశపరితాప మనఁగ
గతమనోజధ్వజగ్రాహకార్థసంచరద్విషమలోచనఫాలవీక్షణ మనఁ
గానె నవ్వేళను మరీచికావిలోక, జనితసలిలభ్రమభ్రమచ్చటులవేగ
మృగఖురోద్ధూతవసుమతీరేణుకపట, జలధరామోది వ్యాత్కీకిపండ మెండ.

గీ. అట్టియెడ నాల్గుపక్కల నగ్ను లొప్పఁ, గిరణములు కన్నులంబడ నరుణమధ్య
గతునిఁ బరమేశు నీక్షింపఁగాఁ దొడంగెఁ, గ్రిమసమున్నతమస్తకగాను గౌరి.

చ. అలగిరిజాత కన్నుఁగవ యబ్జము లౌట దివాకరప్రభం
గళను దొరంగకున్నయవో కాకసుధామయుఁ బైనయా మెయ
త్తులఁగల చల్వచేత నలహార్యుని కాక దొరంగిపోయెనో
తెలిసెద మంచు వచ్చి వినుతించిరి మౌనులు కూడి తద్గతిన్. 26

గీ. అట్టు లుగ్రవ్రతనిష్ఠ గదలక, యచలరాజకన్య యనెడిపల్కు
నిత్యమునను జేయఁ దపమును సాధించు, నంబఁ జూచి పొగిలి హా యటంచు. 27

సీ. సంజ్ఞ ప్రాప్తయైనఁ జాలుచాలు తపంబు దబ్బికి పాలైనఁ దావరాద
నీతికి బోసంబు నేను విన్నది లేదు కొద్దిగా నొక్కింత కొన్న నేమి
కందమూలమ్ములు కావచ్చు నంచని బుషులు చెప్పిరి భుజియించు టొప్పు
నిందులకొఱకును తే మొప్పుకొనియెడ మారగింపుము హా విరన్నమైన
నడుచుఁ బోరాడి వేఁడుచు నలసి సొలసి, చేతులను దట్టి చెక్కులఁ జేర్చి చేర్చి
యుస్సురం చని వేఁడినిట్టూర్పు విడిచి, యాళిజనములు తను గొంద ఱాడుకొనఁగ.

గీ. జప మని తపం బటం చని సంకటపడ, బాలికను ద్రోసి కూర్చున్న పరమశివుఁడు
నెన్న యుండని యని యొక్కలేమ యనిన, నటులనకుమంచు మఱికొందఱణచియుండిరి.

గీ. ఇట్టి తద్వార్త చెవుల నొక్కింత యిడక, చంద్రకిరణంబుల నయత్న జలదవర్ష
బిందువుల మేని తాపంబు డిందుపడఁగ, స్థావరంబులరీతి నద్దేవియుండె.

క. ఈవిధమున తన నైష్ఠ్యము, లీవనువాఁడించు నల్ల నేవిని సమ్మత
ప్రావృషమున మనుపనో యనఁ, బ్రావృట్కాలంబు వచ్చె వచ్చినయంతన్.

ఉ. గౌరితపంబుఁ జేయఁగను [illegible] దండెము తోడి బోఁట్లు ని
ష్టూరపుపవనసాంతరసముద్ధతశోకపయఃపయఃపాపకాం
కూరము చుట్టి వ్రాల్చుకొని గొబ్బున వెల్వడెనో యటంచనన్
నీరదము ల్కనంబడియె నింగిఁ దటిచ్ఛట లుల్లసిల్లఁగన్,

మ. కుటిలం జోపన వాన లంత జలధిలో [illegible] పండదండాగ్ని
స్ఫురదుద్వేలతరావలీనిపాతిలక్ష్య [illegible]
[illegible] సంఘవన్యస్పృణరక్త ప్రాయధారుచ్ఛటా
త్యయణత్వాత్తనదీనవీనతనులేపాలంక్రియాకంబులన్.

గీ. ప్రబలపవమానకంపితవార్ధ్రకసిత, కఖమౌఖాళిపనిభి [illegible] నవ్యజలద
మత్తభద్రమదాపవాన్నకటట, గళితమాక్తికతతియనఁ గరక లొప్పె.

[illegible] బిలములు నిన్ను నించి దొంతు చెప్పఁగలేక నెమళ్ళఁ బెంచి యా
జలదము నొంప భక్తిఁ [illegible] సామి భోగులు చింత నొంది గా
డ్పులఁ దిన కల్ల కేకములఁ బోఁగొనె నా పరి శత్రుమిత్రులన్
వాలిసినఁ గార్యసిద్ధి జగతిం దన దాన యగు న్నిజంబుగన్. 35

క. ఆసమయంబున యోగా, భ్యాసంబునఁ బూని బట్టబయలున నిరత
ధ్యాసంగ మడఁచి దృఢమన, హ్యాసనయై యుమ మదినిఁ దలఁచుచు సతిలోకన్.

క. హిమగుంతకును నుఱుములకును, జడిసిని సడగంప్త కింత జడియక పొట్టం
డడియవల దవలఁ బొమ్మన్ని, యడుగుకొనుం దేవి కనుఱ యాత్మనుతించెన్.

క. అంతటను వేగఁ దమన్నల, వంచల నిడి నీట ముంచు వసుజాస్తవ్రపై
గాంతాళించెనో యన జల, దాంతము శరవృష్టితోడ వడపెంచుటయున్.

గీ. కొత్తనీళ్ళని యెంచక కొలనిలోనఁ, గంతపఘ్నాఙ్గయుసంస్థితిగాను గౌరి
ముద్దుమొగమునఁ దేటులు మూఁగుచుండ, శివుని భావింపఁ దొడఁగె నిశ్చలతను.

క. హేమంత శిశిరములలో, సీమంతయుఁ బొగడుతిఁ జేసెతపం బ
ల్లేమంచని తోఁసియ్యాడె, యామం చొకలక్ష్మమా హిమాచలసుతకన్. ౪౦

సీ. పిల్లియుఁ బాసి రేలను వెనకు జక్కనపెంచె కదొన్యా యటం చని యంగలార్చు
మేయఁబోయిన తల్లి మెడ లెత్తి కనుచిక్కయణుజాల తాఁకలే యనుచు గంధు
శారికాకుంభవశ్రీవణ మొక్కంబైనఁ గని వెన్నెలఁగదా యనుచుఁ గరఁగుఁ
వాలిమూలి రాయుంచ తోయ్యాలి గప్పిన బోదువకయుండిన బుద్దిశిష్య
నంతలోపలఁ దనకుఁ గొండంతవ్యసన, ముండినంగాని యన్నియు నొడిగి వైచి
యన్యదుఃఖాసహిష్ణుత్వ మలరఁ జేయు, నందు కేమని యఖిలలోకైక జనని.

గీ. ఇటుల నయ్యంబ మనసులో నీశుఁ బెట్టి, యాఁకలిని గట్టి వప్పుల నవలఁ దట్టి
నిద్దురను గొట్టి వైరాగ్య నియతిఁ బట్టి, యుగ్రతపమును జేయుచు నుండె నచట.

గీ. అంతఁ బరమేశ్వరుఁడు మారుఁ డట్టులైనఁ, బులి నిదురవోవఁ బిల్లలు పొట్టఁ బడిన
గులుగులుమనంగఁ గొట్టి చింతిలని దారి, సనకముఖ్యులతోడి ముచ్చటలనుండ.

క. కలకల మని మొగసాలకు, వెలుపట నొకరవళి వొడమ వీని లెండువునం
దిలకింప నమరవర్యులు, కొలువంగ వటు వచ్చినారు గుంపుగననిన్.

ఉ. పత్తురుగాక యిం దనెడువారలను గన్నుల గిటి తెల్పుచో
బెత్తము చేత నెన్నికలు వెట్టుచు నంది చనం డటన్నఁ జే
కత్తులు దాపుల న్వయిచి కైకవకట్టుక నొక్క రొక్కరై

* * * + *

క. నారాయణు ము న్నిడుకొని, వారిజగర్భాదిసురలు వచ్చి ప్రణామం
బారజతగిరిపతిపదాం, భోరుహయుగళికిని జేసి ముద మలరారన్. ౪౬

డమరుకము. అవనచుంచుంచుబిత్తైంచవశకలసుమనస్సరితలతికా
కృతజటంటంటనినాదవినోదసాధకహస్తభాస్వ
డ్డమరుకంకంకంజనూతేనకాఖముఖైకకృత్యాభీషణ
మపిపతంతంతండుచేతసిభక్తిభాసినిమస్తకోపరి
విధృతగంగంగమ్యమానమనాదివచనైరంతరీక్షక
మునివశంశంశంసనీయ తనుంవిలోచనదహనభసి స్మిత
మదనచంచంచంచరీకిత సకలసురవరహృదయ పదయుగ
సరసిజంజంజన్యమానదయం భవంతమిహాశ్రయామః. 47

గీ. అనుచు వినుతించి సాంజలు లగుచు నిలుచు, ననిమిషేంద్రులఁ దనకటాక్షామృతరస
లహరిఁ దేలించి వచ్చితిరా యటంచు, శివుఁడు చిఱునవ్వుతోడుత క్షేమ మడుగ.

క. వచ్చితిమి దేవ రాకయె, యెచ్చటనుండుము సుఖాన నీతారకునిన్
హెచ్చంగ వైచిమీరే, కచ్చెలు సేయుమని సిగ్గుగైకొనఁ దలఁపన్.

ఉ. సంబళముం బళముమ్మలును జొబ్బగఁ గైకొని కొల్వరాక జా
లంబులు సేయుచుండుట బలాయది మాపయిఁ దప్పె యైనఁ గో
పం బుదయింప నిల్వవలెఁ బక్కన నిల్వక వచ్చెనేని దం
డంబును జేయ నీ చెడుగునా పురికొల్పెడు సోమహేశ్వరా. 50

ఉ. కొలువఁగ మేము వచ్చినను గొంపలలోపలఁ జొచ్చి చేడెలన్
బలిమిని బట్టిఁ జూచు నలపాపి యటంచని కాచియుంటి మ
త్తలఁపులు పోయెఁ గాదె సుమధన్వి భవద్దయచేతఁ గూల న
చ్చెలువలు వీథినున్న నిఁకఁ జీ యని త్రోయును వాఁడు మావలెన్.

క. మగువలకును మగవారికి, సిగపట్టెడి బట్లు మేనఁ జెయి సోఁకిన నే
వగ నింక వృద్ధిమత్తగు, జగదావళి లయముదక్క జననము లేమిన్.

చ. జలధరమంచుఁ బద్మమని చాపము లంచని మీ లటంచుఁ దీ
వలని నగంబు లంచని పరివాళములంచని స్త్రీలయంగము
ల్వలుకుచునుండు సత్కవులపల్కులు సత్యమె వానిఁ గన్న నే
తలఁపు జనించు వీట నది దైవవశంబున నేఁడు తోఁచుటన్.

గీ. అనుచు దేవతలాడిన నందుకేమి, చిగురువిల్తుఁడు చనుటకు వగవవలదు
మళ్లి రప్పింపవలసిన మాకు హెచ్చె, మదినిఁ దలఁచిన యంతనే కదలివచ్చు.

క. అది యెప్పు డనుచు మీరలు, పదటంబును జేసి కార్యభాగంబెల్లన్
జెదరింప వలదు మాకు, న్నది చక్కనయైన వచ్చు మదనుండన్నన్. 55

చ. త్రిదశులు కేల్మోడ్చుకొని దేవవరేణ్య యిదేమి నవ్వఁగా
వదరుచునున్న వారనుచుఁ బక్కునఁ గోపము సేయఁబోకుఁ డా
మదనుఁడు వచ్చెఁ గాక యది మానసమందున లేదు తారకుం
గదనముచేసి ద్రుంచు మొనగాని నొసంగఁగ కోర్కె మా కనన్. 56

చ. పకపకనవ్వి శంకరుఁడు బాలకులార యెఱుంగలేరు మా
మక చతురోక్తి నేను నటె మానసమందుఁ దలంచినాఁడ నెం
దుకు మఱఁ దుద్భవించినను దోడనె గౌరిని నన్నుఁ గూర్చ నా
యకలుషయందుఁ బుట్టిన మహామహుఁ డిష్ట మొసంగు మీకనన్.

గీ. ఔను సరి లెండు తెలిసె మీ రాడినట్టి, పలుకులోపలఁ గలిసిన భావమెల్ల
నైన మన్మథు రప్పింపుఁ డనుచు సురలు, పవనగోపహాయుఁ గీలించిఁ బట్టుకొనిన.

క. ముసిముసినవ్వులెనవ్వుచు, ముసలిని నన్నేల పట్టి పోరెద రయ్యా
పసిబిడ్డలారయనుచు, న్విసివి హరుం డంఘ్రియుగళి విడువ్రండనఁగన్.

గీ. విడిచియమరులు కామాభివృద్ధికారి, ముసలియే గద యంచని మాపలింపఁ
జేఁదు మ్రింగుమటంచని చెప్పినట్లు, వీరి పోరాట కొద్దిని దీఱ దనుచు. 60

క. మృతసంజీవిని యగుగిరి, సుతరూపము మదినిఁ దలఁప సుమశరుఁ డంతన్
రతితోడ వచ్చి మ్రొక్కిన, కృతహాసుం డగుచు వచ్చి తేయనుకొంటన్.

క. అంతర్హితుఁడై గుప్పునఁ, గాంతారపథంబు నట్టి గౌరీతుకర
ప్రాంతంబుఁ జేరి ప్రాక్తన, కాంతం బూఁబోడ మఱెంగి గాంచుచు నెమ్మిన్.

సీ. తనమోముదమ్మిని బెనుంపంగ వచ్చిన సవితృప్రథయనంగ జడలు మెఱయఁ
దనదు నెమ్మేనిని కుందనపుశలాకవుఁ బటిక వార్చినయట్లు భసిత మొప్ప
నంతరవాసియై యష్టమూర్తిఁ యటన్న పోలుపునఁ గేలఁ జిన్ముద్ర వెలయఁ
దనశుద్ధతత్త్వంబు గని బైట చనుదెంచు తమ మనఁ బులకలు తలలనెత్త
హృదయసంస్థితపరమేశవీక్షణాతి, సౌఖ్యగాహిత్య హేతుసంజనితశోక
భరముచే నన హర్షాన బాష్పధార, కన్నుఁగవనిండఁ దపమునఁ గౌరియుండ.

ఉ. అక్కట యేమి సేతు నిఁక హా ముసు వద్దికి వచ్చినప్పుడీ
చక్కరబొమ్మతోడ సరసాలను జేయక మోనవోతినే
నొక్కటి యెంచఁ గార్యగతి యొక్కటియయ్యె నిఁకేమి యోగినీ
ఫక్కిక యాజవంజవశుభప్రతికూలముగాదె చూడఁగన్.

క. యోగపరత్వము లౌకిక, భోగమ్ములఁ దలఁపనీదు భోగముకొఱకై
యోగపరత్వముఁ బూనిన, నీగజయానావతంస మీప్సిత మొనఁగున్. 65

గీ. కాని యాదేవిమనసును గన్న వెనుక, యోజనలు సేత మిప్పుడే యోజయేల
స్వీయహాపానఁ జనఁ బల్కి సిగ్గుఁ జెందు, ననిజరద్విప్రవరభూమికను వహించి. ౬౮

సీ. కపటరదాళితో నరయు గడ్డముతో బిగితప్పి కట్టును
న్వ్యపలిన మేనితోఁ గనులపైఁ బడి కప్పెడు భ్రూయుగంబుతో
గుడియను గేల నూనుకొని క్రొత్పున దగ్గుచు నోటితుంపురల్
చెదరఁ గ్రమంబుఁ జెప్పుచును శీతనగాత్మజఁ జేర నామెయున్.

గీ. నానరహితహుతాశన తుల్యుఁ డైన, వృద్ధవిప్రునిఁ గనుఁగొని వినయభక్తి
పూర్వకంబుగ నతనికి మ్రొక్కి నైన, ననుఁగుచెచ్చెలు లర్ఘ్యపాద్యాదులొసఁగ

గీ. శోభనపరంపరాస్తు సుశ్రీయనుచు, దీవెన లొసంగి కపటభూదేవవరుఁడు
కుండలమ్ములు చెవులలోఁ గునియఁ గాంతి, యడఁగి నంచని తలయూచి యగజఁ జూచి.

ఉ. ఎవ్వతె వీవు నేనడుగ నెవ్వరటంచరాకు మాత్మలో
నెవ్వగ పుట్టుచున్నయది నిన్నుఁ గనుంగొనఁగానె జాళువా
పువ్వునఁ దావియట్లు ముసు పొంక పుగు నెమ్మయి నొప్పిసేయునీ
జవ్వనమెల్ల నూరక యనన్యాతపస్థితిఁ బొల్లు సేయుటల్.

క. అని కపటవిప్రుఁ డాడిన, విని పార్వతి చెంత చెలిని వీక్షించిన న
వ్వనితామణి తద్భావము, గని యతనికి మధురవచనగతి నిట్లనియెన్.

చ. వినుము ధరామరేంద్ర పృథివీతలభార నిజైకధారితా
జనితమహాశ్రమాంబుకణసంశయకృన్నిమిహికావళీ విలో
కనపరభూధరప్రకరకల్పితయూథినమాఖ్య నిన్న గేం
ద్రునిపయి నంచరించుట నెఱుంగుదువే కద పల్కనేటికిన్.

క. ఇతఁ డలమేనకయంచను, సతిఁ బాణిగృహీతిఁ జేసి జపముల్ తపముల్
వ్రతములు సలుపుచునుండఁగ, సుత నొక్కతె నీశుఁ డిచ్చె శుభలగ్నమునన్.

గీ. అట్లు తపముచేసి యాయానమును జెంద, నభవుఁ డీయవలెనె యాఁడుబిడ్డఁ
దపములోనఁ గొఱఁత తగిలినదో యేమొ, లేకను మగవాని నీకయున్నె.

ఉ. ఆఁడుదియన్న నంతకనటా యని పల్కకు మేమి యన్నిటం
దీడని పల్కగాఁ దగిన యిష్టతము న్వరియించి వానితో
వేడుకగాఁ జరించినను వేయుకనుల్వ్రాలెఁ జూడ లేక యా
జాడను దప్పియున్న జలజాక్షిని జూచిన మంటలా యున్నే.

సీ. గంధాంధసింధురగామినియోఁ గాక పరగేహమునకేఁ బడఁతి యొంటి
శ్రుతిపుటవ్యాపకలోచన యోఁ గాక పరవీక్షణంబునఁ బడఁతిగ్రుడ్డి
సకలశాస్త్రార్థ విచక్షణయోఁ గాక పరునితో భాషింప బాల మూక
పతిపల్కు నోటిలోపలనున్న వినుగాక పరుఁడు పల్కినవేళ తెఱవ బధిర
యవయవము లెల్ల నున్నవి యందుకేమి, యున్న నేమాయె నుండిన నుండు నక్కె
యాఁడుదానికిఁ బురుషసింహంబుకీర్తి, నడువఁ గనఁ బల్క వినఁ గను నాయమగునె. 7

గీ. కాని యది యిప్పుడేటికా కథలు మనకు, స్త్రీపురుషతారతమ్యము ల్చెప్ప నేల
వెన్క శివుఁ డిచ్చు నయ్యాఁడుబిడ్డ వారు, మనుపుచుండఁగ నిండుజవ్వనము రాఁగ.

సీ. కప్పనీను చనుండు గొప్ప కీల్గొప్పున నంధకారాతిసౌహార్ద మెచ్చఁ
బుటములఁ ద్రొక్కెడి బటువుచనుంగవ యలగిరీశాకృతి నలరుచుండఁ
జిఱునవ్వు వెన్నెలఁ జెలఁగెడు నెమ్మోము సోమప్రభావాప్తిఁ జూపఁ దొడఁగఁ
గలదులే దనుపేదకౌనులేఁదీవియపంచాననస్ఫృతిఁ బ్రబలఁ జేయఁ
దాను వితగా మెలంగుట తగ నటంచుఁ, దలఁచిన వితంబుగానెల్లఁ దరళనయన
హృదయము శివైకపరతంత్రవృత్తి గాఁగ, దైవవశమునఁ గలిగెఁ దద్దర్శనంబు.

గీ. దృష్టశివ యైనయక్కాంత దినదినంబు, నర్చ సేయుచుఁ దచ్ఛివు ననుసరింపఁ
దామగాఁ గోరివచ్చిన తరుణి యగుట, నడ్డసేయక యాతఁడు చోకసేయు.

గీ. ఆందరానిపంటి కాసమిక్కిలిచెంది, చెట్టు లెక్కిపడినఁ జేయివిఱిగి
చింతసేయుచున్న చెలువవితంబునఁ, దల్లిదండ్రు లుండుదారిఁ జేరి. ౮౦

ఉ. ఆఁడుద్ది గాన సిగ్గుపడి యందఱిముందు మెలంగ లేక య
వ్వీఁడు దొరంగి నెచ్చెలులు వెంబడిరాఁగఁ దపంబు చంద్రమ
శ్చూడునిప్రీతికై సలుపుచుం గృశయై పరిశుద్ధవృత్తితో
నీడ వసించుచున్నఁ గని యెవ్వరనంగ నెఱుంగఁ జెల్పితిక్.

గీ. ఈరాజవదనపల్కినఁ, గారొదాయనకు రాజకన్యక లెల్లక్
మేరకు మేరగ నుందురు, వారన్నవి గావె సఖులు పల్కినపల్కుల్.

గీ. ఏరితోడను బల్క దీయింతి మునుపె, పరిజనము దక్కనిపుడు తపంబులోన
నెట్లు పల్కినఁ బల్క దదేటి మాట, యభిమతముగాదె మీబోఁటి కట్లుయున్న.

గీ. పేర దేమని యడిగెదో విడువవేమి, వినవలె నటంచు నాసయే న్వినుము వినుము
అంతకత దెల్పు దాని కిడెంతమట్టు, గౌరి యుమపార్వతి యనంగఁ గలవు కొన్ని.

గీ. ఇంత దెల్పంగఁ బనియేమి యెవరికైన, మనసులోపల దయపుట్టె మాసరోజ
నయన కభిమతసిద్ధి యౌనట్లు గాను, దీనని లోసంగుఁ డా యంచు భావ మింతె. ౮౫

క. ఆజ్ఞానత మెన్నఁటికీ, శైవలిపై దయను బెట్టి పరిత్యక్తమగున్
మాదురితే మెన్నఁ డడఁగును, భూదేవశ్రేణ్య తెల్పి పుణ్యముఁ గొనుమీ. ౬౭

వ. అని పదంబులు పట్టి వేఁడుకొను నత్తరుణిం జూచి యవ్విప్రుండు.

క. ఆవనజాస్త్రవిరోధికి, నీవనితామణిని జేర నిచ్చు జనింపం
దీవింతుఁ గాని కడ కది, దీవనయో శాపమో సతీరత్నంబా!

ఉ. చక్కఁదనాలకుప్ప నెఱజాణతనంబుల కాటపట్టు మే
నెక్కుడఁ జూచినం బసిఁడి నిగ్గులు చల్లెడు నంతగత్తె యే
దిక్కున నున్న దీచెలికి దీటగు నట్టిది యెట్టు లైననీ
చక్కెరబొమ్మ నమ్మునలిజంగముదేవర కిచ్చు టొప్పునే.

ఉ. సంజపురేకొ క్రొమ్మెఱుంగుసానలఁదీరిన కెంపొ గేదగో
కెంజిగురాకొ యంచు మదికిన్ భ్రమగల్గఁగఁ జేసి భ్రాంతి చే
రంజిలి తావిఁ జెంది మృదులం బగు నెమ్మెయిఁ బొల్చునట్టి యీ
కంజదళాక్షి నీవగునె కప్పురకేల్బికిరంపుజేజెకున్. ౭౦

ఉ. ఒంటిగ నుండి యావెనుక నొక్కతెఁ గైకొని యిర్వు రాటచే
వంటక మ్మిమిన్ గదుపు పాటుకు సుళ్ళఁగఁ జాను నల్లవా
ల్గంటియు నొక్కదేహముగఁ గన్పడుచుండిన యట్టిమంటనే
మంట వచింతు స్త్రీలకతఁ డాఁకలిఁ దీర్పనె పోయి గూర్చునే. ౭౧

క. పాంసువ్రతనువ్రునఁ బోఁపఁగఁ, గుండల్యాదులను బుచ్చుకొన్నంజనకే
మెంతుకొనుచున్న దిఁకనె, క్షుంఠును పై యతని కీమె నొసఁగుట తగునే.

ఉ. బాలికతోడ నెప్పుడును బల్కుచు నెమ్మల నాలపాణికిం
గాలొకచే నెఱ కుంటిన లెఁ గన్పడుచున్నది లేక కోడె నే
వేళల నెక్కుచున్ దిరుగ నెట్టియొ యల్లది కిరంద మాపకే
కేళికయాడఁగాఁ జెలిసెఁ గీలిది నేను బ్రియానఁ దెల్పితిన్.

క. ఒకకను దెలియదు రాత్రుల, నొకకను పగలింటఁ దెలివినొందక యుండున్
ఒకకన్ను పొగటుకమిన్నక, దిఁక నెవ్వతె శివునిఁ జెంద నిచ్చించు మరిన్.

ఉ. గాములఁ జుట్టిన న్నిలిపి కైకవ గట్టఁగ బుస్సుమం చనం
బాములు సొమ్ముగా నిడిన భస్మము మేన నలంది కెంజెడల్
భూమిని వ్రాలి కూలమును బూనుక కేఁగని గంతునేయు నా
స్వామినిఁ జూచు నెచ్చెలికిఁ బ్రైనవరా వెఱపేకిఁ దీర్పగన్. ౭౫

క. ఇంటింట బిచ్చమెత్తిన, వంటకమును బుర్రెలోన వైచుక తిను నీ
కంటం గొం తిడ రోయక, యంటుదువే యనుచు నీమె నడుగుము బోటీ. ౯౬

క. విసమును మెసవుచు విసువక, నసనసయను కళవసంబునందాలుచు న
మ్మసనంపురుదుద్రితోడుత, వసియింపఁగ నీమె నెత్తి వ్రాఁతా బోటీ.

సీ. జడగట్టఁ బెన్నె లిప్పడిచి పెట్టినవాఁడు దీని కెచ్చటినుండి నూనె తెచ్చుఁ
గళవసంబును జుట్టి కట్టుకోఁగలవాఁడు దివ్యాంబరము లెట్లు దీని కిచ్చు
బూది పూసికొని యుప్పొంగుచుండెడివాఁడు గంధవొళ్ళను దీని కెందువెదకు
విసమును జేకొద్ది మెసవి తేఁచెడువాఁడు దీనికన్నంబు నేతెన్నఁ బెట్టు
వలదు వల దని యాతఁడు పట్టితోఁయ, వాసి బాగాయె నీవు కావలె ననంగ
విడువకే మనిపోరు నీవెఱ్ఱిపడుచు, చూడవలదె మహేశుచే సుఖము గలదె.

సీ. సాయంసమారంభసమయసంక్షుభితఘోరవనిర్ఘోషభీషణంబు
గృధ్రరాట్పక్షవిక్షేపసముద్ధూతదుర్భసితచ్ఛటాధూసరంబు
పర్ఝశిలాతలప్రాంతసరీసరచ్ఛ్రోణితఝరలిప్తశుష్కకంబు
మాంత్రికపటలీసమారబ్ధజపపురోన్నృత్యన్మహోగ్రదుర్దైవతాక
మల్పవీర్యపిశాచికాప్రాప్తకుణప, సంజిహీర్షాభయప్రవస్థవిరఘాత
కహకహధ్వనిభిన్నాద్రికుహరమైన, మసనమున నాఁడుహరుని నేమగుడ వేఁడు!

క. తెనుభాషించినఁ దిట్టిన, వినుచేగాకేమియనుచు వివరించి యదే
మనఁడాశుద్ధబ్రహ్మం, బును బెండ్లాడు చెలి సుఖముఁ బొందునె బోటీ. 100

సీ. షాంఘ్యని మధురలోపలను గొన్నిదినాలు కట్టె లమ్మినసుద్ది కలదొలేదొ
వారాణసిని గొప్పసారాయికుండలోపలఁ దూఱుకొన్నది కలదొలేదొ
త్రిశిరఃపురంబునఁ దిరుగు చేడెకు సోదికత్తెగా నున్నది కలదొలేదొ
శ్రీకాళహస్తిలోఁ జేకొద్ది బోయయెంగిలిఁ దీసి తిన్నది కలదొలేదొ
యదా నిజంబె యటంటివా యట్టె పోని, లేదు దబ్బఱయంటివా లేచి రమ్మ
నీకుఁ దార్కాణ చేసెద నేనె వచ్చి, యట్టిగేస్తుని నెవతె పెండ్లాఁడుఁ దలఁచు.

శా. శౌరారాయెంతటిహెచ్చు శంకరుని బెండ్లాడంగ లింగంపుటా
కారం బొక్కటి మఁటిముద్దఁగొని వేగంజేసి యల్లందుపై
మారేడాకులు రెండు వైచు నెడఁ బ్రేమందూఱు నల్లందులో
రారాయంచన నోరు మూసికొనెఁ జేరన్రాఁడె యింతేటికిఁ.

సీ. శరవల్లఁ బుట్టిన [illegible] నాదిని జేపట్ట [illegible]
సిరథి నిలువెల్ల నీరుగాను నరంగ జ్యేష్ఠభార్యమ బట్టి సిగను దాఁచె
శ్రీహరి యెందుకో స్త్రీవేషము ధరింప [illegible] చని పట్టి వెట్టినేసెఁ
జంద్రమః పావక సంజ్ఞలధరియించి చెలులఁ జిన్నప్పుడే [illegible]
మునుప్రు వెనుకను [illegible] నలును [illegible] నిలిచిపోక 103
జ్ఞానివలె ధ్యానమును జేయువాని కెటులఁ [illegible] లయ్యెదు నీయుద్దునవ్వు [illegible]

మ. అని [illegible]
[illegible] తిర్యగ్గ్ [illegible]
కనుల [illegible] కణంబు [illegible]
గినుకం [illegible] యొక్కింతాచి [illegible]

ఉ. ఎవ్వఁడు నీవు [illegible]
[illegible]
దవ్వన [illegible]
జవ్వను [illegible]

క. గడగడ [illegible] ఏనిమా [illegible]
బడిన [illegible]

గీ. కటకటా యింకనేమి [illegible] మ్మటంచు
ద్రిబ్బవైవుఁడు [illegible]

క. మాయన్న యిందులేఁడని, యీయెడ [illegible]
వేయువిలమ్ములు నుండిన, నేయింపని చెంక [illegible] 104

సీ. ముల్లంగిచెట్టు సమూలంబు [illegible]
జనపనారను దువ్వి జల్లులుగాఁ [illegible] లెటుప్ర
లొట్టిపిట్టలకును సొట్టచాలదటంచు [illegible] గూనుమేను
బట్టి సంగాతి కన్పడకున్నఁ జీరెడుకరణిని వినఁబడు [illegible] గొంతు
యొకటొకటికన్న జనముల కోకరింత, [illegible] జేవేలుగాని
యఖిలలోకేశ్వరుని దూఱుమనిరె యిట్టు, లకటయిదివిన్న విడఁడుమాయన్న యున్న

సీ. తనుభజించినబాలుఁ జెనఁకిన యమునడ్డి విఱుగఁదన్నినది గుర్తు [illegible]
వక్త్రసంఖ్యాసామ్యవార్త సహింపక ధాతశీర్షముకొంట తెలఁపురాదొ
[illegible] మాపింపఁ బత్త్రణంబునఁ గొట్టి [illegible] దలఁచిన [illegible]

పొం గర్వమును జెంద నక్కట శూలంబున గ్రుద్దుట నెంచి దుష్టబుద్ధిపోకో
వారికంటెను బలిమె యూరకొ్ప్రాపఁ, డాదిమధ్యాంతవిరహితుఁ డప్రమేయుఁ
డఖిలకల్యాణగుణపూర్ణుఁ డనక వితగ, నేమి మది గోరె పెక్కుడు నిటుల గాంచెఁ. ౧౧౦

సీ. కనుపపులుగొనఁ బెట్టు సుందరవను. కంసఁ, కలను పెర్కాన్నివిశాంతక్కటీ రఘ
నర్య ఛస్మతిప్రుండగ్రింపో వరగుణజనులు, తుడిచినః మెలనిపన క్కిలోఁ జనన్న.

క. వినిఁ గనుఁగొన్న నన్ను లా, కేనుం బుక యుంటినేని నిన్నరై నవే
నానోముపంటలన్నియుఁ, గాని మెలలార తెంచు మరన్నరగన్మక్.

సీ. కాజపవిలోనఁ గన్నులఁ గప్పుదాయంచి, తిరిగాడు మొను చుప్పగుల తినిరఁ దినని
దానికినిఁ దప్పతే దని తలఁపవలదు, కంటి నాయ మెంగ్రైన నొనగత్రై.

సీ. మీర లిచ్చట నసనిడి మరాళిసేగ, బిడ్డ యే గని మా నాన్న కోరునేర
హో యటం చనపచ్చులం బాపఁ బెలిని, తమాయించుటు విడ్ఘార మునిలార.

సీ. ప్రాపికాపెదుపాప్రి నంబునోనా నన్ను, గన్నుకడుఁ బెన్న నలశేఁ దగ్గివారి
కన్నె వేడ్కలు వాపెంగ్రోయనరె దాని, పిచ్చిపెట్టంగనలదె గనా యుండులార!

సీ. పీఁటమీఁదను నేనును బెండ్లికొడుకు, నొరమాపులు గూచుచు నున్న వేళ
జాడఁగాఁ జూచి మదిలోన సంతసింతు, నోయి మాయన్న కసగర్యా నతివలార!

చ. కడపటిబిడ్డ యంచు నను గారవమొప్పఁగఁ బెంచి పంకనే
యిడుకొని లేనివస్తువుల నిప్పని పోరినఁ దెచ్చి యిచ్చి నే
నడుగుల నేలఁ బెట్టుకొన హో యవి పొక్కె నటన్న తల్లికిన్
గడను బుణంబు దీర్చుకొనఁ గానయితిం జెలులార యేనిఁకన్.

సీ. గాలికిని బూచు గేదగికేరణినన్నుఁ, గాన్పు లుడిగియు మాయమ్మ గర్భ మయ్యో
నతిశయంబునఁ బుట్టిన దనుచుఁ గాదె, యరిమురిమలఁ బెంచె నో యతివలార!

ఉ. అందియ గల్లుగల్లన మదంఘ్రిని గెజ్జెలు బట్టి తాతిపై
నిందు కళావతంసుఁ డిడ నే నగుచుం జుణుగింతఁ బెట్ట ని
గ్గొంపఁగ నేల శాస్త్ర మటు లున్న దటం చని నెన్ను జట్టి న
న్నందముగఁ దోగ్రియు ముచ్చటలు ముద్దియలార యిఁకేడ వన్మకున్.

మ. అనుచుం గప్పర మేది యేది యని కేలల్లార్చుచోఁ బక్షిణీ
జనము ల్తెచ్చి యొసంగఁగా వెఱచె హో సర్వేశ్వరా యంచు రో
దనముల్సేయుచుఁ గన్ను లశ్రుజలముల్ ధారాళమై జార్ప మ
మ్మనను గన్నమ్మ యిదేటిబుద్ధి నలదే మొక్కెము నీకాళ్ళకున్. ౧౨౦

గీ. తెలియ కెవఁడేని నీశ్వరుఁ దిట్టెనేని, వాని నిగ్రహ మొనరింపఁ బాయు నఘము
ఇట్టి పనిచేయ నీకక్కఱేమి యనుచు, వేగమున లేచి యావృద్ధవిప్రుఁ జేరి. 121

సీ. నీలకంఠుని నేల నీవు దూఱితి వంచుఁ బంకజాక్షి యొకర్తు చెంపఁ గొట్టె
దేవదేవుని నేల తిట్టితి వీవని కీరవాణి యొకర్తు గిండి దోఁచె
ధూర్జటి నేమని దూషించితి వటంచుఁ బువ్వుఁబోణి యొకర్తు బుగ్గనులిమె
నిందుశేఖరు నేల నిందించితి! వటంచు నీలాలక యొకర్తు నెత్తిఁగొట్టె
నౌర బాగాయె నీకేమి యంత నలిగ, యీమె శివభక్తురాలని యెఱుక లేక
యతని గర్హించుటొప్పునే యనుచు గనలి, సుదతియొక్కతె గట్టిగా జుట్టువట్టె.

గీ. అటుల వారలు రాగింప నళికి నటులఁ, జెలిసె నెఁకమీఁదఁ దిట్టను వలదు విడుఁడు
ముదుసలిని బ్రాణములుబోవు మోసమింత, కొట్టినను దాళఁగలనె కూకూయటంచు.

ఆ. ఆడుగులు పుడమిని వడి నిడి, గుడుగుడుమని నడచి కొట్టుకొని పడి నాకి
ల్నిడుము గొని బెణికెనం చని, బుడిబుడి యేడ్పులను శ్రమను బొందినరీతిన్.

క. అటునిటును జూఁగి మెల్లఁగఁ, గిటకిటయని మేను వడఁకఁ గిఱుకించి కుభృ
త్కూటకటపటపటపటప, చ్చాట మటుఁగున కేగి డాఁగి శంకరుఁ డంతన్.

గీ. జరఠవిప్రాకృతిధరించి శైలకన్య, చెంతనే నన్ను దూషింపఁ జింతచేత
మై దొరంగకయుండిన మట్టిచాలుఁ, దాపసము సేయ నిఁకమీఁదఁ దగ దటంచు.

సీ. కలుషసంగాతిరేకతురాకారానిగ్గు కనఁబడ జడలు పాగాయమర్చి
పడగలరతేవాల విడి జెళుక్కనఁ దాఁచు ననుఁ బోగు జోళ్ళు పీనులను దాల్చి
పెళపెళ విదళించి బెబ్బులిముడితోలు పన్నెదుప్పటి వల్లెవాటు వైచి
కపురంపుఁబల్కు చొక్కపుదువ్వ నగపాలి యలఁతి బూదెను మేనఁగలయఁబూసి
ఫక్కుశూలంబుఁ గేల్గొను బెక్కుచూప, నట్టియాఁబోతు జేనిఁ జేపట్టి దాఁటి
యుద్ధవిడిమీటి నగకన్య యున్నచోటి, కతిరయమ్మునఁ జేరి పల్కాడఁగోరి.

ఉ. ఎవ్వఁడో నన్ను దూఱెనఁటయెందుకు నేఁ గొఱగానివాఁడనం
చవ్వితె మెట్టులం చడుగ నక్కఱయై చనుదెంచివాఁడ నో
జవ్వనులార వాఁ డెచట సాగెనొ చక్కఁగఁ జెల్పఁజాలరే
క్రొవ్వడఁగింతు విప్రుఁ డనకుం డగుఁగా కటునింద యేమనన్.

క. సామీ యల్లధరాసురు, సామీకృతదేహుఁగా నచటకళ చేతన్
మేమే శిక్షించుతఱి, న్నేమే యన విడిచినాము మిము దూఱుటచేన్.

గీ. అనుచు బోటులు పలుకంగ నట్టెపోని, పార్వతితపంబు చేసెడు పర్ణశాల
యెచ్చటని శంభుఁ డడుగ నిదేటి వింత, హా మహేశోక్తి వలె నున్న దనుచు నలి..

వ. అప్పు డప్పరమసాధ్వీలలామం బానందరసపూరపూరితాంతఃకరణయై జపంబు నిల్పి స్ఫటికఘుటికాక్షమాలికం గణాపుటిఁ జేర్చి, బహుకాలకృత పద్మాసనావస్థితిం దదాకారంబుగాఁ బరిణమించినపదాంబుజమ్ముల విడిపించియు నడచునెడఁ దొట్రుపడ, భసితంబు తన్ను నిరంతరంబు నుద్ధూళనంబు సేయక తనసారూప్యంబు నొసంగెనో యన నసృక్శోషణజనిత పాండిమంబు దోఁపఁ, బవనంబు తన్ను లోఁగొన్నవైరంబుఁ దలంచి ప్రొబ్బెననఁ దదుపవాతిం జలించుచు నందివృక్షంబు మొగిలు వెలువడి లోకంబులు వెలుంగఁ జేయు తొలకరి మెఱుంగు తెఱంగునఁ, గుటీరంబుననుండి యెదు రేగి, శివనామజపానుసంధాన శుష్కీకృతవైఖరీజనకావయవాస్య యగుట నస్ఫుటంబుగా నర్ఘ్య మర్ఘ్య మని చేటికలఁ జీరుచు, హరహరారావముఖరితదిగంతరాళంబుగాఁ బ్రణమిల్లి యుత్ఫుల్లవదనకమలయు నతిప్రసన్నయనకమలయు నుద్గళద్బాష్పధారయు నుత్పులకితగాత్రయష్టియు సముద్రిక్తానందయు నై నిజగత్త్రయసృష్టివృద్ధికై త్ర్యంబకసంస్మరణంబు సేయుచు మహానటమకుటతటఘటితనిశావిటమరీచిపిచికానిష్యందిసుధారసబిందుసందోహమ్మున శ్రమంబు డిందుపఱచి తదవలోకనకుతూహలంబున మేను రెట్టింప శ్రుతిసీమంతినీ సీమంతసిందూరంబు పోఁకె నన భక్తజనహృదయసరసిజానురాగరసంబునఁ దడిసెననఁ గోమలరసాలకిసలయమ్ముం గెలువ, గోత్రధరసంబు నూపె నన వేదాంతవిపినమార్గవిహారంబున నెత్తురు గ్రమ్మె నన నరుణమ్మునై జగత్కారణత్వంబుఁ దలఁచి నట్లు పలుకువారిని సంసారసాగరమ్ములు తరింప సాధనాంతరములు వెదకువారిని, అభీష్టసిద్ధికై దేవతాంతరమ్ముల భజియించువారిని నవ్వినటుల వెల్లనైన నఖప్రభలన్ విరాజిల్లుచు రాజసూయాదియాగకోటులకు మద్భక్తి యధికంబు తూచిచూడుఁడని యచ్ఛస్ఫటికతులలుపై నెత్తిన తెఱంగున వర్తులతరమ్ము లగుగుల్ఫమ్ముల విలసిల్లుచు మరుని గెలిచి తత్కేతనమ్ముం దిగద్రొక్కుకొన్న విధంబున మత్స్యరేఖల భజనసేయు జనులకు మోక్ష మొసంగఁ దల్లతమ్ముల నుందు మని సింహాసనంబు వైచురీతిని గమలరేఖల నంగంబులలోన సకలజనసంసేవ్యతకుఁ బ్రాభవంబుఁ జెందినకరణి భద్రచామరరేఖల కామితార్థప్రదానంబుసేయ శేఖరించుకొన్న తీఱునఁ గల్పరేఖల రక్షకత్వంబున విష్ణుఁ బెనఁగుదు నని తదంకంబులం దెల్పఁజేయులీల శంఖరథాంగరేఖలం దనరుచు మఱేఁడు మగుడఁ గలుగుట నేను బ్రతికితిమని నమస్కరింపవచ్చు దిగంతరాయాతసాకారశృంగార రసంబులన దొలఁగఁ జేయఁ గమిచిన దాసమానసతమోగుణమ్ములనఁ గమలభ్రమభ్రమత్షట్పదవనభ్రమరంబులన నిరాతంకవీక్షణానంద

[illegible]ందిలబృందారకబృంద నిష్యందతారకప్రతిఫలనంబుల న్విభాసిల్లి సుప్తిజంతములు
నాలేక పపసంజ్ఞం జెందుటకు నచ్చెరువు చెంది కనుంగొనుచున్న దన భారవా
హాజీవిక వొల్లనని మనవిచేయ వచ్చె నన స్వచారనిరతుం డయ్యును జంగమ
త్వంబు వోవనయ్యె నని తెల్పం జేరెః న నతశిరస్కంబుగా వీరభద్రావతారంబు
నకొనస్మరించి తనుం గన్నవదుయ కుడికన్నుం గన్న డాకన్ను చలించినం బ్రికృ
తోపయోగి కా దని రెంటికి నమ్మెయుం గిడినట్లు వివృతఫణాగ్రంబుగా యోగిజన
హృద్గుహాగృహంబుల వెలుంగం జేయం దానుంచిన దీపికలకైవడి జాజ్వల్యమానమా
శిరత్నంబులు తేజరిల్లంగా నిజవీక్షణానందానుభవజనితనిశ్వాసంబుపోలికి ఫూత్కా
రంబులు చోఁపంగా నాశీవిషగ్రామణీకటకంబులు రాజిల్ల సరోజాకరంబు చందాన
భృంగీడితంబై కల్హారిణీవిధంబున రేకలంజెంది పాండ్యునికరణి ముక్తాశ్రయంబై వెల
యూపరమేశ్వరుచరణారవిందయుగళసందర్శనంబు చేసిముఖాదిసంస్పర్శనంబు గావిం
చు నెడ లజ్జాభరంబు నిడువాలు కనుజూపుల నమ్మరలింపఁ గోరుకులు మునుద్రోయ
నుభయపక్షంబులం ద్రోయ స్వామికి నదరి జెదరె నన మందమారుతస్పందితదరదళి
తేందీవరంబుల చందమ్మున నొందక కలశమ్ములవలను గప్పిన తెఱంగున జగజ్జీవా
తువులగు కుచకుంభములు సందిసృత్తు విలోచనమ్ములు మిఱుమిట్లు గొన నచ్చంపు
జిగిని వెలికిఁ జొనుప జాఱునారచీరకొంగును నీడ్చి కప్పుకొనుచుఁ గెంజిగురు విలు
కాఁడు పూర్ణిమాశశాంకునికిఁ దన మేలు దెలియఁ బంపిన జాబు లనఁ దాళీదళ
తాటంకముల ముద్దు నెమ్మోము కలగట్టఁ జేయ ముఖకమలరంజనానుయాత బాల
భాస్కరకిరణపరంపరలఁ బోలు ప్రలంబమానపిశంగజటాచ్ఛటం గొనగోటుల ది
ద్దుచుఁ జతుర్థీనిశాకరునపవాదకారి యని హసించి కొన్న యంశంబున ఫాలంబు క
ర్పూరభూతిరేఖగొన నది తదాకారంబుగా నుండుటం దాను మున్న లోనుంచు
రవిం దాను లోఁగొని పోవు తెఱంగున శుభావహం బగు కుంకుమ చుక్క తళు
కుతళుక్కన శాణోల్లీఢ మణిశలాక దినుసునఁ గృశయయ్యు నాసేచనక
రూపయై శైవాలజాలసమాచ్ఛాదితకమలాలికైవడి నారచీరఁ గట్టియు దర్శనీయ
యై పరాగధూసరితయగు నమేరుకుసుమమాలికపోలిక భూతిఁ బూసియు మనోజ్ఞ
యై సొమ్ములకు సొమ్మై గావున నిజసౌష్ఠవంబునం బ్రకాశించు నవయవమ్ముల
తో విజాతీయభావంబున కెత్తువడక శృంగారరసంబు మూర్తీభవించినట్లొప్పఁ ద
త్స్వరూపంబుఁ జూచు చంద్రికళావతంసుండు నప్పుడయ్యించువిలుకాఁడు తన్ను
గుఱించి చెఱకువిలు వంచి పొంచి నిగిడించు చుఱుకునిడువాలుకలువతూపుఁగమి

పైఁగాఁడ మొనలు సూపెదవఁ బసంతర్తుమకరందబిందువులు నిజవిరహాగ్నిసఖు-
లంబయ్యె నన జల్లుజల్లన మైసెల్లెడలఁ బులకలుల్లసిల్లఁ బట్టరాని తమకంబునఁ ద
ల్లడిల్లి యెట్టకేలకు నవ్వి యవ్విలాసవతీశిరోరత్నంబుం బరికించి యిట్లనియె. (౩)

ఉ. శైలవరేణ్యగర్భకలశాంబుధిరత్నమ కోడెప్రాయపు
న్వేళఁ దపంబు పట్టుమఁ దలపెట్టెడి నోజులు చూడఁ బాలచా
ల్పాలు నిజేచ్ఛ నింత లెకసక్కెము సేయకు నిల్పుమింతటం
దాళక యున్న మూర్ఖుఁడనుగదా స్వతపఃఫలమాత్రఁ జెందఁగన్.

గీ. అట్టు లుంటివేని యాఁకలిదప్పుల, నోర్చికొనుచు సమహోగ్రవృత్తిఁ
జేయుతపము ఫలము చెందుట యేభాగ్య, మితరుఁ జేయ నేను హెచ్చినాఁడ.

ఉ. ఓతరుణీమణీ విను మహోగ్రతపం బొనరించె దీవు మ
త్ప్రీతికి నేను దావకశరీరసమాగమకాంక్షి నైన నా
రీతిని విన్న కొద్దిగ వరించెద నిన్నను బాలు వోయుచోఁ
జేతిని దాఁచునే లవణసిద్ధికి నెవ్వఁడుఁ గాని మూఢులన్.

చ. సనకసనందనాదిసురసంయమిడింభకు లెల్ల వేఁడఁగాఁ
బనియును లేమిఁ దత్త్వమును బల్కుచునుండిన నే విరక్తుఁ జే
వినుము పురాణపాఠియగు విప్రుఁడలాబున గారవించుఁదా
దినఁడె భ్రమంబుఁ జెంది యుపదెంచితి నిచ్చటి కంగనామణీ.

గీ. వారికిని జెప్పినట్టి తత్త్వ మనసెన్ని, రూపకీన స్వరూపంబ దలఁచి తలఁచి
యిట్లనుచుఁ దెలుపు మంటివే నింతలోన, నీ తపమును బూనితి విందువదన.

ఉ. అందున కేమి పీడచనె నత్తపమున్నది క్లిష్టకృత్యమే
యెందుకు గాని యం చనుట యింతియె యింతి యెట్లైనఁగాని నే
నందుకె మెచ్చినాను హృదయాబ్జమునందలి దేమి కోరికో
ముందఱ దానిఁ దెల్పినను మోసము నీకు ఘటిల్లఁ జేసెదన్.

గీ. అనుచుఁ బరమేశ్వరుం డాడ నచలకన్య, చిఱునగవు నవ్వి సిగ్గునఁ జెప్ప లేమి
దపము ఫలియించె నీకని తన్నుఁ బొగడు, జయకు విజయకుఁ దాఁ గన్నుసన్న సేయ

ఉ. ఆరమణీమణుల్ హరపదాంబురుహంబులు చూచి చేతులం
గూరిచి మ్రొక్కి యీసతిని గోరిక యేమన నిట్లుటంచిన
న్నేరదు నిన్నఁ బుట్టినది నెచ్చెలు లౌటను మమ్ముఁ గన్గొనె
న్నీమలు పెండ్లి చేసికొని మేలిమి నేలుచు నుండఁగావలెన్. (3)

క. అనిన విని శివ పెన్నిధిఁ, గొన మనమునఁ బొంగురీతిఁ గుతుకంబున న 140
ట్లనె చేతు నేల యోజన, యని యనురాగమున శంభుఁ డాడుచు మఱియున్.

గీ. బ్రాహ్మ్య మార్షంబు మొదలుగాబహువిధములఁ, గలవుగావె వివాహముల్లలఁచుపట్ల
నందులోపల గాంధర్వ మతిశయించు, ఝడితి సౌఖ్యప్రదంబౌటఁ జానలార!

క. హృదయాచార్యకము సఖీ, సదస్యుఁడు మనోభవాగ్ని సాక్షికము వనీ
సదనము గాంధర్వం బీ, మదవతి కిష్టంబు గాదె మదిఁ దెల్పఁదగున్.

క. ఈడనుగా దావలఁజని, చేడెకు మెల్లఁగను జెవిని జెప్పఁ డిశైన
స్వేదుక యిది సమ్మతిపడు, పైఁడే దీనిగుణము మేనుఁ బల్కఁగవలెనే.

గీ. అనుచుఁ బరమేశ్వరుండాడ నల్లరమణు, లమ్మ నేఁజెల్ల యెంతటి యాగడీఁడు
చెంతఁ జెలులుండ నొక్కింత సిగ్గుపూనఁ, డిట్టివాఁ డింకఁ జేపట్టి యోడ్వకున్నె.

గీ. అమ్మ యావలనుండవే యవలఁగాని, యెంత పెద్దైన మనకేమి యితనివల్ల
ననుచుఁ దరితీపుపగలచే నానఁగొల్పి, యతనిఁ గనుఁగొని గారడా లాడుకొనుచు.

క. తౌర్యత్రికోపజీవుల, చర్యల నడువు మని తెల్ప సమ్మతిపడునే
గిర్యధిపతికన్యామణి, కార్యాకార్యములు తెలియఁగాఁ దగునీశా.

గీ. పండ్లుఁబసుపును వక్కాకుఁ బళ్లెరమునఁ, బెట్టుకొని వచ్చి బిడ్డఁ గన్నట్టివారి
నడిగి వారియ్యఁ గైకొను టదియొ పాడి, యేల పదరెదు పదటాల నేమిసారు!

ఉ. ఇమ్ముదిరాక్షి మొక్కిడియె నింటికిఁ బోవలె నంచు నట్లుకా 147
నిమ్మని యానతీవలయు నీశ్వర యంచని బోటు లాడఁజి
త్తమ్ము ఝళుక్కు రంచన విలాపని చేయుదు రంచు మెల్లనే
సమ్మతి యైన యట్టు లనఁ జానలు పార్వతితోడ నేఁగఁగన్

సీ. రతనంపుఁ బావాలు రమణి యొక్కతెనిల్ప సన్నిధి యం చని సైఁగ చేసి
యరవిరిసురటిచే నతివ యొక్కతె వీవఁ గడకేగుమం చని కన్ను గీటి
చిగురాకుటరిగను జెలువ యొక్కతె పూన నవలి కేగు మటంచు నాగ్రహించి
కైదండ నీయఁగాఁ గలికి యొక్కతె డాయఁ జక్కనగా వంచుచునుక్కుసూపి
యాశ్రమము వీడి హరిచంద నాదిదివ్య, తరువితానంబుమఱుఁగైనఁ దనదుతోఁట
తరుణుబును దాను బరమేశుఁ దిరిగి తిరిగి, కనుచు నద్దేవి నిజగేహమునకుఁ జనుచు

సీ. నినువీడి యిచ్చట నిలువఁ జాలమటంచుఁ గాళ్ళఁ బెన్గొడి యంచకదుపులకును
ముద్దుమాటల మాను బుద్ధి యేమని పల్కి కెంగేల ప్రాలెడి కీరములకు
నెవ్వరు మానాట్య మిందుఁ జూతు రటంచు ముందుఁగాఁ జను నెమ్మి మొత్తములకు

వెవరి కన్నుల నీరువెట్టి మోమును జూచు కొవమనాఁగుడు లేటిగుంపులకును
సామి యచ్చట నున్నాఁడు చను మటంచు, మరలునట్లుగఁ జల్లనిమాట చెప్పి
తన్ను శంభుఁడు మఱవని దారిఁ గౌరి, యొకయుపాయంబు చింతించుచున్నయంత. ౧౫

వ. ఇంక నేమి చేయుదు నని వెతలఁ గుంది కంది యార్తిభరంబును జెంది వనమందున నయ్యిందిరేక్షణ నెందున న్వెదకెద నని మేన ప్రేమానుబంధంబున నున్మత్తయై కందరముల లతామందిరంబుల వెదకుచు వచ్చుచునుండు సమయంబున.

సీ. చిలుకలు రొదసేయఁ జెవియొగ్గి యాలించి యదె బిడ్డ పల్కెడునంచుఁ జేరు
విరితావి గుప్పునవిసర నూపిరిపట్టి యదె కన్నె యున్నది యనుచు దాయు
లేఁదీవియ చలింప రెప్ప వేయక చూచి యదె తోఁచె నాకూఁతు రనుచుఁ బాఱుఁ
జెట్టులు నెమకంగఁ జిగురులు మైసోఁక నదె సుత నన్నంటె ననుచు నిలుచు
నమ్మపిల్చిన పల్కరాదా యటంచు, నేమనిన కోపమో దోస మేమి యనుచుఁ
జాలు వాటలు నేఁదాళఁజాలనంచు, ముసలివాఁడయ్యె వగచెదఁ బోయటంచు.

వ. మఱియును.

సీ. ఏను గానిలెద నో యేనుఁగా తెల్పవే కుంభవక్షోజ నాకూఁతు రేది
యాపగా తాపమే నాఁపగాలేనంబుజాతాక్షియైన నాకూఁతు రేది
వనమానదుక్తిపావనమాయెనే తెల్పు కుసుమసుగంధి నాకూఁతు రేది
నెమ్మితోడను బల్కు నెమ్మితోడనె లాస్యకుశలయైనట్టి నాకూఁతురేది
యనుచు ఖగమృగనిమ్నగా వనములఁగని, భ్రమను దెలియక యూరక పలుకరింప
మృగిత సర్వాంతరస్థిత యగుట నవియు, నిదిగొ యున్నది యని చూప మదినిఁ బొంగి.

ఉ. హోయని పాఱివచ్చి తనయాత్మజఁ గౌఁగిట గ్రుచ్చి మమ్మునుం
బాయఁగ ఘోరరీతిని దపంబును జేయఁగ నైహికక్రియ
లోఁ్రియఁగ నెచ్చెలుల్గని మొఱోయని కూయఁగ నంతు చేఁతురే
యో యగజాత యేమిటి కయో యగచాటులు చెందు కార్యముల్.

గీ. అనుచుఁ జెక్కిలి ముద్దిడి యాదరమున, నంతిపురమునఁ జేర్చి యభ్యంజనాది
విధులు నడిపించి సొమ్ములిడి వెలను హెచ్చు, వస్త్రములు కట్టనిచ్చి దివ్యాన్నముంచి.

ఉ. వీడెము వేసికొమ్మనుచు వేమఱు వేఁడుచు నట్లు సేయఁ దా
జాడఁగ నీతపంబునకు శంకరుఁ డాత్మను మెచ్చెనో యనన్
వ్రీడ వివర్తితాస్య కనిరే యది పల్కఁగ నేల నీ కన
న్వేడుక కంటి నిక్కమిది వెజ్జిబిడా యని నవ్వె నెంబడిన్. ౧౬౧

సీ. జాజిపూవులు లుంచి జడ చక్కఁగ బిగించి యవి తోడనే వాడ నళుకుఁజెందు
జవ్వాజి నొసటికిఁ జాతికగాఁ దీర్చి యది చెమ్మటఁ గరంగ నళుకుఁజెందు
ఘుమ్మను గంధంబు ఱొమ్ముపైన నలంది యది వేగఁ బేడెత్త నళుకుఁజెందు
మేనికిఁ బసుపిడి తానంబు సేయింప నదియును దెఱుపెక్క నళుకుఁ జెందుఁ
బలికి పలికింప నై స్వర్యఫణితిదోఁప, నమ్మ నేఁజెల్లఁగా యంచు నళుకుఁజెందు
నధిక తాపంబు నొందు హాయనుచుఁ గుందు, మేన సుతపైనిఁ బ్రేమయు మించుఁగాని.

గీ. అటులఁ గుందుచుఁ గేల మేనంటి చూచి, గణమొ మాంద్యంబొ వెఱవేఁకొ గాలిసోఁకొ
తపము చేసినగాసొ వింతయిది యనుచు, జయను విజయ నిదే మంచు సన్నసేయ.

సీ. అమ్మ యిద్దేమి యంచని మమ్ముఁ జూచెద వే మెఱింగినదెల్ల నింతె వినుము
ఇందుండి వెలువడి యీమె గౌరీశిఖరంబుననుండి తపంబు సేసి
యచ్చట నొకబాపఁ డరుదెంచి తప మేల యనిన నీశ్వరుఁ జెంద ననియె నీమె
యాతఁ డీశ్వరు దూఱె నతని నీమె శపించె నంతలోఁ బరమేశుఁ డటకు వచ్చె
నాతనికి మ్రొక్కి యామె యాయెడ నిలిచె, నాతఁడీపెను దన్నుఁ బెండ్లాడుమనియెఁ
జిఱునగవుతోడ నీమె తా శిరసు వంచె, నతఁడు సరసపుఁబలుకుల నాడుచుండె.

గీ. అప్పుడట నుండ మేర గాదనుచు మేము, విడిచ కీమెను దోడ్కొని వెడలిరాఁగ
నతఁడు చనవల దంచని యడ్డగింపఁ, దిరిగి కనుఁగొంచు నీమెయుఁ దరలివచ్చె.

క. అని చెలులు మేనతోనన, విని పార్వతి కోపగించి వింతే యతనిన్
గనుఁగొంటిరె యతని నటం, చన లేదా యనుచు వార లాడుకొనంగన్.

గీ. ఆశ్రమనగంబు లేఁ బెంచినట్టివగుటఁ, దిరిగి కనుఁగొంటి నని దేవి మఱుఁగువెట్టె
నది సరే నీలకంధర యనుట యేమి, యప్పు డన వారు నెమ్మి బిల్వనఁగ గౌరి.

క. అమ్మమ్మ యెంతసాహస, మమ్మాటను ముత్తు రాదె యమహాత్తొటన్
మమ్మును లక్ష్యము సేయక, బమ్మెర గొల్పెద వటంచు వారలు పల్కన్.

చ. బదులనఁ దోఁచకుండుటను పార్వతి యూరక యుండ నక్కనం
బోవపుక చెక్కుదోయి కడ ముద్దులు పెట్టుచుఁ జంద్రమౌళిచే
మదనశరార్తిఁ జెందెనొ కుమారిక యంచని మేన గొబ్బునం
దదుచిత తాపశాంతికిని దజ్ఞులఁ బిల్వఁగబంచి యేమనున్.

గీ. వారు గౌరిని జేరి కేల్వట్టి చూచి, వదనమీక్షించి పలుకంగఁ బలుకులాడి
విరహసంబంధమే కాక వేఱులేదు, గాని వెఱవకు తీర్తుము క్షణములోన.

క. విరులును జిగురులుఁ బాన్పుగఁ, బఱచఁగ వలె నందుఁ జిన్నపడుచు పరుండన్
బరితాప మడఁగు నుందర, మాతే వెన్కనుపాయ మున్న మాన్పెద మబలా.

గీ. అనుచు వారలు పలుకంగ నాక్షణమున, జయను విజయను [illegible] జవనగతిని
వెజ్జురాండ్రను మీరు నాబిడ్డచెంతఁ, బదిలముగ నుండుఁడీ యంచు వనముఁ జేరి

చ. విరులను గెంజిగుళ్లుఁ గొని వేగముగాఁ బఱతెంచి చెట్లపైఁ
గరములు చాఁపఁబోవ నవి కందఁ దొడంగెను గౌరి వారియం
తరములకల్గుఁ దద్విరహతాపము తాదృశ మ్మపొ కాని ముం
దర నిదియుండె దానికిని స్థాణుని కార్యము దీనఁ దీఱునే.

గీ. అవల వాఁడినచిగురులు నట్టివిరులు, వార లటుఁ దెచ్చిపెట్టి నావాలయనుచు
వెజ్జుచెలు లీమె తాపంబు వీరికంటె, నందు కేమి యిదెట్టుల నడఁగు ననుచు.

క. ఒకరొకరుఁ జెవులలోపలఁ, గకవిక యని మాఱుబోసగాఁ బల్కుచుఁ ద
న్మకరాంక తీక్ష్ణతరసా, యకహతిసంజాతతాపహరణోత్సుకలై.

క. పొచ్చెములులేక పటమున, నచ్చాంద్రమసన్తసంధ్యాభరణాంకున్
బచ్చెన నొత్తిన రీతిని, ముచ్చటగా వ్రాసి గౌరిముందఱ నిడుచున్.

ఉ. అమ్మ మహేశ్వరుండు భవ దంతిక మిప్పుడు సెందె నారకే
హామ్మసిలంగ నేమిటికిఁ జూడు మనం బులకాళిచేత నై
జామ్మమనంగ నారజపుఁ జూపులఁ జూచుచు నంతలోన నే
నెమ్మది సిగ్గుదోఁపఁ దన నెయ్యపుబోఁటుల మర్వ గేగుచున్.

గీ. అతిశయమ్మున నర్ఘ్యపాద్యాదు లొసఁగుఁ, డమ్మ యీశ్వరుఁ డిచ్చటికలసివచ్చె
నేమి తామస మంచు నొకింత పలుకఁ, జెలులు నామాట యట్లనె చేసెద మన.

ఉ. ఎంతటి నేగి గర్గెఁ బరమేశ్వరుఁడే దయచేసి వచ్చెనా
చెంత కిటన్న పల్కు కలచెన్నను మోదకరంబె యెంతు న
త్యంతము కోమలంబు లగు పజ్జలునొవ్వవె నొచ్చెనంచుఁ దాఁ
జింత వహించుచున్న యది చిత్తము చేడియలార యెట్లిఁకన్.

క. మును వనమునఁ గనుఁగొని తను, వనితా పెండ్లాడు మనుచుఁ బల్కినవాఁడే
మనకయె యూరక యున్నాఁ, డనురాగము మానెనో కటా యే మందున్.

చ. నిలువు మటంచుఁ బల్కఁగను నే నట నిల్వక వచ్చినందుపై
నలుక జనించె నేమొ సరి యందుకు నో చెలులార మేముగాఁ
బిలుచుక వచ్చినార మని వేఁడుచు నాపయిఁ బ్రేమ యెన్నఁడుం
దొలఁగనియట్లు సేయుఁడు మిథోభవమైత్రికి వేళ యిప్పుడే.

క. అను శైలకన్నె తోఁడుత, ననుఁగుం జవరాండ్రు కోపమందును గాదే
మనమునఁ దలంచి యుక్తిగఁ, గనుఁగొనెదో లేక మేముగాఁ బలుకుదుమో.

చ. జలముల నాడకే జిలుఁగు చల్వను గట్టకె సొమ్ము వెట్టకే
నలఁగిడుకోకయే విరుల నంటకయే యిటు లుండఁ జూడఁగా
నలుక జనించె నన్న, నటులా! కయిసేయుఁడు వేగ నంచు న
చ్చెలువలతోడఁ బల్కి నలచేడెలు కన్నెకు నట్లు సేయుచున్. ౧౭౯

గీ. కప్పురంబును బన్నీటఁ గరఁచి జల్లి, దడివ వడదెర చేసెడి తలిరుమందు
క్రొవ్విరులదిండు వెట్టి కూర్చుండుమనుచు, వట్టివేర్వివనలఁ గేలఁబట్టి విసరి.

క. ఆటల పాటల మాటలఁ, దాటోటులు చేసి శైలతనయకు మేనన్
గాటపు మరుకాఁకల నొక, పాటిగఁ గనుపింపదించి పజ్జనె నిలువన్.

మ. వసులాగణ్యనిశాంత శాంతజనహృత్పాథోజినీసూర్య సూ
ర్యకకుత్కీల శతార తారవర రేఖాకల్ప కల్పద్రుహా
నకసర్వేప్సితదాన దానవవిపక్షాధీశ ధీశాలిహో
పక కారుణ్యనదీ నదీనజనరక్షాదక్ష దక్షాపహా. ౯౨

మత్తకోకిల. సారసర్వకళావిశారద శారదాయితభూత్యలం
కారపాపకుభృన్నగాహిత నాహితప్రతిజాలవా
ఱీరమాబ్ధికళత్రి నీరద నీరదాహత సూర్యపా
దారవింద నతార్తి తారక తారకాది వచః ప్రియా.

గద్య. ఇది శ్రీమద్బృహన్నాయికా కృపాకటాక్ష సంప్రాప్త నిత్యమహాసామ్రాజ్య
ధుర్య సర్వమహీపాల సంస్తూయమాన శౌర్యౌదార్యగాంభీర్య శోణాయమానదృ
క్కోణ విలోకనమాత్రహస్తగతసామంతదుర్గ నిరంతరపూజా సంతోషితభర్గ కోటి
సమాఖ్యాసమాఖ్యాత సత్కులకలశపయోనిధిరాకాశశాంక ఘంటికాతురగ కరవా
ల దామశార్దూలకృత్తిపల్యయన హాయ సింహాస్య కటకనీలాతపత్ర హనుమద్ధ్వజ
మకరకేతన దివాదీపికా నిజోపాంగ నవవిధ భేరికాది నిఖిలబిరుదాంక హాత్స్వాయ
వాదివేదాంతపర్యంత నిఖిలతంత్ర నిర్మితగ్రంథ సకృచ్ఛ్రవణ విదితమహాకవిప్ర
బంధ నూతనతంత్రకరణసామర్థ్య నిరంకుశప్రతిభావిభాసుర బహుళాగ్రహారప్రతి
ష్ఠాసంతోషితభూసుర కులక్రమాయాతసాహితీ విద్యానవద్య సకలసమ్మత నిజబిరు
దపద్య దక్షిణాస్యసంసేవనాజీవన్ముక్తాయమాన శ్రీవిజయరఘునాథ మహీనాథగ
ర్భ శుక్తిముక్తాయమాన మహోద్దండకవి విధేయ శ్రీరాయరఘునాథతొండమాన్మ
హీపాల నామధేయప్రణీతం బైన పార్వతీపరిణయం బను మహాప్రబంధమునఁ

జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు.

పార్వతీపరిణయము.

పంచమాశ్వాసము.

క. శ్రీమన్నామా కరుణో, ద్దామా సూర్యశతకోటి ధామా సుగుణ
స్తోమా వామాంకన్య, స్తోమా గోకర్ణలింగ శుభకృదపాంగా!

గీ. అవధరింపుము మునిపత్ను లపుడు రాఁగ, నమ్మ నాకూఁతునకు నేమి యనుచు నడుగ
విరహతాపం బటంచు గుర్తెఱుకసేయ, నందు కా యింత యని నవ్వి యల్లమేన.

సీ. కళకళాయితజలక్వాథసముత్పత్తఝ్ఝుషముగా నొకపరి సరసిఁ గ్రుంకి
పటవాసరూపసంఘటకీభవత్కార వ్యాపారముగఁ గలపం బలంది
యన్యోన్యరుగ్జిహీర్షాయత్త ముక్తాప్రవాళంబుగను భూషణాళిఁ దాల్చి
మ్లానిమజనిత వైర్గంధ్యసాద్ధితపూర్వవర్ణంబుగాఁ గుసుమముల నుంచి
శ్రితికటురటత్పికాననస్ఫుటన కాంక్షి, చిత్తముగఁ జిగురుపాన్పునఁ జేరఁజూచు
హరవిలోకనసంభవస్మరదవాగ్ని, తాపవతియైన మాబాల తరుణులార.

చ. స్మరదవవహ్నికీలములు స్వర్ణవిభూషణముల్కరంచి మైఁ
దొరగఁగఁ జేయుఁ గ్రొంజెమటతోడనె యార్పఁగఁ దక్కుఁదక్కున
నెమ్మఱసెడి లేకయున్నఁ గతమేమి యిదంద్యుతిఁ జెందఁ జూడరే
విరహముఁ జెందువారలును వెల్లనయై కనుపట్టుచుండఁగన్.

చ. చిగురులవిల్తుకాకఁలను జేడెకు హారములోని ముత్తెముల్
నిగుఱయి గాలి నేగఁగను నెమ్మదిఁ దోఁచక చెంతనుండు న
మ్మగువలఁ జూచి యేది పలుమాటలు చెందకుఁ డీయుఁ డంచుఁ దా
మొగ మెఱసేయుఁ గాని యవి పోయినరీతి నెఱుంగ దేమియున్.

చ. విరహదవాగ్నికీలముల వేఁడిని పైఁడి నగ ల్గరంగి మై
దొరగి మొలాము చేయుక్రియఁ దోఁచెడుఁ బ్రామినఁ బోవ దేమయా
హరుఁ డిటు వచ్చి కన్న భవదాత్మజ గాదను నాదుబిడ్డ మై
యొరసిన పైఁడి కెక్కుడయి యుండెడి వన్నెల గుర్తెఱుంగఁడే. 6

చ. జలజలమంచుఁ గన్నుఁగవ జాఱిన యశ్రులు కాఁగు పైఁడి క
మ్మలఁ బడఁ బుట్టు ఛూత్కృతులు మాకుపకారము చేసె నెట్లనన్
జిలుకలు పల్కు ముల్కులను జెక్కినరీతిని జౌలు మాయుఁ దా
నులుకుచునుండఁ దధ్వనులు నొక్కెడను న్విననీమి బాలకున్. 7

గీ. అనుచుఁ బలుకంగ వార లట్లన యటంచు, నింటికినిఁ బోవ మెల్లఁగ హెచ్చరింపఁ
గాని పోవచ్చు మీఁదటి కథలు వినుఁడు, తీవరం జేమి యని కేలు దిగిచి మగుడ. ౮

చ. చెలివచనమ్ములం గెలువఁ జిల్కలు కూసెడు బాలమోము చేఁ
గళఁగొనఁ బూర్ణచంద్రుఁడును గాఁకలఁ జేసెడుఁ జేడె నూరకే
యులరులవిల్తుఁ డేల విరియమ్ముల నుంచెడుఁ జేష్టఁజేసి కొ
మ్మల నసియాడఁజేయుపని మానదుగా హరిసూతి కెన్నఁడున్.

ఉ. శ్రీకిని బుట్టినా ననుచుఁ జెప్పినవాఁ డఁట మారుఁ డుండనీ
యాకథ శ్రీయనంగఁ గమలాలయగాదు విషంబు తజ్జుఁడం
తే కనుఁగొంటి లేక విరహిప్రమదావళి మూర్ఛఁజెందఁ జీ
కాకొనరించి చెమ్మటలు గ్రమ్మఁగఁ జేయునె గుండెపట్టుచున్. ౧౦

సీ. వనకేళిచల్వఁ బోవఁగను జీఁకటిగ్రమ్మ పొదరిండ్లవేఁడియూర్పులను విడిచెఁ
జెలులు పాడెడిపాట చెవి యొగ్గి వినుచుండఁ దాను ముందఱ నిల్చి తలను విసరె
నరవిరి విరుల శయ్యకు మెల్ల నరుగంగ నందుఁ దావికయితా నడఁగి యుండె
వాతాయనమ్ముల వలిగాలి కేనిల్వ దానికి ముందుగాఁ దాను నిల్చె
గబ్బిగుబ్బల మున్నిశుకన్నులఁబడు, హృదయబిలమునఁ జొచ్చిన దిపుడు చక్రి
శాబక మిట్లఁక నీబాల సైఁచఁగలదె, యిందిరాతనయుని పోర దెట్లు తీఱు.

ఉ. భూతపతి న్మదిం దలఁచి పువ్వులకోరుల నేయఁ దద్దృశా
జాతమహాగ్ని కీలమున సాగిన మన్మథుఁ డట్టులాయెనో
యీతటి లేకయున్నఁ జెలి నేఁచఁ దొడంగునె భీకరాకృతిన్
గీతలలోనఁ బార్థునకుఁ గృష్ణుఁడు తెల్పినయర్థ మట్లె కా.

గీ. మీనకేతనుఁ డీరీతి మిట్టిపడఁగ, నెత్తి విడిచినవాఁ డెవ్వఁ డిందుఁ డింతె
వాని కౌటిల్యమును గంటి బాల్యమందె, దోసకారి గుణంబులు తోఁచకున్నె.

క. కళరామి చెలువు మోమునఁ, జెలు వెక్కినదానఁ దాను దీటయ్యోవనం
దలఁపేమో యిటు రేచుం, గలువల తేఁ డిట్టిదోసకారియుఁ గలఁడే.

మ. కడిమిం శాంఖుల నేఁచుపాపి యని యక్కామారి యత్యుగ్రుఁడై
జడలం ద్రాళ్లనుగట్టి నమ్మక విషజ్వాలాకరాళాస్య శే
ష్వడి చుట్టు న్నిలువం గపర్దఘనకారాగేహమం దుంచె న
ప్పుడుమం బాయవుగా మృగాంకు కుటిలస్ఫూర్తు ల్కళంకే గదా. ౧౫

మ. పయసం బింతయె బాల నెమ్మెయిని దాపం బొంద సామర్థ్యపుం
బయిఁ డౌట న్శశితంబుగా నయన సేవం జేయ మాను న్నిశ
క్షయమంచు న్విరహాగ్ని మీఱ శశిజ్యోత్స్న న్నించె నల్దిక్కులన్
భయమయ్యెంగద యమ్మలార కలఁడే పాపాత్ముఁ డీరీతిగన్. 16

ఉ. కాలభుజంగి కాననవితానమునం బడి తద్విషజ్వాల
ఏలికణమ్ములం గొనుగతిం జను పొన్నలలోని పుప్పొడిన్
జాలు నటించన న్వినక చల్ల నిఁ కేమన నిట్టిగాలికిం
ధూళికిఁ దప్పినన్నిసువు తొయ్యలులార యెఱుంగఁ జెప్పితిన్.

గీ. అనుచు దూఱుచునుండంగ నంతలోనఁ, బార్వతిస్వకీయ మందిరపథముఁ బట్టి
భ్రమను వడిఁ జెంది కడుఁగుంది పరమశివుఁడు, విరహతాపంబు సైరింపఁ బరముగామి.

ఉ. ఎచ్చటి కేగెనో యునికి యెంపో యదిక్కడి కెంతదవ్వొ నే
నచ్చటి కేగుదంచనిన హా తెరువిట్లని తెల్పువారు లే
రొచ్చెముగాదె నా తెలివి కొక్కనినేఁడిన మారుచేతనం
విచ్చుణతాప్తి నాకుఁ జెడె వేష్కఁగ నాచెలిఁ జూచు టెట్లికన్.

ఉ. ముద్దులగుమ్మ కెంతయును మోడి కనంబడు నేను బ్రేమచే
వద్దికిఁ జేరరాఁగఁ దలవంచుట గన్గొని మోడియందు నా
యద్దిర యిప్పుడాత్మఁ దెలియంబడె నల్లది మోడి యైనచో
నిద్దపుటోరచూపులను నించునె నాపయిఁ బ్రేమగాఁడగన్. 20

చ. మునివరు లింక నన్గొలిచి ముక్తులు వేఁడ దురీయమీయ న
న్ననముల వారుగాఁ దలఁచెనా చని యచ్చట నిల్వఁ జూడ నం
దున ఫలమేమి మిక్కిలియు దుఃఖద మాగద మారబాణసం
జనిత మదుగ్రితాపమును సైఁచఁగ నేర్తు రె వా రికేటికిన్.

సీ. గడగడ మని మేను వడఁకఁ దొడంగిన నింక గిరీశత్వ మెట్లు నిల్చు
మారుఁడు దయసేయ మనవిని వేఁడుచో నింక నుగ్రత్వ మదెట్లు నిల్చు
ప్రాణము లేమ్మనిలోపలఁ గొట్టుకాడంగ నిఁక మృత్యువైరిత్వ మెట్లు నిల్చు
విరహజ్వరము మాన్ప వెరవు నెఱుంగమి నింక సర్వజ్ఞత్వ మెట్లు నిల్చు
గౌరిదయలేమిఁ జెడెఁగదా కార్యమెల్లఁ, జేరువోయిన వెను కేటి పెద్దతనము
కాని యెవ్వఁడో మచ్చాసిగల యొకండు, తలఁచిచూచితి మదిని బాధాను మితోన్.

క. అని తలఁచి శైలకన్యక, చనుదాకిని బట్టి నడచి సంస్మృతి లేమిన్
వనమున సుడిపడి తిరుగుచు, మునుపటి తా వొంది నంది మొగమును గనుచున్.

క. నందీకన్నుల నశ్రులు, చిందీ తాపంబు మేనఁ జెందీ హృదయం
బందీ కుందీ యొందీ, యిందీ వరనయన వెదకి యిందనలేదా.

సీ. కైలాసమునఁ గుళకాళముల్ సైతము మేయఁ జూచుచునుండు మేల్మి మఱచి
గిరిప్రస్థంబునను నీరు గిట్టిమి తలయేటి నీరుదూపకునిడ్డ నెనరు మఱచి
చుఱుకుగా నడుమంచుఁ దరటుచే నెన్నఁడు పెట్టుతీయకయుండు ప్రేమ మఱచి
కండూతివాయ శృంగాంతరసాస్నల గీరుచట్టి మహోపకృతిని మఱచి
యెవ్వఁడో పీడటంచని యెంచి నీవు, తానుసము చేయ విరహంబుఁ దాళ నేర
నద్రిరాజకుమారిక యరిగినట్టి, దారిఁ గనుమిఁక నేనును దరలి రాఁగ.

క. అని దేవదేవుఁ డించుక, కినుకను బలికినను బలుకుఖేచరులాడన్
విని యచ్యుతాది సురలును, మునివరులును వచ్చి పాదములఁ గనుఁగొనుచున్.

గీ. అంగజారేన పొనవోయనుచు మ్రొక్కఁ, దత్పురుషవిగ్రహంబంచుఁదలఁతురాఖ్య
బిడ్డలగువీర లిది బహువ్రీహి యగుటఁ, దెలియలేరని యాత్మలోఁదలచుచుండ.

క. ఆరీతిఁ దెలిసి మెల్లఁగ, నారాయణుఁ డఖిలసురల నవ్వుచు నన్నున్
దూరముగఁ బంచి చెంగటఁ, జేరుక వామూసి భక్తి సేసెదురీతిన్.

క. సామీ మీతను వేటికి, సామీకృత మయ్యె గౌరిసన్నిధిలోనం
గామునిఁ గనుటనొ యిపుడిం, కాముని వృత్తినిఁ దలంపఁగా శేరెమో.

చ. అని వనజాక్షుఁడాడఁ బరియాచకమాడెద వేమి యిప్పుడా
వనిత తనంత నాకడకు వచ్చినఁ జూడుమటంచుఁ దెల్పి య
న్ననవిలుకానిఁగూల్చినది నాపయి తప్పె యమైనఁ బుంటఁ గో
లను గెలఁకుచ్చితానను బలా పొడిచాడెదు వేమి చెప్పదున్.

చ. పెటులు పెళిల్ల నన్రయిక పెట్లు నొయ్యారపుజిల్గు పైఁటలోఁ
బుటములు దొరిక్కు నబ్బలితపుం జిగిగుబ్బల తోడఁ జేడె ముం
దటఁ దమకంబున న్నిలిచినప్పుడు పామ్మని వెక్క నాత్మ న
క్కటట యని కుందు వెంగలిని గావుము నీకు సలాము చేసెదన్.

క. ఆకలికివలె మఱొక్కటె, లోకమునం దున్న నేమొరో యని నీతో
నాకులత దోఁపఁ జేతునె, వైకుంఠా దాని రూపవైఖరి వినుమా.

సీ. కలికి వేనలి నీలకంధరద్యుతిఁ గాంచుఁ గనులు రాజీవాళి కాంతి మించుఁ
గాంతమోవి ప్రవాళ ఖండచాతురిఁ జెందుఁ జాలిండ్లు నాగకుంభతల నొందు
నతిపిఱుఁదు లచల చక్రాకృతిని మను నంఘ్రులు పద్మరాగాభ నూను
జానుగోళులు తారజాల కోన్నతిఁ బూను భవికనకాచలచ్ఛాయ లీను
నసితమణిమేఘ శిఖిమత్స్యభసలకంజ, కిసలపాణిలతపద్రు మసికిఘట కరి
మస్తకనగారి భూమి పద్మజతుమణిభ, ముకుళ ముక్తావసుతటీ కనకతతిఁ గాంచు. ౩౮

క. ఆరీతి వింటివే గద, నారాయణ మెచ్చుకొనుము నచ్చినది యేమం
చూరక మదిని గణింపకు, మారూపముఁ జూడ దొరకు నాయెంతైనన్.

క. కావున నా చెలితో న, న్నీవేళనె కూర్చితేని యేనుం దత్స్వం
భావమునఁ దలఁచుకొని యెద, నావితప్త తలంపు కొంచెమా నీకు హరీ.

గీ. అనిన వామాయుఁ జిదియేటి యాగడంబు, సిగ్గుపోయెదు నీవైనఁ జెప్పవలదు
ప్రజ్ఞ తప్పె నటంచని ప్రమథగణము, లౌషధా లిచ్చు నంతె చేఁదన్నవిడవు.

ఉ. కావున నాదుమాట విని కామశరాసన జాతతాపముల్
వోవఁగ మందుఁ జెప్పెదను బువ్వులు పాన్పుగఁ జేసి కొమ్మ చ
ల్వావలపుల్ నిగుడ్చు నగపాలుగఁ గప్రముఁ గూర్చి గంధమున్
జేవడి మైని బూయు మిది చేయుము సుందర వెన్కఁ జెప్పెదన్.

ఉ. ఓహరి నీవు నాకడనె యుండుమటం చని పల్కి తోయిజే
దేహగుణంబు లెల్లను మదిం దలపోసితి నన్నుఁ బట్టి యా
మోహిని రూప మెత్తుమని మొత్తిన దిక్కెవరిందుఁ జాలు నీ
సాహస మెల్లనుం దెలియఁ జాలుదు నంచని లేవఁ జూచినన్.

గీ. హరిని జనకుండఁ గెంగేల నంటఁ బట్టి, యవలఁ జనవలదం చని యానవెట్టి
యట్లు చేయను నమ్ముము యనుచుఁ బలికి, కరుణ జనియింపఁ దనదు శోకంబుఁ దెలిపి

ఉ. గౌరిని నన్నుఁ గూర్పవలె గ్రక్కున నంచని శంభుఁ డాడ నా
శౌరి యదేమి హెచ్చనకు శైలవరేణ్యుని మేనకాంగనం
జేరుక పల్కులాడునెడఁ జిత్తము లిట్లని చూచి పిమ్మటం
గౌరియు మెల్ల దేవరకుఁ గైవసమౌగతిఁ జేతు వేగమే. ౪౦

క. అని సప్తర్షులఁ జూచిన, ఘనితలతో వారలాక్క పంచమశుద్ధిక్
జను లగ్నంబున వెడలిన, వెనుకొని తా లచ్చితోడ వెన్నుఁడు నడువన్.

క. ఘనజఘనస్తనభరమునఁ, జనఁజాలక నిలిచి నిలిచి సతి కడుదవ్వో
యన లేదు ముందుఁ దెలియుం, గను మదిగో ననుచు శౌరి కరములు చాపన్. ౪౨

క. అలసేఁ బాపం జూడఁగ, దెలియంబడుచుండు నోపధీప్రస్త మదే
తెలిసిన దన నేమి తెలిసెం, జెలఁగా తద్గుణములెల్లఁ జెప్పెద వినుమా. 48

సీ. నిర్మహానసశిల్పనిర్మాణనూత్నతాద్యోతకచిరసమధ్యుషితగృహము
కరసమాకృష్టశాఖాంచలకామ్యకృత్స్నరత్నరభూరుహానిష్కుటంబు
గణపతివ్రతనిశాకార్యహార్యహానార్థరాకకృతానర్ఘరత్నచయము
ఆత్మైకపార్శ్వకృతాభ్యాసవివ్రత్నస్తరాయితగానఫక్కికంబు
గానగంధర్వకిన్నర ఖచర దివిజ, సిద్ధసాధ్యులు తనలోనఁ జేరమిఁ బు
సప్ప్లుతకిరంబు బహుళసంపత్కరంబుఁ, దత్త్వవిన్నిశ్చితపరంబు తత్పురంబు.

ఉ. అనగకీలలామకమునందలి గొజ్జఁగి నీటితేట దా
నానలసక్తనందన వనాంతరఘామమయాంబుదావళుల్
పానము చేసి వచ్చి ప్రతివాసరముం గ్రహపాళి వ్రీలుట్రా
నూనఁగఁ దూఁచుచుండ నెటుచూచిన గుమ్మనుతావి గ్రమ్మటన్.

ఉ. శైలవిరోధి యొక్కపరి సాగ్రహుఁడై శతకోటి పూని తా
నాలము చేయ నెత్తుపడ కానుకొనంగల దింతె తత్పుకీ
సాల మదెట్లొకో యనెదు సంశయ మేల సహస్రకోటులా
సాలము లుండు చుట్టు నిఁక సాహస మొందని చూపుకాదనన్

గీ. ఆహవక్రియ యజమానుఁ డాత్మఁగోరఁ, దానునౌద్గాత్రరీతి హితంబొనర్చి
భదప్రముఖలక్షణంబులఁ బరఁగుకతన, సామజము లంచుఁ దత్కరుల్ సంజ్ఞఁగొనవె.

క. ఆధారమ్ముల మించవె, యాధేయము లెల్ల నప్పుడప్పరి హిమవ
ద్భూధరపుష్టగజేంద్రము, లాధర్మముఁ బూన గొప్ప లానను టుప్పదే.

చ. మనమున నమ్మి రాఁగ నభిమానము పెట్టకయున్నఁ గిర్తి చే
మనమని తత్తురంగములు మానసము ల్తమలోనఁ జేర్చియు
య్యనిలము నుగ్రతం గదియ నావలఁ ద్రోసెను గాక భూమిభా
యనిలముగాఁ దటంచుఁ జనవారత తదాఖ్య మదెట్లు కల్గెడున్

చ. గిరికులశృంగసానుల నొకింతయుఁ దట్టక పాఱునట్టి య
ప్పరియరచాలతోడ సరిపోలఁగ వెంబడినంటి పాఱుచోఁ
బొఱమరదాలు వడ్డ తమ పేరు హయాదుల కిచ్చె రాముకే
ల్తరశువుఁ గన్న నష్టనగుణమ్ములు దమ్ములు మొందకుండునే. 50

ఉ. ఆపురి నిక్కమే హిమపథము లక్ష్మియు గాని యుదారవైభవం బై
నాపరసేవఁ దాఁకిరిఁ గనంగల రందుకు మేపువ్రంకాజే
నీపికి యంట కాదు నిజదీప్తియె చెల్ల మహేశుఁ డిచ్చెరాఁ
జూపిడుకంటె జ్యోతులల శాసి లెక్కింపను బోవనిత్తురే. ౫౧

సీ. అప్పురిని మంచునీరు క్షేత్రమునఁ జేరి, గట్టలగు పైకి పూడికాలిడ్డ గడియఁ
గరఁగు దినమధ్యమున నీడగాఁ దరంబె, యంతలోఁ బ్రొద్దుపోక మునుగ్గట్లగాదె.

క. అనిమిషగంధర్వాదులు, సనగరములయందు నుండ సమ్మతియైనన్
ఘనికియిట సేల నేతుసు, కనవలదే దానిచే సుఖాధిక్యంబున్.

గీ. అనుచు సతితోడఁ బల్కుచు నచ్యుతుండు, పరమమునులార యిదిహిమవత్పురంబు
డాసితిమి వేగ శివపూజఁ జేసికొనుఁడు, నంతదరి నన వారునక్కరణిఁ జేయ.

క. అనుచుఁ గట్టుతోడుత, నాముక్కంటికిని గౌరి నడుగుట కొఱకై
యేచురు బెంచిరి మని యొక, ధీమంతుని ముందుఁ బంపి తెలియింపు మనన్.

క. వాఁడు హిమవన్నగేంద్రుని, తోడను మాధవుఁడు మునులతోడను హిమకు
త్పాదునకు గౌరి నిమ్మని, వేఁడంగావచ్చె నీదుపట్టి కటన్నన్.

క. ఓసీ శీఘ్రము శీఘ్రం, బాసప్తర్షులును శౌరి యభవుని కంచు
న్నాసుత నడుగ న్వచ్చిరి, కైసేయుము నీవటంచుఁ గాంతం జూడన్.

గీ. ఇంతె మెంగ మింత చేసుక యేమియేమి, యింక నొకమాఱు పల్కుఁడ దెట్లు కల్గు
నంతభాగ్యంబు చేసితినా యటంచుఁ, జింతలనొఱంగి యల్లమ్మ సిగ్గుతేరంగి.

క. అమ్మానినుఁ గోరి శివుం, డమ్మాధవు వానివరుల నడుగంగఁ బంచెన్
రమ్మా యన సనుపుడమిఁగ, రమ్మానక నవ్వుచుం బిరానను లేవన్.

చ. అలకలు దువ్వి కొప్పునిడి యందునఁ బువ్వులదండఁ జెక్కి క
ర్గలవల రేకగా నినుకఁ గాటుకఁ దీర్చి పచ్చికస్తురిం
దిలకము నెన్నొసల్ వ్యాలయ దిద్ది మెఱుంగు బొరంగు కండెదు
వ్వలువను గట్టి నిచ్చ జిగి పర్వెడు సొమ్ములనుంచి వేగమున్. ౬౦

క. కటిపై నిడికొని చెక్కుల, నటు నిటు ముద్దిడుచు దృష్టి యగుటకుఁ గేలం
బటుకున నెటికలు తనకణ, నటు విఱుచుచు విభుని చెంతఁ దానం జేరెన్.

గీ. చెవులకు భజంత్రి మేళంబులు వినరాఁగ, నదిగొ వారలు వచ్చిరే యనుచు లేచి
శిఖరివర్యుఁడు గంధర్వముఖులు గొల్వ, నచ్చరలు ముందుపక్కి నాట్యంబుసలుప.

గీ. వజ్రవైడూర్యమరకతపద్మరాగ, ఫలకముల వేఱువేఱ నేర్పడఁగ వైచి
యందుఁ గూర్చుండుఁ డనవారలట్లుచేయ, వారియనుమతిఁ దానొకపక్క నుండ.

క. అలచేఁ జాపం జూడఁగఁ, దెలియంబడుచుండ నోషధిప్రస్థ మదే
తెలిసె నన నేమి తెలిసెం, జెలువా తద్గుణములెల్లఁ జెప్పెద వినుమా. 43

సీ. నిర్మహానసశిల్పినిర్మాణనూత్నతాద్యోతకచిరసమధ్యుషితగృహము
కరసమాకృష్టశాఖాంచలకామ్యకృన్నిర్జరభూరుహనిష్కుటంబు
గణపతిప్రతినిశాకార్యధూర్వహనార్థరాశీకృతానర్ఘరత్నచయము
ఆత్మైకవర్షకృతాభ్యాసవిద్రవత్ప్రస్తరాయితగానఫక్కికంబు
గానుగంధర్వకిన్నర ఖచర దివిజ, సిద్ధసాధ్యులు తనలోనఁ జేరమీఱు
నద్భుతాకారంబు బహుళసంపద్భరంబుఁ, దత్త్వవిన్నిశ్చితపదంబు తత్పురంబు.

ఉ. అనగరీలలామకమునందలి గొజ్జఁగి నీటితేట దా
వానలసక్త చందన వనాంతరధూమమయాంబుదావళుల్
పానము చేసి వచ్చి ప్రతివాసరముం గ్రహపాళి వ్రాలుత్రా
సానఁగఁ దూఁచుచుండ నెటుచూచిన గుమ్మనుతావి గ్రమ్మటన్.

ఉ. శైలవిరోధి యొక్కపరి సాగ్రహుఁడై శతకోటి పూని తా
నాలము చేయ నెత్తునెడ కానకొనంగల దింతె తత్పురీ
సాల మదెట్లొకో యనెదు సంశయ మేల సహస్రకోటులౌ
సాలము లుండు చుట్టు నిఁక సాహస మొందని చూపుకాదనన్

గీ. ఆహవక్రియ యజమానుఁ డాత్మఁగోరఁ, దానునొద్దాత్రరీతి హితంబొనర్చి
భద్రముఖలక్షణంబులఁ బరఁగుకతన, సామజము లంచుఁ దత్కరుల్ సంజ్ఞఁగొనవె

క. ఆధారమ్ముల మించవె, యాధేయము లెల్ల నప్పడప్పురి హిమవ
ద్భూధరపుష్టగజేంద్రము, లాధర్మముఁ బూన గొప్ప లౌనను టరుదే.

చ. మనమున నమ్మి రాఁగ నభిమానము వెట్టకయున్నఁ గీర్తి చే
మనమని తత్తురంగములు మానసము ల్రమలోనఁ జేర్చియు
య్యానిలము నగ్రితం గదియ నావలఁ దోఁసెను గాక భూమిభా
యనిలముగాఁ దటంచుఁ జనవౌర తదాఖ్య మదెట్లు కల్గెడున్

చ. గిరికులశృంగసానుల నొకింతయుఁ దట్టక పాఱునట్టి య
ప్పురియరదాలతోడ సరిపోలఁగ వెంబడి నంటి పాఱుచోఁ
బొఱియరదాలు వడ్డ తమ పేరు హయాదుల కిచ్చె రాముకే
ల్పరకువుఁ గన్న నర్జునగుణమ్మును దన్మఖ మొందకుండునే. 50

ఉ. ఆపురి నిర్మ్మ మేపభటు లట్టుగ లాని యహాస చీఁకటై
నాపరసేనఁ దాఁకినఁ గనంగల రందుకు హేతువుండెనే
దీపిక యంట కాదు నిజదీప్తియె చెల్ల మణఁగివచ్చిరాఁ
జూపిడుకంటె జ్యోతులల శూరు లెసైనను బోవనిత్తురే. 51

గీ. అప్పురిని మంచునీరు ఖేయమునఁ జేరి, గడ్డలగు వైరి పూడెకాలిడ్డ గడియఁ
గరఁగు దినమధ్యమున నీఁదగాఁ దరంబె, యంతలోఁ బ్రొద్దుసాగ మునట్లుగాపె.

క. అనిమిషగంధర్వాదులు, సనగరములయందు నుండసమ్మతియైనన్
ఉనికియిట నేల సేతురు, కనవలదే దానిచే సుఖాధిక్యంబున్.

గీ. అనుచు సతితోడఁ బల్కుచు నచ్యుతుండు, పరమమునులార యిదిహిమవత్పురంబు
డాసితిమి వేగ శివపూజఁ జేసికొనుఁడు, గంగదరి నన హారునక్కరణిఁ జేయ.

క. అనుచుగట్టుతోడుత, నాయుక్కంటికిని గౌరి నడుగుట కొఱకై
యేమరుదెంచితి మని యొక, ధీమంతుని ముందుఁ బంపి తెలియింపు మనన్.

క. వాఁడు హిమవన్నగేంద్రుని, తోడను మాధవుఁడు మునులతోడను హిమకు
క్ష్మాధునకు గౌరి నిమ్మని, వేఁడంగావచ్చె నీదుపీటి కటన్నన్.

క. ఓసీ శీఘ్రము శీఘ్రం, బాసప్తర్షులును శౌరి యభవుని కంచు
న్నీసుత నడుగ న్వచ్చిరి, కై సేయుము నీవటంచుఁ గాంతం జూడన్.

గీ. ఇంత యొుగ మింతచేసుక యేమియేమి, యింకనొకమాఱు పల్కుఁ డదెట్లు కల్గు
నంతభాగ్యంబు చేసితినా యటంచుఁ, జింతలదోఁఱంగి యుల్లదృగ్జితకురంగి.

క. అమ్మానినుఁ గోరి శివుం, డమ్మాధవు మానివరుల నడుగఁగఁ బంచెన్
రమ్మా యన సుమపుడమిఁగ, రమ్మానక నవ్వుచుం బిరానను లేవన్.

చ. అలకలు దువ్వి కొప్పునిడి యందునఁ బువ్వులసండఁ జెక్కి క
స్గలవల రేకగా మినుకుఁ గాటుకఁ దీఱిచి పచ్చికస్తురిం
దిలకము నెన్నొసల్వ్రేలయి దిద్ది మెఱుంగు దొరంగు కండెదు
వ్వలువను గట్టి నిచ్చి జిగి పర్వెడు సొమ్ములనుంచి వేగమున్. 60

క. కటిపై నిడికొని చెక్కుల, నటు నిటు ముద్దిడుచు దృష్టియగుటకుఁ గేలం
బటుకున నెటికలు తనకణ, తట విఱుచుచు విభునిచెంతఁ దానం జేరెన్.

గీ. చెవులకు భజంత్రిమేళంబులు వినరాఁగ, నదిగొ వారలు వచ్చిరే యనుచు తేచి
శిఖరివర్యుఁడు గంధర్వముఖులు గొల్వ, నచ్చరలు ముందుపక్క నాట్యంబుసలుప.

గీ. వజ్రవైడూర్యమరకతపద్మరాగ, ఫలకములవేఱువేఱ నేర్పడఁగ వైచి
యందుఁగూర్చుండుఁ డనవారలట్లుచేయ, వారియనుమతిఁ దానొకప్రక్కనుండ.

చ. పసుపును పక్కులాకులును బండ్లును గంధముఁ బూలపొట్లము
ల్పసిఁడి మెఱుంగుచీర లటువంటివె రైకలు రత్నభూషలిం
పెసఁగఁగఁ బెట్టితట్టలు మునీంద్రపురంధ్రులు గొంచురా వసి
ష్ఠుసతియు వెల్ల మున్నిడి కడుం బదిలంబుగ నెత్తుఁ డంచనన్. ౬౪

గీ. జాఱుపయ్యెద కొంగునఁ జక్కఁజెక్కి, మేనయొయ్యారమున మెల్ల మెల్ల వచ్చి
నట్టిగాఁ గేలఁబట్టి యాతట్ట లెత్తి, భద్రమంచు నరుంధతి పల్కరింప.

గీ. ఆవసిష్ఠుఁడు గిరివర్యు నపుడు చూచి, వాతవినిహతగిరిగుహాధ్వనియుఁ బోలె
నహహాయని నవ్వి యతనిచేలాంచలంబు, బలిమిగా నీడ్చుకొని ముడివైచిమఱియు.

క. వానతి పల్కినపల్కులు, కానంతేనియును దప్పగా వెన్నఁటికి
వ్వానతి తట్టలనెత్తెడి, యాసమయమునందు భద్రమన్నది వింటే.

క. ఇదియే ముందఱ శుభమగుఁ, బదివే లిఁకమీఁద గౌళిపలుకును జుంచు
ల్పదరు నిది యెల్ల నేటికి, సుదతీమణి పల్కినట్లు శోభనమయగున్. ౬౮

గీ. శిష్టపదమంచు నాతోడఁ జెప్పరాదు, మదియుసారస్య మనియెంచు మాత్రలోనఁ
దెలియకయె వచ్చునర్థాన ఫల మధికము, దైవతాధీన మది ప్రకృతంబు వినుము.

క. ఏదేవునిదయ గలుగుట, కాదివిజాలు తపము సేతు రాదేవుండే
మీదయ గలుగన్వలె నని, శ్రీదయితుని మమ్ము నీదు చెంతకుఁ బంచెన్. ౭౦

ఉ. వేదవిదావళుల్ నిలనివేదములే తొలిగుర్తెఱుంగవే
పాదసరోజయుగ్మ మది బాగుగఁ గన్గొనఁగల్గు నింతె నీ
కాదిమపూరుషుంబిలిచి యాత్మజ నిచ్చెద నన్న ముందుగా
నీదు పసిండి తట్టకడ నిచ్చును గాకడిగింప వత్తఱిన్.

ఉ. ఏతలఁ జూచివత్తునని యేగిన నల్వ కడాన ద్రోవలో
యాతనగాక యాపయి మహత్తరశాపముఁ జెంపె నల్లదే
ద్యోతటినీశిరస్కుని యథోచితరీతిని బూజచేసి నీ
కూఁతురినీయఁ జూడఁగలుగుంగద యాబిడ ప్రాలువెట్టఁగన్.

క. లోకములు లోకనాథులు, నీకాళ్ళకు మొక్కురీతి నేఁ జెప్పితి నా
కోకరిపుపాకమౌళికి, నీకూఁతురి నిమ్ము కోరి నీహారగిరీ.

క. ఏతజ్జగత్పితృత్వము, ధాతకుఁ దత్పితృత హరికిఁ దగనీ శివుని
న్నీతనయను గూర్చుచుఁ ద, న్మాతామహతఁ గను మేమి మహీభృత్స్వామీ.

క. కులగోత్రస్థితియేమని, తలఁచినఁ దత్పురికిఁ జనుము తజ్జాతకమే
తెల్పుపున్ ద్వాత్పురి నేమిఁక, నలశివునికి నిమ్ము కన్య నగమూర్ధన్యా. ౭

సీ. అన విని యగ్గిరీంద్రుఁడు మహర్షికులోత్తమ నీవయట్టు లి
ఖ్మరి పలుకంగ నీవనుచు నాడఁగ నెవ్వఁడు శక్తుఁ డిందు నీ
యనుపమతోక్తి శంకరు హిమాచలకన్యకఁ బెండ్లియాడు నం
చని జనియించె శిని నొకఁ డడ్డినఁ జెప్పినఁ గాక నిల్చునే. 76

ఉ. ఐన మఱొక్కకార్యము మదర్ధశరీరము మేన యామెయు
న్నేనునుగూడి పల్కఁగ ననేకము లున్నవి పెండ్లియుం దప్రియా
ధీనము తల్లి యందుఁ దొలిదే పిలువుం డని యంచు మెల్లఁగా
మేనను బిల్వ నామె యును మిన్నక యుండిన మళ్లి పిల్చినన్.

క. జౌలెండ్రేమిటి కార్యము, లీలేఁగను బెద్దవాని కిచ్చుట యెట్లో
చాలనఁగను నోసీ యిది, మేలా నీకిట్టి మూర్ఖ్యమే వాయనుచున్.

గీ. ఆదివ్రియుఁడు వసిష్ఠుని నట్టె చూచి, కంటిరే మీరు నాదువాల్గంటి గుణము
లన నరుంధతి నతఁడు మాటాడు మనిన, నామె మేనకఁ జూచి రహస్యముగను.

క. ఓమేనా యీబుద్ధియి, దేమే నారదునిపల్కు లెల్ల మఱచితే
నాముద్దుఁగూఁతురనియెద, వామాయను దెలియవో మహార్ధమటంచున్. 90

క. లోకజనకుండు శంభుఁడు, లోకజననిఁ యీమె యింక లోకములోనన్
నీకూఁతునకుం జక్కఁగ, నేకరణిన్ మనువు గలుగు నిందునిభాస్యా.

గీ. అభవుతోడఁగూడి యఖిలలోకంబులు, మున్నుఁ గన్నయామె ముసలిగాక
యభవుఁ డనెదవేమి యరాఁగాకయట్లైన, నట్లుఁ జనుము ముసలి యనుట గలదె.

క. ఆదిమశక్తిని మాయను, శ్రీదేవిని షోడశాక్షరీమంత్రార్థం
బౌదానిని సుతయంటివి, గాదే యట్లైన నిట్టికాంతులు గలరే.

గీ. అని యరుంధతి పల్కఁగ నమ్మచెల్ల, ఋషిని బెండ్లాడితివి గాన నిన్ని తెలిసె
నే నెఱుంగుదునా యంచు మేనవచ్చి, కన్నె శివునకు నిచ్చెదఁ గాకయనఁగ.

గీ. అల యరుంధతి యుమను రమ్మనుచుఁ బిలిచి, యంకపాలిక నిడిగంధ మలఁదిపూల
సరములను వైచి యీకన్య శర్వునిదన, నచలమహిళియు మేన తథాస్తటంచు.

ఉ. ఇచ్చినయట్టిమాటలకు వారలపత్నుల కల్ల శౌరికిన్
లచ్చికి పౌరదేవఖచరాలికి గంధము గంధవొళ్ళు పూ
ల్వచ్చిగువాకు లాకులును బంగరు చేలలు రత్నభూషణాల్
హెచ్చుగ నిచ్చి విందిడెవ మిచ్చుట సంచన వారలందుకున్. 86

క. కతకిన నతకపటంబు, స్మృతిమంతులు పలుకుపలుకు మాబోటులకున్
స్మృతికంటె హెచ్చుగావున, నతివేగమ పెండ్లి నడుపు మాఘుడో ననచున్. ౮౧

క. కాళీపత్రిస్థులోపల, శైలేంద్రునికడకు నంపఁ జనువా రింక
వాఁ్రిలేజేమోయుంచను, శూలిపదాంభోజయుగళిఁ జూచి చిరానన్.

ఉ. చాగిలి మ్రొక్కి శంభుఁ డిది చాలును బోయినసుద్దిఁ జెప్పుఁడీ
యాగిరివర్యుఁ డేమనియె నాత్మజనిచ్చునొ యీఁడొ యంచన
న్వేగమె మిమ్ముఁ బిల్చుకొని పెండ్లికి రమ్మనె నంచు వారనం
జాగొనరింప నేమిటికిఁ జాగుదు వా యని వేఁడి ప్రీతిచేన్.

సీ. మిమ్ముఁ గన్గొనఁగానె మేనకాహిమవంతు లేను బంచితి నంచు నెంచుకొనిరె
యల్లుఁడు మంచివాఁ డాత్మజనీవచ్చు ననుచు నందఱి ముంద నాడుకొనిరె
యీశ్వరుఁ బెండ్లాడెదే తెల్పు మని యంచు నలగౌరి మనసును దెలిసికొనిరె
చిఱునవ్వుతో నామె శిరము వంచుక యున్న సమ్మతియంచని సరసుకొనిరె
యద్రిమూర్ధన్యకన్య యేమనుచుఁ జెప్పె, నేమి యేమి మఱేమి యింకేమి యనుచు
విని వినియుఁ దృప్తి లేకను వేఁడుచుండ, నన్నిటికి నౌను నౌనని రమ్మునులు. ౯౦

క. నారాయణుండు శంకరు, చేరిక చని పసిఁడి పలుప చెఱఁగున నొకకే
ల్లోనరున నొకకేల్పొలయ మ, హారాజా వీరఱ లేమి యంచని మెల్లన్.

క. అగజకుఁ గుశలమె కుశలమె, యగజకు నని జట గుణించునట్టులుగ వితా
వగచెవ కేటికి తేవే, యగుఁ బెండ్లి యటన్న నభవుఁ డటులాయనఁగన్.

గీ. అంత నచ్చటఁ గమలభవానుమతిని, విశ్వకర్మాది శిల్పులు వేగవచ్చి
యద్రివరుఁ జూచి యచటఁ గల్యాణశాల, తక్కినవి యెందనంగ నతండు చెప్ప.

సీ. జిలజిలఁ దనువునఁ జెలఁగు సన్నాగ్రింపుఁ బట్టెలదీఁజిన యట్టిగట్టి
మగతాలపలకల జిగితెంపు సంతన మురువునుజూపు క్రొమ్మెఱుఁగు టరఁగు
కడనిల్పు నీలపు కంబాలగదిసిన పుష్యరాగపుఁదీర్పు బోదెలాని
వాక మేర్పడ్డ పచ్చలయుత్తరా లంటు పగడంపు మవ్వంపుఁ బనికొణిగెల
జాళువారావిరేక ముత్యాలచాలు, తనదుచాయలఁ గొనఁజేయు తమ్మిపూవు
మురువు కెంపుల శిఖరము మిక్కిలెత్తు, సౌరకారుండు నిర్మించెఁ జవికయొండు

క. వెండియు వెండియుఁ బైఁడియు, మెండుగఁ గొని హరువు సూచి మెలఁకువఁగ బైన్
దండోపతండములుగా, గొండలువచ్చిన వసింపఁ గొన్ని గృహంబుల్.

ఉ. కేకిచకోరచక్రములఖిన్నతవాయఁగ నీలమేఘనా
శీకవిరోధి మిత్రరుచిలీల గజంబుకు కొన్ని రత్నముల్

చేకొని చూచువారలు విచిత్రితరం బనఁ గొల్వుకూటముల్
చైకలు మేలుమిద్దెలును సౌధములేర్పడుచె న్పురాళికిన్. 96

గీ. ఆలయములైనఁ బులులుండునట్టిగుహల, నాలయములుగఁ జేయుట కాత్మఁగోరు
సామయాదులు కొద్దిగ నయ్యెుచిత్రి, మామయాదుల నిలిపినియట్టి మణులు.

క. పందిరులు వైచి రంపలి, చందువలను ముత్తియంపుసరములు చుక్కల్
క్రిందగుటఁ బ్రతిఫలించిన, చందంబో యనఁగఁ బొడవు చాలు నిఁకేలా.

గీ. అంతఁ బెండ్లికి గిరివర్యుఁ డాప్తబంధు, వర్గములఁ బిల్వఁ బచ్చఁగాఁ బసుపు పూసి
కమ్మలంపుఁ డటంచు లేఖకులఁ బొడ, వారు బుద్ధియటంచని వ్రాసి పంప 99

క. మేరుప్రభృతిక గిరివర, వారము జతగా సపుత్రపౌత్రస్త్రీకం
బై రాఁగ విడిది యులుపలు, వారికి వారికి హిమాద్రి వైనము సేయన్. 100

గీ. అపుడు మేనక తనపతి నట్టెచూచి, బిడ్డ లల్లుఁడు రాకయే పెండ్లి యేమి
యమరె నని మోవి విఱిచి మోమువలఁద్రిప్ప, నద్రియింద్రునిఁ గనుఁగొన నతఁడు లేచి.

గీ. పర్వతాఖర్వగర్వనిర్వాపణాది, పూర్వుఁ డటంచు వందులు స్తుతులు సేయ
వలదు పల దింక నీరీతిఁ బల్కఁ డని, వజ్రి మొకమునిచే నిచ్చి వచ్చునపుడు.

సీ. వలమానపాఠీనవర్తుల గచ్ఛత్తరివ్యావర్తనాశక్తనావికంబు
పక్షికాంతరీపవిభ్రాంతికృత్ప్లవమానకమఠనిష్ఠురపృష్ఠకర్పరంబు
అన్యావలోకనక్రాస్వయాస్యత్ప్రియానతికారితోయమానవగణంబు
బాడబనీరసంబంధఘనధ్మామ శంకనీయోపరిచ్ఛాదజలద
మంబరచ్యుత తారకస్వామృతాత్త, పూర్వరూపాభినంద్య బోభూయమాన
వీచికాంచలచంచల విమలవృత్త, శీకరంబు చెలంగె రత్నాకరంబు.

క. ఆరత్నాకరమును గని, స్వారమణుఁడు డాయఁ బూజ చలుపుచు భక్తి
స్ఫారనిధి మ్రొక్కి నిందుఁడు, గౌరీశంకర వివాహకార్యము దెల్పన్.

గీ. అహాహాయంచని యుప్పొంగు చబ్ధివర్యుఁ, డెంతటి శుభంబుఁ జెప్పితి వింద్ర మమ్ముఁ
బిలువ నీవేల భటుని బంపినను రామె, యనుచు హైమవతా యన్న నాక్షణమున.

సీ. ఆబాల్యపుషితనక్రాశితపిత్రుకాంబునునుజార్భకము లి కేమనుచుఁ గుటఁడఁ
జలితశిలాపరస్పరఘర్షణభవాగ్నికణములమై యుప్పుకట్టు చిట్ల
గజవిద్విషద్గుహాగళిత బలాకృష్టమౌక్తికముల కబ్ధినవిపేయ
స్వాధిష్ఠితస్థలవ్యాప్తి దూరీభవ త్వతిదిదృక్షను నదు ల్వెతను జెంద
శేఖరీభవదేకశశిస్తనంధ, యాంకహరశీర్షహాసనాద్ధశంకనీయ
శృంగభాస్వత్ప్రహాంబుగాఁ జివ్వరనుచు, సమరపక్షపాళికదికె నచ్యుచలమాళి. 106

గీ. అటుల నచికి పయోధిసే మనుచు నడుగ, బోయి యింద్రుని జూచి తామ్రొక్కెనెని
నింక మీఁదటసేయకు మిట్టిపనులు, శివుని బావయ్యె దని సుద్ది చెప్పినంత. 107

. మేలుర బళా యటంచని మెచ్చుకొనుచు, నచలమౌళి శిరఃకంప మప్పుడు చేసి
నగతఁగాంచియుఁ బెండ్లికి నడుపఁదలఁచె, నిది విచిత్రంబయంచని యింద్రుఁడెన్న.

గీ. అచల గిరివర్యుఁ డింద్రుని నట్టెచూచి, యెంతయుపకృతి చేసితి వే మటందు
దుష్టుఁ డగువాని మైత్రికి దొడ్డవాని, వైరమే వాసి యనునట్టి పలుకు నిజము.

గీ. అనుచు గిరివల్కఁ సురనాథుఁ డతని జూచి; యేమి యుపకృతి గలిగె నిదేమి యిష్టుఁ
డకట యానందపద మెక్కఁడయ్యెఁగాని, మునుపటివితాన వార్ధిలో ముంచితిఁగద. 110

గీ. కానియనినవ్వి వార్ధిని మేనసుతుని, హస్తములు పట్టి కోలాహలాఖ్యుఁ జూచి
యతని సకుటుంబముగ రమ్మటంచుఁ బిలిచి, బలువడిని జేరె నోషధిప్రస్థపురము.

గీ. అప్పుడందఱు నొక్కెడ హాయిమీఱఁ, జేరియుండంగ ముచ్చట ల్చెప్పికొనుచు
శివకటాక్షబలంబునఁ జింతవాసి, తమకుసాటెవ్వ రంచని తలఁచుకొనుచు.

సీ. ఇంద్రుఁడు తమయొద్ది కేతేర లేవక కనుసన్నఁ గూర్చుండు మనెడువారు
దైవతపతి యంగి జారుమీఁదకు సోఁకఁ గనులెఱ్ఱచేసి యేమనెడువారు
వానవు కెంగేలి వజ్రంబుఁ దిలకించి యస్థి యిదేమిటి కనెడువారు
స్వర్గాధిపతివచ్చి చదురునఁ గూర్చుండ నాతఁ డేయూరివాఁ డనెడువారు
నైరి శంకరుఁ డుమను బెండ్లాడు సుద్ది, కొద్దిగాఁ బుట్టుచోఁ బొట్టఁ బ్రివ్వి యెదురు
సడ్డలేని తనాల మీసములు దువ్వి, నట్టిహిమవంతు చుట్టపు గట్టుదొరలు. 113

క. వాసవుఁ డప్పుడు వీతయు, వాసవులో వీరటంచు నతివినయముతో
మీసములు దువ్వనేటికి, మీసములా మేమటంచు మెల్లిగనగఁగన్.

గీ. ఆచలనాథుఁడు చుట్టాల కళుకు నూపి, యింద్రుఁ డాళుమటంచుఁ గేలెత్తి మ్రొక్కి
యతని శంకరుఁ దోడితె మ్మనుచుఁ బంచి, శ్లాఘ్యకులజసుమంగళాజనముఁ బిలిచి.

గీ. క్రముక నారంగ జంబీర కదళికేక్షు, నారికేలాద్యలంకృతిసార మైన
పెండ్లిచవికెను బంగరుపీఁట వైచి, యుమను శుభలగ్నమునను గూర్చుండ మనఁగ.

మ. పెరసెన్ దుందుభు లంత వాషికాకదివప్రోద్యన్మహామేఘ ఘ
ఘఁకారనిధ్వానదుపాంగజాతరవమిశ్రస్ఫారనైజస్వన
స్ఫురితాద్రిప్రతినాదకైతవ వచోభూయస్వమాయాత ఖే
చరసిద్ధాశ్వముఖావతంస నిబిడస్థానీయరథ్యాకతన్. 117

చ. కులగిరి కన్యకామణికిఁ గొబ్బున నప్పుడు నల్గువెట్టఁగా
వలె నని బంధుకోటులు జవాదిని గస్తురిఁ గుంకుమంపుఁబూ
వులఁ బడవైచి కొ్రంబసపుఁ బూయుచు సొమ్ములు కోకలీయఁ బ్రో
వులుగను దీసివైచెను నవోదితబాంధవశంక గల్గఁగన్. ॥ 118

సీ. అంతవిదుషులు సాధ్వులు నధికశీల, లనఘకులజలు మునిపత్ను లాత్మజాత
వతు లగుసువాసినులు వేగ వచ్చి మీరు, తామసము సేయ నేల నిత్తఱి నటంచు

గీ. అచలకన్యకు గౌరసిద్ధార్థకలిత, తరుణశతపర్వికల నెత్తి తలను బెట్టి
చేల మున్నాభిగాఁ గట్టి చెంత శరము, వెలయ నభ్యంగనైపథ్యవిధి యొనర్చె. 120

క. సుంకులు చెరిగిరి మునివర, పంకజలోచనలు సువ్విపాటను జోలే
యంకురము లెత్త నభవా, రింకను విసవలె నటందు రేమన శక్తిన్.

ఉ. ఆహిమశైలకన్యకచ మప్పుడు మెల్లఁగ విప్పి పానితా
గ్రేహిని యోర్తు శైత్యహృతిఘృష్టకరంబుగఁ బుష్పగంధకృ
చ్ఛ్నేహమునుంచి మిన్నగనఁ జేసె నఖు ల్పవియా మెతావలం
థేహను బుక్కు చెప్పుచుఁ దదీయకరంబును బట్టునంతకున్.

సీ. తకిట తక్కిట యం చని తాళరీతి, రంభ మొదలైనవారు తలంటఁగలరు
గౌరి సమ్మతవైదికాచార గనుక, యట్టివారలఁ జేరనీ దందుకెట్లు.

గీ. అవలఁ బార్వతియొకతె పదాబ్జములకు, దివ్యమణిమయపాదుకల్ దెచ్చి తొడుగఁ
జంద్రిమఃకాంతమజ్జనశాలఁ జేరి, వాలవాయజఫలకంబుపై వసింప.

చ. ఒకసతి గంధతోయము సముద్ధృతపంకము గాఁగ నెత్తి సా
రెకుఁ జిలుకంగ నొక్కతె మఱిన్మతిఁ జల్లుమటంచుఁ బ్రామి చి
క్కకు నెడమీక మెల్లఁగను గోరులఁ గీటెను సోగలైన వెం
డ్రుకలకు జిడ్డు లేమిని జిటుక్కురనం ద్రిటివైచి చూచుచున్.

క. అంతట దూరంబునఁ గ, న్త్యాంతరమున నుండి ఖచరగంధర్వాదుల్
స్వాంతములు రంజిలంగా, వింతగ వాదిత్రనాదవిభవము గొలుపన్.

ఉ. సర్వనదీజలమ్ములను సారసలోచన యోర్తు దంప మైఁ
బర్వఁ జిగింగనుంగొనెడి పట్ల వారిద్రిను లోక మెల్లనున్
శర్వరి యంచుఁ బల్కు ముఖచంద్రునిమట్టుకు మంగళార్థమై
పార్వతిఁ గూర్చి స్నానము సవస్త్రముగా నెఱవేర్ప వెంబడిన్.

క. పడఁతుక యొక్కతె పోగుల, గడితము గల చల్వవల్వ గైకొని కురులన్
దడి యొత్తి తెరకుఁ దోడ్కొని, కదువడిఁ గట్టించె దివ్యకౌశేయంబున్ 128

గీ. తోయజానన మఱియొర్తు ధూప మొసఁగి, గోవజవ్వాది పంకించి కురులు దువ్వి
గంటుగా వైచి యందు మాంగళ్యమగుట, నిప్పపూవుల దూర్వాల నెత్తి చెక్కె. 129

గీ. అగజనొసటను మధ్యగ నద్దియుంచు, హరిదళేముచుట్టు వెలయ నంతరము గిరి
తర్జని కొన మనశ్శిలాద్రవముఁ బెట్టి, చుక్క దీర్చెను మేన దీక్షోచితముగ.

ఉ. పట్టికి మేన బొట్టుఁ బ్రీతివాసర ముంచఁగ నెన్ని నేర్చుకొ
న్నట్టివొ వస్తురూపముల నంతని యింతని చెప్పనెన్నిక
ల్గట్టిగ నే మహాప్లుత పరార్థపరార్థముల న్మహత్తుగాఁ
బెట్టుక ప్రస్తరింపఁగను భేదము లెన్నవు నన్ని భేదముల్. 131

గీ. జగదదృష్టగుహాస్థితజ్ఞాననిధికిఁ, దన్నయనగోచరత నీయఁ దలఁచె ననఁగ
మినుకురేకగనుగోటికొనను దిద్ది, యుమకనులఁ గజ్జలం బుంచె నొక్కకలికి.

ఉ. తావిఘనీకృతాబ్ధిజ సుధం గనవట్టి మహేశుతృప్తికై
మోవికిఁ దద్వరిష్టరసపూర్ణత నీయఁగ బిందువై యదే
తావ్రిప శిరస్సరోజమున దాఁగి స్వమాతల వెంటవచ్చెనో
నా వెలయించె నొక్కచెలి నాసను ముంగరముత్తె మంబకున్.

గీ. పంకరుహరాగఖచితతాటంక యుగళి, రవియుగళి పోల్కి నొకతె కర్ణములనిడియె
నగజ కాన్యద్యుతికి కాదు బిగువుచనులు, గదిసియుండుటకును నదే కారణ మని.

చ. రవరవ చేసి చందురుఁడు రాత్రులు కూడఁగ నీనికీడు జ
క్కవలు వలంచి తత్సతులఁ గాఁటియ వెట్టెడి వాఁగ గుబ్బచ
న్గవపయిదాఁక లోఁగొని క్షణక్షణ వృద్ధిని నెగ్గ తెంపు మెం
డవుగతి గౌరికంఠమున హారము నొక్కతె యుంచె నత్తఱిన్.

గీ. కాంచి వెలయించె గౌరి కొక్కర్తు కామ, కోటిపీఠం బటంచు లోకోక్తి గలుగ
జ్ఞాననిధి శంభుఁ డేకరసాలసత్వ, మది యం చని నుతియించు టందెఁ గాదె.

గీ. పార్వతికి నొక్క నెచ్చెలి బాహుపురులు, తాయెతులు వంకుటుంగరాల్ దనరఁజేసెఁ
గాని యవి రత్నమయములౌ కటకములను, దాల్పఁజేసితి నే నంట తంటగాదె.

గీ. అచలకులపతికన్యపాదాబ్జములకుఁ, దోయజాననయొర్తు లత్తుకను బూసె
శివునిజడ కేల చాయ వైచెద నటంచు, మణుపుఁ గేలొడ్డ సేసెఁ దన్మాల్యహతికి.

గీ. చానయొక్కతె యగజ మస్తకమునందుఁ, బొందుగఁ గిరీటము నునుంచె నందు వెలయు
చంద్రికల తన్మణిమరీచి శబలమగుచుఁ, గచఘనోద్ఘేంద్రచాపవైఖరిని వెలయ.

ఉ. ఆననకాంతిఁ జూచి శ్రుతులంచను శ్రీలు భయంబుఁ జెంది యె
ట్లానళి నారి దానిసరియై చెలఁగె నతఁ డోడె నంచు న

వ్వానికి మేఱు పూరి కఱపంగను జొచ్చిన రీతిఁ జేడెయో
ర్వానగపుత్రి కుంచెఁ గలమాంకుర రాజికృతావతంసముల్. 140

క. అందెల నుంచఁగ నొకచెలి, యందలిరవలిత్తి వైతునా యుంచుదునా
యిందుముఖి తెల్పవేయని, మందస్మితమొదవఁ జేసె మహీభృత్సుతకున్.

గీ. అంత మేనక సనిశోర్ణ హస్తఁ జేసి, తనయఁ దోడ్కొని కులదేవతార్చకరగి
ముసలిముత్తైదువులకాళ్ళ మ్రొక్కుమనుచు, రత్నపీఠాన నిడి పసరాకఁ గోర.

ఉ. అచ్చట మాతృకల్ వారు మహామణినిర్మిత పీఠమీఁదికిన్
వచ్చిన వాసిగా నిది వివాహముహూర్తము దాపె నంచు పై
యచ్చరదేశి కాదు లని రంచనుచో నతఁ డట్లు చేసినన్
ఇచ్చని యక్షతల్ శిరము పై నిడి శోభనగీతి తోడుతన్.

క. నీవంటుమ నీవంటుము, ఔ యెపెలఁ దీయనుచు వార లొక్కరొక రాడన్
వేవేల తపము చేసిన, నావిభునంటంగ దొరకునా మీ కనుచున్.

సీ. పెనుగట్టులను బెట్టుకొనునట్టు కనుపట్టు చనుగట్టుపుటముల దినుసు చూపఁ
దొగవిందు పగపందు పగచెందు నగవొందు మొగమందుఁ జెమటబొట్టుఁ దోఁప
నల భృంగముల యంగముల రంగులలరంగ నెలయంగ చపరఁబు చిందులఁ దోడఁగఁ
దరిమొల్లవిరి త్రుళ్ళ మరిమొల్ల శిరమల్లఁ గరపల్లవము త్రొక్కఁగతిని పోఁక
గంధతైలంబు జడలెల్లఁ గలయఁ బెట్టి, తట్టి రాచుచు గిలుచుఁ బట్టి యడిమి
వారుఁడు మటిలోనఁ బొంగ నభ్యంగరీతి, వైష్ణవి యొనర్చె నెంబడి వరుసగూర్చి.

గీ. పసుపు నూనెను జేర్చక పరమశివుని, మేనికిని బూసె వలదనగాను వినక
కుసుమములఁ వేయు మన్మథుఁ గూల్చునాతఁ, డధికసరసాల కోర్చెగాయట్టివేళ.

గీ. అబ్ధు లేడింట రెండుంచి యైదు దెచ్చి, నాల్గు ముంపఱఁ నొకటి వెన్కను సగంధ
మర్థమర్థము శుద్ధమానట్లు వంచి, యుభవు నభిషిక్తుఁ జేసి వాద్యములతోడ. 147

చ. తడి చన మల్లెపూవులను దాచిఁ జెలంగెడి చల్వ నున్న సు
గ్గడితపువల్వ నొత్తునెడఁ గాచుక యుండెడి యల్ల కిన్నరే
శుఁడు మహనీయవస్త్రముల సొమ్ముల ముందిడి తాల్చ టొప్పునం
చడుగుకొవంగ నవ్వుచు గణాధిపులన్ గొనఁ జేసి గుప్పునన్.

సీ. పులితోలు సరిగె పూవుల హెచ్చు కిమ్ఖాబు గొప్ప తమాసుగా నొప్పఁ జేసి
కరటిచర్మము పైఁడికండె చందురు కావి వలువఁ జేయుచు పలెవాటు వైచి
పడగల ముత్యాలు నడుమునఁ దగఁ బాఁచు రేలుకమ్మలగు నొంటీలు దాల్చి
విదియచందురు తురాగ దియించి జడల నెడంబు దోఁచఁగఁ గిరీటంబు వెట్టి

149

సశిఖవిధు శీర్షమున కరిచాయనూలి, జాళువాగుండ్ల పోహానమాలిక నిడి
ఫాలదృక్కునకు తిలకపు లీల నొసఁగి, నిలువుటద్దముఁ జూచి తానె తలయూఁచి. 149

ఉ. శౌర సెబాసు వాదు సొబగంతయుఁ గన్గొనె నేని యల్లనీ
హారగిరీంద్రకన్యక మహాద్భుత మంచని యెంచునో యలం
కారము లామె మెచ్చుటకుఁ గాక మఱేటికి నట్లు సేయకే
యూరకయున్న నన్నుఁ గొన నొప్పదుగా దొరబిడ్డ గావునన్.

సీ. ఓరయ్య గణపతి వేఱె యిచ్చెదఁ గాని యబ్బబ్బ యీముప్ప టడుగవలదు
నారిగా వితగాను బారాడెద వదేమి చుక్కయెట్లున్నది చూచి పొమ్ము
నగనాడెములు చూచినావు గాదె కుబేర యీకిరీటము వెల యేమి చేయు
భృంగిరిటీ నన్ను ముంగనుఁగొని నావె యిట్లుంటి నా తెల్పవేని నాన
యనుచుఁ గాముక రీతిని ననుసరించి, యచలకన్యకపైఁ దన కాసయట్లు 151
లోకము భ్రమించుచుండ లోలోనె తలఁచి, బద్ధుఁ డన నెత్తె నెత్తుతచ్ఛద్ధచిత్తు.

వ. అటుల లోకానుగ్రహార్థంబుగా విలాసంబులు చూపు నప్పరమేశ్వరుండు ముఖచంద్రచంద్రికలన చిఱునవ్వు వెలయ హృదయగతనగేంద్రకన్యకానురాగబహిఃప్రసారం బనఁ గాశ్మీరచందనం బలంది స్వభక్తకల్పకత్వంబునకుఁ దగినట్లు దివ్యకుసుమంబులు ధరించి స్వస్వశుల జామాతృతాసంభూతకుతుకంబున ఘటికగడువం జేరఁగి హిమవత్సదనజిగమిషాచంచలం బగు వెండికొండ యన నిగనిగయను తెలిజిగిం దగి దివ్యమణిగణఖచితభూషణభూషితం బయ్యుఁ గంఠోపకంఠాయితజ్యోతిస్సముదయంబు లంతరాంతరితనభోనైల్యంబులుగా స్వజాతియోగ్యం బగునుల్లాసదినుసున జెలంగ వృషత్వంబు కలిమి దురితనివహమ్ముల వెదకిచూచి యాఘ్రాణించి లో నణంచివైవఁ దత్సంయోగ జనితం బనఁ గనీనికాఘ్రాణాపుటంబులు నలుపునం గనుపట్ట శివనామంబు మహామంత్రం బగుట పరులకుఁ దెలియనీయక తదక్షరద్వయంబున ఖరతజ్జుఁడౌట ననుద్రితంబు లని మఱుఁగిడి సరూపంబులుగా శిరసా వహించెనో యనుకీతిఁ దిర్యగానతమ్ములై విడికెంపురవలఁ జెక్కిన చొక్కంపుఁ బైఁడికట్ల నడరి సద్యస్సముదితబాలచంద్రరేఖలనపహసింపఁగల విషాణంబులు గిరిశిఖరంబు లకు గట్టిచాలమి స్వశృంగనామధేయవత్వంబున నవ్వెనో యనఁ జామరమ్ముల నుల్లసిల్లఁ దారామరుపెండ్లి సేయనుంకింప భావికార్యంబుఁ దలంచి శంక వొడమి యావరాజ్యంబునకు ముందుఁగొని తనవాహనంబులనుత్తమంబుఁ బగుటఁ దనకుం దావు విడిచి యగ్రభాగంబునఁ గూర్చున్న లంబోదరుని తెఱంగున మాంసళభూయిష్ఠకకత్తు స్వా

ర్యపుటంపు గంత వానిశోభిల్లఁ గంఠం బాంద్యంతమహాఘోషం బయ్యు మధ్యసంభా
వితబిందుమాత్రంబున ఘోషవత్త్వంబు కలిమిఁ బ్రకటింప అంకె వైవఁ దద్భవంబ
గుగంగడోలు తనఘోషవత్త్వంబు సార్థంబుగా గుణవద్ఘంటికామిషంబున ఘణఘ
ణాత్కారంబు సేయ మంచుమలరేని యింటిపెండ్లికి సత్వరసాతలాధివాసులం దింప
నెత్తనాధారదండం బన నొక్కెడనుబికి యొక్కెడవ్రాలు వాలంబు దనర మహా
సంవృత్తత ధరియింపనో యనఁ బాదచతుష్కబలసంపత్తి గను సాధువారిసార్వభౌ
మునింగాంచి ప్రమథగణపంచశాఖాంచలధార్యమాణ ఢక్కికానాదఢక్కికాభీత
వివిధతరుశాఖాశిఖాసముద్ధితనిఖిలశుకపికశారికానుఖ గరుత్పుటలజనిత పటపటాత్కా
రపవననిర్వర్త్యమానవనదేవతాదేయపుష్పాంజలికంబుగా నధివసించి తన్మహావాదవై
భవంబున విజ్ఞాతకల్యాణసమయసామీప్యు లౌట సేవకహస్తవిన్యస్తోష్ణీషమ్ముల కొం
గు బిగిచి చుట్టుచుఁ జెవులనిడినయొంట్లకుఁ గోలుకుట నొక్కుచు నంగికశలు ము
డుఁచుచుఁ జలువదుప్పట్లు మడఁతలు విప్పి కప్పుచు దివినుండి దిగఁ బ్రతివాతసమా
నీతపురోయాయిజనితాజనమిథస్సంబాధజనిత విఘర్షణపనీపతత్కనకభూషణరజఃక
ణధూసరితలోచనసరసిజమ్ములన్ ముష్టిగతతర్జనీపృష్టమ్ములం దుడుచుచుఁ దెలియ
మిఁ దత్కుచమ్ముల నడుగులు మోవ నే మనుచుఁ జేతులం దడవి యివె హిమన
చ్ఛిఖరంబు లని యధివసింప స్నిగ్ధతం జరగ నధోముఖమ్ములుగాఁ బడఁ బడనీక
తారహారమ్ములు కాళ్లం జిక్కఁబట్ట నంతలోఁ బూర్వకృతపాపప్రాప్తికి భృగుపత
నం బయత్నంబుగాఁగలిగె నిఁక దివ్యపదలాభం బగు నని కేళ్లఁగాళ్లఁ బట్టుకొను
వారును విరులవిలుకాఁడు దారమ్ములు వైచి కెంగేల నొత్తుజక్కవపిట్ట లన యా
యుజూకతైకగుణావబద్ధావలగ్ను లగుచు దంపతులుగా వెడలి కచకుచఘనభరం
బున సోమపీథినీనివహంబు ఝరీలున దిగ నుక్కుగుండ్లు కట్టివిడిచిన జెండుపరితివాల
రీతినస్వేచ్ఛాసంచారులై యెట్టకేలకు దైవవశంబున మోముమోమునఁ జేర సందడి
సాకున సరిమోవి యానఁజూచువారును వెలయాండ్ర వాలుకీలుజడ రతనంపుఁగుచ్చు
లు కాలి వేళ్లఁ గమిచి యంగదట్టమ్ము లెగయఁ దలక్రిందు సేసి పైవచ్చు కోడె
కాండ్రయనిమిషత్వంబు పరులకై నిరసించి చిఱునవ్వు నవ్వఁజేయువారును రత్న
మయగిరిశృంగశృంగాటక ప్రతిబింబితనిజరథతురగాదులం జూచి మనకు ముందుగాఁ
దావు లెవ్వరో యాక్రమించి రనిత్రోచి యస్నిగ్ధబర్బరశర్కరాకర్కశంబు లగు
తలంబుల నీడలు లేమి విజనంబు లని బరువులు దించి వచ్చువారును వాలుగంట్లు
సంపఁగిని బాసి తిరుగఁజూచియునాళులకుఁ దమమీఁది యాన దెలియ వెనుప్రి

క్కుఁ దెలియకనిలిచిన నెం దేగితివి తెలియనేమి చేయుదుఁ బ్రియా యని వారునెప
కుచుముందుఁ జన శైలగుహాంతరస్థుల నట్లనె ప్రతిధ్వను లెసఁగఁ దాలి రని యందుఁ
జొచ్చి కానక మగుడునెడ నాత్మాకృతు లచ్ఛమణులఁ దోఁపఁ గంటి నని కొంగేల్లఁ
దిగుచరామిని గొండతాళ్లు నైతంబు పీఠిరూపంబునకు మోహించి లోఁగొనెనిట్టిరూపవతు
ల నేల తోడితెచ్చితి మని వగవ వెనుప్రక్కవారు నవ్వఁ దిరిగి చూచి భద్రమస్తను
చు జతగూడి వచ్చువారును మార్గశ్రమాపనోదార్థంబు గాఁ గల్పకాదుల వేఁడికొన్న
మైరేయమ్ములఁ ద్రావి చిదుప్రల కెక్కు కోడెప్రాయపుజవరాండ్రు నెమ్మొగ
మ్ములఁ జూచి చంద్రులారా మీ రేల వెనుకఁ జిక్కితిరంచు గబ్బిగుబ్బలం జూచి
మీ మట్టుమింటఁ బెండ్లియే సుందుఁ జనక మాతోడ వచ్చెద రేమి యనుచుఁ బలుకు
వారును దారకాసురమహోద్భటభటానీకసమరసమయసురపురీ మధ్య విశృంఖలస
జీవగృహీత గృహిణీకరాంబుజ సురబీజతాదోష విమోచితత్రిచతురవార్షికస్తనంధ
యమ్ముల నింట దక్కు లేమి నిడక యెత్తుకొనిరాఁగ జవిలె యగుటను ద్రోవయ
లయికసుబోడము క్రొంజెమటకై పయ్యెదలు దార్పఁ బచ్చిచందురువంకలపైవచ్చు
పచ్చవిలుతుని కచ్చెలకుం గెంపులజిరా దొడిగిన ట్లొప్పు గుబ్బెతలసిబ్బెపుటుబ్బుగ
బ్బిగుబ్బకవలఁ జూచి చాపి చాచి యన బాలెంతల వేఁడి యిప్పించి మఱియు
ను బత్తికమునిజనమ్ముల చేతఁ గరిష్యమాణసవనహావిర్భాగమ్ముల సరసుకొనఁ జేట్రి
చ్చి కొన్న నీవారసక్తుల ననుయాయిమందాకినీసలిల పూరితకనక కమలినీదళపుట
మ్ముల వైచి తూఁటి నంచులం జేర్చి గట్టిరాలఁ బొడిచి తన్ముఖంబునం ద్రావిం
చువారును కిన్నరగంధర్వకంఠోర్ధ్వాధరభాగంబులం జూచి సజాతీయభ్రమంబునం
జెండించు ఘోటకముల గుదులు తట్టి తేలవైచుకొని వచ్చువారును గిరివరశబర
నాస్తినీహస్తమదగంధసమాగమనసంజాతరోషభీషణగజకోటినిరంఘాటధాటీనిరోధ
నయాతాయాతవైయర్థ్యనిశ్చేష్టితాధోరణదూషణపరాయణులగువారును నాహిమాచ
లకమతమూర్ధన్యంబు గా వెలికిలఁబడు శేషుపొట్టమెట్టికల వచ్చువారును దిక్కరటిఘం
టాపరిపారితశుండాదండపథంబున వచ్చువారును నగునమరాదుల జయజయశబ్దంబు
లు భూరి భేరీభాంకారములుఁ బ్రమథగణకిలకిలారావములు నరుంధతీప్రముఖగారిక
ల్యాణగీతినినదంబులు మునిజనకృతస్వస్తివాచనారవంబులు వందికృతవాచస్పతి ప్రి
ముఖపఠితశతరుద్రీయ బిరుదప్రబంధ ఘోషంబులు నతినిబిరీసతాదోషభృంగిరిటి వే
త్రిసముత్సారిత శుభావలోకనకుతూహాలి దిత్యదితిసుతవిస్ఫుటత్సంఘ కోలాహలం
బులు దిక్కులు పిక్కటిల్ల భాగీరథీయమునలు స్వీకృత రూపాంతర లయ్యుఁ. బూ

ర్వారూపంబులు తెలియఁ దటజనితకాశమ్ముల ధరియించినట్లు చామరములువైప భా
స్కరుం డనీతినీతిగా ఛత్త్రింబుఁ దానె పట్టుకొన హిమకరుండు నిజకిరణములం బ
న్నీటిధూమ్రింపుఁదిత్తిపని వెలవేర్పఁ గాచనీచ్ఛురితగాత్రములు తటిత్తులై చెలం
గఁ దజ్జన్యంబు లగుగర్జామేఘంబుల దినుసున మృదంగారవంబును నిశ్వాససమాయా
తమధుకరావళియుఁ దోఁప శుభాంతరాయంబుగఁ వర్షంబు గలుగునని గణపతిం బ్రా
ర్థించి కొట్టివైచిన నారికేళఖండంబు లనఁ బుష్పాంజలికృత దరవికచ పుండరీక
షండంబులు ప్రజాస్వేదనివారణనియుక్తపవనసమాకృష్యమాణంబులై కాయమాన
మ్ములు విభాసిల్ల రంభాదులు నటింప నోషధీప్రస్థపురముఁ జేరునవసరమున. 152

సీ. తప్తకందుకమృతాంతరపతద్బహుభక్ష్యసంఘసౌగంధ్యకచ్ఛదప్రసజ్జ
సాంకవచందనప్రక్స్వరీమళికృష్టిసంభవోచ్చూనతాశాలిజఠర
ప్రాలేయజలసిక్తరథ్యావళీమరుత్సంసర్గసపులకోద్గమతనూక
కాయమానప్రతికరమ్మభేదైకైకవేద్యసత్వరహృష్టవీక్షణాక్షి
వేణువీణామృదంగాదివివిధవాద్య, రవసుధాగ్రహవిహసితరసనకర్ణ
యయ్యెఁ బరమేశు వెంబడి నరుగు దెంచు, నల్లయమరాళి ; యప్పుడాయచలపాళి.

గీ. ఆత్మబంధుసమాజంబు లనుసరింపఁ, దాను శుభవాద్యములతోడఁ దరలి వచ్చి
పరమశివుపాదసరసిజప్రణతిఁ జేయఁ, గప్పకొనుపచ్చడము చుట్టు గట్టఁబోవ.

ఉ. అంతకు మున్న గానె హరుఁ డద్రివరేణ్యుని జూచి మ్రొక్కనో
యంతకవైరి యేమి పని హా యిదిమా నుచితంబె చాలు లెం
డెంతటితప్పువచ్చె నిఁక నేగతి దిద్దుదు నంచు నెమ్మదిం
గొంత భయంబు కొంత వగ కొంతత్రపం గొని యాతఁ డెత్తుచున్.

గీ. అధికభక్తిని నర్ఘ్యపాద్యాదు లొసఁగి, దేవపతికోపపటపరిస్తీర్ణసరణి
హెచ్చరికయంచుఁ గైదండ యిచ్చి మెల్లఁ, దోడుకొని రాఁగఁ బౌరు లీక్షింపఁ గోరి.

చ. నలుగిడి చీర గట్టుకొని నాణెపుసొమ్ములు దాల్చి ఫాలమం
దలి తిలకంబు దిద్దునెడ దగ్గఱవచ్చెను శంభుఁ డన్నచోఁ
గలికి యొకర్తు కన్నులకుఁ గాటుక వెట్టక పాఱివచ్చె వే
డ్కలుగను దన్నిరంజనతఁ గన్గొనఁ దా నటులైన రీతిగన్.

చ. తరుణి యొకర్తు నాయకుఁడుఁ దానును వేడుకనుండి చంద్రశే
ఖరుఁ డిదె వచ్చె నం చనఁగఁ గన్గొన బంగరు కీటిపూఁత యు
ప్పరిగె గవాక్షిలోన నఖపంక్తియుతం బగుమోముఁ జూపె న
క్కరకుఁ దనర్చ భూషణనికాయపు తట్టను జూపెనో యనన్. 158

గీ. అమ్మ గౌరికి మగఁడు బాగైనవాఁడె, యతనిఁ బోనీక నిల్పి కేలంటి దిగిచి
నన్నొసంగవె యను తనకన్నెఁ జూచి, యువిదయొక్కతె తపము సేయుచు నెసఁగు
క. యోగినికిని యువపతిసం, యోగినికిని దనులఁ బులక లొప్పఁ దొడంగెన్ 159
ఆగంగాధరుఁ గన న, ట్లౌఁ గాదే తత్తదుచిత మగు రూపమునన్.
సీ. చుకుసుమిదర్శివచ్ఛ్రద్ధకాణచయంబు సనిసేత్రిపత్త్రత్ప్రిజానివహము
జిగణేశవన్నేత్రియుగశాలిలోకంబు శశిఖేనిపనన్మత్త సింధురాస్య
మాత్రితన్మభూషద్వియచ్చారి వక్త్రింబు పంక్తివినదనిపత్వదన్మభవము
దైవతితపరిషన్లంకాధినాథంబు భుజజిగరాడిషద్భ్రాధరారి
గాను విలసిల్లె శైలకన్యానిమిత్త, ధృతమహాద్భుతసౌందర్యదేహశర్వ
మందమందవిలాసికత్రిమావలోక, కార్యధుర్యత మేష్టి జగత్సమిష్టి.
గీ. అటుల నచ్యుతపత్త్రహస్తావలంబ, మమర నమరాధినాథులు నల్ల ఋషులు
గణములును వెంబడింపఁ గక్ష్యాంతరములఁ, గడచియంతిపురంబు చెంగటికి నడువ.
క. ఇది పెండ్లి చవికె యావల, నదియే యంతిపుర మంచు నచలేంద్రుఁ డనన్
మదిఁ దద్భావము దెలుసుక, తదుదితవై చిత్రి చూచుదారిని మెలఁగన్.
క. కమలభవుఁ డంతడగ్గతి, సుముహూర్తోస్తని వచించి శుభలగ్నమునన్
విమలమణిపీఠి నిలిపిన, హిమవంతుఁడు స్వగురుఁ జేఁడి యేఁడి యటంచున్.
గీ. ఆతఁ డంతఃపురపురంధ్రు లందురాఁగ, నడదెరలతోడఁ జైక చెంతేలనునిల్ప
నందఱును బంధుగులుగాక యన్యులెవ్వ, రైన నీవేళ మఱుఁగునకక్కఱేఁది. 165
గీ. అనుచుఁ దాను సభార్యుఁడై యభవుఁ జేరి, కనకపాత్రిక నిడుఁడంచుఁ గాళ్లుగడిగి
రత్నసహితంబుఁ జేసి యర్ఘ్యం బొసంగి, పంచగవ్యంబు మధుమధుపర్క మొసఁగి.
గీ. అఖిలలోకంబు లేలియు నన్నిదినము, లంబరం బొక్కటే గాని యన్య మెఱుఁగ
నట్టిపరమేశ్వరున కిచ్చె నద్భుతముగ, నంబరద్వయి సురలు హెచ్చనఁగ బడిని.
మ. గురువర్యోదితమంత్రిపూర్వకము గాత్రోణీధరేంద్రుండు శూ
తుపుకెంగేలున మేనకాశయుభవవ్యోవాహినీతో యశీ
కరయుక్తిన్ బరమేశు చేత నిడెఁ దత్తాయాత్త రోమాంచతన్
స్థిరమైతోఁ చెడిమారు వన్యపరిష ద్యేయాన్వవాచ్యంబుగన్.
గీ. అంత హరుఁడు స్వపాణిని యాతను దెల్పె, నచలకన్యాకరంబున కదిస్వకంక
ణారవమిషంబునను శబ్దవార మెఱిఁగి, నంతతము తత్తదర్హప్రసంగితఁ గనె.
వ. వటియును. 170

చ. దినములవెంబడి న్స్వపతిదేహకళ ల్గ్లానినట్టి వెల్ల ని
మ్మనుమ సుధాగభస్తి సతు లగ్గలికం బయిఁ బ్రాఁకునట్టికి
తిని దనకేళ్లఁబట్టిన సతీమణిపోయిట భ్రాంతలాజలుం
చిన శశి వేలిపించెఁ బ్రియచెప్పినమంత్రము తాను జెప్పుచున్. 177

గీ. మహిభృదుత్పత్తికనుఁగొనమణియె యౌను, బ్రస్తరాదులు కామికిఁ బ్రభయె గుఱుతు
వానినిద్దెసఁ దెలియఁ బార్వతి గళానఁ, గట్టె మంగళసూత్రంబుఁ గట్టె నపుడు.

గీ. అచరచరరూపలోకసృష్ట్యాది కార్య, కపట నాటకమాడింపఁగాను గౌరి
సూత్రధారిణి యగురీతిఁ జూడ నొప్పె, నతిగుణబద్ధమాంగళ్య సూత్రమునను.

గీ. సప్తపదములు ద్రొక్కించుసమయ మనిన, నచలకన్యక నాకాళ్ళ నంటఁబోకు
మాదిపదమందు సంఖ్యార్థమనుచుహరుఁడు, తత్పదంబును నిలిపెఁ బ్రస్తరమునందు.

క. ధ్రువుఁగంటివె చెలి యంచని, శివుఁ డాడిన సిగ్గుఁజెంది చిఱునగవు కనుం
గవఁదోఁపఁ దలను వంచుక, నవునని డగ్గుత్తికన్ హిమాద్రిజ పలికెన్.

గీ. అంత బువ్వం బటంచు నయ్యచల మౌళి, బంధువుల నెల్ల రప్పించి బంతులుంచి
యాకులను వైచి వడ్డింప నారగించు, సమయమునను బరిహాసనంగతులను.

క. అల్ల యరుంధతి శంభుఁడు, మెల్లనఁ గనుగీటి విడువ మేలము లాడన్
ముల్లోకమ్ముల నుతిఁగను, కల్లోలినితోడ వింతగాఁ దోఁపంగన్.

ఉ. దప్పళమెత్తి పజ్జ్యలకుఁ దప్పక వడ్డన నీవు పూనుచో
గుప్పున రొయ్యగాలిచటఁ గొట్టెఁ ద్వదీయతనుస్వభావమో
యప్పల నందువైచితివొ హా భవదగ్రిమపుత్రపుత్రి మే
నిప్పగు దెంచు నామనుమఁడే వినిపల్కెనుగా సురాపగా. 178

సీ. వడలటంచన దాన్యవైఖరి వెలయంగ వైచిపోయెదవుగా వనజనయన
పాయసద్యుతి యతిపక్వగుడంబునఁ బపలభేదములనే వర్ణితాంగి
ఆరికోరితిని మున్నట్లనే సీవల్లఁ గలవంటకం బబ్బెఁ గంజవదన
యపకారమాది నెన్నైనదో తెలిసెనా పప్పువెట్టెడివేళఁ బ్రసవగంధి
బలిమి యొనరించి యెవ్వరేఁ బట్టికట్టి, పెండ్లినీరీతి సేమని పెనఁగినారు
చెప్పఁగా నేల మేనకు సిగ్గు చాల, దొందగకె పలికిన వినఁగదోసి గంగ. 179

సీ. అంతింతలావణ్య మంగంబులనె కాని షప్పలలోన నేపాటిగాన
బంతులఁ దిరుగ నీపదములనే తీపు బూరెలం చనుమాట బూటకంబె
చవులునీముత్యాలసరములందునె గాక కొద్దియైనను గానఁ గూరలందుఁ

బంత్లు సినోట్లలోపల నున్నవే కాని కంచాలలోన నొక్కటియు లేదు
శైలవర్యుండు పెండ్లికి సంతరించు, వస్తువులు కొద్ది పెన్నిక వండ సేర
దందులో నీదువడ్డన యద్భుతంబు, రాకు మీబంతి నోసి యభ్రిసరిపంతి. ౧౮౦

సీ. కలకలమంచని పలుకులాడెదుగాని పంచదారలఁ గానఁ గంచములను
పోవి విఱుపుఁజూచి మోడి చేసెదుగాని ఫలములనైనవు పళ్ళెములను
జాఱుపయ్యెదతోడ సంచరించెదు గాని యెలనీరు దప్పి కొక్కింతె యీవు
వెలుకఁజూపులఁజూచి తొలఁగి పోయెదుగాని జేడిసతాలింపుఁ బెట్టవేమి
తావకాంగములను జూచి తలలునూపఁ, శరనిధిపితాన మాకేమిజడతెగలదె
కంచములుచూచి వడ్డించు కడుపునిండ, వెనుకఁజూచెద నీజోకవిన్నువాక.

క. అతిరసములవడ్డించితి, వతికినతికాన్తిమనెడి యర్థంబేమో
మతి నూహించితి నీవే, గతినే జేసితివిరిత్తఁగగనసరిత్తా.

గీ. చీకురేనాకులను దొప్పఁజేర్చి పెట్టి, సగము నింపంగఁ గరికెవోచలనుదీసి
నెయ్యివడ్డింప మీయమ్మ నేర్పినేమొ, యద్భుతంబగువిద్దెగా యది సురనది.

గీ. సలిల దుగ్ధంబులకు క్షీరశబ్దవాచ్య, భావసంపత్తి నొకటియై పరఁగుననుచు
నీళ్లఁ బోలని వడ్డించు నిన్నువంటి, దొకవిదుషిగల్గునె వినంగ నోసి గంగ.

గీ. పెరుఁగుచున్నది గావునఁబెరుఁ గటంచుఁ, జేరు గల్గెనొ దధికి మీపెండ్లిలోనఁ
బడెఁడు పెరుఁగును బదివేలపళ్ళుచేసి, పెండి నీర్వంచఁగాఁబోక విన్నువాక.

గీ. అని యరుంధతి యాడంగ నల్ల గంగ, యడవియాకులు తినువారి కనువులగునె
మేము చేసిన వంటని మెల్లనవఁగ, నందఱుభుజించి చేవార్చు నవసరమున.

వ. మైనాకప్రభృతులు చదురు శృంగారించి యున్న దని హెచ్చరింప నప్పర్వతరాజ
కన్యక తోడఁ బరమేశ్వరుండు నిఖిలసురమండలంబు గొలువ నిండోలగం బుం
డు నెడ.

సీ. మగరాలబిళ్లల నిగనిగఁదగినట్టివాలుకిల్లడ మొలనూలుఁజొనిపి
రైక పావడనిగ్గు పోకుండఁగలచుట్టు కండెకోరా వింతగాను దాల్చి
నిదిరించు మరులేపఁరొదసేయు గతిఁగాళ్ల గలగల మనఁగ గజ్జెలను గట్టి
శేరాజుపోల్కిఁ గతిరించునంచపు తెలుబొట్టును నొసలికిఁ బొందుపఱచి
యోరచూపులఁ జిఱునవ్వులొదుగుఁబాట్లు, తప్పుమొక్కులు మైదునఁగప్పువగలు
తెచ్చుకోల్గాంకులును మోరతిప్పడమ్ము, లలరఁ గేళిక కదుదెంచె నల్లరంభ. ౧౮౪

క. అటుల నరుదెంచి యాఘూ, ర్జటికిం గౌరికిని మ్రొక్కి చదురున నాచే
నటనమునఁ జూడఁగావలెఁ, దుత్రికాల మటన్న పల్కులతోడనతోడన్. 191

గీ. స్థానకమ్ములుపాంగజాతమ్ము వెూ్రసి, గమ్యమంచు నఖండనాదమ్ముగ్రమ్మ
దృక్శిరోభేదములనెల్లఁ దెలియఁజేసి, నవరసస్ఫూర్తి వెలయించి యనల మఱియు.

క. తిరుగుడుల లాగులను మై, సరిచే నందముగుకోపుసారులనెల్లన్
దురుసును బిరుసుఁ దెలంగఁగ, మఱిమఱి యగ్గలికఁబట్టి మళ్ళియు విడకన్.

క. శంభోపాలయమా మని, శంభో యని పాడికొనుచు సభవారలకున్
స్తంభాదులెసఁగ మది రస, సంప్లుతముగ నభినయించి కోరుకు లెసఁగన్.

గీ. పరమశివుఁజూచి యొకవిన్నపంబువినుఁడు, సప్తతాళేశ్వరం బను జతి యొకండు
మూఁడుకాలాల ననులోమమును దదన్య, మును నొకింతగ వినిపింతుఁ గనుఁడటంచు.

సప్తతాళేశ్వరజతి. 193

తకతఝంఝంఝంతరితతరితతధిమిత
మితవచోబహుళార్థశాస్త్రగ్రంథపారంగతసుధీనుత
ధీనుతకధిన్నానుతక తకతకిట తఝునుఝునుతఝంతాంత
తారితాంఘ్రిసరోజసేవా నియతమానససుజన తద్ధిత
తద్ధితన్ను కు దధరికిటకిణఝుణకుఝుణఝుణధనకుతాహత
హతనిజాఖ్యాస్మరణకృజ్జనజనిశతాయుతలస్థపాతక
తకతధిత్తాతధిత్తాహతఝంతాహతఝంతరికిట తకధరికిట తకుందారితకతక
కతకతోయన్యాయశోధితహృదయ మునిసుతపాలనార్థస్వపదసరసిజహతకృతాంతా
తాంతకిటకిణఝుణుతఝంతరి తఝుణు తకిట ఝుణుకిటఝుణుతఝుణుకిణ
కిణసముద్భవకారికామితదానలీలా సర్వతోధిక
తోధికధికతద్ధిత్త కతఝుణు తధిమిధిమితకిటతకతకుంతఝంతరి
తరినమానస్వీయపాదాంభోజతీర్థభవాబ్ధిమునినుత కీర్తిశోభావిజితకుంద
తకుందతకుధతఝుణు తధిమిత కిటధిత్తాతా
తాతగోకర్ణేశ పాహిమాం.

క. అనుజతిఁబట్టుచు బిరుది, మ్మని వేఁడఁగ నొసఁగపచ్చు నర్థంబని యా
ధనపసుతుఁ డనఁగ నారెం, డునువిని యలయూర్వసియుఁ గడుం గోపానన్.

గీ. ఈతుఁ బూజచేసి యెల్లసంపదలను, గాంచుమట్టివాని కడుపునందుఁ
బుట్టివా విదేల పులుకాసిపురుషైన, లంజమనవిసెప్పు లఘువుగాదె. 195

క. ఓ స్వామి యింక నెత్తకుఁ, డీసుద్దుల మాటవచ్చె నే నదిపోరే
మీసముఖమ్మున గెలిచిన, నాసతికిని బిరుదు లొసఁగు టర్హంబనుచున్. 196

క. ఆనలకూబరు మదియఖి, మానమ్మున మట్టుమీఱఁచి మాటాడుచుఁ గ
గ్గోనలను గిన్కఁజొత్తిల, నౌనే యని రంభఁ జూచి యాగ్రహ మొదవన్.

క. తకిటతకతకయటంచని, యొకజతి యేడక్షరాల నున్నది యదియా
దికిసరిపడ నటియింపుము, గొకిబికిగాలైన బిరుదుగొను మావెన్కన్.

క. అరుదా యీజతి పోటికి, దురదా యీకీర్తిఁబల్కఁ దొలఁగవె నీవున్
బిరుదా కాలజ్ఞానము, స్వరుదారుణ మింత లేక చక్కంబడునే.

సీ. పదమతీతగ్రహప్రాప్త పల్లవ మయ్యె సమ మని యాడినచాన యెవతె
షట్త్రితాపుత్రింపుజతుల కామ మటన్న నుద్ఘట్టితం జెత్తు నవిద యెవతె
దశ్వ్య స్వరాలు చిత్రితరాన నడునంగ వార్తికంబని యాడువనిత యెవతె
అటతాళ కాపున నటుఁ దుగ్గడింప రూపక కాపునను దీరుపడఁతి యెవతె
యందఱికిఁ జేట నీబోసి యట్టిదాన, వెట్లు వేఁడెదు బిరుదుల నిమ్మటంచు
సాధకము సేయు జతిప్రియాసమ్ముగాదు, దుడుకు లటుగట్టు దానినాతోత్త పట్టు.

సీ. గ్రామంబు లెన్నని కలిసి నేనడుగంగ నూళ్ల పేళ్లెన్నవే వేళ్లయందు
మూర్ఛన యెట్లంచు మొనసి నే నడుగంగఁ గొలఁగవే యొక్కపొద్దులనటంచు
శ్రుతు లెన్నియని నేను సూటిగా నడుగంగఁ జెప్పవే రెండని చెవులు పట్టి
గమకము లెట్లంచుఁ గలసి నే నడుగంగఁ బలుకవాయవి మన బ్రదుకు లనుచు
బాట యెఱుఁగని యాలంజపడుచు సభల, నెట్టు పదసాళివినిపించు నేటిమాట
యిది యమరకున్న వావల నేటియాట, కనఁగ నది వింతె దొమ్మరిగింతు లింతె.

ఉ. ఊర్వశివచ్చి యీచదువు నుండఁగఁగన్గొని యేల యాటివీ
గర్వపుమాట నీదువిటకాండ్రకు వెర్వను చూడు మంచు దృ
క్పర్వముగా నటింపఁగ సభాసదు లెల్లను వాసి వాసి మే
లిర్వ రసంగఁ జొచ్చి రటపొచ్చిరి వారును మైత్రి నొండొరుల్.

గీ. అతుల నాల్గుదినాలైన యవల హరుఁడు, భూధరాత్మజ కంకణమ్ములను విడ్చి
యాప్తులును దామును వసంత మాడి యలక, పాలికల నోలలాడించి వచ్చునంత.

చ. అచలకులాధిభూగృహకృతాతిమనోహరపాణిపీడన
త్రిచతురవాసరాశరగతిప్రభవన్నిజకేహసంతత

ప్రిమరతరోష్ణశాంతి కనుపట్టెడినో యిదినా నయుగ్మన్ప
క్కచమణి చల్వఁజెందె మిహికాప్లుతికింశుకగుచ్ఛమో యనన్. 204

గీ. బాల్యమున నుండి తాను వెంబడిని దిరిగి, యవల సంగమ మైన మధ్యాహ్నమునకు
మించఁ బూర్వస్థలిని జాయ నంచె యుక్త, నిది మ ఱేటికి నపరాశ నేగు రవికి.

చ. సరసిజబాంధవుం డపుడు చక్రధరత్వముఁ బూని వేగమే
శరనిధిచెంతఁ జేరఁ జని చాగిలి మ్రొక్కి గృహస్థుగా ననన్
గిరణను బోవ్రుమం చని డోకారముచొచ్చెనో నాఁగ మెల్లఁ ద
త్పరినరభూముల న్వెలిఁగి తజ్జరరమ్మునఁ గ్రుంకె గొబ్బునన్.

క. వెండియు నంతట నమయును, గుండలిభూషణుఁడు చల్లుకొనఁగా మిగతై
యుండు వసంతము నించిన, కుండో యన సంజ నండకుహరం బొప్పెన్.

సీ. గగనపుష్కరనామకల నాపరిభ్రమభ్రమరగరుద్విసిలతయనంగ
వాలింగనాత్తరోమాంచకోకకోకవిఘటక పాంగ్రజన్మప్రజిన మనఁగ
వారిధిజలహతాత్పతితపితృవ్యషిభానుసుతాతనుప్రభ యనంగ
విరహిణీవిజిగీషువిధుపూర్వకార్యదుస్సైనవాధ్యాసితచ్ఛాగ మనఁగ
శ్రీమనచలకుమారికాజీవితేశ, పాదపంకేరుహద్వంద్వభక్తిరహిత
హీనమానవహృనయుపమానములన, నిరులు గనిపించెఁ గొంత వేగిరమె యంత.

గీ. అర్కకరతప్తకమలభవాండనిప్పు, తద్రిజత్స్వర్ణబిందుసంతాన మనఁగ
విరహినఖ ధూతఘర్మశీకరము లనఁగ, ముందు వెన్నెలఁ తారలప్పుడు చెలంగె.

వ. అంత. 210

మ. ఉదయోర్వీధరవన్యధై నవకరీషౌఘుంబునం గూర్చి యం
దు దినాంతంబున సిద్ధవర్యుఁడు నిజజ్యోతాగ్ని రాఁజింప వె
చ్చదగ న్నీసపుబిళ్ల వెండిగఁ గొనన్ చాదొక్కమందాకు చే
నదనం బింపుచు నెత్తి మీటుగతి సారఁగాంకుఁ డొప్పెన్ వడిన్.

వ. అంత నప్రదోషసమయంబు సాముద్రిబహుళహారులఁ బెంచ వచ్చు నఘంబుఁ బొ
పుకొనఁ దమఃకినలంబిను సెడ ననేకభక్షణీయం బగునది యొక్కఁడై ద్విజరాజా
పొట్టచిట్ల మెసవి తాలహింతాలనారికేల సాలసాలచ్ఛాయకైతవంబున లోహ
దండదక్షిణ గొని లేనఁ దజ్జరరపిఠరనిష్యందిసుధాబిందుసందోహప్రసారంబో య
నఁ బెండ్లికూఁతు రగుగౌరికి నంజకడ వెజ్జురాండ్రు దృష్టికిషి కేలనిడినది యూఁద
మద నూఁద నఖదెసలఁబర్వె కపురంపుబూదె నువ్వయన వ్యోమకేశుండు పరిచ్చి

స్వాకృతిని వహించి హాసున జొట్టునకు నటించుటు తెలియనీక చుట్టఁ బూర్వయోషిత
బు నందె నిండారుగా నిండు పొందుమల్లె విరిదండలో యన హిమవంతుండు కన్యా
దానంబు సేయ నదృష్టంబు తత్పితృదేవతల నూర్ధ్వలోకంబుఁ జేర్ప సోపానంబులఁ
గట్టింపఁ గూర్చిన ముత్యంపునిగులో యన మైనాకులు చల్లు వసంతముననే యన
సంజకెంజాయ నంటఁ జాకింటవైవఁ దొలినలుపు సయితంబుఁ జని తెల్లనైన భైరవుని చ
లువవలువలో యన రవికరతాపతప్త యగు వియల్లక్ష్మి ఘనసారచందనచర్చ గా
వించుకొనెనో యన వారధరాధరకుమారికామకుట తటఘటితచాంద్రమసస్తనంధ
యనిశాహారకారితారాకామినీనభఃపాత్రికాపూరితక్షీరపూరమో యన విధుఁడు
రాజై యనేకకువలయమ్ములం బ్రోచి బిరుదులుగా వైచికొన్న చామరకోటులో
యన గిరీంద్రుఁడు కవిబుధగాయకాదులకు స్వర్ణవర్షంబు గురియ నప్రయోజకుల
గు తాముంగాంచి తెల్లనై మహాబిలంబున నొత్తంబుగా డాఁగు మేఘంబులో య
న మహోత్సవాంతమునలోకంబులకు శుభసూచకంబుగాఁ గల్పకాదులు గురియు పు
ష్పవృష్టియో యనఁ గూఁతురు లాడి తెచ్చు బహుమానంబులఁ గొంతపుచ్చుకొన నింగి
తెరువుగట్టి నిలుచు పాలకడలియో యనఁ బండువెన్నెలలు మెండుకొన హిమవ
త్కుబేరులు మునిజనసురాసురగంధర్వకిన్నరాదులఁ వస్త్రదర్పణతాంబూలానర్ఘ్య
భూషణాంబరముల నొసఁగి విడుదులకుఁ బంప వారు నచ్చటచ్చట నధివసించి కా
దంబరీపానమహోత్సవాయత్తులై మత్తకాశినులు వల దన్నను వినక త్రావించి య
రచొక్కు గదుర సురతానుభూతిగదా ధర్మిసత్తయను సురలును గృతలాస్య య
గుచంద్రాస్య దొరకెను గద మదీయగంధర్వతపార్థమగునను గంధర్వులును నిట్టిచం
ద్రిక గట్టిచనుమిట్టలాఁడిఁ గూడుకున్నఁ గింపురుషుఁ డే యగుదునను కింపురుషు
లును నణుమధ్యలుసాధ్యలు గాకయున్నఁ బేరు పోవుగదా యనుసాధ్యులును
జనివాయులనఁ గవగూడి చషకపూరితమ్ములగు సురలఁ బాలని పానకంబని
పానీయంబని మఱుపేర్లఁ ద్రావుచు మత్తులై తెంబురుల బోరగిలించి యొళవులమీఁ
టి చతుస్వరిని బడి పంచమంబునఁ బోక పునరుక్తిఁ దెలియక పాడినది పాడువారు
ను హెచ్చుశ్రుతిని గూడి పైయంటక గొంతులు చించుకొనువారును ముఖంబులు
మార్చి పెట్టె మృదంగంబులు వాయించువారును సమశ్రుతికలైన వీణలఁ దగ్గుశ్రుతు
లంచు హెచ్చించి తంత్రీస్ఫోటనంబు సేయువారును దగ్గె నని హెచ్చఁ బ్రితిలో
నంబుగా బిరడలఁ దప్పఁ ద్రిప్పి వదులుతంత్రులు మీటి సరి యని యొప్పుకొను
వారును, సురాగంధ మిం దే మని మునిజనంబు వచ్చినఁ దద్గంధశాంతికై ఝుడితిక్ష

తతాంబూలచర్వణు లగువారును నష్ఠీవరసంబును వారు రక్తంబుగా నెంచి కా
సంబునకు మందు చెప్పిన నట్లు చేసెద మనువారును గమండలమ్ములంగాన విూపె
ఱొమ్ముల దాఁచుకొన్న దని స్వప్రేయసీస్తనంబులం జూప రైకలు విప్పఁ జేసి
కంటిరే యవి గావుగదా యనువారును వారకామినీప్రమదమ్ములం దిలకించి నివా
సంబులఁ గూర్మమ్ములఁ గంటిమి శాంతి చేసికొమ్మనఁ బాత్రికేల యనువారును
యాదృచ్ఛిక శిరస్తిర్యక్కరణచలితతరుణీవేణులం గని భుజంగభ్రాంతి వారు పాఱఁ
గూడఁ బాఱువారును దద్భయంబున వారు గరుడమూలమంత్రంబు జపింప వ్రాప
య కవచ మాలా మంత్రమ్ములందిచ్చువారును వేల్పునాగవాసమ్మునకు నాజీతప్ర
వ్యవిభాగంబునఁ గచ్చెవోడమి మమ్ముకుఁగఁగఁ దాళధరమార్దంగిక గాయక వైణవిక
శ్రుతికారకపాత్రమ్ములకు సరిపంపకం బంటిమే యని వారన నదియె న్యాయం
బనువారును దన్నితంబినుల వీరలెవరు స్త్రీశబ్దవాచ్యంబులా యని గీర్దేవతాధిష్ఠిత జి
హ్వానివాస రేడూక శిఖాయితజీవదంతకీకసమ్ములనఁ దపఃకృశపిశితమ్ములై నాసి
కాపాదచుబుకశిరంబుల నంటుకొని పెదవులు కతిపయవర్ణోచ్చారణంబులకు వచ్చి
పోవుటను ముందు నిలుచు నిగుళ్లపైఁ బొదలు నుత్తుంగతరరదనమ్ములు మూప నవి
కాంచి నవ్వువారుంగానైనఁ దద్రదనహాసితద్యుతులఁ గలసి యతిస్వచ్ఛవర్ణచిక్క
ణంబుగ జ్యోత్స్నికలు విలసిల్లఁ జకోరికలు చింది యందింపఁ దిరుగుచున్న సమ
యంబున. 212

గీ. అలయరుంధతి తనపతి నట్టె చూచి, మేన! రోద సేతు మెలుఁగిమ్ము మెల్లఁగ నని
యిపుడు వేళెట్లు మంచిదా యెందు కనకుఁ, జేటియంభస్తనము మఱెందు కనిన.
గీ. ఆతఁడు సరిసరి తెలిసెగా యందు కిపుడు, మంచివేళ యటంచు మఱుమ్మఱు లనిన
గౌరి నిప్పుడె కైసేయఁగాను జనుము, మేనకా యంచుఁ దాను నీశాను దలఁచి.
సీ. అద్దానఁగణతల నంటఁ జేకొద్దిని గొప్పగాఁ దీర్చు కుంకుమపుఁ బట్టు
మగఁడు చేతికి నిచ్చి మనవి చేసికొనంగ నంగీకరించిన యట్టి విడెము
ఇపుడుగా కిదియుండి యేమంచుఁ దెంపు చేఁ గట్టిన దాఁపుడు పట్టుకోక
ఖదువ తనయున కాకరం బని మేన నించుక వేల్ల సోఁకించు పసుపు
నల్లపూసలు చౌలాకు లుల్లసిల్ల, వీఁపుఁ గప్పక తలపంచి వెడలి వచ్చు
నల యరుంధతిఁ గనుఁగొని యల్ల శంభుఁ, డమ్మవలె నున్న దని చూచి యట్టె లేచి.
సీ. ఆఁడుది కావున నళికెదు న్మమ్మైన యడిదాన కొలఁసేయుఁ డనుచుఁ గూసి
తొలిపల్కువేపులఁ దూఱ మోసం బంచుఁ గాపుఱములఁ బట్టఁగాను జేసి

బెదరి కొమ్మల నెత్తఁ బెనుబాధ యగునంచు నాఁబోతుఁగట్ట భృత్యాళి నంచి
దరువు విన్పించు తుంబురు చేతి వీణెను గవిసెన వేయింపఁ గన్నుఁగీటి
యందతిని వెన్నారం డని యవలఁ బంచి, సిగ్గుచే నామె రాకున్నఁ జేరవచ్చి 216
నీదు బిడ్డను నను జూడ నీకుఁ గొంకె, యెందువచ్చితి వన నామెయిందె యనఁగ.

గీ. కార్యమేమంచుశంభుఁడుగవిసి యడుగ, నామెమఱియేమి యున్నదియధికమిపుడు
పార్వతియ్యుమిూరునొక పైడిపళ్లెరమునఁ, బాలు నన్నంబుభుజియించుమని యటన్న.

క. పాలన్న మన్నఁ గావన, మేలే యొకపళ్లెరాన మెలఁతుకతోనే
నేలాగున భుజియించుట, యాలో నీ వాఁడశాస్త్రమున్నదిగాదే.

చ. చను మిదె వత్తు స్త్రీకృతసజగ్ధి యదెట్లని పల్కి పల్కి లిం
తని యుడివోని వారిశెవిఁ దాఁకినఁ గార్యము గా దటంచు వే
డ్కోను నెడ నామె యల్లె యని గొబ్బున మేనను బిల్చి పళ్లెముం
చను నియమింపఁ బార్వతియు శంకరుఁ డు న్భుజియించు నయ్యెడన్.

గీ. జయయు విజయయు వెలుపట సాగివచ్చి, తామసమ్మును జేయుట తగదటంచు
బడుకయిలు సేయ నెయ్యది వాసి యనుచు, వేగిరమ్మునఁ జని చుట్టి వెదకి వెదకి. 220

చ. విడిగనఁగుచ్చెమస్తకము వింతగఁ దీరుచుఁ గెంపుపాళ్లచె
క్కడమునఁ దళ్కుతళ్కు రనఁ గాఁ గల పుత్తడిబొమ్మ లాకులన్
మడుపులు వెట్టి పక్కపొడి మట్టు నెఱింగి యొసంగఁ గేలుసా
చెడి యొక మేలు మిద్దెఁ గని సిస్తు గదా యని యాత్మ మెచ్చుచున్.

సీ. మరువము దవనము విరులు సేర్చినసరాళ్లుఘుమ్మనుం చను మేలుకట్లఁ బట్టి
పాఱఁబచ్చరాచిల్క పని తొల్పుకోళ్లయి జాతివజ్రింపు మంచమును వైచి
యంచ టెక్కలు దూసి నించు నూరెపుటంపుఁ దలగడ మెత్తనఁ దట్టి వైచి
కస్తూరి జవ్వాది కలపంబు బాగాలు గిన్నెకట్టుల నించి కేర్చి నిలిపి
సురటి టెక్కలవాసనఁ జూపి విడిచి, కూకులకు మస్తులను మేపి కూయఁజేసి
వాద్యభేదాలు గాలిని వాఁగఁ బెట్టి, డాఁచినట్టుల రత్నకళాచిక నిడి.

గీ. తోడనే వచ్చి మేనకతోడఁ దెలుప, నంత నామెయు వారిభుక్త్యంతరమున
ఫలహారిద్రాదిదానము ల్సలుపఁజేయ, నభవుఁ డలజాడ శయ్యాగృహంబుఁ జేర.

ఉ. గమ్మనఁ బచ్చికస్తురిని గజ్జ జవాదిని గుకునంబు ను
న్నెమ్మెయికిన్నలుంగు నిడి నిద్దపుఁ గండియమువ్వజిల్గు నం
దమ్ముగఁ గట్టనిచ్చి జిగితం బగు రైకను దాలిపించుచు
న్నొమ్ములు వెట్టినాసుతకు సొమ్ములు పెట్టెను మేన మేనయున్.

ఉ. కాటుక దీర్చి బొట్టు నిడి కన్గొనఁగాఁ బదివేలకన్న తే
పాటి యటంచుఁ బల్కఁగల బంగరు సొమ్ములు దృష్టి దాఁక నీ
వేటికి సొమ్ము వెట్టెద విదే మని మేనను లచ్చి దూఱిన
జాటితనంబుఁ గంటి నని చూపుల కడ్డము టంచు నెంచుచున్. 225

గీ. అట్లలంకృత యైనట్టి యగజఁ జూచి, సిగ్గుచేఁ బిల్చినను రాదు శివునిఁ జేర
నేమి సేయుదు నంచు నొక్కింత వగవఁ, గాని యని లచ్చి మేనను గన్న గీటి.

ఉ. చెప్పెడువిద్య లేల యవి చెప్పనివిద్యలవాఁడు వచ్చినాఁ
డప్పరమేశు చెంత మన మందఱుఁ జూతము రావె మేనకా
యిప్పుడు చందురావలవ దేమిటి కంచన నట్టి పల్కు నే
నొప్పను గూడ వత్తునన నొక్కతె గాఁ జను మేము రాపుఁడన్.

గీ. గుప్పునను లేచి తల్లిని గొంగు వట్టి, రమ్ము రమ్మంచుఁ గడు నమ్మ నమ్మ సేయ
నందలం బెక్కకోవలె నంతి దవ్వు, నడువలే వన గౌరి యన్నట్ల సేయ.

చ. అలకలు గోట గీరి మొగమందలి కొద్దిగఁ దోఁచు చెమ్మటి
న్వలిపము చేత నొత్తి తెలవారెను నటుం డిట కందలాన వె
న్నెల లెయి రాఁగ మై యలసెనే యిఁక నేగతి కాఁపురంబు చే
గల వని పల్కినవ్వుకు మొగంబును ద్రిప్పి యడంచి వైచుచున్.

గీ. ఈపసిడి వక్క వేయ కొక్కింత తాళ, దున్నదే యున్న వేగిర మొనఁగుఁడనిన
నభవుఁ డీరాఁగఁ దనకేల నామె కేలు, వట్టి నూపించి కైకొనునట్లు చేసి. 230

గీ. విభునికిని నీవొసంగవె విడె మటన్న, నెత్తి తనచేతి కిడ నీవె యిమ్మటన్న
నేల యలయించెద రటంచు నీశుఁ డనఁగ, నెంత ప్రేమ యటంచు వారెల్లనవ్వి.

గీ. జౌర లెస్సాయె నల్లుని నాఁడుబిడ్డ
నొక్క గృహమందుఁ జేర్తువో యుబుసుపోక
చుట్టుకొని యుందురో మంచి చోద్య మనుచుఁ
దామె యొక్కొక రాడుచుఁ దరలు నపుడు.

సీ. ఇష్టి తేపటి కిప్పుడెందైన నెమకక ఘృతమబ్బదని యరుంధతి యరంగెఁ
గోడండ్రిపా మెల్లఁ గొల్లవెట్టెదరింటఁ గనివచ్చెద నటంచుఁ జనిరొ మేన
బుక్కాము పూవులపొట్లమ్ము లుంచవే వేగఁ దెచ్చెదనంచు వెడలె గంగ
పతి వేఁడుకోనకయే పదరకుమీ యంచుఁ జెవి రహస్యము చెప్పి చెంగవిజయ

కోర్కెఁ గూర్చెడి నేఁడైనఁ గొదవరాత్రి, యరుగవలెనేమొ యని జయ తెరవనైచె
నున్నమ్మపయుతోఁ బంచెను యుంచెద నని, కలిమిచెలితల్పునకు వెలిచిలుకవైచె. 233

గీ. అటుల నంపఁజాలఁదను వీడి యవలికేఁగ, సిగ్గుచేఁబల్కకను జెంత శిరమువంచి
తనపదమ్ములు చూచు నత్తన్వింజూచి, యిదియొకటి యున్న దేయంచునీశ్వరుండు.

శా. ఈలజ్జావ్రతమేవ్వ నిత్తఱిని బల్కంగానఁ బల్కాదదే
చేళ్ పల్కని పల్కకుండని తలంకేగాను శృంగారపున్
శీలంబోఁచెడి చూపు నాపయిని వ్రాసేదేమొ నీవైన నన్
బాలస్నేహార్ద్రని నన్ను గూర్చ నలెనో నైరంబు లింకేలరా

క. అని మనమునఁ దలఁచి హైమం, బును వేఁడిలి నైన యత్నమును జేయకయే
ట్లనువొందుఁగార్య మని య, వ్వనితామణిఁ జూచి వింతవగ దోఁపంగన్.

సీ. కామబాధల సైరింపఁగాను లేక, పూర్ణకారుణ్యరసదృష్టిఁబ్రోవు మనిన
పాదమాత్రింబుఁ బా నది వరఁగఁజేసెఁ, దగునె యీ వ్యాయ మేదారి యగఁక మారి.

మ. సరిదంతలంగూడుక రాగముల్ దెలుపదే సద్ధంబుగాఁగంతమా
గతిఁగన్నుంగవయొప్పె నుత్తమతి నోఁగా తాళజాత్యంగసం
గతిఁదప్పించి పదాలదారిఁ జనుకాంక్షన్ బూను జేరీతి నీ
పతి సర్వజ్ఞుఁడు గాన మెచ్చుకొనునా పర్వెందుబింబానవా.

చ. అనిమిషభావ మొందు భవదక్షులు రేఖికలట్లై యుండు నం
చనివిని బంధుతాప్తికిఁ దదాలయసీమకుఁ బోవఁజూడఁ గా
దన నెటులైనను న్మనియుస్నఁడె నేను నరే యెటుంగవో
యనిమిషుఁడై తదన్వయము లాడెడి నన్ను విసారలోచనా.

ఉ. లోకములెల్లనుం గెలిచి లోఁగొని బాణములేసితాళఁగా
నీక మనంబు బోరువెడ నిన్ను శరణంబని వేడుకొన్న నా
యాకులవృత్తి మాను సహాయముఁ జేయుటయే ఘనంబగున్
నీకనుదోయి యేమిటికి నీచరణమ్ములఁగోరె సుందరీ.

ఉ. గౌతమశాస్త్రసూత్రమునఁ గన్నడునట్టి పదార్థరాజి వి
ఖ్యాతినిగన్న నన్విడిచి యన్యపదార్థములన్ ద్వదక్షులే
రీతిని చూచె నల్లది నరే తొలినే కనుపట్టకున్కి దృ
గ్జాతికిఁగల్గకున్కి యిది నైతము గాంగ నాకేమి కామినీ.

ఉ. సేవకపారిజాతతఁ బ్రసిద్ధిఁ గహించు భవద్వయిక్కనక్
సేవయొనర్చు స్థాణుతను జేరదుగా ననుఁగాని యౌ ననుక్
భావజబాణ పూరితమనస్కఁ జటించు తెఱుంగఁ దెల్పవే
తావక వీక్షణాళులకుఁ దామస మిత్త్రశిశేల ఓత్త్రకీ.

242

చ. తరితులవశంబుజేసి యది శోభిలునంతపదంబుఁ జెందె దృ
గ్ద్వితతియుఁ దావకంబు తగవే యది యింకఁ గ్రమంబుగాను ప
ద్రితగనువానిఁ జేరవలె రమ్మను మిచ్చటికి కంచుపైజటా
గతిసయితంబుజేలు గద కర్గొనఁ దామసమేమి కామినీ.

సీ. అరుణవర్ణంబుఁ జూడ నే మతిశయంబు, స్వపదస్థితిఁ బూన్చినఁ జక్కఁబడదు
చంద్రశేఖరుఁ గనుఁగొన్న సౌఖ్యమబ్బు, నీదు కన్గల్వలను ద్రిప్పు నిలవేణి.

తే. కామవిద్యారహస్యము ల్గనుఁగొనంగఁ, బ్రతిపదాప్తిని నీదు నేత్రములు గోరె
నకట యిది యుక్తమా ద్వితీయైకరూపు, లైన నాయందుఁ గనుమను నంబుజాక్షి.

ఉ. శైలకులాధినాథుఁడు స్వజాతిసమానుఁడు లేమిఁ జూచి నా
కేల గిరీశుఁ డంచు నొసఁగె న్నినుఁ జిత్తము తెమిఁ లేదు హా
దాలను జూచుమన్న దనఁ దప్పితమూఁ గద యిట్లు నిల్వ నీ
లీలను బోవు సిగ్గుఁ దరలింపుమి నాయెడఁ జూపు లోలితా.

చ. మలయమరుద్రథాదిగతి మత్స్యముచాప పురోవినిస్స్వర
ద్వలకలకాకుభీకరరవంబులఁ బుట్టినయట్టి దొట్టు కా
కలకుఁ బదాతిమైత్రి కొఱగాదు త్వదీయ మనోరథస్థునిం
గలయుఁగఁ జూపు లంపు మది గాదను లేపని కామినీమణీ.

చ. సతిచరణాల ఛత్రమును జామరముల్ ధ్వజము ల్బలంగఁ ద
త్పతి నవి చెందుఁ గావునను వానిని జూడుఁ డటంచుఁ జూపు లుం
చితి యటు లజ్జచే ననుచుఁ జెప్పని వెం దవి యొందుఁ బూర్వసం
స్థితములు గావె శోభనకుఁ ద్రిప్పెదె నాపయిఁ జిత్ప్రభామయీ.

చ. సుదతి యటన్న ముందుగనె శోభిలె మాకు సువర్ణ మందుకై
వదనము వాదితం జెలిపి పారదముం గొన దృష్టి నంచె న
ల్లదియును నీర మయ్యెఁ గొన నాసలఁ దత్క్రియ కెట్టు లేను జె
ప్పెననిటుఁ బంపు మచ్చటను బిల్వఁ జేర్చ నవోను కోమలీ.

249

గీ. కర్ణసేవను శ్రీలసు గాంచి కన్ను, లడుగుఁ దమ్ములపైఁ గిన్క నట్టె చూచి
సాక్షి నేనాట నళికి నాచాయఁ జూడ, దిందుఁ జూడఁగఁ జేయవే యిందువదన. 250

చ. కనుఁగవయేమి రాజకోకఁడు గావలె నంచని యాదరింపఁ గాం
చన మొకకోశ మొందియును జాల దటంచని కొండ లెక్కి పా
మనకను బట్టఁ జూడక పదాంతరమందు మెలంగె నట్టె మా
ర్గణగతిఁ గన్న నన్నిలువ దేమి సవృత్తిని మత్తకాశినీ.

గీ. అంజనము దాల్చుకొన్న నీ యక్షియుగళి, యక్షరాజాలయమ్ముల నలయఁబట్టి
శంఖపద్మాదు లెల్లను స్వచ్ఛతఁ గనె, నిచ్చట వరస్థితిని జూడ దేమి యబల.

చ. శ్రుతియుగళిన్ గ్రహించుకొని శోభిలుచుం గమలోద్భవాన్వయ
స్థితి మను నీదు కన్నుఁగవ తీరది యక్కట కాని కందు స్వ
ర్ణతులలఁ జెందె నన్నెదిగి నాయెడ సాత్వికుఁ డంచుఁ గొంత ని
ష్కృతిఁ గను కాసుఁ జూప దటు లేమని పంపుము ముందుఁ గోమలీ.

శా. ఛందోభాషివి నీవు నీదు కను లేజాడన్ సదృక్త్వంబునం
జెందేనో తెలియ న్స్వవృత్తముల నెంచేపట్లఁ బాదద్వయీ
సందర్శం బతియోగ్య మం చనియొ ముష్టా నిన్ను నం జూచితే
చిందా యందున నన్ని చక్కఁ బడవే శీతాంశుబింబాననా.

గీ. అబ్జసమ మన్న యప్పుడు నీ యక్షియుగళి, యరుణపదములఁ జూచెదు నందు కేమి
కువలయసమం బటంచు నన్నాదనచ్చు, సోముఁ డయ్యెద నందు చేశోభనాంగి.

చ. అని మిహికామయూఖస్ఫుటకాంచితచూడుఁడు గౌరిఁ జేరి పం
చివతలమొత్తి కర్గొని విచిత్రపదార్థపరంపరైకభా
వనియతిఁ బల్కి నీగతిని బల్కఁగ నేరికి శక్య మంచు మె
ప్పును గొనియున్ సెబా సనినఁ జొప్పడె సిగ్గనియామె యుండఁగన్.

గీ. అల్లపరమేశ్వరుఁడు మల్లి యచలజఁ గని, వింతవింతగ నీరీతి వేఁడుకొన్న
నేమియిత్తు నటంచని యెంచెదేమొ, సులభముగ నున్న దది విను సురుచిరాంగి

సీ. కడకంట నిసుమంత కనుఁగొనుటే చాలు నాపలఁ జల్వ నిమ్మనుచు వేఁడఁ
గలకలమంచని పలుకుచుండుటె చాలు నామీఁదట సువర్ణ మనుచుఁ గోర
మేను మేనున సోఁకఁగా నుండుటే చాలు నందుపై క్షేత్రాల కాసఁ జెందఁ
జెక్కటఁ గొనగోట నొక్కుటయే చాలు నావెన్క సొమ్ముల కాసఁ జేయ.

నింతె నాకోర్కి యిది యీయ నేమియడ్డి, తామసించిన నీకు మీఁదఁ బాళఁజాల
నడలవయ్యెడు లుబ్ధజనాగ్రగణ్యుఁ, డతనిబోలకు మీవేళ ననఘశీల. 258

గీ. అనినఁ బార్వతి చేచిల్క నట్టె చూడ, నది బలా వాసిమీరలే యట్లు గాక
యన్యులనుమాలుకొను టెల్లనను చితంబు, తానె తెలిసెడు మెల్లఁగాఁదలఁచుకొనుఁడు.

గీ. హౌర లెస్సాయెఁ బసికూన నాదరించి, యేలుకొనకయె యీమాట లేలయనిన
హరుఁడు నవ్వుచు నిదియు బాధాయె ననుచు, సెజ్జఁ జేరంగ గౌరిని జేయి పట్టి. 260

సీ. విభునికేల్ పెలకేల విడిపింపఁగాఁ బట్టి యుస్సంచు సెమ్మొగం బోరసేసి
యవగకాయము దూరమౌనట్లుగాఁ దగ్గి బలిమి నీడ్చుటకు వెక్కసిక్కవారి
సఖులఁ బిల్వఁదలంచి సరవి గాదని యెంచి సిగ్గెగె నంచని చింతచేసి
విభువు వచ్చెద నంచు వేగంబ తప్పించి విడవశాకను నిల్చి వికవికనగి
వ్రేళ్లు ముడవక కేలూచి వివరమడిగి, కినియఁ దెలియుననంగ నంగీకరించి
కంచుకము నీవి భదరింబుగా నొనర్చి, పసితనంబున నలగౌరి పాన్పుఁజేరి.

ఉ. ఏ మది తెల్పుఁ డం చనఁగ నీశ్వరుఁ డా చెలి మూర్ధ్ని సంగతిన్
దా మది సెంచి యిట్లు గలదా యుని నవ్వుచు హ్రీకి సున్ననుం
తామను సుద్ది హాయిగను డాపక రూపము దాన నం చనన్
స్వామి యనైనఁ గానుమన న్వని యన్యపదార్థ వైఖరిన్.

సీ. చక్రాదుల జయించి సరిలేని కన్గవ కిఁక నేల యంచుఁ గంచుకము విప్పి
కదనోద్యతానంగకరకృపాణివి నీవు కట్టేమి యంచు మేఖలను మీటి
నిలుచు నట్టిది గామినే గదా యీ పేరు పొందె నంచని పోకముడి సడల్చి
నేకట్టినదొ లేక నీకట్టువర్గమో పరికింపు మనుచు నంబరము వాఁచి
శక్తిమచ్ఛక్తు లన్నసం యుక్తి లేక, వేఱువేఱుగ నుండుట మేఱ గాదు
కదలకు మటంచు గుప్పని కౌఁగిలించె, సతిని గడువేగ మగుబాళిఁ జంద్రమాళి.

క. ఆనందము స్త్రీపుంసత, తాను నరితిఁ గోరెఁ దానఁ దత్ప్రాప్త్య మ్మో
క్షానందమువలెనే శ్రుతి, గానక బ్రహ్మమనె దానిఁ గవి యట్లమనే. 264

సీ. అద్వితీయుం డయ్యు నలరు మహేశ్వరుం డెట్లు ద్వితీయాప్తి నిచ్చగించె
సురనాథుక వినమ్ర చరణుఁ డౌ హరునికి సురతాభివాంఛ యేకరణిఁ దోఁచె
బంధంబు లనువీడ్చు పని గలశర్వుఁడు సకలబంధముల సేజాడఁ దగిలె
జడలమట్టున రాగనుడరు శంకరునికి నది నెటు రాగాభివృద్ధి యయ్యె

నంది నెక్కినవాఁడె యానంది యైన, నేది యేగతి తోఁచ దదేల మనకు
సకల జననీజనకు లౌట నికను మించి, యాదరింతె యిద్దిరోసి యపల గాసము.

గీ. అటుల వారలు గలయ నాద్యక్షరాల
కొడు కొకఁడు గల్గునతనికిఁ గోపనాద్వ
యంబనుచుఁ జెల్వెఁ గాలజ్ఞ తాప్తి వినఁగఁ
గూసెఁ గోడులు వడిఁ గొక్కొక్కో యటంచు.

ఉ. అంత నుషః ప్రసక్తిని ధరామరు లెల్లను స్నానకాంక్షులై
ప్రాంత సరోవరాదులకుఁ బోఁ శిఖాగుణవత్తఁ దాను న
త్యంతము మీఱియుక్ స్వపవనాతిభయంబున నీరు గామి మే
నంతయు భూతిఁ బూసిన తపర్థమునం దెలుపొందె దీపికల్.

సీ. చంప నాఁచలవనీశాఖిశాఖాశిఖా సంఘాతములనుండి చౌకళించి
యంభోధితీరతాళావనీ వినిబద్ధ ఘటములు సొరఁ బడి కల్లుపీల్చి
నిద్రాళుపుష్పవన్నీరజినీచ్ఛట లల్లాడఁగాఁ గాశి నందఁ జేసి
గంధాంధమదకరీగణకృతసేవనాదత్తకాంక్షితముగాఁ దాండవించి
వెడలె నొకభూతి మందుకు నెఱవవలవ, దనెడినెపమునఁ గౌఁగిట నలమి యలవి
గాఁదని పునారతిహరుండు గలయు నటుల, నల్లె నయ్యెడ దిక్పాలిఁ జల్లగాలి.

చ. తొగరెయి రిక్కలంచనెడు తొయ్యలు లందఱు దొమ్మిగూడఁ జి
క్కఁగనొ జరాప్తినో సితిమ కన్బడుచున్నది రక్తవృద్ధియే
వగఁగలిగేని మూలికలవల్లను గావలె నంచు నష్ట డ
స్తగిరిని జేరెఁ జంద్రుఁడు తదాప్తి గనందగు నన్యదిక్పతిన్

ఉ. కాలము తావిభుత్వమును గన్నది గాన నభఃప్రదేశ మా
లీలను దోఁప మైత్రికిని ప్రేమ యొసంగిన పద్మరాగమో
యేలిక రాకఁ గాంచ మది హెచ్చి వెలింబడుపద్మరాగమో
నారవియుం దదాభగఁ గనంబడెఁ బూర్వన మింట నయ్యెడన్.

చ. శశమును లోనుగొంటను శశాదన మై ద్విజరాజనమ్మహో
యశమును గాంచు నట్టి యమృతాంశుఁడు తన్బనుపంగఁ దూఱుచో
భృశగతిధ్వాంతనీల బకబృందము విచ్చిన తేలపిల్లవై
శితముఁ జూపెఁ బూర్వగిరి భిల్లుఁ డన నినిఁ దోఁచుచున్నదన్.

గీ. అంత మఱిమఱి కెమ్మోవి యానఁ జాల, నాయని చూపందు పయివ్రాల నట్టివేళఁ
జాల మాగధయువతి భూపాలగాన, లీల విలసిల్లఁగ నుదయకాలమనుచు. 272

సీ. నిమువాలుఁ గనుఁగొన నిదురచాలమిఁ దోఁచు చొక్కుతో హారాలచిక్కుతోడఁ
బండి మాగిన దొండపంటి డీఁటగు మోవి కాటుతో నడతడఁబాటుతోడ
నిద్దంపుఁ జెక్కుల నిండిన నెలవంకగుంపుతోఁ గలయికసొంపుతోడఁ
జెమ్మటచే జాఱు కమ్మకస్తురి నిడ్డ బొట్టుతో వదలు పైకట్టుతోడ
సిగ్గు తలవంపఁ జిఱునవ్వు చెంగలింపఁ, గుఱుచయూర్పులు దాఁకి ముంగురు చలింపఁ
జెలికిఁ దనరాక యంతె మొత్తలెవచింప, వింతయా దారిఁ బడకిల్లు వెడలె గౌరి.

ఉ. యామవతీసుఖాద్భుతరసావహతాండవతాండవాశయో
ద్దామ నిజాంఘ్రిభక్తికలితప్రతిభావనభావనర్తని
స్సీమ శమాదిసద్గుణ విచిత్రసుధీరత ధీరతాకన
త్క్యామయవాదదుష్ట మపఖండనఖండకనేశ భూషణా. 274

క. గర్భస్థలోక దారిద్ర్యం, గర్భఘటీపాకతుల్యకామ్యప్రదభో
గర్భవదర్భకనతవా, గర్భకముఖనిఖిలసూనిగణ శీర్షమణీ

గద్య—ఇది శ్రీమద్బృహన్నాయికా కృపాకటాక్ష సంప్రాప్త నిత్యమహాసా
మ్రాజ్యధుర్య సర్వమహీపాలసంస్తూయమాన శౌర్యౌదార్య గాంభీర్య శోభాయమాన
దృక్కోణక్షిప్తవిలోకనమాత్ర హస్తగతసామంతదుర్గ నిరంతరపూజాసంతోషితభర్గ కోటి
సమాఖ్యాసమాఖ్యాత సత్కులకలశపయోనిధిరాకానిశాశశాంక ఘంటికా తురగకరవా
లదామశాస్త్రాలకృత్తిపల్యాయనహయసింహాస్య కటకనీలాతపత్ర హనుమధ్వజ మకరకే
తన ధవాదీపికా నిజపాంగనవవిధభేరికాది నిఖిలబిరుదాంక వాత్స్యాయనాది వేదాం
తపర్యంత నిఖిలతంత్ర నిర్మితగ్రంథ సకృచ్ఛ్రవణవిదిత మహాకవిప్రబంధ నూతనతం
త్రీకరణసామర్థ్యనిరంకుశ ప్రతిభావిభాసుర బహుళాగ్రహార ప్రతిష్ఠాసంతోషితభూ
సుర కులక్రమాయాతసాహితీ విద్యానవద్య సకలసమ్మత నిజబిరుదపద్యదక్షిణాన్య సం
సేవనాజీవనుక్తాయమాన శ్రీవిజయరఘునాథ గర్భశుక్తిముక్తాయమాన మహోద్దండ
కవివిధేయ శ్రీరాయరఘునాథ తొండమాన్ మహీపాల నామధేయప్రణీతం బైన పా
ర్వతీపరిణయం బనుమహాప్రబంధమునందుఁ బంచమాశ్వాసము.

శ్రీరస్తు.

పార్వతీపరిణయము.

షష్ఠాశ్వాసము.

క. శ్రీమంకణచూళిసర, స్తామరసకువేలకుముద సౌగంధికము
ఖ్యామోది జలసముద్భవ, కోమలతనుపులకవితతి గోకర్ణపతీ !

గీ. అవధరింపుము నీ వతం డగుట వలన, నప్పటానందరస మిప్పు డాత్మఁ బోఁప
దనువు మఱచితి వేమొ యూకొన వదేమి, యవలి కతఁ జెల్పుమనియెదో యైనఁగాని

గీ. అతుల శృంగారరసపూర్ణ యగుచు వెడలు, నచలజను గాంచి నెచ్చెలు లతిముదమున
నందలము మెల్ల నడిపించి యంతిపురముఁ, జేర్చి సింగంపుగద్దె నాసీన యైన.

సీ. కాటుక నీదు కన్గవకుఁ దీర్చితిఁ గాని యతనిమోవికిఁ దీర్పనైతిఁ గాదె
పసపు నీ మేనికిఁ బైనఁ బూసితిఁ గాని యతని నల్వకుఁ బూయనైతిఁ గాదె
కుంకుమ నేను నీగుబ్బల గప్పితి నతని ఱొమ్మున గుప్పనైతిఁ గాదె
లత్తుక నీదుకాళ్లకు నేలయుంచితి నతని వెన్నున నుంచనైతిఁ గాదె
యిందు వలవదు కైసేయుఁ డంచె యనుచు, నప్పుడేయొక్క తేప పల్కాడియున్న
వంతటికి వాసి నీకేల యపలగాసి, యనుచు నొక చేడె గౌరితో నాటలాడె.

ఉ. కాంతుని మోవి నీకనులకాటుక దీర్చుట యేటివింత య
క్కాంతు రదాళి సేయుపని గాంచుమి కాటుక నీదు మోవిపై
గొంత చెలంగఁ జేసె నిదిగోఁ దెలిసేని యనంతవర్ణసం
క్రాంతము గా నటంచు నొకకల్కి హసించె గిరీంద్రకన్యకన్.

ఉ. ఎవ్వని పైనఁ గిన్క కను లేటికిఁ గెంపు వహించె నంచనం
జవ్వని కుత్తరం బొసఁగఁ జాలక యున్నను వేఱె యోర్తు నీ
వవ్వలఁ బొమ్మ నిన్నుఁ గన నల్లెనఁగే నను దారి నందఱు
న్నవ్వఁగ చూఱి ధైర్యము చనర్పఁగ బాసట యయ్యె గౌరికిన్.

సీ. ఉగ్రకరయోగమునఁ ద్వత్పయోధరాఖ్య, కమలకలికలు చంద్రముఃకలలఁ గనియొ
బొంసులలు గావె యివి మించఁబలుకనేల, కానమూసెదో యనియోర్తు గౌరిని నగె.

ఉ. ఆననపూర్ణచంద్రుఁడు నిశాఖ్యను జెందిన నీశ్వరేచ్ఛ సం
తానము గల్గ వేడ్కకుఁ గనన్వలెఁ గాకను నేలి సేతురే
మానమగోటి చిన్కులని యారసరే బగు నెస్స యంచు సాం
తానప్రహాసినిం గలిమి తానును నొక్కతె చేర్చెఁ గౌఁగిటన్.

గీ. అటులఁ దనుఁ జుట్టుకొని యుంచు నాగడాలు, చెలులు సేయంగ గిరికన్య సిగ్గుపడఁగ
నోయి యురదెంచి చెలులను వీడుఁ బ్రొద్దు, పోవనో యంచుఁ గూఁతురు పొంత నిలిచి ౧

సీ. విభుని ముద్దులు వెట్టి నీ సొంపు రసమంటు చెక్కిళ్లు నిలుమంచుఁ జేతరాచి
చెమ్మటచే జాఱిన కమ్మకస్తురిబొట్టు నుండవే యనిగోట నొరదిద్ది
బిగువుచనుంగవ దగి చేత నుబుకంగఁ గపురము మించు బాగా లొసంగి
యీమాట్లు తెలియదా యిదియేల యిఁకనంచు వాఁడినపూల వావలను వైచి
రైక ముడువంగ మిగిలి దూరముగ వ్రాలు, కొంగులనుజూచి చెడితినో కూఁతు రిపుడె
చిక్కిపోయె నటంచని యక్కుఁ జేర్చి, యంగములునిమురుచును గార్యంబు వేఁడి.

సీ. చెమ్మ యెంగిలి వాడె యిమ్మనె నతఁ డన్న నౌ త్రిబిడ్డ యటంచు నికవిక నగి
గిల్లెఁ జెక్కిళ్లె నీయల్లుఁ డంచని పల్కఁ గూయకే యంచుఁ జేఁ గొని తలంచి
పెన వేల కొఱికె నీ పెండ్లికొడుకనంగ నది చెప్పకే యంచు నంగలార్చి
నావద్ద నుండక నీవేగుదువె యన్న నందు నే నుండరా దని వచించి
నేను బోవలెనో యందు నేఁడు మైత్ర, మనిన బాగాయెఁ గాఁపురం బనుచు నెంచి
యఖిలలోకైక జనయిత్రి యైనపుత్రి, బాలయని యెంచి మిక్కిలిభ్రమ వహించి

గీ. అమ్మ కరో స్నానం బాడి యారగింపు, మీవనంగను మగఁడురా కె ట్లటన్న
నపుడె యెంతటిబుద్ధి మాయమ్మ కిదియు, నన్న దేయంచు శివుఁ బిల్వ నొకతె నంచె

క. అది చని మెల్లఁగ శయ్యా, సదనప్రాంతమున నిలిచి సమయం బేమో
పదటము గా దని యొక యెడ, నొదిగి కనుంగొనుచుఁ గోర్కె లుప్పతిలంగన్.

సీ. అద్రిజాకృతనఖాంకాలోకననిమిత్త భృత్యప్రతిష్ఠితప్రసూనముకురు
గౌరీసమన్యస్తకరపరిమళముహుర్గ్రహణవిస్మృతనాసికాగ్రభాగుఁ
బార్వతీవినిమయప్రాపితపటీకాపారస్యభవరసజ్ఞావినోదు
హైమవతీకుసుమాస్త్రసంగరకళాకౌశలీస్మరణసంకలితపుళకు
మహీధరకుమారికాచుంబమాస్పృశాది, పదహతాగ్గ్రాహి సౌవర్ణపంజరస్థ
శారికాలాపహాసకశ్మరవిలాసు, డాసె సమయం బటంచుఁ గైలాసవాసు.

గీ. డాసి యబ్బోటి దేవ శైలసుతమీర, లారగింపక మును పు దానారగింప
ననియె నని తెల్ప శంకరుఁడతిరయమున, నాహ్నికముఁ దీర్చి సహభుక్తి కైకడంగె

క. ఈరీతిఁ గొన్ని దినములు, గౌరీశంకరులు ప్రేమకలితాశయులై
కోరికలు దీరగా నీ, హరాచలమున వసించునపు డొక వేళన్.

ఉ. ఓపరమేశ యోగిరిశ యోజగదీశ్వర యోదయానిధీ
మాపయి దీను లంచు నిసుమంత కటాక్షసుధారసంబు నిం
దాపము దీఱఁ జిల్కి యిది దారియటంచని పల్కి ప్రోవవే
యాపదవెట్టునట్టి యసురావళి కల్కి తొలంగతే మిఁకన్.
గీ. వాలుగంట్లఁ బట్టవచ్చిన పాలదిండ్ల, వాలుగంట్లఁ దాళవళము గాక
కానఁబడక తప్పె కాయము ల్వారిచేఁ, గానఁబడక మళ్లఁగలమె మహేశ.
క. భవరోగతారకా యని, యెవ్వరైన న్నిన్ను మాను లించుక తలఁపన్
జెవులకడ మాట సోఁకిన, దివిజులకును జీవితేచ్ఛ తిరుగం గలదే.
క. అవి బ్రహ్మ మొదలుగాఁ గల, యనిమిషనాయకులు గుంపులై హోరంచు
న్నవనిధిజనితతరంగ, స్వన సన్నిభముగను గొప్పచప్పుడు సేయన్.
క. అది యేమి గొల్లు పైటను, బస నందీ యనినఁ జూచివచ్చి యతండ
త్రిదశులు తారకముఖ్యుల, వధ చెందుట యెప్పు డనుచు వదరెద రన్నన్.
చ. అభవుఁడు లోననుండి విని యయ్యచలాధిపకన్య మోముఁ దా
నభిరతిఁ జూడ స్వీయనిటలాంతరసంజ్వలదక్షివీక్షణ
ప్రభ యిసుమంత చిట్లుపడి పంకజబాంధవకోటికోటిస
న్నిభముగఁ దళ్కుతళ్కు మని నింగినిఁ గప్పుచు నొప్పుచున్నడన్.
మ. ఇది యప్రాకృతతేజ మంచని మహీభృత్కన్య చూడంగ న
ల్లది షడ్ద్వాదశనేత్రబాహువులతో సాకారమై మళ్లి బా
ల్యదశన్ గన్పడి కావుకావనుని జే యూర్ధ్యా నినుం బ్రోవనేఁ
డి దయన్ స్తన్య మొసంగుమీ శిశువు కేలా జాగసన్ గౌరియున్.
ఉ. చన్నులు చేఁప రైకముడి జాఱిచి పయ్యెదకప్పులోనె పా
ల్తిన్నకు నీయనెత్తుకొనె దేవ తదీయసతీలలామముల్
క్రొన్ననవానకు న్నురములో యన భేసులు మ్రోయఁ జేయఁగా
నన్నడతం గనంజనుఁగదా ముద మాసుమనఃపరాళులన్.
గీ. అంత హరుఁడు గిరీంద్రజ నట్టె పిలిచి, యెంతకోరికి యుండెనో యే నెఱుంగఁ
బీఁటమీఁదనుగూర్చుండి బిడ్డకపుడు, జాతకర్మాదు లొనరించె క్షణములోన.
వ. అంతఁ గొన్ని దినంబుల.
ఉ. ఆయచలేంద్రకన్య కమలారిని బిల్వఁగఁ జందమామరా
వేయనుపాటతోడఁ గనుపించిన నాతఁడు మింట నూరకే

పోయిన నేను బిల్వ నెటువోయెదు నక్కురవేళ్లు నాదు చే
నియ్యక యంచుఁగన్ను లెఱ్ఱవెక్కఁగ నాబిడఁ జూచు నుగ్రతన్. 27

వ. అటువెనుకఁ గొన్ని దినంబుల.

సీ. తాను గన్నులు మూసి నేనెందుఁ దెల్పుమం చవలఁ బోనీక కొం గంటఁ బట్టి
పలికిన గొంతులోఁ జిలుక యున్నది దానిఁ బట్టి యిమ్మనుచుఁ గేల్పట్టి తిగిచి
అమ్మ యేమే యేల యదరెద వనఁగను జేమను జూపి బూచి యని పల్కి
గణపతి పొట్టను గాంచి భక్షణ లెల్ల నన్న కా యిచ్చితి వనుచుఁ గోరి
యాడ వెలిఁ బోయి తాళ్లు కాళ్లంటి పడినఁ, జిన్నతాతలు దొబ్బిరే నన్ను వారిఁ
గొట్టవలెనంచుఁ బిలిచి పక్కన నగించి, తల్లి కానంద మొదవించె నల్ల గుహుఁడు.

గీ. అవలఁ గొన్ని దినంబుల నభవుఁడతని, కక్కఱ జనించి చెప్పఁగ నఖిల విద్య
లేర్పడె నతండు దయచేయ నెద్ది రాదు, వానిలో సాముపై బాళిఁబడి యొనర్చ. 30

ఉ. దండములున్ బిటమ్ములును దాళములున్ బసికీలు తర్గదుల్
మందులు డింకెలున్ బెనఁగులాటలు సాగుచునుండ నల్లబా
లుండు చెమర్పఁడయ్యె నతిలోల తరంబుగఁ గ్రొంకిలేచు బ్రి
హ్మండమె కాని చేత విలయంబు మిషంబునఁ జెంచెఁ జెమ్మటల్. 31

సీ. అన్యకమలభవాండము లరసి తెచ్చుఁ, గొండలను నించి గోతమ్ము కొద్ది యనుచు
నెత్తుకొనుఁ గాని మురళింప నిచ్చసేయఁ, డతని బలిమెంతో యల్ల మహోగ్ర ఖురళి

గీ. అవల శస్త్రాస్త్రవిద్యల నభ్యసించి, సాధనపరీక్షకై కొంత జాడగాను
గోరించమున శక్తిచే జైన గాడి పనఁగఁ, దాను నిస్పృహుఁడంచని తలఁచు నెడల

ఉ. నారదుఁ డక్కుమారు చరణాంబురుహంబులు చూచి మ్రొక్కి యో
వీరవరేణ్య సామనిన వేడుక కోసమొ మత్తులైన య
వ్వైరుల కోసమో వెనుకఁ బక్కన పల్కను మట్టులైనచోఁ
దారకుఁ డన్న పేరుగల దైత్యు ససైన్యముగా వధంపుమీ.

గీ. స్వామి నిను దేవసేవ కాంక్షను భజంచి, యాముకొనసెంచె నేలుమీ యదియెయిపుడు
పారిగావచ్చి మళ్లుచో నారియగును, వీరశృంగార రసముల వేడ్క చెల్ల.

వ. అనిన నక్కుమారుండు తత్సేనకావించిన.

క. సురసంఘము దుందుభులను, మొరయంగాఁ జేసె మోదమున నప్పుడు సం
గరయాత్ర కనుచు నెద్దునఁ దరిగె ససైన్యముగఁ దారకాసురుపైకిన్.

వ. ఇట్లరిగి.

సీ. స్త్రీయావియోగాప్తజీవికాస్వాంతవిచారాంగఖిన్నబాహ్వోరణంబు
వ్యాఘ్రితౌరంగికపదసమార్ధకళంకదైవతసైనికతర్ణకంబు
సవ్యోద్విభోజ్యాన్యచర్విపదాతిభృత్యాశరణ్యాచిపుటపణ్ణాంతికంబు
పల్యంకికావాహిభరకారితాదోషఫలదంగమర్దనప్రభుచయంబు
నంబరాంతరచక్రిసాహాయ్యదూర, జవనసంచారవత్ప్రస్యందనాతి
భారవహనభృశశ్రాంతపటుతరాశ్వ, మగుచు దండంత దిగియె దైత్యపురిచెంత. 30

క. ఆరీతిఁ బాళెముం దిగఁ, జారముఖంబునను వినుచు సక్రోధుం డై
తారకుఁడు సేనతోడుత, బోరున సేతెంచి కదిసి పోటును బెట్టెన్.

సీ. పునరుద్ధగతపక్షములనఘటలుదోఁపఁ గదలిక మాపెను గంధకరులు
హరిస్వీకృతాశ్వపూర్వావనమిభవత్సారథికములఁ జనురథములు
అనువాతిపశ్చాత్ప్రయాయిపార్శ్వవిళంబిచామరవితతిగా సాగె హరులు
జాణమధ్యేపథప్రాప్తమిథోలక్ష్యతనుక మారీతిగాఁ దాఁకుభటులు
తెప్పపై చేదులోనన గప్పనునుచు, మెండుకొని సైన్యయుగళముద్దండవృత్తిఁ
గలనికినిజొచ్చెఁగడిదియుఁగడిమితెంపు, మగఁటిమియుఁ దోఁపఖేచరమానితేర్పఁ,

గీ. అటుల నిరువాగు సైన్యంబు నంటిపోర, సమరసాయకు లలసిన నలఁతు రనుచు
నెమ్ములోఁబూని గుప్పున నెమ్మి పైన, నెక్కి సేనాని క్రోల్తుల కెక్కుడయాని

వ. అయ్యెదుటి బలములఁ గినుక రెట్టింప నిమిషములోన విచిత్రముగా వధియిం
ప నత్తారకాదు లన్యబ్రహ్మాండ తండములకుం జని యచ్చట నున్న సైన్యము
లను గూర్చుకొని మరలి యంతరిక్షపథమ్మునకు వచ్చు సమయమున.

సీ. బాబాలు గూల్చి కూబరములు దిగఁ జుట్టు తేర్లతో రథికులఁ ద్రిప్పునవియు
నౌరిజల మావటీ లూఁగు డింకకు గరిఁబడు నేనుఁగుల పెల్లపట్టునవియు
వాజిసాదుల నీలవలె నంటి తలకిందు వ్రాలినఁ జేర్చెడఁ జాలునవియుఁ
బలుబంట్లు గాడి జీవము పోవుతత్తి పట్టు సీలలఁగూడ నీడ్చించునవియుఁ
గా మహాభ్రిపథంబున గడుసువిల్లు, గుమసువడవాఁడి యమ్ము [illegible] గొన్ని చేటి
సమద దైత్యబలములఁ జక్కుచేసి, తేవచుఅంకుఁ జూపఁ మఱియును గనుకదో...

గీ. తారకుని శూరపద్మ కంఠీరవాస్య, సహితముగఁ ద్రుంచి దేవతల్ సంతసింప
విజయమును జెంది వారను వీడువలుకు, రావలె ననంగ నమరపురంబుఁ జేరి.

ఉ. వేడుకగా వసించు నెడ వేల్పులఱేఁడిది దేవసేనయన్
జేడియ నాము కూఁతు రగుఁ జేకొనుమో యన మందిడంపుఁ బెం

జ్ఞాతి సభార్యులై పితృపదాంబుజముల్ గని మ్రొక్కువారలై
యాడఁగ స్కందపర్వతమునందుసుఖైకరతిన్ వసింపఁగన్. 46

సీ. శ్రీధరసంబు పేరు గుహాన వీనిలోఁ గాబినా జేవురుకన్ను లమర
పానసంబున వేరులు సఘువంశ గుల్మంపు మూలములున్న లన గడ్డములు చెలంగ
వాత్యల నెన్నెన్ని యని గీచినవితాన ముండ్ల జీరలు దేహమునఁ జెలంగఁ
బల్కుటంగనఁ దమపల్లె నే నిలనీని పొంచిదేరిన కప్పపండ్లతోడఁ
బందిబల్లెలు తలయుంట పాటికొయ్య, లలసి తడవిండ్లు ధోటితో నంపపాదులు
నీలిదస్లును జెక్కిన నిమువ సూరు, లడర నగభిల్లు లొకకొంద ఱరుగుదెంచి

ఉ. గోయలఁ జీరినాను నవకుం గడుహాయి యటంచు డేగలన్
వారలఁ గట్టుకొండెలఁ గన న్నిలఁజేయుచు గొంతు లెల్లెడం
దోరెపుతాళ్లఁ జుట్టుచు నిదాయొడయా కొను మ్రొక్కులంచుఁ దా
మోరఁగ నేల వ్రాలి భటుఁ డొక్కఁడు లేవుఁ డనంగ లేచుచున్.

గీ. ఎగుద డేగలఁ గేళ్లచే నెత్తి దువ్వి, దిగువ నిడినట్టి కైదువ్వు లిత్తుగ నెత్తి
యత్తెముల గొలుకై మోరలెత్తు వేపు, లొకటియొక్కటి కలహింప హుంకరించి

క. ఒడయా యీపాళ్యంబున, నడవులలోఁ జొచ్చి వేఁట లాడకయుంటే
నోడలుబ్బి జబ్బుకండలు, పడవా యీరీతి యున్కి పబువుల కగునే. 50

క. దగదప్పి యుసుగు నొంటం, బిగి దప్పదు జబ్బుకండ పెట్టగ నీబా
పగ మేలుగాదె యింకా, బగుగుణములు వేఁటలో నిబద్ధేయనుమీ.

క. బాపనికి జన్న మెట్లో, యాపగిదే దొరకు వేఁట యగుటను పైనా
యాపుణ్య మెంచ హెచ్చగు, నీపుణ్యముఁ జూడఁ బజసుఖించుక తానన్.

గీ. సామిపుణ్యాన నైదాఱు జాగిలాలు, వలలు గాలాలు జిగురుకండెలును గలవు
మా కవే చాలు పెఱయేల మావసాన, నున్న వేపులఁ జూచితే మన్నెవాఁడ

గీ. త్రాఁచు ములుగంప సింగంబు బూచిగాఁడు, చిఱ్ఱుబుఱ్ఱు తలారి కార్చిచ్చుదోటి
యనుచు [illegible] గుణముల నందెఁ బేరు లొప్పునో యొప్పవో చెప్పు మోరి సామి.

ఉ. వేపులు చేయుకార్య మిలువేల్పులుఁ జేయ రదేమి టంటివా
కోపముతోడఁ దూఱు నలగొప్పపులి న్మరలింప నేర్తురో
మాపటివేళ నిండ్లఁ జొరమానిసిరాఁ గఱవంగ నేర్తురో
సాపముఁదన్ను దుష్టులను సబ్బల తెల్లను బట్ట నేర్తురో. 55

ఉ. దేవర యింటితొత్తు పెనతిమ్మని కూఁతురు కట్టి చాదనే
బానకుఁ జెల్లుబడ్డ యగుపట్లను బక్కనులేక నిద్దురం
బోవముగాని యల్లయదె బూచి యనే దొడవేసి బానిపైఁ
జేవడకున్న బెట్టులఁతఁ జెందియు నిద్దురవోవ దెన్నఁడున్.

ఉ. పుట్టల మోరనుంచి కడుపుబ్బఁగ బీల్చిన నెల్లు పొట్టలోఁ
జుట్టిన తాళ్ళఁచుఁ బానిఁ గఱచున్ దలితల్లిని మీటికూల్పఁ బా
ల్బుట్టని పెంటి సింగ మటుపొంతనె యీనినఁ జూచి చంటనో
పెట్టిన పంద యాట నలవేపికిఁ బేరటు లయ్యె నిప్పుడున్.

మ. పదిలం బంచనఁ బంట్లు దోరెములతోఁ బట్టంగ మొగ్గిద్బ న
ల్లదె గాలెత్తెడి వేపి దానికిరఁ జూడం జూడఁగాఁ దెల్ప మే
మదనం బందులవేఁట కేగుతతి ళోడై వచ్చి వైకుంఠపుం
బదవిం బట్టెమురారి యొక్కపరి మున్నల్లోట నగ్గోలునన్.

గీ. అదిగో మువ్వలు గల్లుగల్లనుచు మోఁయ, నొడలు జళిపించు నన్నేపియుడుటు వినుపు
పున్నమలరేల గొలుసులు పొల్లు సేయు, నిందునంపలి కుందేటి కెగసి యెగసి.

క. ఈడేల నట్లు నాకేము, లేడైనా వెవకి పట్టి యిచ్చిన మఱిమా
టాడను వానింటికి నే, నేఁడాదికి సరిగఁ గట్టె లెత్తుదుఁ జుమీ.

క. అదియుండని యేమోమా, మదిలో నొకటుండి మఱచె మంచుంట గొనన్
పదరక యోజనసేసిన, మదె యదె చేకానక లోసఁగ మైతిమటంచున్.

సీ. గిజగాండ్రు లావుకల్ కేర్జాలు కౌజులు భరతపు పిట్టలు పావురాలు
చిలుకలు గోరువంకలు తెల్లపికిలీలు బెబ్బులిగోరులు బెట్టుడుతలు
వెదురుముత్తెంబులు బదనికెమట్టలు బురుమజింకలును గస్తురిమెకములు
మట్టిపాలును బుగ్గచట్టాలు తేనియ ల్బారపప్పులు పచ్చిజాజికాయ
లగరుచావలు గోరజం బాల్పచిప్ప, లవి యివి యటంచుఁ గనిపించి వివర పఱచి
వేల్పు లివికన్న వలెనని వేఁడఁజూతు, రియఁ బోకుము సూ యని హెచ్చరించి.

క. మాయొడయఁ డేడుగొండల, చాయం బల్లెకడనుండి చనుదెంచును ల
చ్చే యెక్కడో వేఁ డెక్కడో, వేయేగానఁతమూక వెనుగొను నతనిన్.

వ. అని విన్నవించిన నక్కుమారుండు సంజాత మృగయాకుతూహలుండై మలయ మం
దర కైలాస హేమ హైమధరాధర నివాసు లగుభిల్లతల్లజులకుఁ బిల్లబంట్లనంపఁ
బెంపుసొంపడర గుంపుగుంపులై తద్దరీకుమారవిలీఢ గాఢతరవిజృంభమాణజరతమహాం

ఘూకారపటలాయమాననిజతనుచ్ఛటాజ్యోతిరింగణీకృతరణరణచ్చరణత్రిలోహశలాకి
కా ముకుళీకుల విఘర్షణభోభూయమాన విషమపక్షకర్కశశర్కరా విస్ఫులింగులును
దద్దరి గిరీశతాబకళితకటిశాచిరంభరణభవదలంబనిషానిష్ఠ్యూతచలాచలహాలాహలగు
ళికాయితస్వదేహవ్యూహపలాయమానబృందారకీభూతకాందిశీకజీవలోకులును దత్సలి
లధారాసంవర్ధితసస్యబాధకమృగయూథసమాక్రాంతతాదోషయాస్యదంబోధరనిక
రాయమానాత్మకాయ నికాయ సౌదామినీకృత శాణోల్లీఢ ఫలకశబళులునై తమగు
ణమ్ముల కన్న వక్రింబులగు పిల్లకట్టెలఁగొని తమకులంబులకన్న నలుపెక్కు నీలి
కాసెలు గట్టి తమ బుద్ధులవలె పొద్దులగు తుదలఁ బొదలకుండెడు కొయ్యలఁ బ
ట్టి తమపటిలగతుల ననుసరించినటుల విషమధారాకమ్ములై నూరోపరాగమ్ము
నక మీఱునందట్టి కాచి నీరద్ది చేదుమాలిడఁ జాయలం గుక్కి పొడల నడరు
తాఁచుల నపహసింపం జూచు బిరుసు కిరుసులం బూని యాంధ్రభాషాసపాద నై
కతృతీయాసమాహూతమ్ములగు సారమేయంబులదోరెప్ప తాళ్లఁ బట్టుచు బహు
విధశకుంతసంతాన భాషాభ్యాస జాగరూక స్వపాక విరావమ్ముల వదను వెట్టుట
కతన నక్కుఅపడి తోపారమ్ములు వైచుటఁ జూడఁ జాలక నొడెలతోడ దొర
ముల కొలంది సెగసి దండెములం దలక్రిందులుగా వ్రేలు నోరణాల లగళ్ల సాళు
వమ్ముల సెలకట్టెల వేష్టనమ్ముల వైరీల నెత్తి యత్తెమ్ముల నిలుపుచు మెకము
లు తమముందుఁబడ పేఁటదేవృళ్లకు మొక్కుళ్లు సెఱపుచుఁ గోయ తడకట్టెనా య
టుదప్పనీడ్చు మని కోణంగుల వేఁడుచు నా చేత నీల్గు మెకమ్ములఁ జూచి యబ్బ
బ్బయనఁ జటివ్రాడించుక విబూది వెట్టుమని జోగి తెఱవలకుఁ బ్రియంబు వల్కు
చు నీవారపిష్టమ్ములఁ బాలవాగున న్వాయిచి మధూకతైలంబున న్వండిన కజ్జా
యమ్ము లొసంగి పైతృకం బని గోధాదికతరసంబు లర్థించు వానప్రస్థుల వార్త
లకు మస్తి యని యీతేప బగుమెగమ్ములు కొట్టఁబడు నన నీయయ్యపలుకు తప్పద
ని డుబుడుక్కవాని నుతింపుచు వలలెత్తుమన గొణుగు ముదుసళ్లకు సరిపంపకంబుఁ
జెప్పుచు వేపి గంజు లెత్తుమనఁ గురుజూపికిలీలకు మిడుతలం దెచ్చెద మనుబుడుతలం
దవడ వేయుచుఁ జల్దికొనివచ్చువారల నంటి రమ్మనుచు బొల్లికోమటిచేఁ గొన్న
వక్కపేడాకుల దోఃస్థానంబులఁ బదిలపఱచుచుఁ బచ్చినంజుళ్ల మెసవి పుక్కిలింప
మిఁ బుళికి వలె గబ్బుగను నోళ్లఁబడునీఁగల దోపారంపు కసెలు త్రోలఁ గునుగు
పర్వ్యానం జేరు నవసరంబున. 164

ఉ. వారలఁ జూచి యగ్రహుఁడు వాజిని దాఁటుక వేల్పుటూడిగాల్
జేరికఁ గత్తికేడెములు సింగిణు లంపపొదు ల్ధరించిరా

స్వారిగ బైలుదేఱె సురసంఘము వెన్గొన వేడ్కఁ జూచినం
గోరిక లెల్లఁ జెల్లునని గుప్పున బోయలు ముందుసాగఁగన్. 165

గీ. అపుడు వలకేలి యత్త్రంబునందు నిలుపు, నొరణంబును డాకేల నొడిసిపుల్ల
నల్లచేముష్టినిడి తగ్గియరిగి జెమరు, కాకి నొకబోయ కదలంగనీక వైచె.

గీ. వైచిగుహు చెంత నారెండుఁ బట్టి నిలిపి, యొక్క కేలు ముడించి వేలొంటఁ బట్టి
కడెము లిమ్మని యభినయగతిని వేఁడి, యతనినవ్వించె వనవాసి యదితెలియునె.

చ. మఱియొకబోయ వచ్చి బగుమానము దేవర చేతఁ దీయన
క్కఱవసె తీర్చినాను సెలకట్టైను జూడు మటంచు మింటిపైఁ
గెఱకెఱమంచు నొప్పుచునెగేతతిఁ బాలను జూచి వైవఁగా
విఱిగినఁ బెళ్ళున న్వడక వెన్కని పట్టుకువారిలె నేలకున్.

గీ. అత్తఱినిబోయ గుహుచెంత కఱుగుదెంచి, సామి యీవేడ్క మనసుకు సమ్మతిగద
యనుచుఁ జేగువ్వల నేర్పుకొనఁగవిడిచి, తురక లివియంచుజాతిగుర్తులుఁగఁ జేసె.

గీ. అటుల వాఁడది హెచ్చనియాడుచుండ, మఱియొకఁడు వచ్చి వానిపైఁ గరికరించి
యిదియె వొడ్డనిపక్కసేయాగరాసు, నాచెయినిజూడుమటువెన్కఁ దోఁచు నీకు. 170

చ. తరికిట తక్కధిక్కను రొద న్వెను ముందుగఁ దెల్లమబ్బులోఁ
దిరిగెడు నావగింజన నదే తెలసెంగద బాగఁ జూడుమా
భరతపుపిట్ట నెత్తుకొనఁ బంచెదవేష్ట్రిపు తోఁచిగాని నె
వ్వరిదని యెంచె దీవు తలషాగను నేఁగొనువాఁడ సేలికా.

గీ. అదిగొఁగనవలె నొడయ నాయన్నలగుడు, విడువఁగడుపడి యడరఁగఁదొడిఁబడఁజని
యూడనీకడఁ బట్టిన యదియు నిదియు, దడబడయటంచుఁ బొరలెడుఁ గడనరీతి.

క. ఈవేడ్కఁ జూడు ముందఱ, సావళిమదె విడువగా హుసారున నెగి మా
బావ పొదసోపఁ గౌజులు, లేవం గొట్టెదును మోయలే మనబోయల్.

ఉ. నీరుకు పైని కేడె మిడి నెగ్గిన గుంపును జెంది కొట్టఁగాఁ
దూఱిన బెళ్ళ మెండురొద దోఁపఁగ ముక్కులు దట్టి ముంపటన్
బాఱక వెన్కనంటి దిగుపాటునఁ గాదని పైకి సాగఁగా
వారణఫక్కినిం గొనెఁ గనన్వలె సాపిసతండ్రి బైరనిన్.

గీ. అఱితి తనమున విను విను మరగడియనె, కాఱడవి బైరి కురుజుకుఁ గనులపొగు
వెట్టకనె యుళ్ళు బెళ్ళు పోఁగొట్టిరేల, గూడబాతును గొట్టింతుఁ జూడఁగలవె

గీ. జాలిడేగల మున్నెత్తి సాకినాఁడె, యేల పెఱడేగ లందుకు నీడుగావు
వేయిమాఱ్లేసినను కుడిచేయి నొప్పి, విసువ దొక్కింత యావి పచ్చివేఁటబోన. ౧౫౬

సీ. ఖానిపుక్కిటిగాఁడు జీనువ రెుల్లంకి డాబతీతువు నెన్నడాయరివ్వ
గిజిగాఁడు లావుక కేర్జంబు పూరెడు కల్నేడు పొన్నంగి కౌజు పికిలి
వెలిచె కాటుకపిట్ట బెళవ వామనపాతు పసిరిక లకుముకి పావురాయి
యేకదోఁక జెముడుగాకి కోకిల చీఁద గొరువంక నెమిలి కార్కోడి యనెడి
పక్కులం బోరటుక తిన నక్కఱేని, జాలిడేగలు లేకున్నఁ జాల దింతె
వేఱెడేగల కేపుగావేసి పెనుత, పేమి పల్కాడి యవియె మాకన్నఁ బాడి.

గీ. సామి నాచేత నున్నట్టి జాలిడేగ, దేవరకె యిత్తు వేఁటాడి తిరుగునపుడు
యేడ ననకుమియేసిపై నిడితి నాన, చెప్పితప్పినసారాయి చేఁదు గాడె.

గీ. అనుచుఁ బలుకంగ మఱియొక్కఁడరుగుదెంచి, విడువిడుము వీని డేగలవేఁట నోడి
ముందె నాచేతి యుత్తెంబుక్రిందఁ దూఱె, సాగు మవలికి వేడ్కలు చాలఁ గలవు.

సీ. తూఁటిబానలఁ దల ద్రోపుక నీటిలోఁ గొంగలఁ బట్టెడి యుంగుగనుము
ఒకఁ డాడఁజూడ వేఱొక్కఁడు బిగుదుఁగండెలఁదీయఁబడుగుబుల్వెలయఁగనుము
ఒకపిట్ట చూడ వేఱొంటిఁ జిక్కవ లాగఁ దడుకున ద్రొబ్బెడి దారిగనుము
కలగూరవలె నన్ని పలుకులకొనఁ బైఁడికంటి వేఁటాడు వేడ్కలను గనుము
బండిపాతింప లేదు లాపక్రిక్కఁజూడ, మున్నె దించిన చివ్వంగి మునిఁగి పాఱి
గుప్పరని పాఱియొక్కటి గొంతుఁబట్టఁ, గడమ లెన్నకొనెడి నధికనుము కనుము. ౧౬౦

గీ. ఆదిగి పూబావ యుడపవేఁటాడఁబోయి, పెంజరల గాలితెలియని వేపు లేల
తానె గొలునఁ గని పుట్ట త్రవ్వి వీని, చెవులు కోయని దొక్కటే చిన్నతనము.

క. చపుట వలబిండ్ల రవలికె, చెవుకుపడుం జెవులు పొలసు చిఱుచెట్టులలో
నెవఁడో కోయో బోయో, పావుకుగఁ బూరేడువేఁట లాడెడు సామీ.

క. అదె లావుక లదె కేర్జా, లదె కౌజులు తవితేఁ దవితె నదె యిదె యనుచున్
మది కుబ్బు దట్టి గుహ నొక, కదలికగా నేఁడు గట్లకానకుఁజేర్చెన్.

వ. అంత నద్ధరా ధరేశ్వరుం డగుకిరాతుండగు కిరాతుండు ఖండాఖండ కకాంతరాళ
సాలజాలధృథావబద్ధపాశ విలంబమానమ్ములగువాగురులకు బోటుకొయ్య లిడి యె
దురు దప్పించి వెలియుమకు లిడి యోయునకులు భద్రిపఱచి కోపుల జాలిగమ్ముల
నిలిపి మఱియునంగొంత దవ్వు పోగువారించి మహామహీరుహస్కంధ శాఖాంచలన
మంచితకుసుమ మంచంబునఁ గుమారు నధివసింపంజేసి గొప్పయూపిరి విడకు తమల

పోకతొడిమ సైతంబు త్రుంపకు మాటలాడకు మనిచెప్ప నేల యటు లుండ వేడుక బ్బునని తాను స్వబలంబుతోడఁ దుండడవి చోప్పుడువెట్ట నాయతం బై ప్రళయవే ళాసము జృంభిత జలధరదీర్ఘతర దుర్ఘటఘర్ఘర నిర్ఘాతతులితంబు లగు హుంకార హుంకారకహకహకిలారవమ్ములు భూరితర భేరికాలటహపటహఝర్ఝరతత్తుంభి కాదివాద్యఘోషమ్ముల సరక్రొవ్వుల పెట్ల డిండిమమ్ముల రవళిని బెదరుపుట్టించి దరుల చరులఁ బడుకుల డొంకలవంకల గుట్టల మిట్టలఁ బొదల జిట్టల బిరుసు లం టించి వైచి చివ్వగడలఁ జొనిపి కలంప మెకంబులు దిక్కుమొకంబులై పుట్ట వె లువడిన యూసుళ్లపడువున నడవి నల్గడలఁ గడలుకొనఁ దొడిఁబడ వెడలి వెడలి చో పుడురవళికి మునుసాగి చునుకల వలలగాలికి వెనుగొని పక్కలప్రోగు చెక్కులకు వెలికిలఁ బడి కోవుల జాగిలంపు కూఁతకుఁ జెవుల నొగ్గి వినుచుఁ బెరుఁగుచట్టులలో ని కవ్వంబులవలెఁ జుట్లఁ బెట్టుచు సాస్యలంబమాన దష్టబాల తృణంబు లగుహరి ణమ్ములు, ననంతర బహిఃపాతితగజకళితనిరుద్ధ గళమ్ము లగుకంఠీరవకులమ్ములు, ననుద్ఘుతకురంగీశాబకనఖరజాలంబు లగు శార్దూలంబులు, నాకృష్ట సల్లకీదళ విస్మృ తికబళన క్రీడాకమ్ము లగుదంతావళపాకమ్ములు, నవిగణిత కంటకాకృష్ట వాల రోమశిథిలితస్మరణమ్ములగు చమరీగణమ్ములు, నతిమాత్రకబళిత కించిచ్ఛేషసర షూచతృతను సిలీవాలీనిశాతుల్యంబు లగులచ్ఛభల్లంబులును మఱియునుం గొన్ని …ప్పుడువెట్టు మూక డాయ లోయునికిఁ గడవఁ దత్రిత్యుల హాహాకారంబులు మించ బెదరి కనుచెదరి వలలఁ బడ వెలియునికి బోయలు గ్రుక్కుమిక్కనకీక …పొదలదిమనులో వంపు నింపు సొంపెనఁగు బలితంపుటుక్కుపని వెన్నము …నాకసోకలనాయి దారలు గల బల్లములఁ జెల్లచంకల గ్గెరలమ్రోఁతకును ము న్నె ఖచిక్కురని గుప్ప నీల్గుకవియును గూర్చనబడి వలదాఁటి వెలిఁజెంది గమ్మప డునవియును బరువెత్తి వింటి నెలకట్టియలఁ గొట్టఁబడునవియునుగా నైన వానిలో గొన్ని నల్గులల్గులు తునిసి బల్లెంబు తెగసిపోవ ఘర్ఘరధ్వనులతోడఁ దూఱుచుఁ బొ దల నుండఁ జీఱుచుఁ బిల్వఁ గొమ్ముగాయమ్ములఁ దగిలి నెచ్చియునఁ జేయు చూపుఁగోల్పు గొంటుజాగిలంబుల మొగంబులఁబడ డొక్కలు చీల్చివైచుచు జెవు …లు పట్టి గృహీతతత్ఖండమాంత్రస్వంబులుగా మోరలు విసరుచుఁ బదిరైదుగా గ్రి …మ్మనెడ నవ్వేళలుం దాయును గుమ్మరసారులవలెఁ దిరుగుచు పీడి మరలఁ గది యఁ బ్రమాణంబులకొలందికిఁ డ్రికలఁబట్టినట్లు రొంటకల మట్టుకు నూరెల గీచినట్లు చర్మంబులమట్టుకుఁ దడినేల దున్నినట్లు కండలమట్టుకు వెదురు నీల్చినటుల నె

మ్ములమట్టుకు బాడిసెలఁ జెక్కినటుల నల్పొబ్బ గిలవకాయ కందనకాయ క్రొ
వ్వు మెసడు ప్రేవులు మట్టుకఁ దెగఁగొట్టుచుఁ గదనసహాయమ్ము లగుమమ్మన
హాయులఁ జేయించితి రని నవ్వినటులఁ దంతదంష్ట్రప్రభాంకురములు హరిదంతఁ
మ్ములకుఁ బ్రాఁక వ్రాల నద్దేవుండు వేఁట కడు వేడుక యయ్యె నన నక్కిరాతప
ర్యులును జాతరసమ్ములగు బహువిధతరసమ్ములఁ గఱకుట్లు చేయ వడికట్టు పెర్యు
గును సద్యోనవనీతంబును సమాంశంబుగాఁ జేర్చి యేలామరీచార్ద్రకఖండకైదర
కిసలయసమ్మిశ్రితమ్ములఁ జేసి కపురంపునీటఁ జేయద్ది మేదించి యనంటిలోఁ బొ
రలవంచి ధూపితంబు గావించి తన్మధ్యంబున నిడి చుట్టి కట్టి యార్ద్రపటఖండంబు
లం గప్పి తడికలనిడి దేవసేవఁపంపిన బద్ధాన్నంబుఁగూడదన్నను వినక కాశేరినికి
మ్ముం దిడి తానును దేవతార్భకులతోడ భుజియించి శేషంబు భిల్లులకు సెలవుపెట్టి
కాయకాండ్రకుఁ గాయమ్ములారఁ గటాక్షించి హతమృగమ్ముల బ్రతుకఁజేసి
చందనద్రుమచ్ఛాయల లవలీనికుంజంబుల నిలిచినిలిచి శ్రమంబు దీఱవెడలి వచ్చు
సమయంబున. 184

సీ. కప్పుదేఱెడు గొప్పకొప్పుపైఁ జెక్కిన నెమిలికన్నులకుచ్చు నిగ్గుతోడ
నరజాఱు లేఁబాటుటాకుపయ్యెదలోన జిగిదేఱు కులుకు చన్నుఁగవతోడఁ
బందికొమ్ము వెదుళ్లఁ బండిన ముత్యాలు గురిగింజలను గూర్చు సరముతోడ
గమ్మగమ్మను తావి గ్రమ్మెడుపచ్చికస్తురి వ్రేలఁగొని పెట్టు చుక్కతోడఁ
జెలువు చిల్కలు చన నొడిసెల్లు ఱువ్వు, వ్రాల్లు కరఁగంగఁ గిన్నెర గోళ్లమీటి
కొజ్జచేనున మంచె నెక్కికొనియున్న, కన్నియను గాంచి మదిఁ గుతుకంబు మించి

చ. రతనపుబొమ్మ యెగతిని బ్రాణము లొందెనొ యెట్లు చంచలా
లతిక ప్రతీపవర్తన విలాసముఁ జెందె బలారె మాఁడ న
ద్భుతముగఁ దోఁచుచున్న యది పోలిక కన్గొని యుక్తిఁ జేసి నే
నతివ యటంచు నెన్న జిగియబ్బునె యీగతి నెల్లజాతికిన్.

క. వనితలఁ జూచి యెఱుంగమె, వనితలతలమనుచు వెలుఁగ వర్తిలు మెఱుఁగుల్
గనుకన్నులు వెనుచన్నులు, ఘనునన్నులునను నుతింపఁగాఁ జేలేవే.

క. చిలుకవలె ముద్దుముద్దుగ, జిలిబిలిపలుకులను దనదు చెలిమినిగల క
న్నెలతోఁ జెఱువగవున్నె, న్నెలతోఁ బలికెడి నిదేఁటి నెలతో తెలియన్.

ఉ. కుందనపు న్శలాక వలె గుప్పున నిగ్గులమేని తీరు న
ల్లంమున పైన మోముకళ ధూవలఁ గన్నులతేట యంతను

న్నందునఁ గొప్పయ్యెనఁ జను లంగన కున్నను జాలురా యిఁకె
ట్లున్న మొనంగు నాకృతిసుధాశిమనం బుపదంశ కాంక్షియే. 187

క. ఎంతకళ లెంతసోయగ, మెంతగుణం బెంతతీవి యెంతయొయారం
బెంతగరగరిక యదిరా, యింతటిచెలిఁ జూడ దొరకునే యెం దైనన్.

సీ. అంగన నవ్వులతాంత మై కమఠించుఁ జక్కెరమోవి యాజాడ మించు
రమణికన్నులగవ రాజీవముల నేలు వదన మారీతిగాఁ బొదలఁ జాలుఁ
బదాబ్జములు గమనంబు పద్మిని గని దూఱు నల్లనాభియును దా నట్లె గేరు
సారీమణికచంబు సారంగములఁ జెండుఁ గడకంటిచూపు లాకరణి నుండు
వనిత నాసిక కాంచనం బనఁ జెలంగు, నలశరీరద్యుతియు నట్లయై వెలుంగు
నతివమధ్యంబు పుష్కరం బనఁగఁ జెల్లు, నంఘ్రియుగ్మంబు నారీతి నతిశయిల్లు.

గీ. జలరుహాభవుండు హస్తకౌశల్య మొప్ప, నేర్పడఁగ నంగముల నెల్ల సృష్టి చేసి
యుప్పతింతు రటం చని యొక్కచోట, భంగ మొందించె నన మీఱుఁ బడఁతి కౌను

గీ. వనజసంభవుఁ డీరీతి వరుసగాను, గలికి యంగంబు లెల్లను ఘటన చేసి
కవును లే దనుమాటను వివరపఱప, సున్న వెట్టెనో యన నాభి చూడఁదగియె.

గీ. వనిత యౌవనసంపదననువుదోఁచు, వాలుగన్నులు వానితో మేల మాడు
నధిపహస్తోపహారతి నలరియుండు, పృథుళకుచములు దానిలోఁ బెనఁగులాడ.

సీ. కచభారమును గుబ్బకవ మేనితావియు ఘనసారవిస్ఫూర్తిఁ గాంచియుండు
నక్షిద్వయం బాస్య మవలగ్నభాగంబు మృగరాజలీలల మెరసి యుండు
మైదీవ నఖములు మధురాధరమ్మును మెఱుఁగు రిక్కలనంగఁ బరఁగి యుండు
నలువును దొడలును నాభిప్రదేశంబుఁ గమలాకరమ్ముల గదిమి యుండుఁ
గరములు భుజద్వయమ్మును క్రేఁగంటి చూపు, లాలమున గెల్చు నాళీకమాలికలను
గాన నిందుమ్రిందు ఫణిరాజు లైనగాని, యీసుదతి యందమును నుతియింపలేరు.

సీ. అబ్జయోనిజకమైన యంబుదవితతి యీబోటి కొప్పున కెట్లు సాటివచ్చు
నీరసత్వోన్నతి గేరుముత్యమ్ములీ పొలఁతిగోరుల కెట్లుపోల్పవచ్చు
వనచరత్వముగాంచు వాలుగమొత్తమీ తెఱవకన్నుల కెట్లు దీఁటు వచ్చు
నాకంతవిషము లౌ నంబుజాతమ్ములీ యింతిమోమున కెట్టు లీడువచ్చు
జీవనైకప్రధానస్వచిత్తమైన, హంసనముదయ మెట్టు లీయలసయాన
యానమును గాంచి తామసం బనఁగవచ్చు, మేలు యీయింతి యింతుల మేలుబంతి

క. బోఁటుపలి యేడ విద్యు, చ్ఛాయావలియైన యట్టి సతి యేడ సతే
వేయేల దివ్యరత్నం, బేయధముఁడో కచ్చెరానరిడి ముడివెట్టెన్. 197

క. అన విని కలహాశన ముని, తనపలుకులు విసుమటంచుఁ దారకవైరిన్
గనుఁగొని దైవతతటినీ, ఘనతరవీచీనినాదగౌరవ మెసఁగన్.

సీ. హరిసుత లిద్ద్వ రత్యంత భక్తిని నిన్నుఁ జెందఁ దపమ్ము సేసి యొకతె
యింద్రున కుదయింప నీవు పెండ్లాడితి వది దేవసేనాఖ్య యవల నొకతె
కణ్వాశ్రమాంతి నక్రమలాత్ముఁడు కిరాతుఁ డైయుండ లేడిగా నబ్జనదన
కనిపింప వాతఁడు కనుఁగొన్నఁ జాలొంద లవలీవనాన నీలలన పొసమెఁ
దల్లి నిజవాసమున కేగఁ దండ్రి పెంచె, నవలి యన వల్లియనఁ బేరులనుగ్రహించి
యలను నీవెలి నీవు పెండ్లాడితేని, యోయి సేనాని మేలు నీకెందుఁగాని

క. అని యన నట్లేయని య, మ్మని హరితోఁ దెల్పి ధార వోయుమన స్వ
చ్ఛనకన్యకేలు పట్టుక, ననురాగము దనరఁ బురికి నరిగెడువేళన్. ౨౦౦

క. చెంగల్వపూలు ప్రతిదిన, ముంగల యొకగిరిని దనదుముంగలఁ గనియో
యంగనతోఁడుతఁ దాఁగల, యంగనవీనప్రమోద మడరన్నడఁపన్.

క. అలుకలఁ గెంజిగురాకుల, దళిమంబును బటువుబిల్ల తలగడదిండ్లున్
నిలిపి వనదేవతలు పను, లలుగాఁ బూఁబొద నమర్చ నింతియుఁ దానున్

చ. కిలకిలనవ్వు లారజపుకేకలు లోవెలి పావురంపు ప
లుకులుకవుగిళ్లు వాఁడినునుగోరుల నొక్కులు మోవిగ్రోలు రీ
తులు పయిక్రిందిపాట్లును యథోచిత వైఖరి సాఁగఁజేసి క
న్నులవర మొప్పఁ గన్పడ మనోభవకేళిని దేలి వెంబడిన్.

చ. చిలువగతోఁడవారముల చిక్కులు దీర్చుచు మేని చెమ్మటల్
దొరగఁగఁ బైటితెమ్మెర నెదుర్కొనుచుండు గుహాంతు పేరియసీ
కరధృతకీరరాజమును గన్గొని వచ్చితె సుద్దులేమనన్
ఎఱకలవిప్పి తుక్కుకొన కించుక చేరిచి మొక్కవైచుచున్.

గీ. స్వామిమాహారసాని సాష్టాంగముగను, దావకీనపదాంబుజద్వంద్వమునకు
వినుతులను జేసినా నని విన్నవించె, నన్యు లింకెవ్వరును లేరె యవలవినుము.

గీ. హరిణకరిసింహాములను వేఁటాడి తెత్తు, రధిపు లంచని విని యుందుమదనిజంబె
తన్నయనయానమధ్యల దారి వెదకి, వలను జిక్కించుకొనుటకు వయనవేమి. ౨౦౬

చ. అనె నన నవ్వి యవ్విహగ మాత్మకరాబ్జము నందు నిల్పి తే
జిని చివుకంచు దాఁటుకొని చెంగట నుండిన వల్లి నంపలం
బున వసియింపు మంచు బలుపోటరి వేల్పులు విచ్చుకత్తులం
గొని యటు గాచి రాఁగ నిడి గొబ్బున నాత్మపురంబుఁ జేరుచున్. ౨౦౭

క. పౌరపురంధ్రీ జనములు, హారతు లెత్తంగఁ బెద్దహజారమునన్
గైరాత సౌరబలములఁ, జేరిమితోఁ బిలువఁబంచి వేడుక యలరన్.

గీ. అంతిపురికేగి దేవసేనాఖ్యఁ జూచి, వల్లి మ్రొక్కవె యనఁగను వచ్చి మ్రొక్క
నమ్మ దీర్ఘసుమంగలి వగుమటంచుఁ, దనకునుసుఖంబు గల్గ దీవన లొసంగి.

గీ. పల్లవాంఘ్రిక సుమగుచ్ఛ భాసురకుచ, ఫలనమోష్ఠిలతాంగి యై పరఁగుటనరి
యందు కాశ్రితకల్పకం బైనదేవుఁ, డొంద నీపేరు కదుఁ జెల్లె నోసి చెల్లి.

క. అనివల్లిని తనయక్కున, ననురాగములోడఁ జేర్చి యధిపతి మెచ్చం
గను దేవసేన కుశలం, బును నేఁడి మొగంబుఁ బట్టి ముద్దిడుకొంచున్.

క. హరిణికి హరికి జనించిన, నరవిని నీకల్లకొనుచంపము దోఁచెం
దరుణీ కలదాయంచన, మఱవకు మటులె యని వల్లి మాటాడఁగన్.

సీ. పాయటాకులు విప్పి పనిహస్వ చెంగావికండెకోకలఁ గట్టఁగా నొనర్చి
గురుగింజ దండలఁ జెవికి యావలఁబెట్టి రతనాలఁ గూర్చుహారములు వైచి
ఏచపల్కుల నోటి కింతచక్కఁబడంగ శృంగారకావ్యముల్ శిక్షఁజెప్పి
కిన్నెర మీటుల నెన్నికరా దంచు నింపుగా వీణ వాయింపఁ జేసి
మణికి మెఱుఁగుంచు రీతి సమర్థఁ గాఁగఁ, దీర్చు వల్లిని గూర్చుక దేవసేన
యుపహారహం బన్ని పనులను హర్ష మెసఁగ, నగుచుఁ బువుఁబోలి చాలసౌఖ్యమునఁ దేలి

క. అనుగడుగున భక్తినిఁ దమ, యనుగులకును మ్రొక్కరాఁగ నతనిం గనియా
మృడుఁడు మృడానియు ముదమున, నలరెన రల రజతగిరిని నదిగో నిక్కుడున్.

గీ. అల్ల గౌరియె బృహాదంబయల్ల హరుఁడు, నీవు నీపెండ్లి నేను వర్ణించినాఁడ
వ్యాసమత్కృతులను వాసి యరసి నన్నుఁ, గరుణమనుచుట వాసి గోకర్ణవాసి.

శా. స్నిగ్ధీభూతకుబేర లేఖదివిచీవేశ శేశీభవ,
ద్దుగ్ధాంభోనిధిపూర పూరసురరాడ్ద్రోహ్యస్తి నాస్తీతిసం
దిగ్ధావ్యసిన్మతచార చారణ తలోద్దేశావలోకక్రియా
ముగ్ధశ్రీశవిహార హారకటకీభూతాద్యనాతాశనా.

క. గిరివర్య దుహితృవిభ్రమ, పరిమర్దితధైర్య స్వీయపదభక్తి విభా
సురసురగణసురుచిరఘృణ, గురుతర గుణ రత్నకోశ గోకర్ణేశా.

—:గద్య:—

ఇది శ్రీమన్మహానాయికా కృపాకటాక్ష సంప్రాప్త నిత్యమహాసామ్రాజ్య ధుర్య సర్వమహీపాలసంస్తూయమాన శౌర్యౌదార్య గాంభీర్య శోణాయమానదృక్కోణ విలోకనమాత్ర హస్తగతసామంతదుర్గ నిరంతరపూజాసంతోషితభర్గ కోటిసమాఖ్యాసమాఖ్యాత సత్కులకలశపయోనిధిరాకానిశాశశాంక ఘంటికా తురగకరవాలదావశార్దూలకృత్తి పల్యయనహయసింహాస్య కటక నీలాతపత్ర హనుమద్ధ్వజ మకరకేతన దివాదీపికా నిజోపాంగనవవిధభేరికాది నిఖిలబిరుదాంక వాత్స్యాయనాది వేదాంతపర్యంత నిఖిలతంత్ర నిర్మితగ్రంథ సత్కృచ్ఛ్రవణవిదిత మహాకవిప్రబంధ నూతనతంత్రకరణ సామర్థ్యనిరంకుశ ప్రతిభావిభాసుర బహుళాగ్రహార ప్రతిష్ఠాసంతోషితభూసుర కులక్రమాయాతసాహితీ విద్యానవద్య సకలసమ్మత నిజబిరుదపద్యలక్షణాస్య సంసేవాజీవన్ముక్తాయమాన శ్రీవిజయరఘునాథ గర్భశుక్తిముక్తాయమాన మహోద్దండకవిపిధేయ శ్రీరాయరఘునాథ తొండమాన్ మహీపాల నామధేయప్రణీతం బైన పార్వతీపరిణయంబను మహాప్రబంధంబున సర్వంబును షష్ఠాశ్వాసము.

